ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

మంగళవారము, మార్చి 18, 2008

**12 వ శా. స. XIII స. వాల్యూం -- V నంబరు -- 2**

శక సంవత్సరము – **1929,** ఫాల్గుణం – **28**

## TUESDAY, THE 18TH MARCH, 2008

## 12 L.A. XIII S. VOL-- V No. - 2

28 - Phalgun, 1929 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – **500 004.**

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| ఉప సభాపతి | : | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ గురునాథ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి<br>శ్రీ డి.నరేంద్రకుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. జగన్నాథరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ.సాయిలక్ష్మి<br>శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ జి.ఎల్. నర్సింహారావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి టి. సుశీల |

-------------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

**( పన్నెండవ శాసనసభ)**

**(పదమూడవ సమావేశము : ఇరవై ఆరవరోజు)**

**మంగళవారము, మార్చి 18, 2008**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము

   వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు
3. సభా సమక్షము నందు ఉంచబడిన పత్రము
4. 2008-09 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్ ) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

   అభ్యర్థన నెం. **XVII** **(17)** - పురపాలక, పట్టణాభివృద్ధి

   అభ్యర్థన నెం. **XXXI** **(31)** - పంచాయితీరాజ్

   అభ్యర్థన నెం. **XXXII** **(32)** - గ్రామీణాభివృద్ధి

   (ప్రతిపాదించబడినవి) (అనుబంధము-1)

5. జీరో అవర్
6. అర్జీల సమర్పణ
7. 2008-09 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్ ) గ్రాంట్ల కొరకు అభ్యర్థనపై

   పదమూడవరోజు ఓటింగు

8. ప్రభుత్వ బిల్లులు

   1. 2008, ఆంధ్రప్రదేశ్ వైద్య సేవలలోని వ్యక్తుల, వైద్య సేవా సంస్థల (హింస, ఆస్తి నష్టముల నిరోధము) బిల్లు (2008/ఎల్.ఎ.బిల్లు నెం.2)
   2. 2008, జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం (సవరణ) బిల్లు (2008/ఎల్.ఎ.బిల్లు నెం.3)
   3. 2008, ఆంధ్రప్రదేశ్ భూ సంస్కరణల (వ్యవసాయ కమతాల పై గరిష్ఠ పరిమితి) (సవరణ) బిల్లు (2008/ఎల్.ఎ.బిల్లు నెం.1) (ఆమోదించబడినవి)

9. చట్టబద్ధ తీర్మానము

   1. 2008, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల పన్ను విధింపు (సవరణ) ఆర్డినెన్సు (2008/ ఆర్డినెన్సు నెం.1) (నిరాకరించబడినది)

10. ప్రభుత్వ బిల్లులు

    4. 2008, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల పన్ను విధింపు (సవరణ) బిల్లు (2008/ఎల్.ఎ.బిల్లు నెం.11)
    5. 2008, ఆంధ్రప్రదేశ్ నగరపాలక సంస్థల (సవరణ) బిల్లు (2008/ఎల్.ఎ.బిల్లు.నెం.5)
    6. 2008, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (సవరణ) బిల్లు (2008/ఎల్.ఎ.బిల్లు నెం.6 ) (ఆమోదించబడినవి)

11. చట్టబద్ధ తీర్మానము

2. **2007,** ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాలు, పట్టణ ప్రాంతాల (అభివృ
ద్ధి)(సవరణ)

ఆర్డినెన్సు (**2008/** ఆర్డినెన్సు నెం.**15**) (నిరాకరించబడినది)

**12.** ప్రభుత్వ బిల్లులు

7. **2007,** ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాలు, పట్టణ ప్రాంతాల (అభివృ
ద్ధి)(సవరణ)

బిల్లు (**2008/** ఎల్.ఎ.బిల్లు నెం.**9**)

8. **2008,** ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (మూడవ సవరణ) బిల్లు
(**2008/**ఎల్.ఎ.బిల్లు నెం.**8** )

9. **2008,** ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాలు, ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంతాల (అభివృద్ధి)(రెండవ సవరణ) బిల్లు
(**2008/**ఎల్.ఎ.బిల్లు నెం.**10** )

10. **2008,** ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (రెండవ సవరణ) బిల్లు
(**2008/**ఎల్.ఎ.బిల్లు నెం.**7** ) (ఆమోదించబడినవి)

----------------

## సభా కార్యక్రమం
## వాయిదా తీర్మానములను గురించి

MR. SPEAKER: Adjournment Motions have been received today.

The Adjournment Motion given notice of by Sri P. Keshav Garu and others regarding abnormal increase of rates of steel from Rs.15000/- to Rs.50,000/- per tonne within a span of four years and also the rates of cement, sand and other related materials for construction of houses causing very burden and inconvenience to the common man for construction of a house is disallowed.

The Adjournment Motion given notice of by Sri Nomula Narsimhaiah Garu and others regarding the alleged declaration of nine Girijan villages in Vizianagaram and Srikakulam districts as elephant zone and non-providing of security and rehabilitation to the Girijans who are leaving the said villages is disallowed.

The Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding the abnormal increase of rates of steel and cement causing heavy burden and inconvenience to the common man for construction of a house is also disallowed.

The Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy Garu regarding the need to solve various problems of handloom workers and to waive the loans on par with other communities is also disallowed.

The last Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu Garu regarding inordinate delay in excavation of Yellampally / Sripada Project canals for irrigation in all villages of Metpally constituency is also disallowed.

(INTERRUPTION FROM SRI K. RAMULU)

Today, we have one question listed in the agenda relating to Metpally.

Question No. 8865 ..

శ్రీ చాడా వెంకట్‌రెడ్డి (ఇందుర్తి): అధ్యక్షా, స్టీలు ధరలు విపరీతంగా పెరిగాయి.

మిస్టర్ స్పీకర్: ఈరోజు హౌసింగ్ మినిస్టర్ గారు రిప్లై ఇస్తారు.

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన శాసనసభ్యులు "గృహ నిర్మాణంలో ఉక్కుపాదం, ప్రజల పాలిట కాంగ్రెస్ భస్మాసుర హస్తం", " ఇళ్లు లేని పేదల పై ఉక్కు పాదం, రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్సే గ్రహచారం" అన్న ప్లకార్డులు ప్రదర్శించసాగారు)

(సి.పి.ఐ (యం) పార్టీకి చెందిన శాసనసభ్యులు "గిరిజనులను నిరాశ్రయులను చేసే ఎలిఫెంటు జోన్‌ను వెంటనే ఎత్తివెయ్యాలి అన్న ప్లకార్డులను ప్రదర్శించసాగారు")

మిస్టర్ స్పీకర్: రాజయ్య గారు, మ్యాన్ ఎనిమిల్ కాన్ఫ్లిక్ట్ ఏదైతే ఉందో, అందులో రెండవ అభిప్రాయం లేదు. మినిస్టర్ గారు మీరు కూర్చొని you can find a way out.

(అంతరాయం)

నర్సింహయ్య గారు! ఈ విషయం పై మీ సూచనలు, సలహాలు ఏవైనా ఉంటే మినిస్టర్ గారికి తెలియజేయండి. మినిస్టర్ గారు, మీరు కూర్చొని you can sort it out. నేను చెబుతున్నాను కదా!

(అంతరాయం)

(Addressing the Minister for Forest) The Hon'ble Member have a suggestion on their problem. They will come to you with a suggestion and you do the best possible help.

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రెకల్): సార్, మీ దగ్గరకు రమ్మనండి.

((సి.పి.ఐ (యం) పార్టీకి చెందిన శాసనసభ్యులు వెల్‌లోకి వచ్చి "గిరిజనులను నిరాశ్రయులను చేసే ఎలిఫెంటు జోన్‌ను వెంటనే ఎత్తివెయ్యాలి అన్న ప్లకార్డులను ప్రదర్శించసాగారు")

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: రాజయ్య గారు! మీరు దయచేసి మీ సీట్లల్లో కూర్చోండి. I have already made it clear. మీ సూచనలు, సలహాలు ఏవైనా ఉంటే, మినిస్టర్ గారు, మీరు కూర్చొని you can sort it out. Now, you please go back to your seats.

(అంతరాయం)

నర్సింహయ్య గారు! Please ask your members to go back to their seats. మీరు ఇక్కడ నుండి వెళ్లి మీ సీట్లల్లో కూర్చోండి. Please go back. I have already told the Minister. మీకు ఈ విషయం పై ఏమైనా సలహాలు, సూచనలు ఉంటే మినిస్టర్ గారికి తెలియజేయండి. You kindly sit with the

Hon'ble Minister and the matter can be settled. దీంట్లో ఇబ్బంది ఏమీ లేదు. It is a question of rehabilitation కాబట్టి they will sit and sort it out.

రాజయ్య గారు! నేను మినిస్టర్ గారికి చెప్పాను. వారు, మీరు కూర్చొని you find a solution to your problem.

(అంతరాయం)

I have already told him. Please go back to your seats.

(అంతరాయం)

వెంకట్‌రెడ్డి గారు!, కేశవ్ గారు! మీరు స్టీల్, సిమెంట్ ధరల పెరుగుదల పై వాయిదా తీర్మానాలు ఇచ్చారు. ఈరోజు హౌసింగ్ మినిస్టర్ గారి రిప్లై ఉంది. You can definitely raise it and seek clarification. అన్ని వెల్ఫేర్ డిమాండ్స్ క్లబ్ చేయడం జరిగింది. నలుగురు మంత్రులు రిప్లై ఇస్తారు. తరువాత క్లారిఫికేషన్స్ ఉంటాయి మళ్లీ మినిస్టర్ గారు సమాధానాలు చెబుతారు.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, స్టీల్ ధరలు విపరీతంగా పెరిగిన అంశాన్ని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుంది. నిన్న కూడా మాట్లాడుకున్నాము. ముఖ్యమంత్రి గారు స్వయంగా ప్రధానమంత్రి గారితో మాట్లాడారు. ఇది స్టేట్ సబ్జెక్ట్ కాదు. మనకున్నది ఒక స్టీల్ ఫ్యాక్టరీ. అదీ వైజాగ్‌లో ఉంది. దాని మీద కుడా ఎలాంటి కంట్రోల్ లేదు. స్టీల్ ధరలు విపరీతంగా పెరిగినందువల్ల మార్జినల్‌గా కాకుండా, గవర్నమెంట్ వర్క్స్ అన్నిటికీ ఎఫెక్ట్ అవుతుంది. ఇరిగేషన్ వర్క్స్‌కి, హౌసింగ్ వర్క్స్‌కి ఎఫెక్ట్ అవుతుంది. గవర్నమెంట్ వర్క్స్ కాకుండా ప్రైవేట్ యాక్టివిటీ దెబ్బతినే ప్రమాదం ఉందని ప్రభుత్వం భావించి, ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకొని నిన్న సాయంత్రం నుండి ముఖ్యమంత్రి గారు ప్రయత్నం చేస్తున్నారు. వారు వచ్చినప్పుడు చర్చ ఏమయ్యింది, ప్రైమ్ మినిస్టర్ గారితో మాట్లాడారా లేదా అని వాళ్లు అడగవచ్చు. స్టీల్ ధరలు పెరిగిన విషయం పై అందరూ ఏ విధంగా ఆందోళన పడుతున్నారో అంతకంటే ఎక్కువ ప్రభుత్వం ఆందోళన పడుతుంది. దానికి మార్గాలు ఏమిటని గవర్నమెంట్ ఆలోచిస్తుంది. మనకు స్ట్రెయిట్ అవే దీని పైన కంట్రోల్ లేదు. ఇది గవర్నమెంట్ అఫ్ ఇండియా చెయ్యాలి. ఎలా చెయ్యాలి, ఏ విధంగా చెయ్యాలి అన్న విషయం పై మంత్రి గారు కాదు, ముఖ్యమంత్రి గారే స్వయంగా ఆలోచిస్తున్నారు. We will take appropriate action.

అధ్యక్షా, సిమెంట్ ధరల గురించి కూడా చెప్పారు. సిమెంట్‌కి, స్టీల్‌కి తేడా ఉంది. సిమెంట్‌కి సంబంధించి, మన గవర్నమెంట్ వర్క్స్‌కి సంబంధించి కావలసినంత వాళ్లు అంగీకరించి ఇస్తున్నారు. దాంట్లో కూడా కొంత ఇబ్బంది ఉంది. జనరల్ కన్‌స్ట్రక్షన్ యాక్టివిటీ దెబ్బతింటుంది కాబట్టి దానిపై కూడా ఆలోచించాలి. సిమెంట్ పరిశ్రమలు మన రాష్ట్రంలోనే నెలకొని ఉన్నాయి. ధరలు ఏ రకంగా కంట్రోల్ చెయ్యాలని ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచిస్తుంది. స్టీల్‌కి సంబంధించినంతవరకూ we are very, very serious. గవర్నమెంట్ అఫ్ ఇండియా వారితో చర్చిస్తున్నాము.

ఉ.8.40

మిస్టర్ స్పీకర్: మీరు ప్రభుత్వం రియాక్ట్ కావాలన్నారు. వారి రియాక్ట్ అయ్యారు. సమాధానం ముఖ్యమంత్రిగారు ఇస్తారని, అప్పుడు వారు స్పందిస్తారని చెప్పారు. అప్పుడు ఏమైనా అవసరమనుకుంటే తరువాత మీరు మరలా అడగవచ్చు. నర్సింహయ్యగారూ, మీరు ఇచ్చిన ఎలిఫెంట్ మెనేస్ పైన

అటవీశాఖామంత్రిగారు మీ సలహాలను, సూచనలను కోరతారు. Kishan Reddy garu, on your aspect also, we will definitely take it up. మీరు చేనేత కార్మికుల గురించి అడిగారు. నేను ఆ వాయిదా తీర్మానాన్ని చదివి వినిపించాను. దానిపైన ప్రత్యేకంగా చర్చించడానికి అవకాశముంది. ఈరోజు బీసీ సంక్షేమంపై డిమాండ్స్ ఉన్నాయి. దానిపై సమాధానం కూడా వస్తుంది. అప్పుడు మీరు మాట్లాడవచ్చు. నిన్ననే మీరు మాట్లాడారని అనుకుంటున్నాను. వాయిదా తీర్మానంపైన చర్చ ఉండదు. మీరు మీ ఆవేదన వ్యక్తపరచారు. When the Hon'ble Chief Minister gives his reply, you can seek your clarifications. వెంటనే మీరే చెప్పండి. దానిమీద మినిస్టర్ చెప్పినా, చెప్పకున్నా మీ సూచనలు, సలహాలతో మంత్రిగారి వద్దకు వెళ్లండి. You kindly go to him. If you want debate on this, నాకు నోటీసు ఇవ్వండి.

## నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

**Question No. (221) 8865 has been postponed at the request of the Member.**

( శ్రీ నోముల నర్సింహయ్య, శ్రీ ఎం .ఏ.గఫూర్‌లనుంచి అంతరాయం)

(Addressing the Hon'ble Minister for Forests) They will come to you with their suggestions. వారి సలహాలు, అభిప్రాయాలు తీసుకొని you can look into that aspect.

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు: అధ్యక్షా, తమరు ఆదేశిస్తే నేను ఎప్పుడైనా సిద్ధమే.

మిస్టర్ స్పీకర్: శాసనసభా వ్యవహారాల శాఖామంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పారు. ఈరోజు ప్రభుత్వం నుంచి సమాధానం ఉంటుంది. ముఖ్యమంత్రిగారు స్పందిస్తారని చెప్పారు. ఆ తరువాత మీకేమైనా సందేహాలుంటే అడగండి. దయచేసి కూర్చోండి.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు సార్, సార్ అని కోరసాగారు)

శ్రీ పి.కేశవ్ (ఉరవకొండ): అధ్యక్షా, సామాన్యుడి నడ్డి విరగగొడుతున్న విధానం సార్. పేదవాడు మరింత పేదవాడు, ధనవంతులు మరింత ధనవంతులవుతున్నారు. ఉక్కు ఫ్యాక్టరీలు, సిమెంట్ ఫ్యాక్టరీలు వారి బంధువులవే. పేదవాడికి సామాజిక న్యాయం జరగాలంటే మీరు ఈ అంశంపై చర్చకు అనుమతించాలి.

(తెలుగుదేశం సభ్యులు తమ సీట్లనుంచి ముందుకు వచ్చారు)

మిస్టర్ స్పీకర్: మీరు ఇచ్చిన వాయిదా తీర్మానాలపైన శాసనసభా వ్యవహారాల శాఖామంత్రిగారు స్పందించారు. ఈ విషయం ఒక్క నిమిషంలో పరిష్కారం కాదు. మీరు ఈ అంశాన్ని సభలో చర్చించాలని అడుగుతున్నారు.

(శ్రీ పి.కేశవ్‌నుంచి అంతరాయం)

What do you want me to do? You have already submitted and the Minister for Legislative Affairs has reacted to it.

శ్రీ పి.కేశవ్: అధ్యక్షా, సమస్యకు మేం పరిష్కారం చూపిస్తాం సార్. మాకు అవకాశమివ్వండి.

MR. SPEAKER: I have found the solution. You have brought it to the notice of the House. The Minister for Legislative Affairs has already told that the Hon'ble Chief Minister will respond to it. ముఖ్యమంత్రిగారు మాట్లాడిన తరువాత at that point of time you can take it up. Now, let us continue with the business. Today, we have very big agenda.

శ్రీ పి.కేశవ్ః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు మాట్లాడే సమయంలో సాగునీటి ప్రాజెక్టులగురించి తప్ప మిగిలినవాటిగురిరిచి చెప్పరు సార్.

(పేదవాడి నడ్డి విరుస్తున్న ప్రభుత్వం నశించాలి, సామాన్యుడి గొంతు నొక్కుతున్న ప్రభుత్వం నశించాలని తెలుగుదేశం సభ్యులు నినాదాలు చేయసాగారు)

## సాగుచేస్తున్న సీలింగు భూములకు పట్టాలు

ప్రశ్న నెం.222 (9405)

శ్రీ గుమ్మడి నరసయ్య, (ఎల్లందు) – గౌరవనీయులెలైన రెవెన్యూ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) రాష్ట్రంలో నాలుగు దశలలో పేద ప్రజలకు భూములను పంపిణీ చేసిన విషయం వాస్తవమేనా

ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

ఇ) సీలింగ్ భూములను సాగుచేస్తున్న పేదలకు పట్టాలు ఇవ్వకపోవడానికి కారణాలేమిటి?

ఈ) రెండు లక్షల సీలింగ్ భూములు, భూగరిష్ట పరిమితి వివాదాల క్రింద వున్నాయన్న విషయం వాస్తవమేనా?

ఉ) అయితే, వాటిని పరిష్కరించలేకపోవడానికి గల కారణాలేమిటి?

ఊ)ఆ వివాదాలను పరిష్కరించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**రెవిన్యూ శాఖామంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు)ః**

అ, ఆ) అవునండీ. 2005వ సంవత్సరంనుండి నాలుగు దశలలో 4,34,820 మంది లబ్ధిదారులకు 6,03,809.30 ఎకరాల విస్తీర్ణం గల భూమిని ప్రభుత్వం పంపిణీ చేసింది. భూ కేటాయింపు విధానం ప్రారంభించినప్పటినుండి 31.22 లక్షలమంది లబ్ధిదారులకు 52.00 లక్షల ఎకరాల విస్తీర్ణం గల భూమిని కేటాయించడమయింది.

ఇ) 1973, ఆంధ్రప్రదే భూసంస్కరణ (వ్యవసాయ భూగరిష్ట పరిమితి) చట్టంలోని 14వ విభాగం ప్రకారం, భూగరిష్ట పరిమితి వర్తింపు కారణంగా చేకూరిన మిగులు భూములను భూమిలేని పేద లబ్ధిదారులకు మాత్రమే కేటాయించడమయింది. 15 సంవత్సరాల గరిష్ట కాలపరిమితివరకు వర్తించే చట్టంలోను, నియమావళిలోనూ నిర్ధిష్టపరిచిన కొన్ని మొత్తాలను చెల్లించిన తంకువాతనే, భూ కేటాయింపులు పొందినవారికి, పట్టా సర్టిఫికెట్లను ఇవ్వడమయింది. (కేటాయింపుదారులు అవసరమయిన మొత్తాన్ని చెల్లించిన వెంటనే, పట్టాలు ఇవ్వడమవుతుంది).

ఈ, ఉ) 1,31,459 ఎకరాల 98 సెంట్ల భూగరిష్ట పరిమితి మిగులు భూమి కోర్టు కేసులలో ఉన్నది. వివిధ కోర్టులలో అంటే ఎల్ఆర్‌టి నుండి సుప్రీంకోర్టులలో ఈ కేసులు విచారణలో వున్నాయి.
ఊ)ట్రిబ్యునల్ స్థాయిలో కేసులను వేగవంతంగా పరిష్కరించేందుకు సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించడమయింది. హైకోర్టు స్థాయిలో సీలింగ్ కేసులతో సహా భూములకు సంబంధించిన కేసులన్నింటిని చేపట్టడానికి ఒక స్పెషల్ బెంచిని ఏర్పాటుచేరివలసిందిగా, హైకోర్టును కోరడమయింది.

MR.SPEKAER: My request to all the Hon'ble Members. మీరు 5 వాయిదా తీర్మానాలిచ్చారు. నేను చదివి వినిపిరిచాను. దీనిపైన శాసనసభా వ్యవహారాల శాఖమంత్రిగారు కూడా చెప్పారు. During the course of the reply to the Demands for Grants, the Hon'ble Chief Minister will respond to it. వారు మాట్లాడి, సమాధానం ఇచ్చిన తరువాత, if there is anything else, then you can take it up. ప్రస్తుతం సభ నడవాలి కదా!

శ్రీ పి.కేశవ్ః అద్యక్షా, మా సూచనలు ప్రభుత్వం వినాలి కదా! గ్రీవెన్సెస్ వారికి చెప్పుకోవాలి.

మిస్టర్ స్పీకర్ః ఒకటే పట్టింపుతో సభను సాగనివ్వమంటే ఎలా! మీరు ఈ అంశంపైన ప్రత్యేకంగా చర్చించాలంటే నోటీసు ఇవ్వండి. మీరు ఇచ్చిన వాయిదా తీర్మానంపై ప్రభుత్వం స్పందిస్తుంది. ముఖ్యమంత్రిగారు స్పందిస్తారని చెప్పారు. సభ నడవదు అంటే కుదరదు.

(అంతరాయం)

Let us complete the question hour. Kindly cooperate. Ramakrishnudu garu! What is this? The Hon'ble Chief Minister will react to it అని శాసనసభా వ్యవహారాల శాఖామంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పారు.

శ్రీ కె.రోశయ్యః అధ్యక్షా, ఇందాక బహుశా, కేకల సందర్భంలో విన్నారో, లేదో, నేను మరలా విన్నవిస్తాను. ధరల పెరుగుదల విషయం మీద ప్రభుత్వం కూడా సీరియస్‌గా నోట్ చేసుకుని ఆలోచిస్తుంది. వారికి సమస్య పరిష్కారం అక్కరలేదు. ప్రభుత్వం ఏమి చేస్తుందో చెపుతున్నప్పుడు వినాలి. రోజూ ప్రొద్దున్నే రావడం, సభకు అంతరాయం కలిగించడం, మేం చెప్పినట్లే సభ నడవాలని అనడం తప్ప రెండోది లేదు. సహజంగా వాయిదా తీర్మానాన్ని తిరస్కరించిన తరువాత దానిమీద జవాబు అడగరు. సమస్య తీవ్రత దృష్ట్యా ముఖ్యమంత్రిగారు స్వయంగా ప్రధానమంత్రిగారితో మాట్లాడడంకోసం నిన్నటినుంచి ప్రయత్నం చేస్తున్నారు. వారికి అందుబాటులోకి వచ్చి మాట్లాడారా లేదా అనే విషయం తెలియదు. వారితో మాట్లాడడమే కాకుండా సంబంధిత మంత్రిత్వశాఖకు లేఖ రాయాలని అధికారులు చెప్పారు. ఈ విషయాన్ని ప్రభుత్వం సీరియస్‌గా ఇక్కడ సభలో ప్రస్తావించక ముందే భావించి, నిర్మాణ కార్యకలాపాలు దెబ్బ తింటాయని, కావున ధరలను నియంత్రించేందుకు ఏమి చర్యలు తీసుకోవాలా అని ఆలోచిస్తున్నాం. సాధారణంగా సంబంధిత మంత్రిగారితో మాట్లాడతారని తమరికి తెలుసు. ప్రధానమంత్రిగారితో ఎప్పుడు మాట్లాడతారు? చాలా అవసరమైన విషయమైతే, అత్యవసరమైతే ప్రధానమంత్రిగారితో మాట్లాడతారు. దానికోసం ప్రయత్నిస్తున్నారు. చర్చ జరుగుతున్నప్పుడు వారు ఇంటర్‌వీన్ అయి, ఏమి జరిగిందో కూడా చెపుతారని చెప్పడం జరిగింది. కానీ సభను జరగనీయకుండా, వారు చెప్పిందే కావాలని వారు ప్రవర్తించడం మంచి పద్ధతి కాదు.

శ్రీ ఇ.దయాకరరావు (వర్ధన్నపేట)ః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు మాట్లాడిన తరువాత నిన్న అవకాశం ఇచ్చారా?

శ్రీ కె.రోశయ్యః దయాకరరావుగారూ, వినండి. మనకు ఉన్న సమయాన్ని బట్టి చూడాలి. నిన్న ముఖ్యమంత్రిగారు దేనిమీద స్టేట్‌మెంట్ ఇచ్చారు? నేనిపుడు వాయిదా తీర్మానంమీద మాట్లాడుతున్నాను.
ఉ.8.50

సార్, ఒక్క విషయం, దయాకర్‌రావు గారు గానీ మరొకరు గానీ మేము చెప్పిందే చెప్పాలి, మేము నడవమన్నట్లు నడవాలి అని అంటే మా వల్ల కాదు. ఇప్పటికే అపహాస్యం పాలవుతున్నాము. ప్రతి రోజు సభా సమయాన్ని ఇలా వృధా చేసుకొంటున్నాం. దీనికి కారకులు ఎవరనేది ప్రజలు అర్థం చేసుకుంటారు. మేము పదే పదే అప్పీల్ చేస్తున్నాం. ప్రభుత్వం ఈ విషయాన్ని చాలా సీరియస్‌గా చొరవ తీసుకొని మాట్లాడటానికి ప్రయత్నం చేస్తున్నది. ప్రధానమంత్రి గారితో నేరుగా ముఖ్యమంత్రి గారే మాట్లాడటం కోసం నిన్న కార్యక్రమం పెట్టుకొని ప్రయత్నం చేస్తున్నారు. అందువల్ల అంత తీవ్రమైన విషయంగా ప్రభుత్వం గుర్తించి మన చేతుల్లో లేకపోయినా, భారత ప్రభుత్వంతో మాట్లాడుతున్నామంటే అంతకు మించి ఇప్పటికిప్పుడు సమాధానం ఏమి వస్తుంది? మీరు దాని మీద స్ట్రెస్ చేసి ఒక ఉపన్యాసం చెబుతారు. ధరలు తగ్గుతాయా? మేము మాకు చేతనైన ప్రయత్నం చేస్తాం. మీరూ ఒత్తిడి చేస్తారు. అన్ని కలిసి వస్తే మనకు మేలు జరుగుతుంది. మేలు కోసం ఎదురు చూద్దాం, ప్రయత్నం చేద్దాం. మీ ప్రయత్నం మీరు చేయండి. మా ప్రయత్నం మేము ప్రభుత్వం వైపు నుంచి చేస్తాం. అందరి ఉద్దేశం పెరిగిన ధరలు తగ్గాలి, అందుబాటులోకి రావాలని. ఆ ధ్యేయంతోనే మనం వ్యవహారం చేద్దాం.

శ్రీ యనమల రామకృష్ణుడు (తుని) ః అధ్యక్షా, ఇది చాలా సీరియస్ విషయం కాబట్టే, వాయిదా తీర్మానం ఇచ్చాం. ఈ ఎఫెక్ట్ మల్టీ ఫేరియస్ ఎఫెక్ట్ పడుతుంది. సామాన్యుడి మీద భారం పడుతుంది, మధ్యతరగతి వారి మీద పడుతుంది, సంపన్నుల మీద కూడా భారం పడుతుంది. ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని మేము ఆందోళనతోటి వాయిదా తీర్మానం ఇచ్చాము. దాని మీద సభా వ్యవహారాల మంత్రి రోశయ్య గారు లేచి చెప్పారు. ముఖ్యమంత్రిగారు రియాక్ట్ అవుతారని చెప్పి ఉంటే మేము ఊరుకునే వాళ్లం. కొంత ఉపోద్ఘాతం కూడా చెప్పారు. ఆ సబ్జెక్ట్ ఎవరిది, ఈ సబ్జెక్ట్ ఎవరిది, మేము ప్రయత్నాలు చేస్తాం అని చెప్పారు. సెంట్రల్‌లో మీ ప్రభుత్వం ఉంది, రాష్ట్రంలో మీ ప్రభుత్వం ఉంది కాబట్టి మీరు ప్రయత్నాలు చేస్తారు. ఓకే......

శ్రీ కె.రోశయ్య ః సార్, నేను అసందర్భంగా నేను ఏమీ మాట్లాడలేదు. వారికి కంటగింపుగా ఉంటే అన్నీ మాటలు నేను విత్‌డ్రా చేసుకొంటున్నాను, రికార్డుల నుంచి వాటన్నిటినీ తొలగించండి అధ్యక్షా.

శ్రీ యనమల రామకృష్ణుడు ః ప్రయత్నం చేస్తున్నారు. సిమెంటు సెంట్రల్ గవర్నమెంటు, స్టేట్ గవర్నమెంటుకి సంబంధించినది. ధరలను అరికట్టవలసిన బాధ్యత రెండూ గవర్నమెంట్లది. ముఖ్యమంత్రి గారు ఈ రోజు గానీ, రేపు గానీ ఏమి చెయ్యబోతున్నారో ఒకసారి సభకు చెబితే బాగుంటుంది. ఆయన చెప్పిన

తరువాత చర్చిద్దాము.  ఇవాళ చెబుతారా? రేపు చెబుతారా? చెప్పమనండి. ప్రతిపక్షాలు ఏదన్నా అడిగితే వాయిదాలు వేసుకు పోతున్నారు.  మేమేమి చేస్తాం? మీరే నడుపుతున్నారు సభను.  మేము నడపడం లేదు.

శ్రీ కె.రోశయ్య  :  అధ్యక్షా, అనుభవశాలి, మా అందరికీ పాఠాలు చెప్పగలిగినటువంటి శక్తి ఉన్నటువంటి వారు. ధరలు పెరుగుతున్నాయి, వాటిని కంట్రోల్ చేసుకోవలసిన అవసరం ఉంది, అన్నీ యాక్టివిటీస్ దెబ్బతింటున్నాయని మీరు ఆందోళన చెంది చాలా తీవ్రమైన ఆవేదన తోటి ఏదయితే వచ్చారో ప్రభుత్వం కూడా ఆవేదనతోటి ఉంది అని చెబితే ఉపోద్ఘాతం చెప్పారు, కొంత అదనంగా చెప్పారు, ముఖ్యమంత్రిగారు చెబుతానంటే సరిపోతుంది కదా అన్నారు. అందుకని మీకు ఏమి కావాలో అది రికార్డు అయింది, దాని ప్రకారంగా ఎప్పుడు చెప్పాలో అప్పుడు చెబుతారు.

శ్రీ యనమల రామకృష్ణుడు  :  ఏమిటి సార్ ఇది?

మిస్టర్ స్పీకర్  :  రామకృష్ణుడు గారూ, మనం అనవసరంగా డీవియేట్ అవుతున్నాం. మీ వాయిదా తీర్మానం చదివిన తరువాత మంత్రిగారు సమాధానం చెబుతారు.  మొదటనే చెప్పారు, ముఖ్యమంత్రిగారు ప్రధాన మంత్రిగారితో మాట్లాడే ప్రయత్నంలో ఉన్నారు.  He will get back to the House on that issue. You go by that. ఎప్పుడవుతుంది అనేది will let you know in due course.

శ్రీ యనమల రామకృష్ణుడు  :  అధ్యక్షా, మంత్రిగారిని అడుగుతున్నాను, ఇవాళ చెబుతారా? రేపు చెబుతారా? ప్రజలందరూ ఆందోళనగా ఉన్నారు.  సభ కూడా ఆందోళనగా ఉంది. ప్రధానమంత్రి గారితోటి మాట్లాడిన తరువాత మధ్యాహ్నం నుంచి చెప్పమనండి. లేకపోతే రేపు చెప్పమనండి. సభలో ఏదో విషయం చెప్పాలి కదా.  మా ఇష్టం వచ్చినప్పుడు చెబుతామంటే ఎలా? అంత సీనియర్ మెంబరు బాధ్యతారాహిత్యంగా మాట్లాడితే బాగుండదు.  అది కరెక్ట్ కాదు.

MR.SPEAKER  :  Ramakrishnudu garu, finally what do  you want?

శ్రీ కె.రోశయ్య  :  అధ్యక్షా,  వారిలాగా బ్రీఫ్‌గా ఒక్క మాటలో చెప్పడం నాకు చేత కాదు.  నేను నేర్చుకున్నది వేరు.  వారి చదువు వేరు. నేను ఏమి మాట్లాడాను సార్. నేను అసంబంద్ధంగా ఏమన్నా మాట్లాడానా? అనవసరంగా ఏమన్నా మాట్లాడానా? వారు మాట్లాడుతున్న సమస్య గురించే మేము కూడా తీవ్రంగా ఆలోచిస్తున్నాం.  ప్రభుత్వం నోట్ తీసుకుంది. దాని మీద ప్రయత్నంలో ఉన్నారు. ముఖ్యమంత్రిగారు చర్చించే సందర్భంలో మాట్లాడుతుంటే ఆ సమాధానం చెప్పేటప్పుడు వారు జోక్యం చేసుకొని ప్రయత్నం ఎంత వరకు వచ్చింది? ఏమి జరిగిందనే మాట చెబుతారని చెప్పాను.  కానీ వారు అడుగుతున్నారు, ప్రకటన ఇవాళ చేస్తారా? రేపు  చేస్తారా?  సార్, చర్చలో సమాధానం చెప్పేటప్పుడు ఈ విషయం మీద చెబుతారు అని అంటే వారు విని మరలా ఎప్పుడు మాట్లాడతారని అంటే ఎలా? రేపటి వరకు వాయిదా వేయాలనే ఉద్దేశంతో లేము. చేసిన ప్రయత్నం ఎంత వరకు జరిగింది, మిగతాది ఏమి చేయాలనేది దాచి పెట్టవలసిన అవసరం లేదు.  మీ అందరికీ చెప్పి, అందరి సలహాలు కూడా తీసుకొని, అందరం కలసి సమిష్టిగా ప్రయత్నం చేసి  ధరలను అందుబాటులోకి తేవడానికి ప్రయత్నం చేస్తాము తప్ప మిమ్మల్ని దూరంగా పెట్టే ప్రయత్నం మేము చేయడం లేదు.

మిస్టర్ స్పీకర్ : గుమ్మడి నర్సయ్య గారూ, రెవిన్యూ మంత్రి గారు ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. వాటి మీద ఉప ప్రశ్నలు అడగండి.

శ్రీ గుమ్మడి నర్సయ్య : అధ్యక్షా, మంత్రి గారి సమాధానం అసమగ్రంగా ఉందని నా భావన. నాకు కాస్త సమయం ఇస్తే మంత్రి గారు ఇచ్చిన సమాచారంతో పాటు, నేను కూడా కొంత సమాచారం ఇస్తాను, కొన్ని ప్రశ్నలు అడుగుతాను. నాకు అవకాశం కల్పించాలి. ఇప్పటివరకు పంచిన 6,03,000 ఎకరాలకు సంబంధించిన విషయంలో నేను భిన్నంగా ఏమీ లేను. తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఖమ్మం, అదిలాబాద్ ఈ జిల్లాల్లో ఇట్లా పంచింది కాకుండా ఇంకా పంచవలసిన భూముల మీదకు మా పార్టీ, మా రైతు కూలి సంఘం జనంతో వెళ్లి ఆ పంచవలసిన భూములను ఆక్రమిస్తే కేసులు పెడుతున్నారు, అరెస్టు చేస్తున్నారు. ఏదన్నా మంచి పని చేస్తే ప్రభుత్వమే చేయాలి, మీరెవరు చేయడానికి అనే దృష్టితో ఈ అరెస్టులు, కేసులు పెట్టడం జరుగుతున్నది. ఈ విధంగా పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, ఖమ్మం, అదిలాబాద్ జిల్లాలలో ఎన్ని భూములు పంచారు? సీలింగు భూములు ఎన్ని? పేదలు ఆక్రమించుకున్న వాటిలో పంచిన భూమి ఎన్ని ఎకరాలు?

1973 సంవత్సరంలో సీలింగ్ చట్టం వచ్చింది. 16 లక్షల ఎకరాలు మిగులు ఉందని తేల్చారు. తోటల క్రింద, ఫామ్ ల క్రింద చట్టం వర్తించదని కొంత భూమిని మినహాయించారు. దాదాపు 8 లక్షల ఎకరాలు మినహాయించగా, ఇంకా 8 లక్షల ఎకరాలు మిగిలి ఉన్నాయి. అందులో 6 లక్షల ఎకరాలు అసైన్డు భూమి పేదలకు పంచిన భూమి తిరిగి భూస్వాముల దగ్గరనే ఉందనే విషయం గమనంలో ఉందా? దాని గురించి మంత్రి గారు చెప్పవలసిన అవసరం ఉంది. మా లెక్కల ప్రకారం ఇంకా 2 లక్షల ఎకరాలు ఇంకా పెండింగులో ఉన్నాయి. అదిలాబాద్‌లో కడెం నారాయణరెడ్డి వద్ద 540 ఎకరాలు ఉన్నాయి. రాచకొండ గుట్టలు 2500 ఎకరాలు ఉన్నాయి. నేను కూడా వెళ్లి చూసి వచ్చాను. అది వివిధ కంపెనీల పేర్లతోటి ఆకుల రాజయ్య అనే వ్యక్తి ఈ భూములను కొనుగోలు చేశారు. వీరందరికీ ఈ చట్టం వర్తించదా? అలాగే అనేక మంది భూస్వాముల వద్ద అక్రమంగా లక్షలాది ఎకరాల భూములు ఉన్నాయి. వాటికి డిక్లరేషన్లు ఇచ్చారా? గ్రామాల్లో జనాభా లెక్కలు, ఓటర్ల లెక్కలు బహిరంగంగా పెడుతున్నాం. గ్రామ పంచాయతీల్లో భూములకు సంబంధించిన వివరాలు పెట్టడానికి ఇబ్బంది ఏమిటి? ఎందుకు పెట్టడం లేదు? అట్లా పెట్టాలని నా డిమాండ్. ఈ విధంగా సీలింగ్ భూములకు సంబంధించిన విషయాలను ప్రభుత్వం బయట పెట్టడం లేదు. మేము ఈ విషయాన్ని తెలుసుకొని భూముల మీదకు వెళితే, కనీసం భూములను చూడటానికి వెళ్లినా లేకపోతే ఆక్రమించుకోవడానికి వెళ్లినా అరెస్టు చేయడం, కేసులు పెట్టడం జరుగుతున్నది. నేను అనేది ఏమిటంటే ఈ అరెస్టులు, కేసులు విరమించుకొని, గతంలో పంచిన భూములు కాక ఇంకా సీలింగు భూములు ఎక్కడెక్కడ ఉన్నాయో వాటిని మేము చూపిస్తాం, వాటిని ఎప్పుడు పంచుతారని అడుగుతున్నాను.

ఉ.9.00

ఇప్పుడు కోర్టు కేసు వుందని చెప్పారు. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి సుప్రీంకోర్టులో డిసైడ్ అయ్యింది, ఇవి గవర్నమెంట్ హ్యాండ్ఓవర్ చేసుకుని ప్రజలకు పంచవచ్చునని చెప్పిన తీర్పు వుంది. కానీ దాన్ని ఇప్పటివరకూ అమలుచేయలేదు. వీటన్నింటి మీద కూడా సమాధానం చెప్పాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కట్టా వెంకట నర్సయ్య (మధిర)ః అధ్యక్షా, స్పెసిఫిక్‌గా ఒక సమస్య మొన్న జీరో అవర్‌లో నేను మాట్లాడటం జరిగింది. రెవిన్యూ మంత్రి గారు 5 వ విడత కార్యక్రమంలో ఈ సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు, అందుకు వారికి ధన్యవాదాలు. ఒకటి 5 వ విడత నాడు పరిష్కరించాలంటే కల్లూరు మండలం, లక్ష్మీపురం గ్రామంలో నాలెంక భద్రమ్మ అనే ఆవిడ వేల ఎకరాలు కలిగిన ఆవిడ 1600 ఎకరాలు 30 సంవత్సరాలకు పైగా సరెండర్ చేసి, పహాణిలో తప్పుడు పద్ధతిలో మాసూరాని ఎంటర్ చేసినందుకు, రికార్డు మార్చినందుకు ఆ పేరుతో ఇంతకాలం నుంచి ఇది ఆగుతుంది. సరెండర్ చేసినటువంటి భూమిని, లిటిగేషన్ పెట్టి ఆపు చేసిన భూమిని అక్కడ లిటిగేషన్ పెట్టారు, ఇక్కడ పేద ప్రజలందరికి లంబాడీలకు 400 మందికి 2 ఎకరాలు, 3 ఎకరాలు డబ్బులు తీసుకుని అమ్ముకున్నారు. కానీ సరెండర్ చేసిన భూమిని లిటిగేషన్ ద్వారా అమ్ముకుని డబ్బులు పోగు చేసుకున్నారు అదొక భాగం.

గత 15, 20 ఏళ్ల నుంచి ఈ గ్రామంలో లంబాడీలంతా కష్టపడి చెట్టూ,పుట్టా అంతా కొట్టి సేద్యం చేసుకుంటున్నారు. కోర్టుల్లోకి పోయి వీళ్లు ఈ భూములు మావి అని దావా వేశారు, కానీ వాళ్లకేమీ రాలేదు. ఇది లిటిగేషన్‌గా కోర్టుల్లో ఎక్కడా, ఎవరికీ స్టే ఇవ్వలేదు. కానీ ఈ రైతులు వాస్తవంగా అర్హులని ఏ కోర్టు లేకుండా, ఖమ్మం ఆర్‌డిఓ గారు ఇది ప్రభుత్వ భూమి అని నిర్ధిష్టంగా పెద్ద ఎత్తున సమీక్షించి తేల్చారు. అందుకని ఈ సమస్యని రెవిన్యూ మినిష్టరు గారు అంగీకరించారు, దీనికి వెంటనే సర్వే ప్రారంభిస్తే 4 ఎకరాలు, 5 ఎకరాలు కాదు 1600 ఎకరాలు వున్న భూమిని కొలవడానికి వెంటనే సర్వే ప్రారంభిస్తే, 5 వ విడత భూ పంపిణీ కార్యక్రమానికి అనుకూలంగా పట్టాలు పంపిణీ చేయడానికి అవకాశం వుంటుంది. దయచేసి నేను రెవిన్యూ మంత్రిగారిని కోరేదేమంటే వెంటనే దీన్ని సర్వే ప్రారంభించి, లంబాడీలకు పట్టాలు ఇప్పించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని వారికివిజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎం. నర్సింహ (ఇబ్రహీంపట్నం)ః అధ్యక్షా, ఇబ్రహీంపట్నం నియోజక వర్గంలో 4 దఫాలు పంచినటువంటి భూ పంపిణీ కార్యక్రమంలో దాదాపు 4 వేల ఎకరాల వరకు భూ పంపిణీ జరిగింది. ముఖ్యంగా ఏ భూములైతే పేదల కబ్జాలో వుండి, పేదలు సాగుచేస్తున్నటువంటి భూములున్నాయో వాటికి మాత్రం పట్టాలు ఇవ్వలేదు. ఉదాహరణకు కందుకూరు మండలం మిరకాని పేట గ్రామంలో సర్వే నెం.120/15 లో దాదాపు 650 ఎకరాల ప్రభుత్వ భూమి వుంది. ఆ భూముల్లో దాదాపు 20, 30 సంవత్సరాల నుంచి పేదలు, దళితులు నేటికి భూమి సాగుచేసుకుని వ్యవసాయం చేసుకుంటున్నారు. మేము సర్వే చేయించి, మొత్తం లిస్ట్‌లు త యారుచేసిన తరువాత అక్కడ పట్టాలివ్వకుండా కొంతమంది ఆపడం జరిగింది. అదేవిధంగా నియోజకవర్గంలో దాదాపు 5 వేల ఎకరాల ప్రభుత్వ భూమిలో పేదలిప్పుడు కాస్తులో వుండి కబ్జా చేస్తున్నారు. కాబట్టి మా నియోజకవర్గంలో ఇంకా 5 వేల ఎకరాలు పంచడానికి అవకాశం వుంది. ముఖ్యంగా ఈ మిరకాని పేట గాని, కందుకూరు గాని, తిమ్మాయపల్లె గాని, ఇటువంటి గ్రామాల్లో పంచడానికి అవకాశం వుంది కాబట్టి ప్రభుత్వం ఖచ్చితంగా ఆ భూములు పంచాలి. అదేవిధంగా ఈ 5 వ విడత భూ పంపిణీ కార్యక్రమంలో ఈ భూములు పంచడానికి అవకాశం వుంది. ఇంకొక విషయమేమంటే ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో భూములు పంచకూడదని జిఓ నెం. 1835 వచ్చిందని చెబుతున్నారు. కాబట్టి ఇప్పటికైనా దయచేసి గౌరవనీయులు రెవిన్యూ మంత్రిగారు ఖచ్చితంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో పేదలు సాగు చేసుకుంటున్నటువంటి ఈ ప్రభుత్వ భూములన్నీ సర్వే చేయించి తక్షణం వాటి మీద పట్టా సర్టిఫికెట్లు ఇవ్వవలసిందిగా తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

MR. SPEAKER : Minister garu, there are lot of supplementaries coming Sir.

శ్రీ సిహెచ్ రాజేశ్వరరావు (సిరిసిల్ల): అధ్యక్షా, గౌరవ మంత్రి గారు ఇచ్చిన సమాధానంలో 6,00,809.30 ఎకరాల విస్తీర్ణం గల భూమిని ప్రభుత్వం పంపిణీ చేసిందని చెప్పారు. ఇది పంపిణీ చేసిన మాట వాస్తవమే గాని, ఇందులో గత 30, 40 సంవత్సరాల నుండి సీలింగ్ యాక్టు క్రింద, ప్రభుత్వం బంజరు భూమిని పంపిణీ చేసే కార్యక్రమం క్రింద, కౌలు రైతులకు సంక్రమించిన హక్కుల ప్రకారం వాళ్లకు పట్టాలు ఇవ్వవలసిన కార్యక్రమం క్రింద, వివిధ భూ సంబంధిత చట్టాల అమలులో ఇదివరకే పంపకం చేయబడి, రికార్డ్ ఆఫ్ రైట్స్‌లో వాళ్ల పేర్లు నమోదు చేయబడి, అనేక సందర్భాలలో పట్టాదార్ పాస్ పుస్తకాలు కూడా ఇవ్వబడినవి, తిరిగి మళ్లీ నాలుగు విడతల్లో ప్రభుత్వం పంపిణీ చేసింది. నేను స్వయంగా చేతులారా పంపిణీ చేసాను మీ నిర్ణయం ప్రకారం. అందులో నూటికి అయిదు, మూడు శాతం కూడా కొత్తగా వారికి స్వాధీనమిచ్చిన సందర్భాలు లేవు. ఎక్కడైనా ఎవరైనా ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే, ఎంక్రోచ్‌మెంట్ చేస్తే, రెగ్యులరైజ్ చేయడం జరిగింది, అది కూడా 2,3 శాతం మాత్రమే. 95, 97 శాతం మాత్రం ఇదివరకు అనేక చట్టాల క్రింద పంపకం చేయబడినటువంటి దానినే మళ్లా తిరిగి పంపకం చేసారు, వాస్తవమేనా? అలా ఎందుకు చేసారు.?

MR. SPEAKER: Yes, let the Minister respond to this.

శ్రీ ధర్మాన ప్రసాద రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు గుమ్మడి నర్సయ్య గారు, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు, అదిలాబాద్, ఖమ్మం, నిజామాబాద్‌లలో మిగులు భూమిని ఇప్పటి వరకు ఎంత పంపిణీ చేసారని అడిగారు. తూర్పు గోదావరిలో 14,746.38 ఎకరాలు, పశ్చిమ గోదావరిలో 8,442.96 ఎకరాలు, అదిలాబాద్‌లో 49,204.27 ఎకరాలు, ఖమ్మం జిల్లాలో 30,034.21 ఎకరాలు, నిజామాబాద్‌లో 13,626 ఎకరాలు ఈ విధంగా వారు అడిగిన మేరకు ఈ 5 జిల్లాల్లో వుంది. తరువాత దీంట్లో ల్యాండ్ సీలింగ్ వరకు ఇది 1973లో వచ్చిన ఒక చట్టం. ఎక్సస్ ల్యాండ్ ప్రభుత్వానికి దఖలు పడినటువంటిది 6,03,809.30 ఎకరాల భూమి ఇప్పటివరకు ల్యాండ్‌లెస్ పూర్‌కు పంపిణీ చేయడం జరిగింది. ఈ చట్టంలో ఏముందంటే, ఇది కూడా 4 విడతలుగా జరిగింది. ఈ చట్టంలో ఏముందంటే ఒక 15 సంవత్సరాలలోపు ఒకసారి అలాట్ మెంట్ ఇచ్చినటువంటి ల్యాండ్‌లెస్ పూర్‌కు ఎక్సెస్ ల్యాండ్ క్రింద డిక్లేర్ అయిన తరువాత అలాట్‌మెంట్ ఇస్తే, 15 సంవత్సరాలలోపు ప్రభుత్వం నిర్ణయించినటువంటి నామినల్ మొత్తం అంటే చట్టంలో చెప్పబడినటువంటి మొత్తం అది మెట్ట భూమికైతే రు. 375, అదే మాగాణి భూములకైతే రు. 1250 అలాట్‌మెంట్ చేస్తే రైతు చెల్లించవలసి వుంటుంది. దురదృష్టవశాత్తూ రాష్ట్రంలో ఇట్లాంటి భూములు పొందినటువంటి సుమారు 4,82,979 గ్రామాలకు సంబంధించి, 3,71,546 మంది లబ్దిదారులు ఇలాంటి డబ్బు కూడా చెల్లించలేదు. చెల్లించకపోతే ఏమయ్యింది? చట్టంలో వున్నటువంటి ప్రొవిజన్ ప్రకారం అలాట్‌మెంట్ ఆర్డర్ అయితే ఇచ్చారు గాని, వారికి పట్టా ఇచ్చే కార్యక్రమం జరుగలేదు. ఈ విషయానికి సంబంధించి కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ఒక రికమెండేషన్ వచ్చింది. దాని ప్రకారం వీళ్లందరికీ పట్టాలు ఇవ్వాలి, టైటిల్ డీడ్‌లు ఇవ్వాలి, వీరికి పూర్తి హక్కు కల్పించాలంటే దీన్ని పూర్తిగా తొలగిస్తే దీనివల్ల ఇంతమందికి పట్టాలు ఇచ్చే దానికి అవకాశం వస్తుందని, ఇంత భూములకు కూడా పూర్తిగా హక్కులు వస్తాయని ముఖ్యమంత్రి గారు కలెక్టర్సు కాన్ఫరెన్స్‌లో వచ్చినటువంటి రికమెండేషన్‌ను, అలాగే కోనేరు రంగారావు గారి కమిటీ ఇచ్చిన రికమెండేషన్‌ను ఆమోదించి దాని మేరకు నేడు ల్యాండ్ సీలింగ్ చట్టానికి ఒక సవరణ ప్రతిపాదిస్తూ సభలో ఇంట్రడక్షన్‌కు మీరు అనుమతించారు, బహుశా ఈ రోజు మధ్యాహ్నం గాని, రేపు మధ్యాహ్నం గాని పాస్ కాబోతుంది. తద్వారా 3,71,000 మంది రైతులకు సంబంధించి, 4,82,000 ఎకరాల భూమి నేరుగా పట్టాలు, టైటిల్ డీడ్‌లు ఇచ్చే అవకాశం వస్తుంది.

ఉ.9.10

ఇకపోతే కొన్ని భూములు ఇంకా తగవులలో ఉన్నాయి అన్నారు. చట్టంలో అవకాశం ఉంది. వారు కోర్టుకు వెళ్లారు. ఎల్ఆర్‌టిలో 56,525.28 ఎకరాల భూమి 632 కేసులకు సంబంధించి ఉంది. 30,168.92 ఎకరాల భూమి అప్పిలేట్ ట్రిబ్యునల్ లో 479 కేసులలో ఉంది. 35,932.98 ఎకరాల భూమి హైకోర్టులో 874 కేసులలో ఉంది. 8,942.80 ఎకరాల భూమి 208 కేసులలో సుప్రీం కోర్టులో ఉంది. వీటిని త్వరగా పరిష్కరించడానికి ప్రభుత్వం తరఫున కరస్పాండెన్స్ చేస్తున్నాము. గవర్నమెంట్ ప్లీడర్లను ఎలర్ట్ చేస్తున్నాము. ఒక స్పెషల్ బెంచ్ కూడా పెట్టాలని రిక్వెస్ట్ చేశాము. ఇది చట్టానికి సంబంధించింది కాబట్టి దీనిని ప్రభుత్వం తన చేతిలోకి తీసుకుని చేసేటువంటి అవకాశం లేదు. సభ్యులు రాజేశ్వరరావుగారు, నరసయ్యగారు మొదలగువారు మాట్లాడారు. ప్రభుత్వ భూములకు సంబంధించి ప్రభుత్వ విధానమేమిటంటే ఈ రాష్ట్రంలో ల్యాండ్ సీలింగ్‌లోగానీ, ప్రభుత్వ భూములలో గానీ ఇతరత్రా భూములు గానీ, నిరుపేదలకు పంపిణీ చెయ్యడానికి అవకాశమున్న ప్రతి ఎకరం కూడా పంపిణీ చెయ్యాలి. ఈ నిర్ణయం ప్రకారమే ప్రభుత్వం ఇప్పటికే 6 లక్షల ఎకరాల భూమిని నాలుగు విడతలలో పంపిణీ చెయ్యడం జరిగింది.

శ్రీ నోముల నర్సింహయ్య : పట్టాలు మాత్రమే ఇచ్చారు అంతకు మించి ఇంకేమీ ఇవ్వలేదు.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: వినండి వినండి. అధ్యక్షా, ఈ రకంగా రకరకాల మాటలు మాట్లాడుతున్నారు. భూమిస్తే పట్టాలు మాత్రమే ఇచ్చారు అని. వీరికి కూడా తెలుసు భూమి అంటే కేవలం దున్నుకోవడానికి మాత్రమే కాదు. కొన్ని గ్రామాలలో పెద్ద రైతులు కూడా భూమిని దున్నుకునే సందర్భాలు ఉన్నాయి. ఈ విషయాన్ని అనేకసార్లు మనం ఈ సభలో చర్చించుకున్నాము. కానీ అవి ఎక్కడా రికార్డులలో ఉండవు. టెనెన్సీ అప్లై అవుతుందని ఒప్పుకోరు. అందువల్ల మ్యూచువల్ అండర్‌స్టాండింగ్‌తో దున్నుకుంటారు, సంవత్సరానికి ఇంతని చెల్లిస్తుంటారు. దున్నుకోవడమే భూ పంపిణీ అని మీరు భావిస్తే భూపంపిణీ అయినట్లే కదా. అన్ని గ్రామాలలో రైతులు దున్నుకుంటున్నారు. భూ పంపిణీ అది కాదు. దయచేసి తమరు ప్రభుత్వ అభిప్రాయాన్ని అర్థం చేసుకోవాలి. భూ పంపిణీ అంటే ఆ భూమి మీద యాజమాన్యపు హక్కు ఉండడం . ఆ హక్కు వచ్చేంతవరకు యజమాని కాలేడు. కాబట్టి హక్కు కల్పించి ఆ హోదా ఇవ్వడమే భూ పంపిణీ. నేడు 6 లక్షల ఎకరాలు అలా జరిగింది. మీరు హృదయపూర్వకంగా లోపల అభినందించినా బయటకు చెప్పలేరు. మీ బాధ నాకు తెలుసు. ఖమ్మంలో కొన్ని ఎకరాల భూమి ఉంది. దానిని పంపిణీ చెయ్యడం లేదు అని మీరు చెప్పారు. నరసయ్యగారు ఎసైన్‌మెంట్ కమిటీ ఒకటి ఉంది. దానికి మీరే ఛైర్మన్‌గా ఉన్నారు. ప్రతి విడతకూ పంపిణీ చెయ్యాలన్న టార్గెట్ మనకు ఉంది. రంగారావు కమిటీ పేదలకు అనుకూలంగా ఇచ్చిన రికమండేషన్స్‌ను ప్రభుత్వం ఆమోదించింది. కాబట్టి వాటన్నింటినీ మనందరం కలిసి సక్రమంగా పంపిణీ చేద్దాం. ప్రభుత్వ విధానంలో ఏదైనా లోపం ఉంటే మాకు చెప్పండి. ఎక్కడైనా అర అంగుళం భూమి పంపిణీకి ఉన్నా నెక్స్ట్ ఫేజ్‌లో పెట్టి పంచే ఏర్పాటు చేద్దాం . ఈ అభిప్రాయంతో మేము ఎక్కడా విభేదించేది లేదు. ఇది ప్రభుత్వ లక్ష్యం . 5 వ విడత, 6వ విడత, 7వ విడత ఎన్ని విడతలుగానైనా సరే చివరి అంగుళం వరకూ భూమిని పంచుదాం . చిన్న చిన్న హర్డిల్స్ ఏమైనా ఉన్నా వాటిని తొలగించే ప్రయత్నం చెయ్యండి. మీకు ప్రభుత్వం నుండి పూర్తి సపోర్టు వస్తుంది. దీనికి ఆర్‌డివో కన్వీనర్, సంబంధిత ఎమ్.ఎల్.ఏ ఛైర్మన్ గా వ్యవహరిస్తారు. వివిధ పార్టీలకు సంబంధించినవారు సభ్యులుగా ఉంటారు. చట్టపరమైన అవరోధాలు లేకుండా వ్యవసాయ యోగ్యమైన భూమి ఎక్కడ ఉన్నా పంపిణీ చెయ్యడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది. 8 లక్షల ఎకరాల భూమి ఇంకా ఉందని గుమ్మడి నరసయ్యగారు అంటున్నారు. మీరు బీదలకు భూమివ్వాలని వారికి అనుకూలంగా చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు. మీకంటే చిత్తశుద్ధితో ఈ ప్రభుత్వం పనిచేసి భూ పంపిణీ చేసి

రుజువు చేసింది. ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరిలో భూములున్నాయంటున్నారు అవన్నీ పంపిణీ చేసేద్దాము. మీరు ఒక్కొక్క కేసును స్టడీ చేశామంటున్నారు. మీరు స్టడీ చేసిన ప్రతి కేసూ నాకు ఇవ్వండి. కలెక్టర్లకు ఆదేశాలిచ్చి నెక్ట్స్ ఫేజ్‌లో పెట్టిద్దాము. ఆక్రమించే కార్యక్రమం చెయ్యకండి. అది ఈ సమాజంలో ఘర్షణ క్రియేట్ చేసే పని. ఈ పనిని సమాజం కూడా మెచ్చడం లేదు. అక్రమించడాన్ని ఎలా చేస్తే అసలు ఈ ప్రభుత్వమెందుకు? ఈ చట్టాలు ఎందుకు? ఈ వ్యవస్థ ఎందుకు? ఈ విధంగా ఎవరిదారిన వారు ఆక్రమించుకుంటూ పోతే ఈ వ్యవస్థ ఎక్కడికి పోతుందో మీకు మాత్రం తెలియదా? చట్టసభలకు ఎన్నికైన మీరు ఆక్రమించడం అనే మాట తలవడమే పొరపాటని మీకు మనవి చేస్తున్నాను. ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురండి, శాసన సభలలో నిలదీయండి. కానీ మీకంటే ఈ ప్రభుత్వమే ముందుంది. 60 ఎకరాలు కాదు లక్ష ఎకరాలున్నా పంపిణీ చెయ్యడానికి మేము సిద్ధం . అందుచేత ఇందులో డిస్‌ప్యూట్ ఎక్కడ ఉంది? యోగ్యమైన భూమి ఉంటే మీరు చూపించండి, మీరు చూపించింది అంతా పంపిణీ చేసే పనిలో మేమున్నాము. మీరు ఎక్కడైనా ఫలానా కేసులో ఫలానా స్థాయిలో ఉన్న వ్యక్తి మోసం చేస్తున్నాడు అని స్పెసిఫిక్‌గా ఉంటే చెప్పండి దానిమీద వెంటనే ఆర్డర్స్ ఇస్తాము. విధానపరంగా భూమిని పంపిణీచెయ్యడానికి ఎటువంటి అరమరికలు లేకుండా ఆఖరు ఎకరం వరకూ పంచడానికి ఈ ప్రభుత్వం స్థిరమైన నిర్ణయంతో ఉంది. చిన్న చిన్న లోపాలు ఎక్కడైనా ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకురండి. ఉన్నత స్థాయిలో దానిమీద ప్రభుత్వం ఇంటర్వీన్ అవుతుంది.

శ్రీ పి. దొరబాబు (పిఠాపురం): అధ్యక్షా, మా నియోజకవర్గంలో గొల్లప్రోలు మండలం చెందుర్తి గ్రామంలో 500 ఎకరాల భూమి ఉంది. అక్కడ పేదలకు పట్టాలివ్వాలనే ఉద్దేశ్యం తోటి అక్కడ ఎమ్ఆర్‌వో గారు, కలెక్టరుగారు ఆదేశాలివ్వడం జరిగింది. పిఠాపురం నియోజకవర్గంలో రఘురాం అనే పేరు గల వ్యక్తి షుగర్ ఫ్యాక్టరీ కొన్నారు. కానీ అది 7,8 సంవత్సరాలనుండి మూతపడి ఉన్నది. ప్రస్తుతం దానిని మేము తెరిపిస్తామని 200 ఎకరాలు కావాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఆ ఫైల్ మీద మంత్రిగారు ఏ రకంగా నిర్ణయం తీసుకున్నారో చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఇంకొక విషయ ఏమంటే సార్ సామర్లకోటలో ఒక షుగర్ ఫ్యాక్టరీని మహారాజావారు 99 సంవత్సరాలకు లీజుకు ఇచ్చారు. 99 సంవత్సరాల లీజు అయిపోయింది. మళ్లా మొన్న వాళ్లకే ఇవ్వబోతున్నారు. సార్, దానిని పేదవాళ్లకి పట్టాలకింద ఇస్తే బాగుంటుందని మంత్రిగారికి తమ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ గుమ్మడి నరసయ్య : అధ్యక్షా, మంత్రిగారు చాలా ఎక్కువ వివరణ ఇచ్చారు. కానీ నాకు కావల్సినటువంటి సమాధానం రాలేదు. నేను అడిగిందేమంటే ఇప్పుడు ఉన్నటువంటి భూమి విషయంలో సీలింగ్‌కు సంబంధించినటువంటి భూమి క్లియర్ అయింది. కానీ పట్టాలు ఇవ్వలేదు కనుక భూమి భూస్వాముల వద్దనే ఉండిపోయింది. తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలలో ఉన్న భూమిని హాండోవర్ చేసుకుని ప్రజలకు పంచమని సుప్రీం కోర్టులో తీర్పు వచ్చింది. దానికి సంబంధించి ఏం చేశారో చెప్పలేదు. భూమిని పంచడమంటే దున్నే భూమిని పంచడం కాదు యాజమాన్యంలో ఉంటే చాలు అని మంత్రిగారు అన్నారు. రాచకొండ గుట్టలు అన్నీ ఎవరి యాజమాన్యంలో ఉన్నాయి? వాటిని అమ్మినదెవరు? కొన్నదెవరు? ఇప్పటిదాకా అక్కడున్న ప్రజలు వ్యవసాయం చేసుకోడానికి ఆక్యుపై చేసుకోలేదు. వాళ్లకు పట్టాలు కూడా ఉన్నాయి. సీజన్‌లో అక్కడ పండే సీతాఫలాల రాబడి మీదనే వారు బ్రతుకుతారు. అలాగే రోజూ వారీ కట్టెలమ్ముకొని బ్రతుకుతారు. వారి యాజమాన్యంలో ఉండే కొండలని ఎవరు అమ్మారు? ఎవరు కొన్నారు? దీని గురించి మంత్రిగారిని సమాధానం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా ఖమ్మం జిల్లాకు సంబంధించి

వెంకట నరసయ్యగారు చెప్పినట్లుగా మా కాన్‌స్టిట్యూయన్సీలో కూడా భూమికి సంబంధించి చర్చ వచ్చింది. కరసా రంగారావు, దుర్గాప్రసాద్‌రావు, వెంకటేశ్వరరావు అనే వాళ్ల దగ్గర 7 వేల ఎకరాలు ఉన్నాయి. ఇవన్నీ గిరిజనుల చేతుల్లో ఉన్నాయి. కానీ వారి చేతికి ఇంతవరకు పట్టాలు ఇవ్వలేదు. నా వయసు ఇప్పటికి 49 సంవత్సరాలు. మా తాత కాలంనాటి భూమి అది. మా తాత 105 సంవత్సరాలకు చనిపోయాడు. ఆ భూమి ఇప్పుడు నాకు సంక్రమించింది. దానికి ఇప్పటి వరకు పట్టాలు, హక్కులు లేవు. ఎందుకు ఇవ్వడం లేదని అడిగితే సీలింగులు ఇచ్చామని అంటున్నారు, సీలింగులు తేలడం లేదు. ఇది నాఒక్కడి పరిస్థితే కాదు, మా ప్రాంతంలో ఉండే అందరి పరిస్థితి.
ఉ.9.20

ఇప్పుడు మంత్రిగారు ఏమంటున్నారు మీరు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారా, వారు మమ్ములను అప్‌సెట్ చేస్తూనే మీరు ఆక్రమించుకుంటున్నారు, ఆక్రమించుకుంటే తప్పు అని అంటున్నారు. మీకు చూపేటందుకు ఆక్రమించుకొన్నా కాని ఆక్రమణ అవుతుందా? ఆక్రమించుకుంటారు కాబట్టి కేసులు పెడతాము అరెస్టు చేస్తామని అంటున్నారు, ఇది ఎట్లా కరెక్టు .?ఇప్పటి దాకా భూములకు సంబంధించి విషయాలు చెప్పలేదు అన్నట్టు, చాలా సందర్భాలలో చెప్పాము. చాలా వివరాలతోటి అధికారులకు దరఖాస్తులు పెట్టాము. మంత్రులకు వచ్చినాయి. ఇప్పటి దాకా పట్టించుకున్న పాపాన పోలేదు. మా చిత్తశుద్ధిని పరిధిలోకి తీసుకొని ఆ విధంగా పట్టించుకొనే ప్రయత్నం చేయండి. కేసులు పెట్టి, అరెస్టు చేసే దాని కన్నా.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ అసలు పోరాటలు అవసరం లేదు, పంపిణీ మేము చేస్తామని వారు అరిచేతిలో వైకుంఠం చూపించినట్లుగా వారు చెప్పినారు. మేము అందరం చాలామంది రాజేశ్వరరావుగారు లాంటి వారు పుట్టివుండవచ్చు 1946 అంటే 67 సంవత్సరాలు నుంచి దున్నే వాడిదే భూమి వచ్చింది. భూపోరాటాలు లేకపోతే పంపిణీ లేదు. ఈరాష్ట్రంలో జమిందారి, జాగీర్‌దారి వ్యవస్థని కూకటివేళ్లతో పెకిలించి భూపోరాటాలు ఉద్యమాలు. భూపోరాట త్యాగాలు జరిగాయి. చరిత్ర ఒకసారి తిరగతోడితే ఒకసారి గమనిస్తే పరిగణలోకి తీసుకుంటే మంచిది. పోరాటాలు లేకపోతే చట్టాలు రాలేదు. కౌలుదారి చట్టం, అసైన్‌మెంటు చట్టం, భూ సంస్కరణ చట్టం, ఏ చట్టాలు వచ్చినా పేద వాళ్ల త్యాగాలు శ్రమధారపోయకుండా చట్టాలు రాలేదు. ప్రభుత్వం గమనిస్తే, గుర్తిస్తే మంచిది. ఈ ప్రశ్నకు సంబంధించి మంత్రిగారి సమాధానంలో 6,03,809 ఎకరాలు వారు పంపిణీ చేశారని చెబుతున్నారు. దీనికి సంబంధించి చాలావరకు స్వాధీనంలో ఉన్న భూమినే పంపిణీ చేశారు అయినా కూడా మంచిదే. ఎందుకంటే వాళ్లకు కనీసం రెగ్యులరైజ్ అయినాయి. ప్రభుత్వం ఏమి చెప్పింది ఈ ప్రభుత్వ భూములు చాలావరకు అన్యాక్రాంతం అయినాయని చెప్పారు. ముఖ్యమంత్రిగారు సభలో చెప్పారు. అన్యాక్రాంతం అయిన భూములన్నిటిని స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటివరకు తిరిగి ఏమైనా మళ్లీ ప్రజలకు పంపిణీ చేశారా?లేదా? నేను స్పెసిఫిక్‌గా క్వొశ్చన్ అడుగుతున్నాను. అలాగే 1973లో భూసంస్కరణల చట్టం వచ్చింది. ఈ చట్టం వచ్చిన తరువాత ఆ చట్టం వివాదాస్పదం అయినది. హైకోర్టులో తెల్లకాగితం మీద రాసుకున్న దస్తావేజులు చెల్లుతాయని తీర్పు వచ్చిన తరువాత సుప్రీం కోర్టుకు వెళ్లారు. 1980లో సుప్రీం కోర్టు ఈ భూసంస్కరణల చట్టానికి సవరణ తేవాలని తీర్పు ఇచ్చింది. అసలు గతంలో వున్న తెలుగుదేశం ప్రభుత్వానికి కాని కాంగ్రేస్ ప్రభుత్వానికి కాని ఎవరికి చిత్తశుద్ధి లేదు. భూసంస్కరణల చట్టానికి సవరణ తీసుకొని వచ్చివుంటే అనేక కేసులు అన్ని కూడా పరిష్కారం అయ్యేవి. ఇవాళ్టికి 30 సంవత్సరాలు అవుతుంది. భూసంస్కరణల చట్టానికి సవరణ తేనందువల్ల ట్రిబునల్‌లో కేసులు పెండింగ్‌లోవుంటున్నాయి.కోర్టులలోపెండింగ్‌లో వుంటున్నాయి. అసలు ఈ సమస్య

పరిష్కారం కాకుండా పెండింగ్ ఉండడానికి మీరు కారకులు కాదా అని నేను అడుగుతున్నాను. ఇప్పటికి కోనేరు రంగారావుగారి కమిటి చేసిన సిఫార్సుల విషయంలో అసలు మీరు ఏమి చెబుతున్నారు,? మేము హైకోర్టులో బెంచి వేయమన్నాము . ట్రిబ్యునల్‌లో కేసులు పరిష్కారం చేయమని కాగితాల మీద రాస్తే అయ్యేది కాదు. దీనిమీద సీరియస్‌నెస్ లేకపోతే సమీక్ష లేకపోతే పట్టింపు లేకపోతే మాటలకే పరిమితం అయితే పరిష్కారం కావు. దానివల్ల ప్రభుత్వం చిత్తశుద్ధిని కనపర్చాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, గుమ్మ డి నరసయ్యగారు రెండు, మూడు కేసులకు సంబంధించి కోట్ చేశారు. ఇవి అన్ని కోర్టులో క్లియర్ అయినప్పటికి కూడా యజమానులు దగ్గర ఈ భూమి వుంది పంపిణీ చేయలేదని, ఆ వివరాలు వారి దగ్గర తీసుకుంటాము. పంపిణీ కార్యక్రమం చేస్తాము. వారి నియోజకవర్గం అయితే వారినే బెనిఫిషరీస్‌ను ఐడింటిపై చేయమనండి, ప్రభుత్వం ఇచ్చిన గైడ్‌లైన్సు నార్మ్స్‌లో పంపిణీ చేస్తాము. ఇతర శాసన సభ్యులు వారి ప్రాంతాలలో ఇట్లాంటివి ఎక్కడైనా వుంటే దయచేసి వారు కూడా మా దృష్టికి తీసుకురావలని వచ్చేసారి పెద్దఎత్తున భూ పంపిణీ ప్రభుత్వం చేస్తుందని మనవిచేస్తున్నాను. చాడా వెంకటరెడ్డిగారు ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని సవరణ చేయాలని అన్నారు. ఈ అంశం మీద పెద్ద డిబేట్ జరగవలసిన అవసరం వున్నది. ఈ చట్టం 1973లో వచ్చింది సుమారు 45 సంవత్సరాలు అయినది. ఈ 45 సంవత్సరాలలో వచ్చినటువంటి మార్పులు ఇప్పుడు అవసరాలకు తగ్గట్టుగా సవరణ లేదా అనే విషయం పెద్ద ఎత్తున అన్ని సెక్షన్సు మీద డిబేట్ జరగవలసిన అవసరం వున్నది. అది కేవలం ఒకరి అభిప్రాయంతో కూడా చట్టాన్ని తీసుకురావడం అనేది సాధ్యం కాదు. గడిచిన కాలంలో ఈచట్టానికి సవరణలు రాలేదు. ఈ అంశం ఇప్పుడు సాధ్యం కాదు. తరువాత సందర్భం వచ్చినప్పుడు ఆలోచన చేద్దాము. దొరబాబుగారు ఆ ప్రాంతంలో వున్నటువంటి ప్రభుత్వ భూమి ఇతర షుగర్ ఫ్యాక్టరీస్‌కు దానికి కేటాయించడానికి అక్కడ ప్రయత్నం జరుగుతున్నదని చెప్పారు. ఈ సమాచారం ల్యాండ్ సీలింగ్‌కు సంబంధించిన ఆన్సర్‌తో రావడం జరిగింది . నాకు స్పెసిఫిక్‌గా దానికి సంబంధించిన సమాచారం లేదు. వారు చెప్పినట్టు ఆ భూముల వివరాలు నాకు ఇస్తే అది ఇతర ప్రయెజనాలకు కాకుండా విశాల ప్రయోజనాల కోసం దృష్టిలో పెట్టుకుని మాత్రం చర్యలు తీసుకోవడం అవుతుంది. ఆ వివరాలను నాకు అందించమని కోరుతున్నాను. దానికి సంబంధించి అవసరమైన సందర్భంలో వారికి కూడా కమ్యునికేట్ చేయడానికి నాకు ఏమి అభ్యంతరం లేదని మనవిచేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహలయ్య: అధ్యక్షా, మంత్రిగారి దగ్గర నుంచి పూర్తి సమాచారం వస్తుందని అనుకున్నాను. ఈ ప్రశ్నకు సంబంధించి డి. అండ్ ఇ. ఎఫ్, రెండింటికి సంబంధించి 1,31,569 ఎకరాల 98 సెంట్లు ల్యాండ్ సంబంధించి కోర్టులో పెడింగ్‌లో వుందని చెబుతున్నారు. 1973లో చట్టం అయిన తరువాత ఒక సంవత్సరం వరకు డిక్లరేషన్ దగ్గర ఇసుకలో నీళ్లు పోస్తే మాయం అయినట్లుగానే భూమి అంత కూడా రికార్డులలో మాయం అయిపోయింది. అది అందరికి తెలుసు, అటుపోతే టైమ్ వేస్టుఅవుతుంది. ప్రభుత్వం వైపు నుంచి ప్రజల కోసం వాదించే న్యాయవాదులు ఉన్నారు. అసలు సుప్రీం కోర్టుకు కూడా భూస్వాములే పోయింది. హైకోర్టుకు పోయింది వాళ్లే, ఇప్పుడు ఎల్.ఆర్‌లో పెండింగ్‌లో ఉన్నాయి వాళ్లవే. ఇప్పుడు ప్రజల పక్షాన న్యాయవాదులు ఉన్నారు. సుప్రీం కోర్టులో రిజర్వు ఫర్ జడ్జిమెంటు ఎన్ని ఉన్నాయి? ఆర్గ్యుమెంట్సు కోసం ఎన్ని ఉన్నాయి? 30 సంవత్సరాల దాకా న్యాయం రాకుండా పోతే న్యాయం చేయడం అనేది సత్వర న్యాయం అనేది న్యాయం చేసినట్టు, న్యాయం ఆలశ్యం చేసినా అందరు అంటారు తమరికి బాగా తెలుసు, జస్టిస్ డిలేడ్ జస్టిస్ డినైడ్, దీనికి మీరు చేస్తునటువంటిది తోడు దొంగలు అనుకుంటున్నారా అవునా? కాదా చెప్పండి హైకోర్టును మీరు స్పెషల్ బెంచి ఏర్పాటు చేయవలసిందిగా కోరామంటున్నారు. ఆంధ్రప్రదేశ్

హైకోర్టుకు ఎయిర్ జర్నీ ఎన్ని గంటలు పోవాలి? రోడ్డు జర్నీ ఎన్ని గంటలు పోవాలి. అసలు మీకు చిత్తశుద్ధి వుందా? 33 సంవత్సరాలు దాటిపోయిన తరువాత హైకోర్టును కోరడం అనేది ఏమిటి? అసలు భూయజ్ఞం చేసే కమిట్‌మెంటు ఉన్న వాళ్లు కదా ఎందుకు అవడంలేదు? ఏమైనా రెవ్యూ చేసినారా? హైకోర్టులో ఏ స్థాయిలోవుంది? మీరు స్పెషల్ బెంచి వేయించడం, పార్లమెంటు ఈజ్ సుప్రీం, పార్లమెంటులో 35 మంది అధికార పార్టీకి సంబంధించిన పార్లమెంటు సభ్యులు ఉన్నారు. మీ ఎఫర్ట్సు ఏమిటి? కేసుల పెండింగ్ చెప్పండి, భూమి పట్టా ఇచ్చి సర్టిఫికెట్ ఇస్తే పంచినట్లా నేను కాదనడంలేదు. మీరు చాలా చాకచక్యంగా నిర్వర్తించే మంత్రివర్యులు నేను కాదనను. అసైన్‌మెంటు కమిటి అంటారు. నా నియోజకవర్గంలో అట్లూరులో 80 మంది పేదలకు ఎప్పుడో భూమి ఇస్తే వాటి పట్టాలు పెట్టుకొని వుంటే అదే ఇళ్ల స్థలాల భూమి వేరే వాళ్లు పొలాలు చేస్తూ వుంటే మీ ఎంఆర్ఒ పోయి అడుగులకు మడుగులు ఒత్తూతు నేను పై న చెబుతాను అంటూ అది చెప్పేటటువంటిది వినేవాళ్లు వుంటే ఎక్కడ అమలు అవుతాయండీ, అందుకని నేను స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను చెప్పండి.

శ్రీ సిహెచ్.వెంకటరావు (పాయకరావుపేట): అధ్యక్షా, పాయికరావుపేట నియోజకవర్గంలో నక్కపల్లి మండలంలో డి.ఎల్.పురంలో 102 ఎకరాలలో దళితులు గత 20,30 సంవత్సరాల నుంచి వుంటున్నారు. వాళ్ల తాలుకా పట్టాలు ఇస్తే అక్రమంగా రిజిస్ట్రేషన్ చేస్తే దాని మీద ఇదే శాసన సభలో చర్చిస్తే ఆ రిజిస్ట్రేషన్లు క్యాన్సిల్ చేయడం జరిగింది. మంత్రిగారు మీరు అసైన్‌మెంటు కమిటి చైర్మన్ అక్కడ మీరు చూసుకోండని సమాధానం చెప్పారు.

ఉ. 9;30

కాని ఈ రోజు వరకు కూడా పట్టాలు ఇవ్వ లేదు. దానికి అధికారులు ఏమి చెబుతున్నారంటే సిఆర్‌జడ్‌లో వుందని కుంటిసాకులు చెబుతున్నారు. కన్‌స్ట్రక్షన్ చేసుకోవడానికి సిఆర్‌జడ్ ఎఫెక్టు వస్తాది. కాని, బీద వారు వుండడానికి, పట్టాలు ఇవ్వడానికి అది నా సబ్‌మిషన్ సార్, ఇంకొక్కటి ఏమిటంటే సిఆర్‌జడ్‌లో 50 ఎకరాలే వుంది. ఇంకా atleast మిగతా 50 ఎకారాలు కూడా ఇవ్వలేదు. అసైన్‌మెంట్ కమిటీ ఛైర్మన్‌లకు మంత్రి గారు లాస్టు టైమ్ కూడా చెప్పారు. మేము ఉత్సవ విగ్రహాలలాగ వుండడానికే గాని, మాకు అయితే మంత్రి గారు సహకరించడం లేదు. ఇటువంటి పరిస్థితులలో మంత్రి గారు ఎస్‌రాయవరం మండలంలో మేడి కొండ అని 400 ఎకరాలు ఒక ఆసామి దగ్గర వున్నది. గతంలో కూడా నేను జీరో అవర్‌లో లేవనెత్తాను. అక్కడ వున్న 21 మంది దళితులకు మొదటి ఫేస్‌లో ఇచ్చారు. possession ఇవ్వలేదు. మొన్ననే ఉద్యమాలు చేసి, గొడవలు చేస్తే possession ఇచ్చారు. అక్కడ వున్న 400 ఎకరాలు కూడా మిగతా వారికి భూ పంపిణీలో ఇస్తే, హక్కు చేస్తున్నదో దానికి అడుగుతున్నాను. దానికి అక్కడ వున్న ఒక కాంగ్రెసు నాయకుడి చేతిలో వుంది. కాబట్టే, అది జరుగడం లేదు. అది గనుక జరిగినట్లైతే మాత్రం బాగుంటుందని నేను అడుగుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాద రావు: అధ్యక్షా, ఇది నేను అనుబంధ ప్రశ్నలో చెప్పడం జరిగింది. యల్‌ఆర్‌టిలు ఎన్ని వున్నాయి. అప్పిలేట్ ట్రిబ్యునల్‌లో ఎన్ని వున్నాయి. హై కోర్టులో ఎన్ని, సుప్రీం కోర్టు లో ఎన్ని వున్నాయనేది చెప్పడం జరిగింది. కేసులలో జడ్జిమెంట్‌కు క్లియర్ అయినవి, ఆర్గుమెంట్స్ క్లియర్ అయినటువంటివి అసలు ఆర్గుమెంటే ప్రారంభించనటువంటి వివరాలు నోముల నర్సి ంహయ్య గారు అడిగారు. అంత డిటేల్స్ సాధారణంగా ఇది కోర్టుల నుంచి తెప్పించాల్సింది, గనుక దానికి కొంత సమయం పడుతుంది. ఆ వివరాలు

కావాలంటే తర్వాత ఆ వివరాలు అందించడానికి నాకు ఏమి అభ్యంతరం లేదు. ప్రభుత్వం over allగా ఒక విధానం చూచినప్పుడు మీకు స్పష్టంగా అర్థము అవుతుంది. ఈ ప్రభుత్వం మిగులు భూములు అంటు ల్యాండ్ సీలింగ్ సర్ప్లస్ భూములు గాని, ప్రభుత్వం భూములు గాని, ప్రభుత్వ భూములు పంపిణీ చేసి బీద వారికి హక్కులు ఇవ్వాలనే దాని మీద ప్రభుత్వానికి పూర్తిగా చిత్తశుద్ధి వుందనేటటువంటి అంశం మీకు అర్థం అవుతూనే చిత్త శుద్ధి లేదనే మాట చెప్పడానికి మీరు ప్రయత్నం చేస్తున్నారు. నేడు తీసుకొచ్చిన సవరణలు చూడండి. ఈ సభలో కూడా రెండు, మూడు చట్టాలకు సంబంధించి సవరణలు తీసుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. ఒకటి ల్యాండ్ సీలింగ్‌కు సంబంధించినది, రెండవది అసైన్‌మెంటు భూములకు సంబంధించినటువంటిది. ఇంక్కొకటి తెలంగాణ టెనెన్సీ యాక్టుకు సంబంధించినటువంటిది. ఇవన్నియు కూడా పేద వారికి హక్కులు కల్పించి, మరింత విస్తీర్ణా న్ని పేద వారికి అందించేసి వారిని యాజమానులుగా చేసే ప్రయత్నంలో భాగం తప్ప ఇంక్కొక్కటి కాదని, మీకు మనవి చేస్తు తెలియజేస్తున్నాను. నోముల నర్సయ్య గారు గాని, ఇంకొకరు గాని ప్రభుత్వ చిత్త శుద్ధిని ప్రశ్నించడమో, కాకపోతే దానికి చెడ్డను ఆపాదించడమో కరెక్టు కాదని, నేను మనవి చేస్తున్నాను. ఇది ఎంత మాత్రం సమంజసం కాదని, నేను వారికి మనవి చేస్తున్నాను. ప్రత్యేకంగా వెంకట రెడ్డి గారు ఇతర సభ్యులు వారి వారి నియోజక వర్గాలలో భూమికి సంబంధించి కొన్ని అభిప్రాయాలు వ్యక్తం చేశారు. సిఆర్ జడ్‌లు వున్నవి అవి ఇవ్వడానికి వీలు పడవు అని అంటున్నారు. మిగతా ఎక్స్‌టెంట్ ఇవ్వమని అంటున్నారు. తప్పకుండా 6th phaseలో ల్యాండ్ పెడుదాము. సిఆర్‌జడ్‌లో వున్నటువంటిది క్లారిటీ వచ్చేంత వరకు కాకుండా మిగులు వున్నటువంటి భూమిని వెంటనే పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేయమని వారికి ఆదేశించడం జరిగినది. రాష్ట్రం వ్యాప్తంగా వున్న గౌరవ శాసన సభ్యులందరికీ నేను విజ్ఞప్తి చేస్తున్నాను. మీ మీ ప్రాంతాలలో ఎక్కడైన మా దృష్టికి రానిది, మీ దృష్టికి వచ్చినది వుండి వుంటే, వెంటనే మాకు సమాచారం అందించాలని, 5వ విడతలో పెద్ద ఎత్తున పంపిణీకి, అటు గిరిజనులకు సంబంధించినటువంటి అటవీ భూములు కాని, ఇతర ల్యాండ్ సీలింగ్ భూములు గాని, ప్రభుత్వ భూములు గాని అన్ని భూములను పంపిణీ చేసే కార్యక్రమము పెద్ద ఎత్తున ప్రభుత్వం చేయాలనే ప్రయత్నానికి ఏర్పాట్లు జరుగుతున్నవి. దీనికి సహకరించమని వారిని కోరుతున్నాను. ఈ దిశగా ప్రభుత్వం ఎక్కడ కూడా వెనుకంజ వేసే అవకాశమే లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఈ 73 భూసంస్కరణ చట్టం వచ్చిన దానికి మేము మాట్లాడే దానికి చాలా దగ్గరి సంబంధం వుంది. 4,000 మందిని రక్తతర్పణం చేసి 10,00,000 ఎకరాలు పంచిన తర్వాత దాని ఆధారంగా భూ సంస్కరణల చట్టం ముసుగులో వచ్చింది. అందుకే మంత్రి గారు అన్నింటిని డిటేల్‌గా తెప్పించుకోవాలంటున్నారు. నెల నెల జీతాలు మాత్రం ఎవరికి ఆగడం లేవు. అందుకని ఈ ప్రభుత్వం కోర్టులను అడ్డం పెట్టింది. ఇంతకు ముందు రాజు గారు వున్న లంకలో పుట్టినవి అన్ని రాక్షసులే. పెద్దల కొమ్ము కాయడానికి మీరు వున్నారు. మీకు చిత్త శుద్ధి వుంటే కోర్టు కేసుల వివరాలు తెప్పించేవారు. మంత్రి గారు చెబుతున్నారు, మాది చాలా గొప్పగా వుందండి. కోనేరు రంగా రావు గారు ఇచ్చిన సిఫారస్సులను అమలు చేయడానికి 10496 అన్నింటికి అని తెచ్చిపెట్టినారు. వాటిని ఏమి చేశారు? డి. సాంబ శివ రావు గారిని స్పెషల్ ఆఫీసర్‌గా వేశారు. ఆయనను అడిగితే ఎన్ని అధికారాలు వున్నాయో, ఎంత చెప్పుతున్నాడో, ఆ సియల్‌ఆర్ ఆఫీసుకు పోతే తెలుస్తుంది. ఇల్లు శుభ్రత చూస్తే, ఇల్లాలు తీరు తెలుస్తుంది. ఇల్లు శుభ్రతకు, ఇల్లాలికి రెండింటికి సంబంధం వుంటుంది. మీ కథ అంత రంగారావు గారి సిఫారస్సుల అమలు వద్దనే తేలిపోయింది. అందు కోసమని నేను చెబుతున్నది ఒకటే ఇప్పుడు వున్న పరిస్థితులలో మీ భూసంస్కరణల చట్టానికి సంబంధించి, భూ పంపిణీకి సంబంధించి దానిని ఎన్నికల కోసం ఆట

అడుకుంటున్నారు. ఓట్ల కోసం రాజకీయం చేస్తున్నారు. అందుకని భూమి మొత్తం ఎక్కడికక్కడ మాయం చేసి, భూస్వాములకు కొమ్ము కాస్తూ, పేదల భూములు లాక్కొని పెద్దలకు ఇస్తూ, రకరకాలుగా భూమిని పెద్దలకు సంబంధించి చేశారు తప్ప పేదల భూములు గుంజుకుంటున్నటువంటి దుర్మార్గమైనటువంటి ప్రజా వ్యతిరేక రెవిన్యూ అధికారుల తీరు, ఆడిస్తున్న మీరు, నాటకం మీరు అడిస్తున్నారు. వారు అడుతున్నారు. దీనికి నిరసనగా సిపియం పార్టీ నిరసిస్తూ వాకౌట్ చేస్తుంది.

(సిపియం సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ చాడా వెంకట రెడ్డిః అధ్యక్షా, భూమికి సంబంధించిన సమస్య మంత్రి గారు పూర్తిగా ఏదైతే వుందో, నేను మొదట చెప్పినట్లుగా భూమి సమస్య అనేటువంటిది మేము ఏదో బ్రహ్మాండంగా పంపిణీ చేస్తున్నామని చెప్పారు. అసలు నిజంగా చెప్పలంటే ఈ భూ పోరాటాలకు సంబంధించి అనేక మంది భూపోరాటాలలో అమరులైనటువంటి, త్యాగాలు చేసినటువంటి చరిత్ర కమ్యూనిస్టు పార్టీలకు, వామ పక్షాలకు వుంది. ఈ మధ్యనే ముదిగొండలో భూ యుద్ధంలో 7 మందిని బలిగొన్నది. ఇప్పటికి కూడా భూ పోరాటాలు ప్రతి చోట ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ రోజు అసైన్డ్‌మెంట్ చట్టాలు, కౌలుదారీ చట్టాలు, భూ సంస్కరణ చట్టాలు కమ్యూనిస్టు పార్టీ పోరాటాల వల్ల వచ్చాయి. ఈ పోరాటాలను తక్కువ అంచనా వేసి, ఏదో మేమే చేస్తున్నామని భూ యజ్ఞమని, ఇంకొక యజ్ఞమని చెబితే, దానిని ప్రజలు ఎవరు విశ్వసించరు. అసలు భూమి నినాదాలు తెచ్చిందే కమ్యూనిస్టు పార్టీ అని తమ ద్వారా నేను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ రోజు భూ సంస్కరణల చట్టానికి సవరణలు తీసుకొచ్చేందుకు కూడా దమ్ములు లేవు. ఈ ప్రభుత్వాలకు చేత కావడం లేదు. ఈ రోజు వరకు కూడా వీరు భూస్వామ్యుల పక్షాన ఆలోచన చేస్తున్నారు తప్ప పేద పక్షాల పట్ల ఆలోచన చేయడం లేదు. ఈ రోజు వరకు 35 సంవత్సరాలు గడిచినా ట్రిబ్యునల్‌లో కేసులు పెండింగ్‌లు, హై కోర్టులో, సుప్రీం కోర్టులో కేసులు పెండింగ్‌లో వున్నాయంటే, ఏమి చేస్తున్నారు అధ్యక్షా? వీరు చట్టాలతో అడుకుంటున్నారా? చుస్తూ వూరుకుంటున్నారా? భూ సంస్కరణ చట్టాలు, భూస్థాపితం అయిపోయినవి. వున్న వారికి చట్టాలు చుట్టాలుగా మారిపోయినవి. చట్టుబండలు అయిపోయినవి, అవి అక్కరకు రాకుండ అయిపోయినవి, పేదలకు శాపాలుగా మారిపోయాయి తప్ప పెద్దలకు ఈ చట్టాలు వరాలుగా మారిపోయినవి. అందువల్ల ఈ ప్రభుత్వాలు భూ పంపిణీలో వైఫ్యలం చెందుతున్నాయి. మరి వున్న వారికి ఏదైతే వుందో, తాకట్టు పెట్టడానికి వున్న వారికి భూములు కాపాడడానికి లేదా ఈ రోజు కూడా మేము అనేక భూ పోరాటాలు చేశాము. హఫీజ్ పేట మొదలైన భూ పోరాటంలో భూములు వెలికి తీసుకువచ్చాము. భూములు కనబడడం లేదంటే, ప్రభుత్వానికి కనపడేటట్లుగా చూపించాము. కనువిప్పు కనిపించినా కూడా కళ్లు వుండి చూడని కబోదులుగా వున్నట్లుగా తెలుస్తోంది. ఈ ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా సిపిఐ పార్టీ వాకౌట్ చేస్తుంది.

.(సిపిఐ పార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

ఉ.9.40

శ్రీ గుమ్మడి నర్సయ్యః అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ అసలు అంశాన్ని దాటవేశారు. నేను కొన్ని ప్రశ్నలు మంత్రిగారిని స్పెసిఫిక్‌గా అడిగాను. రాచకొండ గుట్టలకు సంబంధించి, గ్రామ పంచాయితీలలో భూముల రికార్డులను పెట్టాలని అడిగితే, అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పకుండా దాటవేసి, వారి ప్రభుత్వం అన్ని కార్యక్రమాలను సజావుగా జరుపుతోందని వారు చెప్పిన సమాధానాన్ని నేను అంగీకరించడం లేదు. మా మీద పెట్టే కేసులకు గాను మేము చేస్తున్న పోరాట ఫలితమే తాము నిర్వహిస్తున్న కార్యక్రమాలనే విషయాన్ని

మంత్రిగారు దాటవేస్తున్నారు. అధ్యక్షా, నేను మంత్రిగారిని అడిగిన ప్రశ్నకు వారు చెప్పిన సమాధానం సరికాదనీ, వారు సరైన సమాధానం చెప్పకుండా దాటవేస్తు న్నారనే విషయం తమకు కూడా అర్థమయ్యే ఉంటుంది. అది సరయిన పద్ధతి కాదు. మంత్రిగారు ఆ విధంగా సమాధానం చెపితే మాకు న్యాయం చేకూరదు. మన రాష్ట్రంలో సమగ్రమైన భూచట్టాలు ఉన్నాయి. వాటిని ప్రభుత్వం అమలు చేయాలి. కానీ ప్రభుత్వం ఆ చట్టాలను అమలు చేయకపోవడానికి వివిధ కారణాలను తెలుపుతూ, కేసులు, కోర్టులు అంటూ దాటవేస్తున్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధిగా పని చేస్తోందంటూనే, చిత్తశుద్ధిని శంకించే విధంగా వారు చెప్పిన సమాధానానికి నిరసనగా మా పార్టీ తరపున నేను వాక్ అవుట్ చేస్తున్నాను.

(శ్రీ గుమ్మడి నర్సయ్య సభనుండి వాకౌట్ చేశారు)

శ్రీ సి.హెచ్.రాజేశ్వరరావుః అధ్యక్షా, గౌరవ మంత్రిగారు వివిధ ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. సభలో నేను, ఇతర పార్టీలకు చెందిన గౌరవ సభ్యులు కూడా ప్రశ్నలు వేయడం జరిగింది. గత నాలుగు, ఐదు దశాబ్దాల నుండి ప్రధానంగా కాంగ్రెస్ ప్రభుత్వాలు పరిపాలన చేశాయి. వీరు భూసంస్థల చట్టాన్ని, తెలంగాణా ప్రాంతంలో టెనెన్సీ యాక్ట్‌ని, ఆంధ్రప్రదేశ్‌లో 1973 వ సంవత్సరంలో సీలింగ్ యాక్ట్‌ని, అసైన్‌మెంట్ చట్టాన్ని ధిక్కరించుకుంటూ, చట్టాలన్నీ అతిక్రమిస్తూ, భూస్వాములు దొంగచాటున వేల, లక్షల ఎకరాల భూములను వారు అమ్ముకొని, సొమ్ము చేసుకొని పట్టణాలలో స్థిరపడ్డారు. పేదలు రక్త తర్పణ చేసి సంపాదించుకున్న భూములను తెలంగాణా ప్రాంతాలలో 10 నుంచి 15 లక్షల ఎకరాలను, ఆంధ్రా ప్రాంతాలలో 15 నుంచి 20 లక్షల ఎకరాలను కూడా అమ్ముకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు భూ చట్టాలను అమలు పరచక పోవడం వల్ల, చిత్తశుద్ధి లోపం వలన చట్టాలను అమలు పరచడంలో దారుణంగా విఫలమయ్యారనే విషయాన్ని చరిత్రలో అందరూ వ్రాసి, చెప్పి, చూస్తున్నటువంటి సత్యం. ప్రభుత్వానికి ఇప్పుడు ప్రచారం కొరకైనా, భూములు పంచాలనే కక్కుర్తి ఉన్నా, పంచడానికి భూములు లేవు. ఇర్రెగ్యులర్‌గా భూస్వాములు భూములు పంపకం చేసి, రిజిష్టర్ చేసిన భూములకు లైసెన్సులు ఇచ్చినట్లుగా రికార్డ్ ఆఫ్ రైట్స్‌లో, పట్టాదార్ పాస్‌బుక్‌లలో నమోదు చేసి భూములను ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాలలో నలభై, యాభై సంవత్సరాలుగా పేదరికాన్ని పెంచి, పోషించి భూ సంస్కరణల చట్టం అమలులో ఈ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది. తిరిగి ఈనాడు ఏదో విధంగా వారి పరిపాలనను సమర్థించుకునే ప్రయత్నం చేస్తున్నారే తప్ప, గౌరవ ప్రదమైన పాత్ర పోషించే విధంగా ఈ ప్రభుత్వం లేదు. ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి ఏమిటి? ప్రభుత్వం మసి పూసి మారేడుకాయ చేసి, భూసమస్యలను పరిష్కరిస్తోందనే ప్రచారం చేసుకొనే ప్రయత్నం చేస్తున్నందుకు నిరసనగా మేము ప్రొటెస్ట్ చేస్తూ కూర్చుంటున్నాం.

శ్రీ జి. కిషన్ రెడ్డిః అధ్యక్షా, భూసంస్కరణల చట్టాన్ని అరవై సంవత్సరాల క్రితం స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత శ్రీ పి.వి.నరసింహారావుగారు అధికారంలో ఉన్నప్పుడు ప్రారంభించడం జరిగింది. ప్రస్తుతం భూసంస్కరణల చట్టం పెద్దలకు చుట్టమై కూర్చుంది. గతంలో భూస్వాములకు భూసంస్కరణల చట్టం చాలా అనుకూలంగా ఉండేది. ప్రస్తుతం ఈ చట్టం రియల్ ఎస్టేట్స్ కంపెనీలకు, పెద్ద పెద్ద వ్యాపారస్థులకు వేల ఎకరాలు కట్టపెట్టి, భూసంస్కరణల చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారు. తూట్లు పొడుస్తున్నారు. పేదలకు ఇచ్చిన భూములకు పట్టాలను ఇవ్వడానికి వారిని కోర్టుల చుట్టూ తిప్పుతున్నారు. భూమిని స్వాధీనం చేయడం లేదు. స్వాధీనం చేసిన భూములకు పట్టాలను ఇవ్వడం లేదు. రియల్ ఎస్టేట్ వారికి, పెద్ద పెద్ద వ్యాపారస్థులకు ఇచ్చే భూమూలకు మాత్రం ఫెన్సింగ్‌ను ఆదరాబాదరాగా వేసి ఇస్తున్నారు. పేదలకు ఒక న్యాయం, పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులకు ఒక న్యాయం అనే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుంది. పట్టణ ప్రాంతాలు,

గ్రామీణ ప్రాంతాలలోకూడా కంపెనీల పేరు మీద ముఖ్యమంత్రి గారు ఇడుపులపాయలో తీసుకున్న విధంగా వందల, వేల ఎకరాలు వ్యాపారస్తులు తీసుకున్నారు. ప్రభుత్వం ఏమీ చేయలేని నిస్సహాయ పరిస్థితిలో ఉంది. ఈ ప్రభుత్వం భూస్వాములకు, వ్యాపారస్తులకు అండగా మారింది. భూసంస్కరణల చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న పభుత్వ వైఖరికి నిరసనగా, మేము వాక్ అవుట్ చేస్తున్నాం.

(బీజేపీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

శ్రీ ధర్మాన ప్రసాదరావుః అధ్యక్షా, సీపీఐ, సీపీఐ (ఎమ్) సభ్యులు, అలాగే గుమ్మడి నర్సయ్య గారూ సభలో మాట్లాడిన తీరు ఎలా ఉందంటే, పేదలకు భూ పంపిణీ చేస్తున్న అంశం వారిదని చెబుతున్నారు. డా. వై.స్.రాజశేఖర రెడ్డిగారి ప్రభుత్వం పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని చేపట్టి ప్రజలలో ప్రతిష్ఠను పెంచుకుందని, దీని వెనుక వారి కృషి చాలా ఉందని చెప్పుకునే ప్రయత్నం చేసినట్లుగా నాకు అనిపించింది. ఈ ప్రభుత్వం భూసంస్కరణల విషయంలో ఏమీ చేయలేదని చెప్పాలనే ప్రయత్నం కూడా నాకు కన్పించింది. తమరి ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి నేను ఒక విషయం మనవి చేస్తున్నాను. 1994 లో సీపీఐ, సీపీఐ (ఎమ్) పార్టీలు, తెలుగుదేశం పార్టీతో కలిసి అధికారంలో ఉన్నాయి. అధికారాన్ని కలిసి పంచుకోకపోయినా, కలిసి పోటీ చేశాయి. మిత్రులుగానే కొనసాగారు. మిత్రులుగానే వారందరి ప్రోత్సాహంతో ఆనాడు అధికారంలోకి వచ్చారు. ఐదు సంవత్సరాలు కలిసి అధికారంలో ఉండి, పేద ప్రజలకు ఒక చట్టాన్ని కూడా చేయలేకపోయారు. ఈ రాష్ట్రంలో పేదలకు పరిష్కారం కాని భూ సమస్యలను, ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వాన్ని ఒప్పించి ఒక్క పని కూడా చేయలేకపోయారు.

తెలుగుదేశం ప్రభుత్వం 1999 నుండి 2004 సంవత్సరం వరకూ అధికారంలో ఉన్నప్పుడు, సీపీఐ మరియు సీపీఎమ్ పార్టీలు అపోజిషన్‌లో ఉండి మాతో కలిసి పోరాటం చేసి కూడా, పేదలకు భూసంస్కరణల విషయంలో అప్పటి ప్రభుత్వాన్ని ఒప్పించి, ఏమీ సహాయం చేయలేకపోయారు. పోరాటాల ద్వారా కూడా ఏమీ సాధించలేకపోయారు. నేడు డా. వై.స్.రాజశేఖర రెడ్డిగారి నాయకత్వంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మరు క్షణమే, ఈ కార్యక్రమానికి స్వీకారం చుట్టి ఏడు మాసాలలో, 1,60,000 ఎకరాల పంపిణీ చేపట్టడం జరిగింది. ప్రయోజనాలు ఏ మేరకు ఉన్నాయో పక్కన పెడదాం. ఎవరి వత్తిడీ లేకుండా, ఎవరి ప్రయత్నం లేకుండా ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజునే భూసంస్కరణల చట్టాన్ని అమలు పరిచే ప్రయత్నం చేసింది. ఈ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వల్ల ప్రజలలో మంచి పేరు, ప్రతిష్ఠలు ప్రభుత్వానికి, డా. వై.స్.రాజశేఖర రెడ్డిగారికి వస్తాయనే బాధ, దానిని అప్రతిష్ఠపాలు చేద్దామనే ప్రయత్నం ప్రతిపక్ష నాయకులలో కనిపిస్తోంది. సీపీఐ, సీపీఎమ్ పార్టీల వారు తెలుగుదేశం పార్టీతో నాలుగు సంవత్సరాలు మిత్రులుగా, మరో ఐదు సంవత్సరాలు శత్రువులుగా ఉన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పేదలకు ఒక్క ఎకరం భూమిని కూడా ఇప్పించలేకపోయారు. అంటే అధికారంలో ఉన్న ప్రభుత్వానికి, భూసంస్కరణల చట్టం ద్వారా పేదలకు భూములను పంపిణీ చేయాలనే చిత్తశుద్ధి ఉంటే తప్ప, ఈ చట్టం అమలు జరగదు.

రాజేశ్వర రావు గారంటే నాకు చాలా గౌరవం ఉంది. భూసంస్కరణల చట్టం విషయంలో అనేక సంవత్సరాలు వారు పోరాటం చేసిన విషయాన్ని నేను అంగీకరిస్తాను. కాంగ్రెస్ పార్టీ ఈ భూసంస్కరణల చట్టం విషయంలో శ్రద్ధ చూపించడం లేదని వారు అన్న మాట హృదయపుర్వకంగా అని ఉంటారని నేను అనుకోవడం లేదు. ఆరు లక్షల ఎకరాల భూ పంపిణీ చేసే కార్యక్రమం చేసినా, నేడు ఇళ్ల స్థలాల కోసం అనేక దశాబ్దాలుగా

బాధలు పడుతున్న 80 లక్షల మందిలో సుమారు 30 లక్షల మందికి భూమి ఎక్వయిర్ చేసి స్థలాలు ఇచ్చే కార్యక్రమం గత నాలుగు సంవత్సరాల నుండి చేసినా, వ్యవసాయ యోగ్యం కాని భూమిని కాంప్రహెన్సివ్ ల్యాండ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం క్రింద 300 కోట్ల రూపాయలను ఖర్చు పెట్టి, సాగుచేసేందుకు వినియోగంలోకి తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమాలన్నీ ప్రభుత్వం పేద ప్రజల కోసం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు.

ఉ.9.50

లేదూ ఈ నాలుగు సంవత్సరాల్లో తీసుకుని వచ్చిన చట్టాలు చూడండి. నేడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుని వచ్చినటువంటి చట్టం ప్రకారం ఫారెస్టు భూముల్లో ఉండి తరతరాలుగా సాగు చేసుకుంటున్న గిరిజనులకు హక్కులు కల్పించడం కోసం ఒక చట్టాని తీసుకుని వచ్చింది. నేడు రాష్ట్ర ప్రభుత్వం దాన్ని అమలు చేయడానికి exercise చేస్తోంది. అలాగే , కోనేరు రంగారావు కమిటీ ఇచ్చిన సిఫార్సులను ఆమోదించి తెలంగాణ టెనెన్సీ చట్టాన్ని అమెండ్ చేస్తూ, సవరణలు తీసుకుని వస్తోంది. అలాగనే, ల్యాండ్ సీలింగు చట్టానికి సంబంధించి సవరణను నేడు శాసనసభలో ఇంటర్‌డ్యూస్ చేశాము.....

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

నాలుగు లక్షల మందికి నాలుగు లక్షల ఎకరాలకు సంబంధించి నేడు ప్రయోజనం కలగబోతున్నది. ఇవన్నీ ప్రభుత్వం పేదలకు అనుకూలంగా చేస్తున్న నిర్ణయాలకు సానుకూలంగా ఉందనేది సందేశం కాదా అని అడుగుతున్నాను. అంచేత మీ ఆందోళనను మేము అర్థం చేసుకోగలం. ఈ ప్రభుత్వం పేదలకు సంబంధించిన సమస్యల్ని పరిష్కరించడంలో హృదయపూర్వకంగా ఉంది. సిన్సియర్‌గా ఉంది. ఆ క్రెడిట్ ఈ ప్రభుత్వానికి దక్కుతున్నదనేటువంటి ఆవేదన మీలో ఉంది తప్ప, మీరు చెపుతున్న దాంట్లో వాస్తవం లేదని మనవి చేస్తున్నాను. రాజేశ్వరరావుగారు చెప్పిన మాట కూడా యదార్థం కాదు. పైగా తెలుగుదేశం పార్టీ సభ్యునిగా వారికి ఆ అర్హత లేదు. 17 సంవత్సరాలపాటు అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ ఒక్క రోజు కూడా ఒక్క చట్టాన్ని కూడా పేదలకు అనుకూలంగా తెచ్చిన సందర్భం లేదు. చరిత్ర చెపుతోంది. రికార్డులు చెపుతున్నాయి. ఆ విషయాన్ని నేను ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

(తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యుల నుండి అంతరాయం)

MR.SPEAKER: Now, the matter is closed. Next question. Already one hour is over. All of you have registered your protest. మీరంతా నిరశన తెలిపారు. You want to protest again. How do I interpret this.

(అంతరాయం)

శ్రీ వై. రామకృష్ణుడు(తుని) : లాస్ట్ టైమ్ ఏమో మేము ప్రొటెస్టు చేసి వెళ్లిపోయిన తర్వాత, వాళ్లు మాట్లాడే హక్కు ఉంది, మేమేదైనా ఎలిగేషన్ చేస్తే, రిప్లయ్ ఇచ్చే హక్కు వారికి ఉందంటూ రూలింగ్ ఉందని చెప్పారు. దానికి మేము ఏమీ అనలేదు. ఇప్పుడు మేము ప్రొటెస్టు చేసి కూర్చొన్నాం. మంత్రిగారేమో అధర్మ ప్రసంగం అంతా చేసి, మొత్తం అంతా చెప్పుకుంటూ వస్తే, మేమంతా ఇక్కడ కూర్చొన్నాం. అంటే, ఆయన అలిగేషన్ చేస్తే, మేము కామ్‌గా కూర్చోవాలా? ఇక్కడ మీరు రూలింగ్ ఇవ్వాలి. మాకు అవకాశం ఇవ్వాలి. ఎంచేతంటే, rebuttal చేసే అధికారం మాకు ఉంది. అంచేతనే ఆయన ఏం మాట్లాడుతాడో విందామనే

ప్రొటెస్టు చేసి ఇక్కడ కూర్చొన్నాం. ఆయన మమ్మల్ని రిఫర్ చేయకుండా ఉంటే, మేము కామ్‌గా కూర్చొనే వాళ్లం. మమ్మల్ని రిఫర్ చేశాడు ఆయన. రిఫర్ చేసి, మా ప్రభుత్వంలో ఏమి జరగలేదనేటటువంటి విధానంలో అలిగేషన్ చేసినపుడు, మాట్లాడే హక్కు మాకు ఉంది. అంచేత మా లీడర్‌కు అవకాశం ఇవ్వండి అధ్యక్షా.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : నేనేమి అలిగేషన్ పెట్టలేదు. మీరు చూడండి. సిపిఐ, సిపిఐ(ఎం) పోరాటలు చేయడం ద్వారా ఇది జరిగింది, ఇది రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన గొప్ప కాదని చెప్పడానికి ప్రయత్నం చేసినపుడు, పోరాటం ఒక్కటే సమస్యను పరిష్కారం చేయదు, అధికారంలో ఉండేటటువంటి రాజకీయ పార్టీకి ఇటువంటి సమస్యల్ని పరిష్కరించాలనే చిత్తశుద్ధి *ఉండటం వల్ల మాత్రమే జరుగుతుందనే సందర్భంలో తెలుగుదేశం పార్టీతో వారు చేసిన మైత్రీ సంబంధంతో, శత్రుత్వ సంబంధంతో ఈ సమస్య పరిష్కారం కాదని ఉదాహరణగా చెప్పాను తప్ప, నేను వారి మీద ఎటువంటి అలిగేషన్స్ చేయలేదని మనవి చేస్తున్నాను. సిపిఐ వాళ్లు చెప్పిన దానికి మిమ్మల్ని రిఫర్ చేయడం జరిగింది తప్ప, తెలుగుదేశం పార్టీ మీద అలిగేషన్స్ కాదు. రాజేశ్వరరావుగారు చెప్పిన చిత్తశుద్ధి లేదనే మాటకు సంబంధించి* నేను చెప్పవలసి వచ్చింది. చిత్తశుద్ధి ఉంటేనే కదా ఈ అంశాలు, ఈ చట్టాలు, ఈ సవరణలు అన్నీ జరుగుతాయి. అది వారికి చెప్పడం జరిగింది. కాబట్టి ఇందులో తెలుగుదేశం పార్టీ మీద ఆరోపణలు లేవు, అన్నీ వాస్తవలే ఉన్నాయని మనవి చేస్తున్నాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తిరిగి అంతరాయం)

MR.SPEAKER: If you want to register your protest once again.. మళ్లీ మీరు మాట్లాడితే వారూ మాట్లాడుతారు. If you want to continue.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా ...

శ్రీ ధర్మాన ప్రసాదరావు : సార్, మీరు దీన్ని ఎల్.ఏ.క్యూ కింద కాకుండా, ఏదైన సందర్భం పెట్టండి. ఆ అంశాల మీద కూడా మేము మాట్లడటానికి మాకేమి అభ్యంతరర లేదు. ఇప్పుడు వారు మాట్లాడితే, తిరిగి నేను మాట్లాడవలసి వస్తుంది. కాబట్టి ఆ అవకాశం నాకు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఎస్.....చంద్రబాబునాయుడుగారూ...

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : సార్, ఏవయితే అలిగేషన్స్ చేశారో ......

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి : అధ్యక్షా, పాయింటాఫ్ ఆర్డర్ ....

MR.SPEAKER: They have already requested for ruling. Yes, I will give the ruling on this aspect.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : స్పీకర్‌గారూ, ఈ హౌజ్‌లో ఒక ఆనవాయితీ అయిపోయింది .....

(అధికారపక్షం నుండి అంతరాయం)

అధ్యక్షా, ఈ హౌజ్‌లో ఒక ఆనవాయితీ అయిపోయింది అధ్యక్షా. ఆడలేక మద్దెల ఓడు అన్నట్లు వీళ్లను చూస్తున్నాను అధ్యక్షా, ప్రతి రోజూ చూస్తున్నాను. మీరు అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలైపోయింది. మీరు చేసిన పని చెప్పుకుంటే మాకేమి అబ్జెక్షన్ లేదు. కాని ప్రతి రోజు తెలుగుదేశం పార్టీ గురించి విమర్శించడం మంచిది కాదు. ఈరోజు మేము ప్రొటెస్టు చేసి కూర్చొన్నాము. క్వశ్చన్ ఏమిటి అధ్యక్షా? సాగుచేస్తున్న సీలింగు భూముల పట్టాల గురించి. కాని మంత్రిగారు ఇంటి జాగాల గురించి చెప్పారు, ప్రభుత్వ భూముల గురించి చెప్పారు. మా మీద కొన్ని ఆరోపణలు కూడా చేశారు. మేము ఛాలెంజ్ చేస్తున్నాము. కావాలంటే భూముల విషయంపై మీరు రెండు గంటలపాటు డిస్కషన్ పెట్టండి. ప్రభుత్వ భూముల్ని ఎంత అన్యాక్రాంతం చేశారు, కడకు రెవిన్యూ మినిస్టర్ కూడా మైనింగ్ పేరుతో కొండలు కొనేసే పరిస్థితి వస్తే, ఎంత దారుణమైన పరిస్థితి అధ్యక్షా? ఈ విషయాలన్నీ మీరు మరచిపోతున్నారు. గిరిజనులకు సంబంధించిన 1 / 70 చట్టాన్ని వయలేట్ చేశారు. గిరిజనులకు అన్యాయం చేశారు. ....

(అధికారపక్ష సభ్యుల నుండి అంతరాయం)

MR.SPEAKER: Yes, you will be given an opportunity.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : ఈ రోజు గిరిజనులు విశాఖపట్టణంలో ఆందోళన చేసి యుద్ధానికి దిగే పరిస్థితి వచ్చింది. ఈ రోజు నేను అడుగుతున్నాను. హైదరాబాద్‌లో గాని, రాష్ట్రంలో గాని ఎక్కడైనా సరే పేద వాడికి మీరు ఇంటి జాగాలు ఇచ్చారా? కోటీశ్వరులకు ఇచ్చారు. మేము ప్రూవ్ చేయడానికి సిద్ధంగా ఉన్నాం. వందల, వేల, కోట్ల రూపాయల విలువ చేసే ఆస్థుల్ని మీరు డబ్బులున్న కోటీశ్వరులకు ధారాదత్తం చేశారు. ఎస్ఇజెడ్‌ల పేరుతో వ్యవసాయ భూముల్ని ధారాదత్తం చేస్తున్నారు. 71 ఎస్ఇజెడ్‌లు పెడుతున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. నేను అడుగుతున్నా ....మీ సోనియా గాంధీగారు ఢిల్లీలో మాట్లాడుతున్నారు. ఆమె చాలా స్పష్టంగా చెప్పారు. ........

MR.SPEAKER: Are you protest or you want to debate. Again he has to respond to it. You want to talk then continue. Yes, Ramakrishnudu Garu, is it the practice now please tell me. Because, he sought a clarification I am telling him. You see, the option is can you please respond to it now. What do we do.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : సార్, ఆయన చెప్పిన ఇష్యూస్ గురించే చెపుతున్నాను.

MR.SPEAKER: Prior to this ……

(అంతరాయం)

శ్రీ పై. రామకృష్ణుడు : మా లీడరు మాట్లాడుతున్నాడు కదా ! ఆయన్ని కంప్లీట్ చేయనీయండి. మేము ప్రొటెస్టు చేస్తున్నాము....

(అంతరాయం)

నేను క్లారిఫై చేస్తాను. మంత్రిగారు మాట్లాడుతూ, 9 సంవత్సరాలు ఏమి చేయలేదనే విధానంలో మాట్లాడారు. తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నది చంద్రబాబునాయుడుగారు. కాబట్టి మేం ఏమి చేశామో చెప్పుకోవాలి కదా !

శ్రీ కన్నా లక్ష్మి నారాయణ : తొమ్మిది సంవత్సరాలు ఏమి చేశారో చెప్పండి.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ పై. రామకృష్ణుడు : ఏమిటి సార్ ఇది? తొమ్మిది సంవత్సరాల గురించి మంత్రిగారు మాట్లాడారు. నాలుగు సంవత్సరాల్లో వారేమి చేశారో చెప్పకోండి. తర్వాత, ఎస్ఇజెడ్ల గురించి సెంట్రల్ గవర్నమెంట్ ఇన్స్ట్రక్షన్స్ ఉన్నాయి. అయినప్పటికీ కూడా ఆ ఇన్స్ట్రక్షన్స్ వయలేట్ చేసి ఇక్కడ చేస్తున్నారనే మాట మా లీడర్గారు చెప్పబోతున్నారు. అంతేగాని పేరు పెట్టి ఎవరి మీద అలిగేషన్స్ చేయడం లేదు. సోనియా గాంధీగారు చాలా సుస్పష్టంగా చెప్పారు -- పంట పండే భూముల్ని ఎస్ఇజెడ్ల కొరకు తీసుకోవద్దని. అదే చెప్పబోతున్నారు. అది అలిగేషన్ ఎట్లా అవుతుంది అధ్యక్షా? అది అలిగేషన్ కాదు. అక్కడి ఇన్స్ట్రక్షన్స్కు వ్యతిరేకంగా, ఇక్కడ ఎస్ఇజెడ్లకు దాదాపు లక్ష ఎకరాల వరకు ఇచ్చారు....

మిస్టర్ స్పీకర్ : రాజేశ్వరరావుగారు చివరలో మాట్లాడింది ఏమిటి? వారు నిరశన వ్యక్తం చేశారు కదా! నిరశన వ్యక్తం చేశాక ఏమి చేయాలో చెప్పండి.

శ్రీ పై. రామకృష్ణుడు : నిరశన వ్యక్తం చేశాక, మంత్రిగారు ........అధ్యక్షా, మేము ఇంతకు ముందే చెప్పాం. వాకౌట్ గాని, నిరశన గాని వ్యక్తం చేశాక, చెప్పుకునే అవకాశం గవర్నమెంట్కు ఉందంటూ రూలింగ్ ఇచ్చారు. మేము హౌజ్లో ఉండగా, మా ప్రభుత్వం గురించి మాట్లాడి, మా ప్రభుత్వం ఏదో తప్పు చేసింది, పేదలకు న్యాయం చేయలేదనే రీతిలో మాట్లాడితే, మా లీడర్గారు ఉండి, మాట్లాడటానికి అవకాశం ఉండదా? ఆయన మాట్లాడాలి కదా!

మిస్టర్ స్పీకర్ : ~~ఈ~~ అంశాన్ని ఎప్పుడు క్లోజ్ చేయాలి? Where should I close it.

శ్రీ పై. రామకృష్ణుడు : మేము ప్రొటెస్టు చేస్తున్నాము. ప్రొటెస్టు చేయడం గురించే మాట్లాడుతున్నాము.

మిస్టర్ స్పీకర్ : ప్రొటెస్టు తర్వాతనే, he has got right to reply దానిపైనే వారు రిప్లయ్ ఇచ్చారు. లేదు లేదు, మా గురించి మాట్లాడారని మీరు మాట్లాడుతామన్నారు. మీరు ఆరోపణలు చేస్తారు, తిరిగి దానిపైన వారు మాట్లాడుతారు. మా గురించి మాట్లాడారని తిరిగి మీరు మాట్లాడుతారు. అందుకే రూలింగ్ ఏమిటి? ఒక చోట ఏకాభిప్రాయం రాని సమయంలో మీరు నిరశన వ్యక్తం చేసి కూర్చొంటారు. దానికి గవర్నమెంట్ రిప్లయ్ ఇస్తుంది. మ్యాటర్ క్లోజ్ అయిపోతుంది. మరి మీరు వాకౌట్ చేయడం ఎందుకు? That is the purpose of it. So, once you have expressed your protest. They have got a right to reply. He has replied. After that it is closed. That is how any subject comes to close.

ఉ. 10 .00

శ్రీ పై . రామకృష్ణుడు : ఇక్కడ రికార్డు చూడాలి సార్ . రాజేశ్వర రావుగారు మాట్లాడేప్పుడు జనరల్‌గా జరిగిన స్టోరీ చెప్పారు . అందులో మా గవర్నమెంట్‌పైన ఎలిగేషన్ అనే పద్ధతిలో మేమేమీ చేయలేదని అన్నారు . మా గవర్నమెంట్‌లో 9 సంవత్సరాలలో మేమేమి చేశామో, మీరు గత నాలుగు సంవత్సరాల నుండి ఏమి చేస్తున్నారనేది చెప్పడం తప్పా ?

మిస్టర్ స్పీకర్ : తొమ్మిది సంవత్సరాలలో మీరేమి చేసింది, అయిదు సంవత్సరాలలో వారేమి చేసింది ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పడం సాధ్యమవుతుందా ? You ask for a debate. మీరు సెపరేట్ ఫాంలో రండి . చర్చ పెట్టుకుందాము .

శ్రీ పై రామకృష్ణుడు : నిన్న ముఖ్యమంత్రిగారు మాట్లాడిన తరువాత వాయిదా వేసుకుని వెళ్లారు . కనీసం అపోజిషన్ లీడర్‌కు మాట్లాడడానికి అవకాశం ఇవ్వకపోతే ఎ ట్లా ?

మిస్టర్ స్పీకర్ : I wanted your intervention మేరు ఆవేదనగా వున్నారు . హౌస్ సరిగా నడవడంలేదని చెబుతున్నారు . ఏ విధమైన పద్ధతులు ఉపయోగించుకోవాలో, మీరు ఏ విధంగా ఎందుకు ప్రొసీడ్ అవుతునారనే దానికి పోవడంలేదు . సుమారు 1 గంట 20 నిముషాలు గా ఈ ప్రశ్న జరుగుతున్నది . దీని తరువాత lot of opposition party members were not happy. They have expressed their dis-pleasure and walked out. మీపార్టీ తరఫున రాజేశ్వర రావుగారు ప్రొటెస్ట్ చేశారు . The Minister is entitled to reply. He has replied. దాని పైన మళ్లీ you are not happy. మళ్లీ ప్రొటెస్ట్ చేస్తామని చెప్పారు . It is not the question of allegations. Allegations have been made either from this side or that side. ఎలిగేషన్స్ అవుతూనే ఉన్నాయి . Everybody has made allegations. ఈ ప్రశ్నను ఏదో ఒక సమయంలో ఆపాలి కదా ? I will come to you.

శ్రీ సిహెచ్ రాజేశ్వర రావు : అధ్యక్షా, ఒక సబ్మిషన్ . ఇక ప్రొటెస్ట్ సందర్భంగా మా లీడర్ మాట్లాడబోతున్నారు . కొన్ని సందర్భాలలో కొన్ని చర్చలలో కూడా మనకు కన్వెన్షన్స్ పాటించే సందర్భాలు వున్నాయి . ఇందులో సవరణలు అనుభవాలతో మార్పులు చేసుకోవలసిన అవసరం ఉంది . ప్రొటెస్ట్ మేము చేశామని అన్నారు . ప్రొటెస్ట్ చేద్దామనుకుని చేశాము . మిత్రులు ప్రొటెస్ట్ చేసి వాకౌట్ చేశారు . వారి హక్కు అది . మా హక్కు ఇది . ఎవరయితే ప్రొటెస్ట్ చేసి కూర్చున్నామో వారికి గౌరవ మంత్రిగారు సమాధానం చెప్పేటప్పుడు వారికి సంబంధించి ప్రొవోక్ చేయకూడదు . నా ఆరోపణ అనండి, నా అభ్యంతరం అనండి స్పీకరుగారు చెబుతున్న పార్లమెంటరీ ప్రాక్టీస్ ప్రకారం, ఎవరయితే ప్రొటెస్ట్‌చేసి కూర్చున్నారో వాళ్ల గురించి ఒక్క క్షణం కూడా మాట్లాడవలసిన అవసరం లేదు .వాకౌట్ చేసినవారికి సమాధానం చెప్పి, ప్రొటెస్ట్ చేసి కూర్చున్నవారికి అంతే ఘాటుగా సమాధానం చెప్పారు . ఇప్పుడు మా లీడరాఫ్ అపోజిషన్ మీరు చేసిన ఆరోపణలకు సమాధానం చెబుతాట ని అంటుంటే తమరు ఏ రూల్ ప్రకారం అని ప్రశ్నిస్తున్నారు .

మిస్టర్ స్పీకర్ ః దీనిని డిబేట్ క్రింద కన్వర్ట్ చేద్దామా ? దీనికి ఎట్లా చేద్దాము అని అడుగుతున్నాను . ఈ క్వశ్చన్ క్లోజ్ చేయాలి .

శ్రీ సిహెచ్ రాజేశ్వర రావు ః అధ్యక్షా, మన మధ్య కొన్ని "అన్‌రిటెన్ " ఎగ్రిమెంట్లు కొన్ని సందర్భాలలో ఉంటాయి . ఏ విధానం ప్రకారం చేయాలి, ఎక్కడ ఫుల్‌స్టాప్ పెట్టాలి, ఎక్కడ కామా పెట్టాలనే నేర్పరితనం వారికి ఉండాలి, మాకు ఉండాలి, మమ్ములను గవర్నింగ్ చేసే మీకు ఉండాలి . మమ్ములను ప్రవోక్ చేశారనే ఆవేదన మాకు కలిగింది . దానికి సమాధానం మా నాయకుడు చెబుతారు . దయచేసి అవకాశం ఇవ్వండి .

శ్రీ ధర్మాన ప్రసాద రావు ః అధ్యక్షా, పెద్దలు రాజేశ్వర రావుగారు ప్రొవోక్ చేశారని చెప్పారు . ఇది కరక్టు కాదు . ఎందుకు రిఫర్ చేశామంటే సిపి ఐ, సిపిఎం ఇతర వామపక్షాలకు చెందిన సభ్యులు భూమికి సంబంధించిన నిర్ణయాలు కేవలం మా పోరాటం వ లన వచ్చింది అనే అభిప్రాయం ఇచ్చే ప్రయత్నం చేసినపుడు మీ పోరాటం వలన కాదు . అధికారంలో ఉండే రాజకీయపార్టీలు స్వతహాగా ఆ భూములు, పేదవాళ్లకు సంబంధించిన సమస్యలు పరిష్కరించే సహజగుణం ఉంటే తప్ప పరిష్కారం కాదనే నేపథ్యంలో ఐదు సంవత్సరాలు వారితో స్నేహంగా ఉండి, ఐదు సంవత్సరాలు వారితో శత్రువుగా వామపక్షం ఉన్న సందర్భాన్ని గుర్తు చేయడం జరిగింది . ఎక్కడ ప్రొవోక్ చేశాము ? ఈ ప్రభుత్వం మభ్యపెడుతున్నారనే మాట మీరు చెప్పినపుడు అవన్నీ వాస్తవం కాదనే మాట క్లుప్తంగా చెప్పడం జరిగింది తప్ప మిమ్ములను ప్రొవోక్ చేసిన సందర్భం లేదు . వాకౌట్ చేసిన మిత్రులు కేవలం ఈ సభకు, ప్రజలకు నేడు కాంగ్రెస్‌ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం మా పోరాటం వలన జరిగింది అంటే, మీరు పోరాటం చేసి గత ప్రభుత్వ హయాములో చేయలేకపోయారు, మిత్రులుగా ఉండి చేయలేకపోయారు అనేదానికి, మీరు ఆనాడు అధికారంలో ఉన్నారు కనుక మీరు ఆపాదించుకుంటే నేనేమి చేయను ? ప్రొవోక్ చేసిన సందర్భం ఈ ఆన్సర్ చెప్పినపుడు ఎక్కడా జరగలేదని మనవిచేస్తున్నాను .

శ్రీ యన్. కిరణ్‌కుమార్ రెడ్డి ః I want a ruling from the Chair. Rule 342 procedure we are following here. అపోజిషన్ పార్టీకి ప్రొటెస్ట్ చేసే అవకాశం ఇచ్చిన తరువాత వారు ప్రొటెస్ట్ చేసిన తరువాత గవర్నమెంట్ నుండి దానికి సంబంధించిన రూలింగ్ ఉంది, రూలింగ్ బట్టి కన్వెన్షన్‌ను బట్టి మీరు వారికి అవకాశం ఇచ్చారు . దాని ప్రకారం మంత్రిగారు సమాధానం ఇచ్చారు . ఇచ్చిన తరువాత మళ్లీ లీడరాఫ్ అపోజిషన్ అదే విషయంపైన లేచి క్లారిఫికేషన్ చెబుతూ, ఛాలెంజ్ చేస్తూ, ఎలిగేషన్ చేస్తే మనం చేయవద్దా ? I want a ruling from the Chair. ఒక అంశం క్లోజ్ అయి, ప్రొటెస్ట్‌చేసి కూర్చున్న తరువాత ఆ పార్టీకి సంబంధించి క్లోజ్ అయినదానిని రీ ఓపెన్‌చేసి మైక్ ఇచ్చి, మళ్లీ ఫర్దర్ ఎలిగేషన్స్, ఛాలెంజెస్ , పర్సనల్ ఎలిగేషన్స్ చేసేదానికి క్వశ్చనవర్‌లో ఆస్కారం ఉందా అని I want a ruling from the Chair, Certain practices, rules and conventions ప్రకారం హౌస్‌ను సరైన మార్గంలో నడపడానికి మనకు అవకాశం ఉంది . దానికి పూర్తిగా భిన్నంగా ఛాలెంజెస్, ప్రొటెస్ట్ చేసి కూర్చున్న తరువాత మళ్లీ ప్రొటెస్ట్ అదే అంశంపైన చేయవచ్చా అని I want a ruling from the Chair Sir.

శ్రీ కె.. రోశయ్య : అధ్యక్షా, కిరణ్‌కుమార్ రెడ్డిగారు తమరిని రూలింగ్ అడిగారు . దాని గురించి నేను మాట్లాడడానికి ప్రయత్నం చేయడంలేదు కార్యక్రమాలు జరిగేప్పుడు అందులో ప్రశ్నోత్తరాల సమయంలో ఇది ఉదయం 8 . 30 నుండి ఉ . 9 . 30 వరకు పూర్తి కావాలి .

( టిడిపి నుండి ఒక గౌరవసభ్యుడు మాకు తెలియదు అని కామెంట్ చేశారు )

మీకు అన్నీ తెలుసు కాబట్టే వచ్చిన చిక్కు . తెలిసినదానికంటే వందరెట్లు ఎక్కువ తెలుసనుకుని, అన్నీ మాట్లాడేసి ఎవరికీ తెలియదు అని చెవులో పువ్వు పెట్టుకున్నారు అనుకుంటున్నావు . ఇది ఏ రూల్ ప్రకారం మాట్లాడుతున్నారు ? ఈ విధంగా మాకేమీ తెలియదు అని మాట్లాడడం రెచ్చగొట్టడం కాదా ? అడ్డం రావడం కాదా ? రన్నింగ్ కామెంటరీ ఏమిటి ? ఏ రూల్ ప్రకారం చేస్తున్నావు ? సభ ప్రారంభమయినప్పటి నుండి రన్నింగ్ కామెంటరీ దయచేసి పెద్దలు రాజేశ్వర రావుగారు ఇది చెప్పండి ., రన్నింగ్ కామెంటరీ లేకుండా ఉందా ? ఏ రోజయినా ఒక్క అరగంటకూడా రన్నింగ్ కామెంటరీ లేకుండా ఉంటుందా ? మీరు వాటి గురించి మాట్లాడరు ? మిమ్ములను ఇబ్బందిపెట్టే విధంగా వ్యవహరించడం కాదు . మనకు కొన్ని సంప్రదాయాలు ఉన్నాయని వారు చెప్పారు . నేను కూడా చెబుతున్నాను . ప్రొటెస్ట్ చేసిన తరువాత, వాకౌట్ చేసిన తరువాత గంట రెండు గంటలు సమాధానం చెప్పిన సందర్భాలు అనేకం ఉన్నాయి . సందేహం ఉంటే నాకు గంట టైం ఇప్పించండి . నేను తెచ్చి చూపిస్తాను . ప్రొటెస్ట్ చేసి మీరు ఇక్కడ కూర్చున్నా కూడా, ప్రొటెస్ట్ చేసేప్పుడు మీరు ఏదయితే మాట్లాడారో, వాటికి సంబంధిత మంత్రిగారు సమాధానం చెప్పే సంప్రదాయం ఉంది . లేదంటే గవర్నమెంట్ తరఫున అధికారపార్టీ నుండి తయారుగా ఉన్నాము . ఈ సందర్భంగా ఒకటే తమతో మనవిచేస్తున్నాను . తమరి అనుమతితో చర్చ పెట్టుకుందాము, రెండు గంటలు లేకపోతే పూర్తిగా ఒకరోజు డిస్కషన్ పెట్టుకుందాము . అసలు భూసంస్కరణల అంశం ఎక్కడ ప్రారంభమయింది ? భూ సంస్కరణలు ఎవరితో, ఎవరి స్ఫూర్తితో ప్రారంభం అయినాయి ? ఎలా ఈ రాష్ట్రంలో జరిగిందనే దానిపై సంపూర్ణంగా మేము చర్చ పెట్టుకోడానికి తయారుగా వున్నాము . వారు కూడా అంగీకరిస్తే పూర్తిగా ఒకరోజు పెట్టండి మాకు అభ్యంతరం లేదు . థరోగా చర్చించుకుందాము .

శ్రీ వై రామకృష్ణుడు : అధ్యక్షా, నేను సబ్జక్టుకు పోవడంలేదు . There is a slight difference between the walkout and protest. Yes, I will tell you the rule. Who is he Sir? ఉ.10.10

( అంతరాయం )

రోశయ్య గారూ మీరు చెప్పండి. స్పీకర్ గారు నన్ను పర్మిట్ చేసారు, నేను మాట్లాడుతున్నాను. ఆయనను తరువాత మాట్లాడమనండి.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి : సర్, ఒక్క నిమిషం .

శ్రీ వై. రామకృష్ణుడు : మీరు తరువాత మాట్లాడండి చెయిర్ పర్మిషన్ తీసుకుని. నన్ను పర్మిట్ చేసారు కాబట్టి నేను మాట్లాడుతున్నాను. There is a slight difference between 'walk out' and 'protest'. వాకౌట్ అంటే మేము వాకౌట్ చేసి బయటకు వెళ్లిపోతాము. దానికి సంబంధించినంత వరకూ

రోశయ్య గారు చెప్పారు, రూలింగ్ ఒకటుంది. వాకౌట్ చేసిన తరువాత ఎలిగేషన్ పెట్టి వెళ్లిపోతారు కాబట్టి, దాని మీద మాట్లాడవచ్చు. ఆ రకంగా ఇప్పుడూ మాట్లాడారు, గతంలో కూడా మాట్లాడారు. దాని గురించి డిస్‌ప్యూట్ లేదు. కాని ఇప్పుడు మేము ప్రొటెస్ట్ చేసి కూర్చున్నాము. అంటే మేము బయటకు పోలేదు. హౌజ్‌లో వున్న మమ్మల్ని ఉద్దేశించి మంత్రిగారు మాట్లాడుతూ మేము అపోహ పడ్డామని అన్నారు.

హౌజ్‌లో వున్న మేము రూల్ 284 క్రింద మా పార్టీ తరపున, పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చుకోవాలి కదా. రెండో విషయం, ప్రొటెస్ట్‌కు సంబంధించి ఏ విధమైన రూలింగూ లేదు. కాని వాకౌట్‌కు సంబంధించి రూలింగ్ వుంది. అందువల్ల ఇప్పుడు మాకు చెప్పుకునే అవకాశం వుంటుందా లేదా అనే దానిమీద మీ రూలింగ్ ఇవ్వమనేది మా రిక్వస్ట్.

రెండో విషయం ఏమిటంటే, మా లీడర్‌గారు మాట్లాడుతూ వుంటే మైక్ కట్ చేస్తున్నారు. నిన్న కూడా అదే జరిగింది. మా క్లారిఫికేషన్ తీసుకోకుండా మధ్యాహ్నం 1.40 ప్రాంతంలో హౌజ్‌ను ఎడ్జర్న్ చేసేసారు. మా ప్రొటెస్ట్‌ను మీ దగ్గర తెలపడం జరిగింది. ఈవాళ కూడా మా లీడర్ గారు తిరిగి లేచి మాట్లాడుతూ వుంటే మళ్లీ ఇంటరప్షన్స్ వచ్చాయి. అందుకని మేము ఎందుకు మాట్లాడాలి ? మేము కామ్‌గా కూర్చుంటాము, మీరు రూలింగ్ ఇవ్వండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఈ హౌజ్‌లో ఇది ఫస్ట్ టైమ్ కాదు, నేను మాట్లాడుతున్నపుడు చాలాసార్లు మైక్ కట్ చేసి వేరే వారికి ఇవ్వడం జరిగింది. కనీసం నేను కంప్లీట్ చేసే అవకాశం ఇవ్వడం లేదు. ఇదే హౌజ్‌లో నేను అపీల్ చేసాను. నేను మాట్లాడేటపుడు పారలెల్‌గా మంత్రులకూ అవకాశం ఇస్తున్నారు. నాకు కట్ చేసి మంత్రి గారికి అవకాశం ఇచ్చారని మిమ్మల్ని అడిగినపుడు, మీరు ఎడ్జర్న్ చేసి రికార్డులు చూస్తానని చెప్పారు. చూసిన తరువాత మీరు రూలింగ్ ఇవ్వాలి.

అదే మాదిరిగా మీరు లేనపుడు, డెప్యూటీ స్పీకర్ గారు వున్నపుడు, రాజేశ్వర రావు గారికి మైకు ఇచ్చి కట్ చేయడం జరిగింది, నాకు ఇచ్చి కట్ చేయడం జరిగింది. మా డెప్యూటీ లీడర్ దేవేందర్ గౌడ్ గారికి ఇచ్చి కట్ చేయడం జరిగింది. మొన్న బ్రాకెట్ ఇస్యూ వచ్చింది. మీ ఛాంబర్‌లో ఒక అగ్రిమెంట్‌కు వచ్చాము. ఇస్యూ కంప్లీట్ చేసాము. ఇప్పుడు ఎవరూ ఓపెన్ చేయలేదని మీరు చెప్పారు. సి.ఎం . గారు వచ్చి క్లోజ్ అయిన ఇస్యూను ఓపెన్ చేసారు. అంటే ముఖ్యమంత్రి గారు వచ్చి క్లోజ్ అయిన ఇస్యూను ఎప్పుడంటే అప్పుడు ఓపెన్ చేయవచ్చునా ?

నిన్న ఇదే హౌజ్‌లో వీకర్ సెక్షన్స్ వారికి ఇచ్చిన లోన్స్‌ను వెయివ్ చేయడం గురించి చెప్పారు. ఆయన ఇచ్చిన వన్ అవర్ స్పీచ్‌లో మమ్మల్ని తిట్టడానికే సరిపోయింది. దాని మీద మా క్లారిఫికేషన్ ఇవ్వడానికి మాకు అవకాశం ఇవ్వలేదు. హౌజ్‌ను ఎడ్జర్న్ చేసుకుని వెళ్లిపోయారు. మేము బయటకు వెళ్లి చెప్పుకున్నాము. ఈ రోజు మంత్రి గారు మాట్లాడారు. మీరు రికార్డులు చూడండి. రాజేశ్వర రావు గారు మాట్లాడుతూ, ఇది అగ్రికల్చర్ సీలింగ్ ల్యాండ్ అనే విషయంలో ఎంత వరకూ మాట్లాడాలో అంత వరకూ మాట్లాడారు. ఆయన మొత్తం మా మీద ఆరోపణలు చేస్తూ ఇళ్ల జాగాల గురించి మాట్లాడారు, ఇంకా మిగిలిన విషయాలను గురించి మాట్లాడారు. మాట్లాడుతూ ఆయన మా మీద కొన్ని ఆరోపణలు చేసారు.

ఆరోపణలు చేస్తే, మేము మిమ్మల్ని అడిగాము, మీరు మాకు మైకు ఇచ్చారు. మైకు ఇచ్చిన తరువాత మేము మాట్లాడుతుంటే మీరు తిరిగి మైకు కట్ చేసారు. మైకు కట్ చేస్తే, మేము కూర్చున్నాము. కాబట్టి మీరు ఒక రూలింగ్‌ను ఇవ్వండి. మీకు రైట్ లేదు, మీరు మాట్లాడడానికి వీలు లేదు అని అంటే మేము బయటకు వెళ్లిపోతాము, మేము ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టుకుంటాము. కాబట్టి ఒక రూలింగ్‌ను ఇవ్వండి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, మీరు గౌరవ ప్రతిపక్ష నాయకులకు ఒక ఆపర్ట్యునిటీ ఇచ్చారు. వారు చెప్పుకునేందుకు మీరు అవకాశం ఇస్తే వారు చెప్పుకుంటారు, ఇవ్వాలా వద్దా అనేది మీరు నిర్ణయం తీసుకుంటారు. కాని వారు మాట్లాడుతూనే మొదటి మూడు మాటలలో రెవిన్యూ మినిస్టర్ కొండలు, ఫారెస్ట్ భూములు ఆక్రమించారని అన్నారు. ఒక గౌరవ ప్రతిపక్ష నాయకుడు మాట్లాడేటపుడు, ఒక వ్యక్తి మీద ఆరోపణలు చేసినపుడు నోటీసు ఇవ్వాలి కదా. సరే, ప్రాక్టీసెస్‌ను ప్రక్కన పెట్టండి.

ఇదే సభలో వారు ఒక ఎడ్జర్నమెంట్ మోషన్‌ను ఇచ్చినపుడు, వారికి అనుకూలమైన పత్రికలలో వార్తలు వ్రాసి నా ప్రతిష్టను దెబ్బ తీసే ప్రయత్నం చేసినపుడు, ఈ సభలో వారి పార్టీకి చెందిన గౌరవ సభ్యులు శివాజీ గారు కూడా వున్నారు. వారు శ్రీకాకుళం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఫార్మర్ మినిస్టర్. ఇటువంటి వార్తలు వచ్చినపుడు, నేను ప్రభుత్వంలో వుండే వ్యక్తిని కనుక, ఈ వార్తలకు సంబంధించిన వాస్తవాలను కూడా ప్రజలకు చెప్పాల్సిన అవసరం వుంది. ప్రతి సంవత్సరం సుమారు 300 మందికి గ్రానైట్ లీజులను ఇవ్వడం గత 20 సంవత్సరాలుగా జరుగుతున్న విషయం, మా జిల్లాలో సర్వసాధారణమైన విషయమే. ఈ వార్తలు వచ్చినపుడు, జిల్లాలో వున్న అన్ని కాంగ్రెసేతర పక్షాలను చెందిన వారిని, పార్టీల అధ్యక్షులకు ఉత్తరాలు వ్రాసి, అధికారులను పిలిపించి, జిల్లాలో వుండే ప్రెస్ వారిని కూడా పిలిపించి వారికందరికీ వివరించడం జరిగింది.

ఆక్రమణ జరిగిందా, చట్టానికి వ్యతిరేకంగా ఏమి జరిగిందనే విషయాన్ని గురించి చర్చించడం జరిగింది. ఈ సభలోనే గౌరవ సభ్యులు శివాజీ గారు వున్నారు. వారిని కూడా అడగండి. ఇతర పక్షాల వారినందరినీ తీసుకెళ్లి చూపించాము. అయితే ఆ సమావేశానికి ఆహ్వానం అందిన తెలుగుదేశం పార్టీ వారు మాత్రం రాలేదు. మా పట్ల విశ్వాశంతో వారు ఆ సబ్జెక్ట్‌ను వదిలేసారని అనుకున్నాము. అయితే అదే విషయాన్ని వారు ప్రస్తావన చేసారు.

నేను బాధ్యత కలిగిన రెవిన్యూ మంత్రిగా వున్నాను. నాకు సంబంధించిన ఒక అంశం వల్ల ఈ ప్రభుత్వం మీద మచ్చ పడకూడదనే భావనతో చెప్పాను. వారు మాట్లాడిన మూడు మాటలలోనే రెవిన్యూ మంత్రి లాండ్‌ను ఆక్రమించారని అన్నారు. అది సబబా అని అడుగుతున్నాను. ఇదేనా మీకు మైకు ఇస్తే మీరు మాట్లాడేదని కూడా అడుగుతున్నాను. ఒక ప్రభుత్వానికి సంబంధించి, భూములు, చట్టాలు అనే విధాన నిర్ణయం మీద మీ ప్రయత్నం గత 10 సంవత్సరాలలో లేదని, మీ పార్టీ దానిని ప్రభావితం చేయలేకపోయిందనే విషయం ప్రస్తావించాను తప్పఎక్కడా బాధ్యతా రహితంగా మాట్లాడలేదే ?

మీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని రాజేశ్వర రావు గారు అన్నపుడు అది వాస్తవం కాదని చెప్పాను. మీరు కావాలంటే రికార్డులను తెప్పించి చూడండి. వాస్తవాలకు విరుద్ధంగా, సాంప్రదాయాలకు విరుద్ధంగా ఒక్క మాట వుంటే చెప్పమనండి. అందువల్ల వారు అన్న మాటను ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను. తెలుగుదేశం పార్టీకి చెందిన జిల్లా అధ్యక్షుని ఆ ప్రాంతానికి ఇన్వైట్ చేయడం జరిగింది. ఇటువంటి ఆరోపణలు చేయడం

మంచిది కాదు, ప్రజా జీవితంలో వున్న వారికి అసలే మంచిది కాదు. కావాలంటే నేను కూడా ఆరోపణలు చేయగలను. నేను ఆరోపణలు చేస్తే మీరు పారిపోవలసి వస్తుంది. నేను ఇంతకంటే తీవ్రంగా మాట్లాడగలను కాని, అది కరెక్ట్ కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, మా లీడర్ గారు మాట్లాడుతూ మంత్రి గారిని గురించి అన్నారని మంత్రి గారు రిఫర్ చేసారు. మంత్రి గారికి పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ క్రింద అవకాశం ఇచ్చారు. ఆయన మొత్తం అంతా చెప్పుకోవడం జరిగింది. అదే విధంగా మేము అడుగుతూ వుంటే, మాకు మైకు రావడం లేదు. మా పార్టీ గురించి చెప్పుకోవాలంటే మాకు ఇవ్వడం లేదు. మంత్రి గారు పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ క్రింద 10 నిమిషాలు మాట్లాడారు. మేము మైకు కూడా అడగడం లేదు. మా లీడర్‌గారు ప్రొటెస్ట్ చేసి కూర్చున్నారు.

వారికి పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చుకోవడానికి మైకు వస్తుంది, సొంతంగా మాట్లాడడానికి మైకు వస్తుంది కాని మాకు రాదు. మా పార్టీకి సంబంధించిన స్టాండ్ చెప్పుకునేందుకూ, మా పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చుకునేందుకూ అవకాశం వుందని రూల్స్ చాలా క్లియర్‌గా వున్నాయి, కౌల్ అండ్ షఖ్దర్‌లో కూడా చాలా క్లియర్‌గా వున్నాయి. మరి మంత్రి గారికి 10 నిమిషాల సేపు మాట్లాడేందుకు అవకాశం ఇచ్చారు కాని, మాకు మాత్రం ఇవ్వలేదు. ఇట్లా జరుగుతూ వుంటే మమ్మల్ని ఈ హౌజ్‌లో వుండమంటారా లేక బయటకు వెళ్లిపోమంటారా ?

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డి : నేను స్పష్టంగా అడిగాను. ఒక సారి ఒక అంశం మీద నిరసన తెలియజేసిన తరువాత మళ్లీ అదే అంశాన్ని టేకప్ చేసి డిస్కస్ చేయవచ్చా ? రూల్స్, కన్వెన్షన్స్ ఈ హౌజ్ నుంచి భావి తరాలకు పోవాలి. కొన్ని రూలింగ్స్ ఇచ్చిన తరువాత, వారి ఇష్టం వచ్చినట్లుగా ట్విస్ట్ చేయడానికి వీలు లేదు. దయచేసి రూల్స్ ప్రకారం, కన్వెన్షన్స్ ప్రకారం హౌజ్‌ను నడుపుకోవలసిన బాధ్యత వుంది. ఒక అలిగేషన్ చేసేటపుడు కనీసం నోటీసు ఇస్తారు కదా.

ఉ.. 10.20

నోటీస్ ఇవ్వరు. వైల్డ్ ఎలిగేషన్స్ చేస్తారు. మంత్రిగారు ఏమైనా అంటే, మళ్లీ నా పైన చేశారని అంటారు. ఇది ఎక్కడి అన్యాయం? ఒక పద్ధతి ప్రకారంగా ఎవరూ పోవడం లేదనే ఆలోచన చేయాలని అపోజిషన్ పార్టీలను కోరుతున్నాను.

డా. కె. రోశయ్య: అనేక సందర్భాలలో అక్బర్‌గారు, సిపిఐ., సిపియం, బిజెపివారు కొందరు ఇండివిడ్యువల్స్ ఏమంటున్నారంటే, ఇదే రూలింగ్‌ని మెయిన్ అపోజిషన్ అడ్డుకుంటూ ఉంటే, మేము ప్రేక్షకులుగా ఉండాలాఅని అంటున్నారు. నేను మనవిచేసేదేమంటే, క్వశ్చన్ అవర్ కంటిన్యూ చేసి రెండు గంటలయిన తరువాత ఈ డిబేట్‌కన్నా చర్చ పెట్టుకుందాము. ప్రభుత్వం రెడిగా ఉంది.తమ అనుమతితో వారిని అడగమంటున్నాను. ఎప్పుడు చర్చ పెట్టుకుంటారో, అప్పుడే థరోగా పెట్టుకుందాము. బిజినెస్‌ని ఆటంకపరచకుండా నిబంధనలను అగౌరవపరచకుండా, నిబంధనల ప్రకారంగా నడచుకుందాము. చర్చకు తగిన సమయం కేటాయిస్తే ఆ సమయంలో వారు ఏమి మాట్లాడతారో అది మాట్లాడవచ్చు. మా వైపు నుండి సమాధానం చెబుతారు. వారూ చెబుతారు. క్వశ్చన్ అవర్‌లో మించకుండా దీనిని సర్దుబాటు చేసి ఫిక్స్ చేస్తే బాగుంటుంది.

శ్రీ వై. రామకృష్ణుడుః మేము రూలింగ్ అడిగాము. ఇవ్వండి. మంత్రిగారు చెప్పిన దానికి ల్యాండ్స్ అలాట్‌మెంట్, అసైన్డ్ ల్యాండ్స్ పేదవారికి ఇచ్చిన భూములు ఎన్ని తీసుకున్నారు? మొత్తం ల్యాండ్స్. పెద్ద వారి కంపెనీలకు ఎన్ని ఇచ్చారు? ఎస్ఇజడ్‌లకు ఎంత ఇచ్చారు? ల్యాండ్ అలాట్‌మెంట్‌కి ఎంత ఇచ్చారు? ఎస్ఇజడ్‌ల మీద డిబేట్ పెట్టమనండి. ఆ డిబేట్ 24వ తేదీన పోస్ట్ చేయమనండి. We are ready for the debate on the lands allotted by the Government to the Companies and the lands taken from the assignees. ఈ రెండు ఇష్యూస్ మీద డిబేట్ పెట్టమనండి. తప్పకుండా డిబేట్ చేద్దాము. మేము తయారుగా ఉన్నాము. తప్పకుండా 24వ తేదీన పోస్ట్ చేయమనండి. రెండవది, నేను అడిగిన దాని మీద రూలింగ్ ఇవ్వవలసిన అవసరం ఉంది. అటువంటి సిట్యుయేషన్స్ భవిష్యత్తులో ఏర్పడతాయి. తప్పకుండా తమరు రూలింగ్ ఇస్తే మేము ఏమి చేయాలో ఆలోచిస్తాము.

డా.కె. రోశయ్యః అధ్యక్షా, తమరి ముందే క్వశ్చన్ పేపర్ ఉంది. ప్రశ్న ఏమిటో చెప్పండి ఇప్పుడు క్వశ్చన్ మీద ఉత్పన్నమయిన పరిస్థితిని అంతమొందించడానికి ప్రభుత్వం ఒక థరో డిస్కషన్‌కి రెండు గంటలు పట్టినా చాలదేమో? ఒక్క రోజు అయినా అంగీకరిస్తామన్నాను. రామకృష్ణుడుగారికి తమ ద్వారా తెలియచేసేదేమంటే, ప్రశ్న మీద ఉత్పన్నమయిన పరిస్థితిని పక్కనపెట్టి ల్యాండ్స్ ఎవరికి ఇచ్చారు, అసైన్డ్ ల్యాండ్స్ దాని గురించిఅని అంటున్నారు. వారికి క్వశ్చన్‌కి జవాబు అవసరం లేదాఅని అడుగుతున్నా.

( శ్రీ వై. రామకృష్ణుడు క్వశ్చన్ కలిపి కలిపిఅని అనసాగారు )

ఆ మాట వారు చెప్పలేదు. పొరపాటున ఆ మాట అనలేదు. థరోగా రెడీగా ఉన్నాము. ప్రభుత్వం సిద్ధంగా ఉంది. లేదూ, వేరే ఎప్పుడయినా ఇంకో చర్చ కావాలంటే అసైన్డ్ ల్యాండ్స్, కానివ్వండి, అలాట్‌మెంట్ ఆఫ్ ల్యాండ్, ఇండస్ట్రీస్, గల్ఫ్ కోర్స్, మరొకటి కానివ్వండి దాని మీద సెపరేట్‌గా పెట్టుకోడానికి అభ్యంతరం లేదు. రెండూ క్లబ్ చేస్తే న్యాయం జరుగుతుంది. దీనికి ఇదే పెట్టుకుందాము, దానికి అదే పెట్టుకుందాము అంటే, దీనికి ఒకటే సమయాన్ని వృథా చేసుకోకుండా నిబంధనకు అనుగుణంగా నడుచుకుంటూ సబ్జక్ట్ మీద థరోగా డిస్కషన్ చేసుకో వచ్చు. ప్రజలకు వాస్తవాలు తెలుస్తాయి. మధ్యలో ఉన్న చిన్న చిన్న పార్టీలవారికి మనస్తాపం అవుతుంది ఇద్ద రి మధ్య కుస్తీ పడుతున్నారనే భావన రాకూడదు. మంచి పద్ధతి కాదు. ఏ సమస్యను అయినా, నిబంధనలకు అనుగుణంగా తీసుకురండి ఏ విధమైన చర్చలకు అయినా తయారుగా ఉన్నాము. నిబంధనలను ప్రక్కనపెట్టి ఇప్పుడు మేము చెప్పింది కాదు, ఇందాక చెప్పింది కాదు, ఇప్పుడు లేదు, రెండూ కలిపి అంటే ఈ రోజు అంటే బాగుండదు. Let us be very clear. ఈరోజు ప్రశ్న మీద ఉత్పన్నమయిన పరిస్థితికి సంబంధించి ఒక చర్చ పెట్టమనండి. తయారుగా ఉన్నాము. వారు చెప్పింది రెండవ చర్చ కావాలంటే ఈ రోజు ప్రశ్న మీద ఉత్పన్నమయిన పరిస్థితి అలాట్‌మెంట్ ఆఫ్ ల్యాండ్స్ కానివ్వండి, అసైన్‌మెంట్ ఇచ్చిన ల్యాండ్ కానివ్వండి, ఏదైనా కానివ్వండి , అసలు ల్యాండ్ రిఫార్మ్స్ కానివ్వండి, ఇవన్నీ కూడా వేరే ఒక రోజు పెట్టుకుందాము. దానిలో ఐఎంజి భారత్ వేరే పెట్టమనండి. రెండూ విడివిడిగా పెట్టమనండి. రెండూ క్లబ్ చేయవద్దనండి.

శ్రీ వై. రామకృష్ణుడుః రోశయ్యగారికి తమరి ద్వారా చెప్పేదేమంటే, మమ్ములను చూసి మాట్లాడుతూ ఉంటే వారు సీనియర్ మెంబర్ కాబట్టి మాకు భయంగా ఉంటుంది. తమరిని చూసి మాట్లాడితే తమ ద్వారా మాకు ఒక మెసేజ్ వెళుతుంది. మేము చర్చకు సిద్ధంగా ఉన్నాము. ప్రభుత్వం ఎందుకు వెనకకు పోతుంది?

ఇందాకే సప్లిమెంటరీస్‌లో అన్ని ఇష్యూస్ వచ్చాయి. ఇదే క్వశ్చన్ అయినప్పుడు సప్లిమెంటరీ క్వశ్చన్ అయినప్పుడు అన్నీ వచ్చాయి. ఇంకా నాలుగు రోజులే ఉంది. ఈ ప్రశ్నకు సంబంధించి సమాధానం చెప్పి వెళ్లాలని అనుకుంటే కుదరదు. మొత్తం ల్యాండ్‌కి సంబంధించి అన్నీ క్లబ్ చేసి పెట్టమనండి. ఎందుకు విడదీస్తారు?

మిస్టర్ స్పీకర్: ఈ ప్రశ్న ఉ.8.45కి మొదలయింది. ఇప్పుడు ఉ.10.25 అయింది. ఇప్పటికి 1.45 ని.లు అయింది. ఏదైనా కొంచెం వదిలేస్తే సభ ఎలా తప్పుదోవ పడుతుందో ఒక చిన్న ఉదాహరణ. సభాపతి చేసే ప్రయత్నాలు. సభాపతి అంటే నేను కాదు. ఇక్కడ ఎవరు కూర్చున్నా వారు చేసే ప్రయత్నాలు ఈ విధంగా ఉంటాయి. క్వశ్చన్‌లో ఏదయితే సబ్జక్ట్స్ వచ్చాయో, ఈ విధంగా డీవియేట్ అయి it has almost taken one hour 45 Minutes. దీనిలో రెండు ఇష్యూస్ వచ్చాయి. మొదటిది రూలింగ్, రామకృష్ణుడుగారు మాట్లాడుతూ ఏమన్నారంటే, ప్రొటెస్ట్ చేసి కూర్చున్న తరువాత can the Government react to it? గతంలో రూలింగ్, వాకౌట్ దాని మీద మాట్లాడడానికి స్కోప్ ఉంది. ప్రొటెస్ట్ మీద కాదన్నారు. ఈ రోజు హౌజ్‌లో జరిగింది multiple actions. కొన్ని రాజకీయ పార్టీలు వాకౌట్ చేశాయి. వీరు ప్రొటెస్ట్ రిజిస్టర్ చేశారు. When there is some multiple activity, definitely, the Government is entitled to respond to the walk out. వాకౌట్‌కి వారు రెస్పాండ్ అయిన సమయంలో దాని సారాంశం చెబుతూ దానిలో probably, he must have quoted the previous Government. He has quoted the previous Government not he must have and talked about his Government's initiative, which have solved the issue of land distribution. అదే మళ్లీ మా పై ఆరోపణలు వచ్చాయి కాబట్టి మేము మాట్లాడాలి అన్నప్పుడు మీరు మాట్లాడారు. మీరు అంటే లీడర్ ఆఫ్ ది అపోజిషన్, వారు మాట్లాడేటప్పుడు. He has gone even beyond that. మేము, మీరు అని a couple of allegations came up. That is when I had to stop him and seek your intervention, seek your wide wisdom on this aspect so that, ఈ విధంగా కొనసాగుతూ ఉంటే, ఒక ప్రశ్నతో రోజంతా అవుతుంది. వాకౌట్‌కి ఒకరికి అవకాశం ఇస్తాము అంటే because the matter has to end. ఈ సభలో ప్రతీ అంశం మీద సమగ్రంగా ఏకాభిప్రాయం రావాలనేది ఉండరాదు. ప్రతి రాజకీయ పార్టీకి అభిప్రాయాలు ఉంటాయి. Most of the times, you don't agree. May be, few times, you agree. Whenever you don't agree, you have to register your protest and the matter is closed. The matter is closed for that moment. It is not closed permanently. If you are not happy, if you feel that the subject needs even more elaborate discussion, the Rules, the Practices, the Conventions in the House have a provision for you to take up the matter. As a Presiding Officer, the Chair tried to ensure that all the ten questions are answered. మళ్లీ, అందుకే దానికి ప్రొవిజన్ పెట్టాము. వన్ సప్లిమెంటరీ, సెకండ్ సప్లిమెంటరీ, then we close single supplementary. 9.30 తరువాత సింగిల్ సప్లిమెంటరీ and it will be closed. If you are not happy, you register your protest and if you want a debate, Provisions are there. వివరంగా డిబేట్ కావాలంటే ప్రొవిజన్స్ ఉన్నాయి. There are lots of Provisions, which are available for all of us to avail. But, the fundamental thing is.... ఇప్పుడు గౌరవ సభ్యులు మాట్లాడుతూ, ఈ సభ తీరు బాగా లేదన్నారు. Definitely, if you are not happy, please write to me. ఇంకా దానిని ఇంప్రూవ్ చేయడానికి. If there is scope, I will try to improve it. After all, the House is dynamic, it cannot be static. It has to evolve. మార్పులు వస్తూ ఉంటాయి. మొదటి నుండి నేను రిక్వెస్ట్ చేసేదేమంటే, మీరు స్పష్టంగా ఈ ఏరియాలలో క్వశ్చన్ అవర్‌కానీ,దీనిని ఈ విధంగా చేస్తే బాగుంటుందనే

అభిప్రాయాలు తెలపండి. I have been requesting, kindly send me letters. Certain areas need to be improved. I will call Rules Committee and also amend the Rules whatever best possible way is there, because, nobody in this House is permanent, except the House. Individuals do not matter. Keeping all these aspects in view, we are trying to move forward and I need the support of every one in this regard.

ఉ..10.30

MR.SPEAKER:Individuals do not matter. Keeping all these aspects in view, we are trying to move forward and I need the support of everyone in this regard. As far as the leader of the opposition is concerned......... వారి బ్రాకెట్‌కు సంబంధించిన క్వశ్చన్ క్లోజ్ అయిన తరువాత మళ్లీ ఓపెన్ చేశారన్నారు. తాను మాట్లాడడానికి ప్రయత్నం చేస్తే ఆయనకు మైకు కట్ అయ్యిందన్న అభిప్రాయం వారు వ్యక్తం చేశారు.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః ఈ హౌస్‌లో డిస్కషన్ జరిగేటప్పుడు నాకు మైక్ కట్ చేసి మంత్రి గారికిచ్చారు. దానిపై మిమ్మల్ని అడిగినప్పుడు మీరన్నదేమంటే హౌస్ అడ్జర్న్ చేసి రికార్డ్స్ వెరిఫై చేస్తానంటే మేం కూడా అడ్జర్న్ చేయమన్నాం. అడ్జర్న్ చేసిన తరువాత దానిపైన రూలింగ్ ఇవ్వమని అడిగినప్పుడు సిఎమ్ గారు క్లోజ్ చేసిన ఇస్యూను మళ్లీ ఓపెన్‌చేశారు. ఆ విషయం నేను చెప్పాను. ఆ విధంగా సిఎమ్‌గారు ఓపెన్ చేశారని చెప్పాను.

MR.SPEAKER: I will come to that. ఆ రోజు మీరు లోపల లేరుకాబట్టి I will tell you what happened inside also. When we went inside, there were two things that came up.ఒకటి...... జరిగిన ప్రొసీడింగ్స్ అంతా వినటం..... రిటెన్ ప్రొసీడింగ్స్ చూడటం....... లేదా ఇంకొక రోజుకు దానిని పోస్ట్ చేసి టేకప్ చేయటం లేకుంటే ఇమ్మీడియట్‌గా హౌస్‌ను స్టార్ట్ చేసి మళ్లీ ఈ ఇస్యూను టేకప్‌చేయటం...... so, the final conclusion was that we would take up the matter and close it. On the resumption of the House, the House will take up the matter and it will be closed. That was the decision taken inside. From your political party also they came. The second aspect here is, well these are only single issues. ప్రధానంగా నేను చెప్పేదేమంటే ఈ రోజు సుమారు గంటన్నర సమయం డీవియేట్ అయ్యింది. రోజూ ఆ విధంగా డీవియేషన్ అయితే మనం మెయిన్ అంశాలను పక్కన పెట్టి ఇటువంటి టెక్నికాలిటీస్‌కు పోతే బాగుండదన్న ఉద్దేశంతో...... ఇప్పుడు రాజేశ్వర రావు గారు ఒక సజెషన్ ఇచ్చారు. 'the Chair should respond to the circumstances అని...... పరిస్థితులను బట్టి స్పందించాలనే మాట వారు చెప్పారు. పరిస్థితులను బట్టి స్పందించటమే ఈ సభ సభాపతికి ఇచ్చిన అధికారం. దానిని బట్టే We will try to accommodate and try to settle. Even for that if you feel the House is going beyond that, we will try to stop that and take up the next subject. Once again my appeal to all the members is whenever, wherever and whichever areas. కావున మీకు ఏదైతేఈ రూల్స్‌లో కాని, సాంప్రదాయంలో కాని, పద్ధతిలో కాని ఏదైనా మార్పు కావాలంటే definitely come to me or write to me or I can call the Floor Leaders once again. ఇది ఇప్పటికి మాత్రమే అని కాదు For future Houses, it will be useful.

As far as debate on this subject is concerned, well, the matter is very simple. It is for you to discuss. If you want to take up in the revenue demands, you have a scope. If you want to take up under rule 344, you have a scope. If you want to take up under short discussion, you have a scope. All of you come to an agreement and come back to me. We will take up.

శ్రీ పి.కేశవ్: ఈ సభ నుండి మమ్మల్ని బైటికి వెళ్లిపొమ్మంటారా సార్?.......

మిస్టర్ స్పీకర్: మీరు సభ నుండి బైటికి వెళ్లిపోవటమంటే పార్లమెంటరీ పరిభాషలో It is termed as a walk-out. వాకౌట్ చేయటమనేది మీ హక్కు.. మీరు ఎప్పుడు నిరసన తెలపాలంటే అప్పుడు మీ నిరసన తెలపండి. You are entitled for that. Nobody can stop it. You are well within your rights. మేము సభ నుంచి వెళ్లిపోతామంటే మాత్రం సభాపతిగా నేను పర్మనెంట్‌గా మిమ్మల్ని పంపించను. If you want to walk out, that is your right. You can kindly do it. ఆ పర్టికులర్ క్వశ్చన్‌పైన ఒక గౌరవ సభ్యుడు వాకౌట్ చేశారు. ఒక గౌరవ సభ్యుడు నిరసన తెలిపారు. దానిపైన ప్రభుత్వం స్పందించటానికి స్కోప్ వుందా లేదా అనేది మీరు అడుగుతున్న రూలింగ్. దానిపైన నేను చెప్పాను.The ruling is very specific. Like I said, there were multiple situations, which were created. Since there were multiple activities on one question, the Government is entitled for an explanation and the Hon'ble Minister dealing with the question has been very specific. While they walked out, they made certain remarks. రాజేశ్వర రావు గారూ, మీరు నిరసన తెలిపి కూర్చున్నసమయంలో you have mentioned few issues, for which he responded.కావున వాకౌట్ చేసిన తరువాత మన రామకృష్ణుడు గారు సభాపతిగా వున్నప్పుడు ఏదైతే డైరెక్షన్ ఇచ్చారో I totally agree with that direction and the direction will continue to stay in force.

Now it is 10.35 a.m. Rest of the questions are postponed. Short notice questions are postpond.

Tea-break for ten minutes.

(The House adjourned for Tea-break for ten minutes, at 10.35 a.m.)

**(After Tea-break, the House reassembled at 11.04 a.m. with the Hon'ble Speaker in the Chair.)**

MR.SPEAKER: All the Papers are deemed to have been laid on the Table.

## సభా సమక్షము నందు ఉంచబడిన పత్రము

1. “A copy in each of the Notification issued in G.O.Ms.No.51 and 52, General Administration (HRC) Department, dated 30-01-2008, as required under Section 41(3) of Protection of Human Rights Act, 1993.

Now, let us take up Demands for Grants.

## 2008-09 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం. **XVII** **(17)** – పురపాలక, పట్టణాభివృద్ధి
అభ్యర్థన నెం. **XXXI** **(31)** – పంచాయితీరాజ్
అభ్యర్థన నెం. **XXXII** **(32)** – గ్రామీణాభివృద్ధి
(ప్రతిపాదించబడినవి)

SRI J.C DIVAKAR REDDY: (on behalf of Minister for Municipal Administration and Urban Development): Speaker Sir, I beg to move:

“That the Government be granted a sum not exceeding Rs.3655,01,19,000/- under Demand No.XVII (17) – Municipal Administration and Urban Development.”

DR.G.CHINNA REDDY: Speaker Sir, I beg to move:

“That the Government be granted a sum not exceeding Rs.3580,45,64,000/- under Demand No.XXXI(31) – Panchayat Raj.”

SRI PINNAMANENI VENKATESWARA RAO (on behalf of Minister for Rural Development): Speaker Sir, I beg to move:

“That the Government be granted a sum not exceeding Rs.3767,93,75,000/- under Demand No. XXXII (32) – Rural Development.”

MR.SPEAKER: Demands moved. Cut Motion Nos.799 to 988 are deemed to have been moved(అనుబంధము-1). Now let us take up Zero Hour.

# జీరో అవర్

శ్రీ కరణం బలరామకృష్ణమూర్తి (అద్దంకి): అధ్యక్షా, రేపు 27 వ తారీఖున మా నియోజకవర్గంలోని గుండ్లకమ్మ ప్రాజెక్టు ఇనాగురేషన్ చేయబోతున్నారు. నిర్వాసితుల సమస్యలు గాలికి వదలేశారు. పదమూడు గ్రామాలకు గాను ఒక గ్రామంలోని వాళ్లనే ఇంతవరకు షిఫ్ట్ చేయడం జరిగింది, తతిమ్మ వాళ్లంతా గ్రామాలలోనే ఉండిపోయారు. అదే విధంగా ఆ ప్రాజెక్టులో ఇప్పుడు నీళ్లు నిలబెడతున్నారు. మొన్న నేను అక్కడికి వెళ్లి రావడం జరిగింది. అక్కడ గార్లపాడు అనే గ్రామం వుంది, మునిగిపోయే గ్రామాలలో అది రెండో గ్రామం . ఆ గ్రామం నుంచి ఒక్కరూ కూడా బయటకు పోలేదు, వాళ్లకు సంబంధించి ఒక్క గృహం కూడా బయట నిర్మించలేదు. పట్టాలు కూడా పూర్తి స్థాయిలో ఇవ్వలేదు. వీళ్లను ఇదే విధంగా అక్కడ వుంచి ప్రాజెక్టులో నీళ్లు నిలబెట్టడం ప్రమాదకరంగా వుంటుంది. గతంలో కూడా ముఖ్యమంత్రిగారు డేటు ఇచ్చారని నీళ్లు నిలబెట్టి, ఆ తర్వాత గ్రామం మునిగిపోతుందని చెప్పి గేట్లు ఎత్తితే ఇద్దరు చనిపోయారు. మన ప్రోగ్రాముల కోసం నిర్వా సితులను గాలికి వదలేయడం ధర్మం కాదు. నిన్న ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు, అంతకు ముందు ఫౌండే షన్ కు హెలికాప్టర్స్ వాడారని. రేపు 27 వ తారీఖున ముఖ్యమంత్రిగారి షడ్రకుని తండ్రి సంవత్సరీకం వుంది, కాబట్టి దీని కోసం ఒక ప్రోగ్రాము పెట్టుకుని జనాలను నీళ్లలో ముంచేయడం ధర్మమా? మీరు ఆలోచన చేయ వలసిన అవసరం వుంది. (ఈ సందర్భంగా వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ యన్. రఘువీరారెడ్డి తల ఊపడం గమనించి) సార్, ఈ అగ్రికల్చర్ మినిస్టర్‌గారు ప్రతి దానికీ తల ఊపుతారు. మీరు ఒకసారి రండి, నాతో తీసుకెళతాను, మీ అంతట మీరే తలూపితే ఎలా? అక్కడ వున్న సమస్యలేమిటో నేను వెళ్లి చూసి వచ్చాను. అక్కడి ప్రజలు తీవ్ర ఆందోళనలో వున్నారు. ఇళ్ల స్థలాల పట్టాల సమస్య పరిష్కారం కాలేదు. అదే విధంగా అప్రోచ్ రోడ్లు వేయలేదు. ఈ కాలనీకి సంబంధించి రెండో ముంపు గ్రామం ఇది. మేము కోఆపరేట్ చేయబట్టే ఒక గ్రామంలో పూర్తి స్థాయిలో చేయగలిగారు. అదీ కూడా తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు గారి పుణ్యమా అని శాంక్షన్ అయిన ప్రాజెక్టు అది. ( ఈ దశలో వ్యవసాయ శాఖా మంత్రి నవ్వారు. ) మీరు వెకిలి చేయడం కాదు, రా అక్కడికి రా, మీ మీసాలు పీకుతారు అక్కడ . ఎవరితోనో పెట్టుకున్నట్లు నాతో పెట్టుకోమాకు. మేము వాస్తవాలతో వెళ్లే వాళ్లం . అంతేగానీ మీ లాగా అబద్ధాలు చెప్పు కుని అక్కడికి వచ్చేసి అడ్రస్ లేకుండా పోవడం మంచిది కాదు. ఆయన వెకిలిగా మాట్లాడుతున్నారు, ఎవరితో మాట్లాడతార సార్ ఆయన వెకిలిగా ? అక్కడ చావు బతుకుల మధ్య మనుష్యులుంటే ఈవిధంగా వెకిలిగా మాట్లాడడం ఏమి పద్ధతి సార్? సమస్య జటిలంగా వుంది. దాన్ని పరిష్కారం చేయవలసిన బాధ్యత మనందరి మీద వుంది. ఈరోజు నీళ్లలో మునిగిపోయే ప్రమాదం వుంది. ఇప్పటికే ఇద్దరు దారుణంగా చనిపో వడం జరిగింది. మీరు సమస్యలను పక్కదారి పట్టించే విధంగా మీ కార్యక్రమాలకోసం, మీ తృప్తి కోసం చేయడం పద్ధతి కాదు. నిన్నంతా మీరు బయట వెకిలిగా మాట్లాడారు. చాలా ప్రధానమైన సమస్య ఇది. ఏదైనా అయితే నీళ్లు మరొక రకంగా మాట్లాడతారు. సమస్యను పరిష్కారం చేస్తే ఖరీఫ్‌లో నీళ్లు ఇవ్వడానికి అవకాశాలున్నాయి. మొన్న పొన్నాల లక్ష్మయ్యగారు మాట్లాడుతూ, దాని క్రింద పది వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చా

మని సభలో చెప్పారు. ఒకసారి వెరిఫై చేసుకోండి. ఆయన వుంటే బాగుండు . లెక్కలు తప్పడానికి అవకాశం లేదు కదా.. మా రోశయ్యగారు కూడా లేరు, ఆయనెప్పుడూ మా ప్రాజెక్టు ముఖం చూసిన వారు కాదు. సమస్య పరిష్కారం కోసం ఏవిధంగా పోవాలో ఆలోచించాలి, వాళ్ల మనోభావాలు దెబ్బతినకుండా చూసే ఉద్దేశ్యం ఈ ప్రభుత్వానికి లేదు. మేము గత సెప్టెంబరులో అంటే, సంవత్సరం ఐదు మాసాల క్రితం సమస్యలు పరిష్కారం చేయాలని అడిగితే, ఈ ముఖ్యమంత్రిగారు వీళ్లంతా ఫోనులు చేసి, కలెక్టర్ మీద ఒత్తిడి తీసుకొచ్చి నా మీద కేసులు పెట్టడం జరిగింది. ప్రొటోకాల్‌కు భిన్నంగా జరిగిందని ఆ విషయాన్ని మీ( గౌరవ సభాపతి) నోటీసుకు కూడా తీసుకరావడం జరిగింది. ఇంత వరకు దాని సమస్య పరిష్కారం కాలేదు. తర్వాత మూడు రెప్రజెంటేషన్స్ కూడా ఇవ్వడం జరిగింది. నా హక్కులకు భంగం వాటిల్లే విధంగా, నా నియోజకవర్గంలో ఇంకొక స్కీముకు ఫౌండేషన్ వేయబోతున్నారు, ఇంతవరకు నాకు సమాచారం లేదు, వాళ్ల గోల వాళ్లు పడుతున్నారు.

ఉ.11.10

విచిత్రమైన విషయం ఏమిటంటే, మొదట్లో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ఒకటి పెట్టారు. నలభై వేల ఎకరాలకు 133 కోట్ల రూపాయల డబ్బు రిలీజ్ అవుతుందని చెప్పారు. ఇప్పుడు నలభై వేల ఎకరాలు ఇరవై వేల ఎకరాలు అయ్యింది, 133 కోట్ల రూపాయలేమో 175 కోట్ల రూపాయలు అయ్యింది. ఈ అంశాలను పరిష్కరించమని నేను రిక్వస్ట్ చేస్తున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, బలరామకృష్ణమూర్తి గారు చాలా ఆందోళన చెందుతున్నారు. వారు ఎందుకు ఇంత ఆందోళన చెందుతున్నారో నాకు అర్థం కావడం లేదు. జీరో అవర్ లిమిటేషన్స్ వారికి తెలుసు. ఒక పక్క ఇష్యూ రెయిజ్ చేస్తున్నారు, మరో పక్క ముఖ్యమంత్రి అని అంటున్నారు. వారికి అనేక అవకాశలున్నాయి. ఈ ఇష్యూ ప్రాధాన్యత అనుకుంటే, పార్టీ తరపున క్వశ్చన్ వేసుకోవచ్చు. జీరో అవర్‌కి కొన్ని లిమిటేషన్స్ ఉన్నాయి. ఇరిగేషన్ మినిస్టర్ గారు లేరని అంటున్నారు. ఏదో మైక్ వచ్చింది కదా అని మాట్లాడడం సబబు కాదు. నేను సంబంధిత మినిస్టర్ గారితో మాట్లాడతాను. మీసాలు ఎవరివి పీకుతారో, ఎవరు ఎవరితో పెట్టుకుంటారో జనమే తేలుస్తారు.

శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం) : అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే అంశం ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించినది. 2005, డిసెంబర్, 31న ముఖ్యమంత్రి గారు దుమ్ముగూడెం ఎత్తిపోతల పథకానికి శంఖుస్థాపన చేశారు. దుమ్ముగూడెం నా నియోజకవర్గంలోని మండల కేంద్రం. దుమ్ముగూడెం దగ్గర ఎత్తిపోతల పథకాన్ని చేపడితే యాభై వేల ఎకరాలకు సాగునీరు వచ్చే అవకాశం ఉంది. దుమ్ముగూడెం మండలంలో ఉన్నటువంటి గిరిజన గ్రామాలైన లచ్చిగూడెం, మారాయిగూడెం, చెరుపల్లి, కొత్తపల్లి, నర్సాపురం లాంటి ప్రాంతాలతోపాటు భద్రాచలం మండలంలోని గిరిజన రైతాంగానికి ఉపయోగపడే ప్రాజెక్టు ఇది. దుమ్ముగూడెం పేరుతో మంజూరైన పథకాన్ని దుమ్ముగూడెం అవతల మంజూరు చేశారు. ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్తే వెంటనే ప్రగళ్లపల్లి దగ్గర మరో ఎత్తిపోత పథకం ఏర్పాటు చేయమని ఆయన ఆదేశాలిచ్చారు. ఇంతవరకూ ఆ ప్రాంతానికి సంబంధించిన అంచనాల గురించి అధికారులు ఏ చర్యా తీసుకోలేదు. ప్రగళ్లపల్లి వద్ద ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేయడానికి ఏ చర్య తీసుకోలేదు కాబట్టి చర్య తీసుకోవాలాలని, గిరిజన రైతాంగానికి, గిరిజనేతరులకు సాగునీరు అందించాలని మరొకసారి తెలుపుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి : అధ్యక్షా, మన దేశంలో ఇప్పటికీ తాకట్టు స్థలాలపై రియల్ ఎస్టేట్ వ్యాపారుల కన్ను, చక్రవడ్డీల పై చక్రవర్తి లీలలు, వడ్డీలకు వడ్డీలు వేసే పద్ధతి కొనసాగుతుంది. మొన్ననే మైక్రో ఫైనాన్స్‌కి సంబంధించి ఇక్కడ చర్చ జరిగింది. ఇవి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతోంది. చిత్తూరు జిల్లా తిరుపతికి చెందిన శాంతీలాల్ చౌదరి అనే వ్యాపారి ప్రజల ఆస్తుల్ని అంటే భూములను, ఇళ్ల స్థలాలను, కుదువ పెట్టుకొని, ట్రాన్స్‌ఫర్ నోట్లు రాయించుకొని, తెల్ల కాగితాల మీద సంతకాలు పెట్టించుకొని అవసరం అయితే రిజిస్ట్రేషన్ చేయించుకొని, అప్పు ఇచ్చి వడ్డీకి చక్రవడ్డీలు వేస్తున్నారు. చక్రవర్తిగా చరిత్రలో నిలుస్తున్నాడు. ఉదాహరణకి తిరుపతి మండలంలోని వేదాంతపురానికి చెందిన లత అనే మహిళ 1984 లో, సర్వే నెంబర్ 252/2 లో గల తనకున్న మూడు ఎకరాల భూమిని తాకట్టు పెట్టి అతని దగ్గర అరవై వేల రూపాయలు తీసుకుంది. ఇప్పుడు 24 కోట్ల రూపాయలు అప్పు అయ్యిందని ఆమెను నానా హింసా పెడుతున్నాడు. ఇలా ఆమె ఒక్కత్తినే కాదు. మొత్తం జిల్లా చుట్టుపక్కలలోని పేదల జీవితాలతో అతను చెలగాటం ఆడుతున్నాడు. మొత్తం వారి భూములు అమ్మేసుకుంటున్నారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని చర్య తీసుకోవాలి. 12 పర్సెంట్ కంటే ఎక్కువ వడ్డీ తీసుకోకుండా, లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తున్న వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, వారిని శిక్షించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను, వివరాలు తెప్పించుకొని సరైన నిర్ణయం తీసుకుంటాము.

SRI SYED AHMED PASHA QUADRI (Charminar): Speaker Sir, through you, I would like to bring to the kind notice of the Hon'ble Minister for Minorities Welfare and the Government that Milad-un-Nabi (Birthday of the Holy Prophet Muhammad (peace be upon him) is being celebrated this year on 21st March 2008.This is a major Muslim festival which is celebrated throughout the world on 12th Rabiul Awwal wherein public congregations and functions are conducted. I request that Government may make special arrangements throughout the State of A.P. for this festival. The biggest problem in the Old City of Hyderabad is occurrence of continuous interrputions in the power supply. At times, power is shut down for more than 2 hours causing inconvenience to the public. Special lighting arrangement and decoration is done by the Muslims during this festival. I request the Electricity Department to ensure that uninterrupted power is supplied during the festival. During this festival, food is provided for the poor people without any discrimination. Hence, drinking water may be arranged to be supplied through tankers. Street lights are also not functioning at many places. Temporary High Mast and Halogen Lamps may be arranged. GHMC, Water Works and Electricity Departments may make special arrangements so that no inconvenience is caused to the Muslims in celebrating this festival. During this festival, public congregations of totally religious nature, are continued till late in the night. Minister for Minorities Welfare in co-ordination with all concerned Departments may extend all possible assistance for the smooth conduct of this festival with traditional fervour.

SRI MOHD.ALI SHABBIR: Hon'ble Member has requested for making special arrangements on the occasion of Milad-un-Nabi. We will definitely give instructions to all the concerned departments. Wherever there are public congregations, drinking water, cleanliness, transport and supply of uninterrupted current will be arranged.

శ్రీ జి. కిషన్‌రెడ్డి(హిమాయత్‌నగర్) : అధ్యక్షా, రాష్ట్రంలో 26 వేల మంది హోంగార్డులు పనిచేస్తున్నారు. ఒక్క హైదరాబాదులోనే 5 వేల మంది పనిచేస్తున్నారు. హోంగార్డుల పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. వాళ్ల పరిస్థితిని మెరుగుపరచడం కోసం ప్రభుత్వం సమగ్రమైన చట్టం తీసుకురావలసిన అవసరం ఉంది. పోలీసు అధికారులపై, వారి దయాదాక్షిణ్యాల పై వీరు ఆధారపడి జీవిస్తున్నారు. వీళ్లు వెట్టిచాకిరీ చేస్తున్నారు. వారికి రోజుకు వందరూపాయలు ఇస్తున్నారు. వారు జ్వరం వచ్చి ఒక్కరోజు రాకపోయినా ఆ వంద రూపాయలు కూడా కట్ చేస్తున్నారు. నేను రెండు డిమాండ్స్ ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను. హోం గార్డ్స్‌కి ఉద్యోగ భద్రత కల్పించాలి. ప్రతి నెల 1వ తేదీన వారికి జీతభత్యాలు చెల్లించాలి. అత్యవసర సెలవలను మంజూరు చెయ్యాలి. హోంగార్డుల వేతనం రోజుకు రెండు వందల రూపాయలకు పెంచాలని కోరుతున్నాను. అదే విధంగా వారికి ఏదైతే అలవెన్స్ 14 రూపాయలు ఇస్తున్నారో దానిని 40 రూపాయలకు పెంచాలని, వారికి జీవిత బీమా సౌకర్యం, పింఛను సౌక ర్యం కల్పించాలని కోరుతున్నాను. పోలీసు రిక్రూట్‌మెంట్ కోటాలో హోంగార్డులకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఎమర్జెన్సీ బందోబస్తు డ్యూటీలకు వెళ్లినప్పుడు, హోంగార్డులకు అలెవెన్స్ ఇవ్వాలని, హోంగార్డు ఉద్యోగం చేస్తూ మరణిస్తే , అతని కుటుంబంలోని వారికి ఉద్యోగం కల్పించాలని కోరుతున్నాను.
ఉ.11.20

అదేవిధంగా హోంగార్డులు ఇతర ప్రాంతాలకు డ్యూటీమీద వెళితే ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణంచేసే సౌకర్యం కల్పించవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కావున హోంగార్డుల సమస్యలను పరిష్కరించడానికి ఒక సమావేశం ఏర్పాటుచేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఇప్పటికే హోంగార్డులు అభద్రతా భావంతో ఆందోళనతో ఉన్నారు కావున వారి సమస్యలను పరిష్కరించేందుకు ఒక సమావేశం నిర్వహించాల్సిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః అధ్యక్షా, హోంగార్డుల సంక్షేమం గురించి గౌరవసభ్యులు చెప్పారు. ఆ విషయాన్ని ప్రభుత్వం పరిశీలించి, సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి)ః అధ్యక్షా, నేను ప్రస్తావిస్తున్న విషయం నీటిపారుదల శాఖకు సంబంధించింది. ఎల్లంపల్లి ఎస్సారెయస్‌పి ప్రాజెక్టు కింద కెనాల్ సిస్టం ఉంది. మెట్‌పల్లి నియోజకవర్గంలోని కత్లాపూర్ మండలంలోని అంబార్‌పేట, పోచారం, కలికొండ గ్రామాలకు సూరమ్మ చెరువులో నీటిని నిల్వచేసి కత్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాలలోని గ్రామాలకు అనగా మేడిపల్లి, కోరుట్ల, మెట్‌పల్లి గ్రామాలకు తాగునీరు అందించవలసిన అవసరముంది. ఈ కార్యక్రమాన్ని ఈ నెల ఇరవై రెండు, ఇరవై మూడు తేదీలలో ప్రారంభిస్తామని చెప్పారు. కానీ ఇంతవరకు పనులు ప్రారభం కాలేదు. దయచేసి మంత్రిగారిని మీద్వారా

కోరేదేమంటే ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా ఈ గ్రామాలన్నింటికి అంబార్‌పేట రిజర్వాయర్‌నుంచి త్రాగునీరు ఇచ్చే ఏర్పాటు చేయాల్సిందిగా కోరుతున్నాను.

ఇంకొక విషయం కూడా చెపుతున్నాను. పాఠశాలల్లో కంప్యూటర్ విద్యను బోధించడానికి కంప్యూటర్లను అందిస్తున్నారు. కానీ కంప్యూటర్ విద్యను బోధించడానికి టీచర్లకు సరైన శిక్షణ అందించలేదు కావున అవి నిరుపయోగంగా పడిఉన్నాయి. కావున కాంట్రాక్టు పద్ధతిమీద అయినా కంప్యూటర్ బోధకులను నియమించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తగు చర్య తీసుకొంటాం.

శ్రీమతి పాముల రాజేశ్వరీదేవి (నగరం)ః అధ్యక్షా, నగరం నియోజకవర్గంలో ఒకే ఒక జూనియర్ కళాశాల ఉంది. ఇప్పటివరకు ఆ కళాశాల రేకుల షెడ్డులో నడుస్తున్నది. వర్షాకాలంలో వర్షంలో తడుస్తూ విద్యార్థినీ, విద్యార్థులు చాలా అవస్తలు పడుతున్నారు. ఇప్పటివరకు అనువైన స్థలం లేక కళాశాలకు పక్కా భవనాలు నిర్మించడం జరగలేదని చెప్పడం జరిగింది. కానీ కళాశాలకు ప్రస్తుతం ఒక ఎకరం స్థలం కేటాయించడం జరిగింది కావున ఉన్నత విద్యాశాఖామంత్రిగారు మా నగరం నియోజకవర్గంలోని ఏకైక కళాశాలకు పక్కా భవనాలు నిర్మించి విద్యార్థినీ, విద్యార్థులను ఆదుకోవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తగు చర్య తీసుకొంటాం.

శ్రీమతి ఎస్.స్వర్ణ సుధాకర్ (అమరచింత)ః అధ్యక్షా, ఈ ప్రశ్న వ్యవసాయశాఖామంత్రిగారికి సంబంధించింది. కేంద్ర ప్రభుత్వం అయిదు ఎకరాలకంటె తక్కువ పొలం ఉన్న రైతులు బ్యాంకులనుంచి తీసుకున్న రుణాలను రద్దుచేస్తూ నిర్ణయం తీసడుకున్నారు. ఇందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. 5 ఎకరాల కంటె ఎక్కువ పొలం ఉన్న రైతులకు వన్ టైం సెటిల్మెంట్ ద్వారా ఇరవై ఐదు శాతంవరకు రుణం మాఫీ చేస్తామని చెప్పడం సంతోషించదగ్గ విషయం. ఏప్రిల్ నెలలో రైతులకు పంటలు చేతికి వస్తున్నందున వన్ టైం సెటిల్మెంట్ ద్వారా వారికి మే నెలాఖరు వరకు సమయం పొడిగిస్తే బాగుంటుంది. ఈ విషయంలో శ్రద్ధ తీసుకోమని వ్యవసాయ శాఖామంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినట్లు కేంద్ర ప్రభుత్వం అరవై వేల కోట్ల రూపాయల రుణాల మాఫీ చేస్తూ తీసుకున్న నిర్ణయం రాష్ట్రంలోని రైతాంగానికి పెద్ద వరంగా పరిణమించింది. కేంద్ర ప్రభుత్వం దాని విధి, విధానాలు రూపొందిస్తున్నది. గౌరవ ముఖ్యమంత్రిగారు మన రాష్ట్ర పరిస్థితులను బట్టి ఎన్ని ఎకరాలలోపు భూమి ఉన్నవారికి ఈ పథకాన్ని వర్తింపజేయాలనే విషయాలను కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతున్నారు. మన రాష్ట్రానికి చెందిన పార్లమెంటు సభ్యులు కూడా ఈ విషయంమీద దృష్టి కేంద్రీకరించి ఉన్నారు. ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా వీలైనంత ఎక్కువ మందికి ప్రయోజనం చేకూర్చేందుకు ప్రయత్నం చేస్తున్నామని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ గుమ్మడి నర్సయ్య (ఎల్లందు)ః అధ్యక్షా, నేను ప్రస్తావిస్తున్న అంశం గృహనిర్మాణ శాఖకు సంబంధించింది. మా నియోజకవర్గం కేంద్రమైన ఇల్లెందు పట్టణం పరిధిలో గత నాలుగు సంవత్సరాలనుంచి ఇళ్లు మంజూరు చేస్తున్నాం కానీ ఇంతవరకు నిర్మాణం ప్రారంభం కావడంలేదు. సింగరేణి కాలరీస్‌వారు అభ్యంతరం పెట్టడం వలన నిర్మాణం మొదలుకావడంలేదు. గతంలో నిర్మించుకున్నవారు మినహా ప్రస్తుతం కొత్త నిర్మాణాలు జరపకూడదని సింగరేణి సంస్థవారు అభ్యంతరం పెట్టడంతో నాలుగు సంవత్సరాలనుంచి పట్టణ గృహనిర్మాణ పథకంకింద గానీ, గత మూడు సంవత్సరాలనుంచి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ గృహాల పథకం కింద దాదాపు ఐదు వేల గృహాలు మంజూరయ్యాయి కానీ నిర్మాణం ప్రారంభం కాలేదు. గృహనిర్మాణ శాఖ సిబ్బందిని అడిగితే సింగరేణి సంస్థవారు గృహనిర్మాణశాఖకు నోటీసులు ఇచ్చారని, అందువలన నిర్మాణం ప్రారంభించలేదని చెబుతున్నారు. సంబంధిత ఆర్డీవో, మండల తహశీల్దారును సంప్రదిస్తే కొంతమంది గిరిజనులకు పట్టణం బయట నిర్మిస్తామని, కానీ, ఇల్లెందు ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నందున గిరిజనేతరులు ఇండ్లు నిర్మించుకోవడానికి వీలు లేదని చెబుతారు. వంద సంవత్సరాలనుంచి ఇల్లెందులో ఉన్న స్థలాల్లో ఇండ్లు నిర్మించుకోవడానికి అభ్యంతరం పెట్టకూడదు. కావున ప్రభుత్వం ఈ విషయంలో చొరవ చూపి లబ్దిదారులు ఇండ్లు నిర్మించుకొనేందుకు అనుమతివ్వాలని, సింగరేణి సంస్థ అభ్యంతరాలను ఎత్తివేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తగు చర్య తీసుకుంటాం.

శ్రీమతి పీతల సుజాత (ఆచంట )ః అధ్యక్షా, మా నియోజకవర్గంలోని నక్కలవాగు, తాడేరు, కొటాలపర్రు డ్రెయిన్లమీద ఉన్న వంతెనలు శిథిలావస్థలో ఉన్నాయి. కొటాలపర్రు డ్రెయిన్ వంతెనకు పగుళ్లు కూడా వచ్చాయి. దానితో ఆ వంతెనకు బోల్టులు బిగించినారు. గత మూడు సంవత్సరాలనుంచి అలానే వదలివేశారు. ఆ వంతెన మీద భారీ లోడుతో ఇసుక లారీలు ప్రయాణిస్తున్నాయి. ఆర్ అండ్ బీ అధికారులు ఇంతవరకు చర్యలేమీ తీసుకోలేదు. గత జనవరి రెండవ తేదీన రోడ్లు, భవనాల శాఖామంత్రిగారు తూర్పు గోదావరి జిల్లా పర్యటనకు వచ్చినపుడు వారికి స్వయంగా చూపించడం జరిగింది. కానీ ఇంతవరకు ఆ విషయంలో ప్రగతి కనిపించలేదు. ఈ బ్రిడ్జి పునర్నిర్మాణం వెంటనే చేపట్టాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః అధ్యక్షా, ఈ విషయాన్ని సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకువెళతాను.

శ్రీ టి.గురుమూర్తిరెడ్డి (పెందుర్తి)ః అధ్మక్షా, నియోజకవర్గ పరిధిలో భారీ పరిశ్రమలున్నాయి. దాదాపు అయిదు వేల ఎకరాల్లో ఎన్టీపీసీ విస్తరణ కూడా జరుగుతున్నది. ఎన్టీపీసీ పక్కనే ఉన్న గ్రామాలైన పిట్టలవానిపాలెం, మరకదాసుపేట, పాలవలస, దేవాడి గ్రామాలున్నాయి. ఎన్టీపీసీనుండి విడుదలవుతున్న బూడిదవల్ల ఆ గ్రామాల్లో చర్మ వ్యాధులు వస్తున్నాయి. కావున అక్కడున్న గ్రామాలను వెంటనే తరలించే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. అలాగే విశాఖ ఉక్కు కర్మాగారానికి సమీపంలోని అప్పికొండ గ్రామంలో మత్స్యకారులు ఎక్కువగా ఉన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారంనుంచి విడుదలవుతున్న యాష్ వల్ల వారు కూడా ఇబ్బందులుపడుతున్నారు. విశాఖ డెయిరీవలన సమీప గ్రామాలైన అక్కిరెడ్డిపాలెం, నాతాయపాలెం,

తుంగరాల, దిండి గ్రామాలలోని భూగర్భ జలాలు పూర్తిగా కలుషితమైనాయి. ఆ భారీ పరిశ్రమలనుంచి విడుదలవుతున్న వ్యర్థాలవలన ప్రజలు చాలా ఇబ్బందులెదుర్కుంటున్నారు. కావున ఆ పరిశ్రమలనుంచి కాలుష్య జలాలు వదలకుండా, శుద్ధిచేసి, పైప్‌లైన్ల ద్వారా బయటికి పంపించే ఏర్పాటుచేయాలి. కనుక ప్రభుత్వం ఒక నిపుణుల బృందాన్ని ఆ ప్రాంతాలకు పంపించి, ఆ పరిశ్రమలనుంచి కాలుష్యం రాకుండా నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలని నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. హేమాద్రి కెమికల్స్, సిద్ధార్థ కెమికల్స్, శ్రీకృష్ణా కెమికల్స్ నుంచి కూడా కాలుష్యం వెలువడడంవలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారు కావున ప్రభుత్వం నివారణ చర్యలు చేపట్టవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను.
ఉ.11.30

శ్రీ పి.శశిధర్‌రెడ్డి (మెదక్) ః అధ్యక్షా, ఇది రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి అన్నీ నియోజక వర్గాలకు సంబంధించిన విషయం. అన్నీ ప్రైమరీ పాఠశాలల్లో, జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలల్లో కంప్యూటర్లు ఇచ్చారు. కానీ కంప్యూటర్లు ఇచ్చి ఇన్‌స్ట్రక్టర్లను నియమించలేదు. ఇది ఎలా ఉందంటే నారు పోసి నిరు పోయకుండా ఉన్నట్లుంది. కాబట్టి దయచేసి మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమంటే అన్నీ పాఠశాలల్లోకి కంప్యూటర్లకు ఇన్‌స్ట్రక్టర్లను కాంట్రాక్ట్ బేసిస్ మీద నియమించి, కంప్యూటర్లను విద్యార్థులకు ఉపయోగపడేలా చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకు వెళతాను.

## అర్జీల సమర్పణ

శ్రీ సున్నం రాజయ్య ః అధ్యక్షా, ఇది భద్రచలం ITDA పరిధిలోని 610 మంది హాస్టల్‌లో పనిచేసే దినవేతన వర్కర్ల సమస్య ఇది. ఎందుకంటే వారికి నెలల తరబడి జీతాలు ఇవ్వడం లేదు. కనీసం రు.100/- కు తగ్గకుండా రోజుకు రు.150/- వేతనం ఇవ్వాలని జీఓ నెం.1220 ఉన్నది.

మిస్టర్ స్పీకర్ ః ఆ పిటీషన్‌ను పంపించండి.

(సంబంధిత పిటీషన్‌ను గౌరవ సభాపతికి పంపించడం జరిగింది)

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ) ః సార్, మా దామర్‌చర్ల మండలం హెడ్ క్వార్టరులో దక్కన్ క్రోమైట్స్ అని కెమికల్ ఇండస్ట్రీ ఉంది. దాని నుంచి వచ్చే వ్యర్థ పదార్థాలను పంపించకుండా నిలువ చేస్తున్నారు. వేల లారీల స్టాక్స్ అక్కడ పెట్టారు. దాని వల్ల పొల్యూషన్ వస్తున్నది. గ్రౌండ్ వాటరు అంతా పాడై పోతున్నది. పంటలు దెబ్బ తింటున్నాయి. ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. అనేకసార్లు చెప్పినా ఎవరూ పట్టించుకోవడం లేదు. పొల్యూషన్ బోర్డు వారు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ : పిటీషన్ మెన్షన్ మాత్రమే వస్తుంది, వివరణ అంతా కమిటీలో వస్తుంది. Please forward it.

(సంబంధిత పిటీషన్ గౌరవ సభాపతికి పంపించారు)

Now replies by the Ministers for the demands. Now Minister for Social Welfare. గౌరవ మంత్రులందరూ రిప్లై ఇస్తారు. ఆ తరువాత గౌరవ సభ్యులు క్లారిఫికేషన్లు అడగవచ్చు.

(గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## 2008-09 సంవత్సరానికి ఆదాయ - వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై 13 వ రోజు ఓటింగ్

శ్రీ పి.సుభాస్ చంద్రబోస్ : అధ్యక్షా, మన రాష్ట్రంలో షెడ్యూల్డు కులాల అభివృద్ధికి, సంక్షేమానికి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, వారి ప్రగతికి మన ప్రభుత్వం ఎంచుకొన్న మార్గాలను ఈ సభలో ప్రస్తావించడానికి, సభా దృష్టికి తీసుకు రావడానికి నాకు సదవకాశం కల్పించిన తమకు, గౌరవ ముఖ్యమంత్రిగారికి నా ప్రత్యేక ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

షెడ్యూల్డు కులాల సంక్షేమం మీద, వారి అభివృద్ధి గురించి దాదాపు 11 మంది గౌరవ సభ్యులు శ్రీ రంగారెడ్డి గారు, శ్రీమతి స్వర్ణ సుధాకర్ గారు, శ్రీ రవీంద్రకుమార్ గారు, శ్రీ శైలజానాధ్ గారు, శ్రీ రాజయ్య గారు, శ్రీ శశిధర్ రెడ్డి గారు, శ్రీ దేముడు గారు, మిస్. క్రిస్టినా లాజరస్ గారు, శ్రీ అక్బరుద్దీన్ ఓవైసీ గారు, శ్రీ కొత్తపల్లి సుబ్బారాయుడు గారు, శ్రీ కిషన్‌రెడ్డి గారు. 11 మంది గౌరవ సభ్యులు అనేకమైన సలహాలు ఇచ్చారు, సూచనలు చేశారు, విమర్శలు చేశారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల మీద ప్రశంసలు చేశారు. వారందరికీ నా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఇటీవలి కాలంలో దాదాపుగా అన్నీ రాజకీయ పార్టీలు సంక్షేమ శాఖ పని తీరు మీద పూర్తిగా వారి దృష్టిని కేంద్రీకరించడం, ప్రత్యేకమైన శ్రద్ధ వహించడం, అదే విధంగా ప్రజలకు కూడా విచక్షణ పెరగడం, ప్రజలకు ప్రశ్నించే తీరు అలవాటు కావడం సంక్షేమ శాఖ పని తీరును మెరుగు పరచడానికి దోహదపడతాయని, ఇది ఒక ఆహ్వానించదగ్గ పరిణామమని, చాలా సంతోషకరమైన విషయమని తమకు తెలియజేస్తున్నాను. ఈ విధంగా పేద ప్రజలకు ఉపయోగపడే ఈ పథకాల మీద పేద ప్రజల అభివృద్ధికి, సంక్షేమానికి, విద్యాభివృద్ధికి, పని చేస్తున్న ఈ శాఖ మీద ఒక ప్రత్యేకమైన దృష్టిని వారు కేంద్రీకరించడం వల్ల చక్కని మేలు ఈ రాష్ట్రంలోని పేద వారికి జరుగుతుందని తెలియజేస్తున్నాను. వారందరికీ మరొక్కసారి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మన రాష్ట్రంలో 2001 జనాభా లెక్కల ప్రకారం 123.39 లక్షల మంది దళితులు ఈ రాష్ట్రంలో ఉన్నారు. దాదాపు మన రాష్ట్రం మొత్తం జనాభాలో 16.19 శాతం ఉన్నారు. షెడ్యూల్డు కులాల విద్యాభివృద్ధి, ఆర్థికాభివృద్ధి, వారి హక్కుల పరిరక్షణ ఈ శాఖ ప్రధాన లక్ష్యాలుగా ఉన్నాయి. అంతే కాకుండా అనాధ బాలల యొక్క సదనాలు, జోగినులు, వెట్టి చాకిరీ, పారిశుద్ధ్య పనివారలకు పునరావాసం కల్పించడం, బలహీన వర్గాల వారందరికీ ఇళ్ల స్థలాల కొరకు భూసేకరణ జరపడం ఈ శాఖ చేస్తున్న సామాజిక కార్యక్రమాలు. విద్యాభివృద్ధి క్రింద సంక్షేమ వసతి, గృహాలు, విద్యా వ్యాప్తి మెరుగు పరచడానికి విస్తృత పరచడానికి స్కాలర్‌షిప్పులు

మంజూరు చేయడం, వారి యొక్క హక్కులు పరిరక్షించడానికి ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ యాక్ట్, వారి మీద జరుగుతున్న అత్యాచారాలను నిరోధించడానికి ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీ యాక్ట్స్ ఇవన్నీ పకడ్బందీగా అమలు చేయడంలో ఈ శాఖ పర్యవేక్షణ చేస్తుందనే విషయాన్ని తమకు తెలియజేస్తున్నాను.

స్పెషల్ కాంపోనెంట్ ప్లాను క్రింద దళితుల యొక్క అభివృద్ధికి ప్రతి శాఖ నిధులు సక్రమంగా కేటాయిస్తుందా లేదా అవి సక్రమంగా ఖర్చు అవుతున్నాయా లేదా అనే విషయం కూడా పూర్తిగా పర్యవేక్షణ జరుపుతున్నాము. షెడ్యూల్డు కులాల ఆర్థికాభివృద్ధికి Andhra Pradesh State Scheduled Caste Cooperative Finance Corporation ద్వారా వారి ఆర్థికాభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలను చేయటం. షెడ్యూల్డు కులాల విద్యార్థినీ, విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి దాదాపుగా 300 గురుకుల పాఠశాలలను Andhra Pradesh Social Welfare Residential Educational Society ద్వారా మెరుగైన ఉన్నత విద్యను వారికి అందించడానికి అవసరమైన కార్యక్రమం చేపట్టడం. ఆంధ్రప్రదేశ్ స్టడీ సర్కిల్స్ ద్వారా హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్టణం మొదలైన చోట్ల కేంద్ర, రాష్ట్ర సర్వీసుల్లో వారు ఉన్నత ఉద్యోగాలు పొందడానికి అవసరమైన కోచింగులు ఇచ్చే కార్యక్రమం. ఇవన్నీ కూడా ఈ సంక్షేమ శాఖలో ప్రధానమైన భాగాలుగా, ప్రధానమైన లక్ష్యాలుగా సంక్షేమ శాఖ పనిచేస్తున్నదనే విషయాన్ని గౌరవ సభ్యులకు తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

అంతేకాకుండా మన రాష్ట్రంలో ఎస్సీ వెల్ఫేర్ క్రింద 2356 వసతి గృహాలు ఉన్నాయి. ఈ 2356 వసతి గృహాల్లో బాలుర వసతి గృహాలు 1691, బాలికల వసతి గృహాలు 665 ఉండగా వీటిలో 248024 మంది విద్యార్థినీ, విద్యార్థులకు వసతి గృహాల్లో స్థానం కల్పించడం జరిగిందని తమరి దృష్టికి తీసుకు వస్తున్నాను. హాస్టల్ విద్యార్థులకు ఉచిత భోజన సదుపాయాలతో బాటు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ట్రంక్ పెట్టెలు, బెడ్డింగ్ మెటీరియల్, దుస్తులు ఇవన్నీ ప్రభుత్వం సరఫరా చేస్తోంది. గతంలో ఒక్కొక్కరికీ రెండు జతల బట్టలు మంజూరు చేస్తుండగా, గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ సంవత్సరం నుండి నాలుగు జతల బట్టలు ఇవ్వవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. ఇది చాలా సంతోషించదగ్గ విషయం.

అంతేకాకుండా డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి గారు ముఖ్యమంత్రి కాగానే 25 శాతం డైట్ ఛార్జీలు పెంచారు. 7 సంవత్సరాల తరువాత, ముఖ్యమంత్రి గారు డైట్ చార్జీలు పెంచమని ఆదేశాలు ఇవ్వక ముందు 7 సంవత్సరముల వరకు కూడా ఈ రాష్ట్రంలో దళిత విద్యార్థులకు గానీ, వెనుకబడిన తరగతి విద్యార్థులకు గానీ షెడ్యూల్డు ట్రైబ్ విద్యార్థులకు గానీ డైట్ చార్జీలు పెంచాలనే ఆలోచన గత ప్రభుత్వం చేయలేదు.
ఉ. 11.40

మొట్టమొదటగా డా. రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రి కాగానే 25 శాతం డైట్ ఛార్జెస్ పెంచడంతోబాటు మరలా ఇప్పుడు పెరిగిన ధరలను దృష్టిలో పెట్టుకొని దళిత విద్యార్థుల కోరిక మేరకు, వివిధ పక్షాల శాసన సభ్యుల కోరిక మేరకు, దళిత సంఘాల కోరికల మేరకు మరి ఖచ్చితంగా ఇంకా పెంచవలసిన అవసరముందని గుర్తించి మరి మూడవ తరగతి నుండి 7 వతరగతి వరకు వున్న విద్యార్థులందరికీ కూడా 40 శాతం అంటే రు. 338 నుంచి రు. 473 వరకు, అదేవిధంగా 8 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు వున్న విద్యార్థులకు కూడా రు. 412 నుండి రు. 535 వరకు డైట్ ఛార్జెస్ పెంచడం జరిగిందనే విషయం కూడా ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఇప్పటి వరకు కూడా ఈ బెడ్డింగ్ మెటీరియల్‌కు

సంబంధించి ప్రతి రెండు సంవత్సరాలకొకసారి కేవలం రు. 182 లు మాత్రమే ఈ బెడ్డింగ్ మెటీరియల్ సరఫరా చేయడానికి ప్రభుత్వం మంజూరు చేస్తూ వుండేది. అది కూడా సరిపోదని భావించి రు. 330 కు దానిని పెంచుతూ ప్రతి సంవత్సరం కూడా బెడ్డింగ్ మెటీరియల్ సప్లై చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆదేశాలు ఇచ్చారు. ఇవి కూడా కేవలం ఆప్కో ద్వారా మాత్రమే కొనుగోలు చేస్తారు. దాని నాణ్యతను కూడా Director General of Supplies and Disposals వారి ధృవీకరణ పత్రం పొందిన తరువాత మాత్రమే, నాణ్యత సక్రమంగా వుందని వారు సర్టిఫై చేసిన తరువాత మాత్రమే వారికి బిల్లు మంజూరు చేసే అవకాశం వుంది. నాణ్యత విషయంలో గాని, సరఫరా విషయంలో గాని ఏవిధంగాను రాజీ పడకుండా పూర్తిగా క్వాలిటీ మెటీరియల్ అంతా కూడా ఈ వసతి గృహాల్లో వున్న విద్యార్థులందరికీ కూడా సరఫరా చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామనే విషయాన్ని తమ దృష్టికి తీసుకువస్తున్నాను.

కాస్మొటిక్ ఛార్జెస్‌కు సంబంధించి ధరలు విపరీతంగా పెరిగాయి కాబట్టి కాస్మొటిక్ ఛార్జెస్‌ను కూడా పెంచాలనే ఆలోచనతో గతంలో విద్యార్థులకు రు. 20, విద్యార్థినులకు రు. 40 చొప్పున కాస్మొటిక్ ఛార్జెస్ ఇస్తుండేవారు. దాన్ని కూడా బాగా పెంచుతూ రు. 20 నుండి రు. 50 వరకు విద్యార్థులకు, విద్యార్థినులకు రు. 75 వరకు కాస్మొటిక్ ఛార్జెస్ ఇవ్వడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకున్నారనే విషయాన్ని కూడా గౌరవ సభ్యులందరికీ కూడా నేను తెలియజేస్తున్నాను. ఇది వరకు హెయిర్ కటింగ్ ఛార్జెస్ రు. 5 రూపాయలుంటే ఇప్పుడు దాన్ని రు. 12కు పెంచడం జరిగింది. ఈవిధంగా కనీస అవసరాలన్నింటిని కూడా పెద్ద ఎత్తున పెంచుతూ, వారి విద్యాభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటూ, వారికేవిధంగా కూడా అసౌకర్యం కలిగించకుండా, వారికి అన్ని విధాలా కూడా ప్రభుత్వం సహకారంగా వుండాలనే ఉద్దేశంతో ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందనే విషయం గౌరవ సభ్యులకు తమ ద్వారా నేను తెలియజేస్తున్నాను.

ఈ పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్పులకు సంబంధించి చాలా పెద్ద ఎత్తున చేస్తున్నాము. ఈ స్కాలర్‌షిప్పులకు సంబంధించి ఇప్పటివరకు ఒక ఇన్‌కం లిమిట్ పెట్టడం జరిగింది. అంటే ప్రొఫెషనల్ కోర్సెస్ అయితే తల్లిదండ్రుల ఆదాయం రు. 50,920 వరకు లిమిట్ పెట్టాము, నాన్ ప్రొఫెషనల్ కోర్సెస్‌కు అయితే రు. 38,220 లిమిట్‌గా వుండేది. దాన్ని కూడా పెంచాలన్న ఆలోచనతో ఒక లక్ష రూపాయలు ఇన్‌కం లిమిట్ పెట్టి పెద్ద ఎత్తున స్కాలర్‌షిప్పులు మంజూరు చేయడం తోబాటు, దాని మీద నిరంతర పర్యవేక్షణ కూడా పెడుతూ అంటే డబుల్ డ్రాయిస్ వుండకూడదనే ఉద్దేశంతో, తిరిగి దాంట్లో ఏవిధమైన అవకతవకలు జరగకుండా అరికట్టడానికి ఒక సాఫ్ట్‌వేర్ ప్యాకేజిని కూడా ప్రతి జిల్లాలో అమలు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకున్నామనే విషయాన్ని కూడా తమ దృష్టికి నేను తీసుకువస్తున్నాను. అదేవిధంగా తప్పుడు క్లెయిమ్‌లు అరికట్టడానికి, తప్పుడు క్లెయిమ్‌లు ఏవిధంగానూ జరగడానికి వీలు లేదని, ఇదివరకు ఈ రాష్ట్రంలో మరి అక్కడక్కడ తప్పుడు క్లెయిమ్‌లు జరిగి కొంత అవినీతి జరిగింది, దానికి కూడా ఏవిధంగా అవకాశం ఇవ్వడానికి వీలు లేదనే ఉద్దేశంతో, చాలా కట్టుదిట్టంగా అమలుపరచాలనే ఉద్దేశంతో విద్యార్థులకు అకౌంట్ పేయీ చెక్కులను అందచేయడం జరుగుతుందనే విషయం తమ దృష్టికి తీసుకువస్తున్నాను. ఎంతవరకు ఈ పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్పులు ఇస్తున్నామంటే నిజంగా నేను చాలా సంతోషపడుతున్నాను. ఈ దళిత విద్యార్థులందరికీ కూడా మెరుగైన విద్యను అందించడానికి, వారిలో విజ్ఞాన తృష్ణను పెంపొందించడానికి, వారి విద్యాభివృద్ధికి కృషి చేయడానికి ఎంత పెద్ద ఎత్తున స్కాలర్‌షిప్‌లు మంజూరు చేస్తున్నామనే దానికి ఒక్క ఉదాహరణ తమ దృష్టికి తీసుకువస్తున్నాను. కమర్షియల్ పైలెట్ ట్రైనింగ్ వుంది. దానికి సంబంధించి పెద్ద ఎత్తున ముగ్గురు, నలుగురు పేర్లను తమకు మనవి చేస్తున్నాను. పండు కూళంద వేలు అనే అబ్బాయికి రు. 13,88,000 ఈ పైలెట్ ట్రైనింగ్ కోర్సుకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ క్రింద మంజూరు చేయబడింది.

అదేవిధంగా ఎ. అరుణ్‌కుమార్, హైదరాబాదుకు చెందిన అబ్బాయికి రు. 6.46 లక్షలు, ఎన్. అవినాష్ అనే అదిలాబాద్ అబ్బాయికి రు. 12,80,000 లు, కుమారి యు. నళినీ ప్రియ అనే హైదరాబాదు అమ్మాయికి రు. 21,32,000 ఈ పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్ క్రింద మంజూరుచేసామంటే మరి ప్రభుత్వం దళిత విద్యార్థులందరికీ కూడా ఎన్ని లక్షల వ్యయమైనా కూడా దానికి వెనకాడటం లేదు. వారికి మెరుగైన విద్య చెప్పించడానికి, వారిలో విద్యా తృష్ణను కలిగించడానికి, దళితులందరిలో కూడా కొంచెం విద్యావ్యాప్తిని మెరుగుపరచడానికి అవసరమైన చర్యలు తీసుకుంటుందనే విషయాన్ని తమ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఈ పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్పులలో కూడా లబ్ది పొందుతున్న విద్యార్థుల సంఖ్య ఎంత గణనీయంగా పెరిగిందో ఒకసారి తమరు పరిశీలించండి. 2003-2004 వ సంవత్సరంలో 2,76,588 మంది ఈ పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల వల్ల లబ్ది పొందుతుండగా, ఈ సంవత్సరం 2007-2008 లో 4,59,658 మంది విద్యార్థులు లబ్ది పొందారు అనే విషయాన్ని తమ దృష్టికి తీసుకువస్తూ, 2007-2008లో రు. 459 కోట్లు మంజూరు చేస్తే వచ్చే బడ్జెట్‌లో రు. 603 కోట్లకు పెంచడం జరిగింది అనే విషయాన్ని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. అంటే గత సంవత్సరం కంటే రు. 144 కోట్లు అధికంగా ఈ మొత్తాన్ని పెంచడం జరిగిందనే విషయాన్ని తమ దృష్టికి తీసుకువస్తూ, 2003-2004లో అంటే ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు సంవత్సరంలో అయితే రు. 168.38 లక్షలు ఈ పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్పుల క్రింద ఆనాడు మంజూరు చేస్తే, ఈనాడు రు. 603 కోట్ల వరకు పెంచడం జరిగింది అంటే ఎంత పెద్ద ఎత్తున స్కాలర్‌షిప్పులు మంజూరులో ఈ ప్రభుత్వ ం శ్రద్ధ వహిస్తుందో ముఖ్యమంత్రి గారు దళిత విద్యార్థులందరికీ కూడా విద్యావ్యాప్తి కొరకు ఎంత పెద్ద మొత్తంలో ప్రభుత్వం ఖర్చు పెడుతోందో ఒకసారి తమరు గమనించండని ఈ సందర్భంగా నేను తమకు తెలియజేస్తున్నాను.

ఇంకా విద్యా వాలంటీర్ల నియామకాలలో అయితే, all hostels are treated as special schools అని ఒక ఉత్తర్వు ఇవ్వడం జరిగింది. ఈ ప్రభుత్వం అన్ని వసతి గృహాలను ప్రత్యేకమైన పాఠశాలలుగా గుర్తించండి, అవసరమైన విద్యా వాలంటీర్లను నియమించండని ఉత్తర్వులు ఇచ్చిన మీదట మరి ఒకటో తరగతి నుంచి ఎనిమిదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులున్న హాస్టల్స్ అన్నింటికి ముగ్గురు విద్యా వాలంటీర్లను మరి ఏడవ తరగతి వరకు వున్న హాస్టల్స్‌లో ఇద్దరు విద్యా వాలంటీర్లను మొత్తం ఈ సంవత్సరంలో 2007-2008లో 4,973 మంది విద్యా వాలంటీర్లను కూడా నియమిస్తూ వారందరికీ కూడా చక్కని కోచింగ్ నిస్తూ, పెద్ద ఎత్తున విద్యాభివృద్ధికి ఈ ప్రభుత్వం కృషి చేస్తుందనే విషయాన్ని దయచేసి గమనించండని ఈ సందర్భంగా గౌరవ సభ్యులందరికీ మనవి చేస్తున్నాను.

ఇకపోతే హాస్టల్ బిల్డింగ్‌లకు సంబంధించి 2003-2004 వ సంవత్సరంలో ఆనాటి ప్రభుత్వం దాదాపు 577 హాస్టల్స్‌ను నిర్మాణం చేయడానికి ఉత్తర్వులు ఇచ్చిందే గాని, ఎక్కడా కూడా ఫండ్స్ రిలీజ్ చేయలేదు. కేవలం ఎన్నికల ముందు 577 హాస్టల్స్‌ను ఈ రాష్ట్రంలో మంజూరు చేస్తూ ఒక్క రూపాయి కూడా రిలీజ్ చేయకుండా వున్న సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారు అధికారంలోకి రాగానే సుమారుగా 515 హాస్టల్స్‌కు తక్షణం నిధులు మంజూరు చేసినందువల్ల వాటిలో దాదాపుగా 322 పూర్తయ్యాయి, ఇంకా 193 ప్రోగ్రెస్‌లో వున్నాయి. అదేవిధంగా 120 ఎస్‌సి వెల్ఫేర్, బిసి వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్‌కు సంబంధించి ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్ నిర్మాణం చేయడం, ఇప్పటికే 59 హాస్టల్స్ పురోగతిలో వున్నాయి, మిగత హాస్టల్స్ అన్నీ కూడా టెండర్లు 4,5 సార్లు పిలిచినప్పటికీ కూడా ఎవరు కోట్ చేయని పరిస్థితిలో మళ్లీ దాన్ని ప్యాకేజ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చామనే విషయాన్ని కూడా తమ దృష్టికి నేను తీసుకువస్తున్నాను. అంతేగాకుండా మార్చి 1, 2

తేదీల్లో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి గారు ఒక కాన్సెప్ట్‌తో పరిపాలనచేస్తున్నారు, ఏది చేసినప్పటికీ కూడా పరిపూర్ణంగా చేయండి అని ఒక కాన్సెప్ట్‌తో ప్రయత్నం చేస్తున్న కారణంగానే మరి పూర్తిగా ఒక శాచురేషన్ కాన్సెప్ట్‌తో మేయూలి హాస్టల్స్ మాత్రమే కాదు, మరి రెనోవేషన్ వర్క్స్ కూడా శాచురేషన్ కాన్సెప్ట్‌తో చేయాలనే ఉద్దేశంతో మొన్న మార్చి 1,2 తేదీల్లో ప్రజాప్రతినిధులందరూ కోరడం జరిగింది.

ఉ. 11.50

సంక్షేమ బాట పేరుతో విద్యార్థుల వసతి గృహాలకు గ్రామ సర్పంచ్ దగ్గర నుండి శాసనసభ్యుల వరకు స్థానిక ప్రజాప్రతినిధులందరూ వెళ్లి పర్యవేక్షించడం జరిగింది. పరిశీలించి తరువాత రెనెవేషన్‌కు తగిన ఎస్టిమేట్స్ అన్నింటినీ కూడా ప్రభుత్వం తెప్పించుకొని, రెండుమూడు రోజులలో వాటికి తగిన నిధులను మంజూరు చెయ్యబోతున్నామనే విషయం ఈ సందర్భంగా తమ దృష్టికి తీసుకువస్తున్నాను. 1:10 నిష్పత్తిలో విద్యార్థులకు టాయిలెట్స్ సౌకర్యం, మంచినీటి సౌకర్యం, దోమలు రాకుండా అరికట్టడానికి తలుపులు, కిటికీలకు మస్కిటో నెట్స్ ఏర్పాటు మొదలగు కార్యక్రమాలన్నింటిని పరిపూర్ణంగా చెయ్యాలనేది మా ప్రభుత్వ ఆశయం. పెయింటింగ్స్‌తో సహా నెక్స్ట్ అకడమిక్ ఇయర్ మొదలయ్యే నాటికి అంటే జూన్ 12 వ తారీఖుకల్లా పూర్తి స్థాయిలో అన్ని సంక్షేమ వసతి గృహాలను ఆధునికీకరించాలనేది మా ప్రభుత్వ నిర్ణయం. ఇదివరకు ఏ ప్రభుత్వము అలోచించని అంశాలను గౌరవ ముఖ్యమంత్రిగారు ఆలోచన చేస్తూ దళిత విద్యార్థులందరిపైన ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నందుకు వారికి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అంతేకాకుండా విద్యార్థులందరికీ కూడా హాయ్ కార్డ్సు ఇస్తున్నాము. HAI cards అంటే Health Academic and Identity . ఇందులో వారి హెల్త్ పర్టిక్యులర్స్ అన్నింటినీ నోట్ చెయ్యడం జరుగుతుంది. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌కు కూడా ప్రత్యేకమైన బాధ్యతలను అప్పజెప్పాము. ప్రతి విద్యార్థికి కూడా డబ్బు గురించి ఆలోచించకుండా వారికి తక్షణమే వైద్య సహాయం అందించాలి అనే ఉద్దేశ్యంతో వారికి చేతికి ఐదు వందల రూపాయలు ఇస్తున్నాము. దానికి ఒక లిమిటేషన్ అనేది లేదు. డిప్యూటీ డైరెక్టర్ స్థాయిలో వారికి ఐదు వేల రూపాయల వరకు శాంక్షన్ అధికారం ఇచ్చాము, అదే విధంగా కమీషనర్ స్థాయిలో రిపోర్టు పంపించిన మరుక్షణం డబ్బుకు కొదువ లేకుండా ఎంతైనా ఏ విద్యార్థికి ప్రాణహాని జరగడానికి వీలు లేకుండా ఏర్పాటు చేస్తున్నాము. నెల్లూరు జిల్లాలో ఒక విద్యార్థికి వైద్య పరంగా మూడున్నర లక్షలు ఖర్చు పెట్టడం జరిగింది. ప్రకాశం జిల్లాలో ఒక విద్యార్థికి లక్షా 20 వేలు ఖర్చు పెట్టడం జరిగింది. డబ్బు పరంగా మేము వెనకాడడం లేదు. ఏ విద్యార్థికి అసౌకర్యం కలుగకుండా, మెరుగైన వైద్యం అందించే విధంగా మేము తగిన చర్యలు తీసుకుంటున్నామనే విషయాన్ని గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ల్యాండ్ అక్విజిషన్ అనేది ఒక సామాజిక కార్యక్రమం . ఈ కార్యక్రమంలో భాగంగా ఇండ్ల స్థలాలు లేని వారందరికీ ఇళ్లు ఇచ్చే కార్యక్రమం చేపడుతున్నాము. భూ సేకరణలో కొంత కోర్టు స్టే కారణంగా అనుకున్నది పూర్తిగా సాధించలేకపోతున్నాము. ఐనప్పటికీ కూడా ప్రతివాళ్లు కోర్టుకు వెళ్లకుండా అందరికీ ఇండ్ల స్థలం మంజూరు చెయ్యాలని పట్టణ ప్రాంతాలలో 200శాతం ఎక్కువ ఇస్తూ , గ్రామీణ ప్రాంతాలలో ల్యాండ్ ఎక్విజిషన్ కు 100 శాతం ఎక్కువ ఇస్తూ రైతులను ఒప్పించో, మెప్పించో స్థలాలను ఇవ్వడానికి ఈ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్న విషయం గౌరవ సభ్యులకు తెలియనిది కాదు. ఈ సంవత్సరం దాదాపు ఇప్పటివరకు 9,24,740 మందికి రు. 631.50 కోట్లు ఖర్చు పెట్టి ఇండ్ల స్థలాలు మంజూరు చెయ్యడం జరిగింది. ఇంకా కొన్ని కోర్టు స్టేలు ఉన్నాయి. వాటిని వేకేట్ చేయించడానికి ఒక ప్రత్యేకమైన కార్యక్రమం ప్రభుత్వం తీసుకుంటోందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఈ మధ్యనే 73వ రాజ్యాంగ సవరణ చేశారు. గ్రామ పంచాయితీ దగ్గరనుండి మండల పరిషత్‌లకు, జిల్లా పరిషత్‌లకు, పంచాయితీసంస్థలు అన్నింటికి కూడా కొన్ని అధికారాలను బదలాయించాలనే కార్యక్రమంలో భాగంగా సోషల్ వెల్ఫేర్ నుండి కొన్ని అధికారాలు పంచాయితీ సంస్థలకు బదలాయించడం జరిగింది. వసతి గృహాలలో ఉండే విద్యార్థుల ప్రవేశము, పరిశీలన కూడా పంచాయితీ సంస్థలకు అప్పజెప్పడం జరిగింది. పుస్తకాలు, విద్యార్థులకు సంబంధించిన సామగ్రి పర్యవేక్షణ కూడా పంచాయితీ సంస్థలకు బదలాయించడం జరిగింది. వాళ్లకు కావలసిన దుస్తులు, కుట్టడానికి అవసరమైన నిధులను జిల్లా పరిషత్ సంస్థలకు బదలాయించి, గ్రామ పంచాయితీల ద్వారా వసతి గృహాల విద్యార్థులకు పంపిణీ చెయ్యడం జరుగుతుంది. Constructions of Community Halls కానీ, అంబేద్కర్ స్టాట్యూ ఎస్టాబ్లిష్ చెయ్యడానికి గానీ, బాబు జగ్జీవన్ విగ్రహం పెట్టడానికి గానీ కావలసిన నిధులను పంచాయితీరాజ్ సంస్థలకు బదలాయించడం జరిగింది.

ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ విద్యార్థులకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ సర్వీసులకు (గ్రూప్ 1, 11 లకు, యుపియస్‌సి సర్వీసులకు) హైదరాబాద్, విశాఖపట్టణం, విజయవాడ లలో ఏపి స్టడీ సర్కిల్స్ ద్వారా మెరుగైన కోచింగ్ ఇవ్వడం జరుగుతోంది. ఇది నిజంగా చాలా సంతోషించదగ్గ విషయం . 1980 వ సంవత్సరంనుండి ఇప్పటివరకు ఐఎఎస్ ఎగ్జామ్‌లో 41 మంది విద్యార్థులు, ఐపిఎస్ ఎగ్జామ్‌లో 43 మంది విద్యార్థులు, ఐఎఫ్ఎస్ లో 7 మంది, గ్రూప్ 1, గ్రూప్11 లో 294 మంది సెలెక్ట్ అయ్యారు. ప్రస్తుతం హైదరాబాద్ కోచింగ్ సెంటర్లో దాదాపు 700 మంది విద్యార్థులుఉన్నారు. విశాఖపట్టణంలో 36 మంది, విజయవాడలో 82 మంది, వరంగల్‌లో 98, కడపలో 53 మందికి కోచింగ్ ఇవ్వడం జరుగుతోంది. కాలేజ్ హాస్టళ్లు 2003-04 లో 86 ఉంటే, 2005-06 లో 43, 2006-07లో 23, మొత్తం 155 కాలేజీ గరల్స్ హాస్టళ్లు మన రాష్ట్రంలో ఉన్నాయి. ఇందులో మొత్తం 21,180 మంది విద్యార్థులు ఉన్నారు. షెడ్యూల్డ్ తరగతి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి "ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సొసైటీ" ద్వారా సుమారు 300 పాఠశాలలను నడుపుతున్నాము. వీటితో పాటు 3 రెసిడెన్షియల్ పాలిటెక్నిక్స్, నాలుగు రెసిడెన్షియల్ ఐటిఐలు రాష్ట్రంలోని 6 జోన్స్‌లోనూ 1998 వసంవత్సరంనుండి జోన్‌కి ఒకటి చొప్పున ఎమ్‌సెట్ కోచింగ్ కూడా ప్రారంభించామని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. దీంట్లో ఇదివరకు 1,15,951 మంది విద్యార్థులు ఉండేవారు. 2007-08 నుండి 1,40,064 మందికి ప్రవేశం కల్పించాము. జిల్లాకు ఒకటి చొప్పున బాలురకు, ఒకటి బాలికలకు ఎమ్‌సెట్ కోచింగ్ ఇప్పించాలి, వారందరికీ ఇంజినీరింగ్, మెడికల్ లోను ప్రవేశం కల్పించడానికి కృషి చెయ్యడం వల్ల 2007-08 లో 10,057 మంది విద్యార్థులు ఇంజినీరింగ్ సీట్లకు, 987 మంది విద్యార్థులు మెడికల్ సీట్ల ప్రవేశానికి అర్హ త పొందారనే విషయాన్ని గౌరవ సభ దృష్టికి తీసుకువస్తున్నాను. అంతేకాదు లాంగ్ టర్మ్ ఐఐటి కోచింగ్ విషయానికి వస్తే ఎస్‌సి విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించే ప్రయత్నం చేస్తున్నాము. 2007 వసంవత్సరంలో తొమ్మిది మంది విద్యార్థులు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో సీట్లు పొందడానికి అర్హత పొందారు. అదే విధంగా ముగ్గురికి ఐఐటి లో సీట్లు పొందడానికి అర్హత లభించిందనే విషయం కూడా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

మ.12.00

కంప్యూటర్ ఎడ్యుకేషన్‌లోప్రాధాన్యత ఇవ్వాలని 193 పాఠశాలల్లో కంప్యూటర్ పరిజ్ఞానానికి సంబంధించి అవసరమైన కంప్యూటర్ ల్యాబ్సు మిగిలిన పాఠశాలల్లో ఒక కంప్యూటర్ ఒక ప్రింటర్ ఏర్పాటు చేయడం జరుగుతోంది. హడ్కో వారి ఆర్థిక సహాయంతో ఈ సంవత్సరం 28 పాఠశాలలు పూర్తి స్థాయిలో అంటే ఒక్కొక దానికి 5 నుంచి 7 కోట్ల రూపాయల వరకు మంజూరు చేస్తూ దానికి కూడా టెండర్లు పిల్చామని

ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. వచ్చే అకడమిక్ సంవత్సరంలో ఒక్కొక్క పాఠశాలలో అదనంగా 83 మంది విద్యార్థులను, మొత్తం 22,320 మంది విద్యార్థులను చేర్చుకో డానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. రెట్టింపు స్థాయిలో విద్యార్థులందరిని ఈస్కూల్సులో జాయిన్ చేసుకుంటే దాదాపు 5 వేలకోట్ల రూపాయల నుంచి 6 వేల కోట్ల రూపాయల వరకు ఖర్చుఅవుతుంది. పూర్తి స్థాయిలో రెసిడెన్షియల్ పాఠశాలలను అన్నిటిని రెట్టింపు చేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకున్నారు. అంతేకాకుండా ఎన్నో సంవత్సరాల నుంచి దీంట్లో టెంపరరీగా పనిచేస్తున్న టీచర్సును రెగ్యులర్ చేయమని ముఖ్యమంత్రిగారిని కోరినప్పుడు ముఖ్యమంత్రిగారు చాలా చక్కని నిర్ణయం తీసుకున్నారు. దాదాపు 1063 మంది కాంట్రాక్టు టీచర్సును రెగ్యులర్ చేశారు అంటే, చాలా ఉదార హృదయంతో 1063 మంది రెగ్యులర్ చేస్తూ ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. విద్య విషయంలో ఎస్ఎస్‌సి, ఇంటర్‌మీడియట్ పరీక్షలలో విద్యార్థుల పురోగతి చాలా ఆశాజనకంగా వుంది. నిజంగా చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నాను. ఒకప్పుడు ఏ స్కూలు అయినా వెళ్లి ఆ హెడ్‌మాస్టరను మీ రిజల్టు తక్కువ వచ్చింది కారణం ఏమంటే మా పాఠశాలలో హాస్టల్ విద్యార్థులు ఎక్కువ వున్నారు మా రిజల్ట్సు తక్కువ వచ్చింది అని చెప్పేవారు. ఈ నాడు ఏ పాఠశాలకు పోయి ఆరాతీసినా హాస్టలు విద్యార్థులు ఇవాళ ప్రతి స్కూల్‌లోవున్నారు. వారి ఉత్తీర్ణత శాతం పెరిగిందన్న విషయాన్ని మనందరం కూడా గమనించవలసిన అవసరం వున్నది. 2005-06లో స్టేట్ యావరేజ్ 73.6 శాతం వుంటే రెసిడెన్షియల్ పాఠశాలల్లో 93.53 శాతం, 2006-07లో స్టేట్ యావరేజ్ 71.65 శాతం వుంటే రెసిడెన్షియల్ పాఠశాలల్లో 89.74 శాతం . హాస్టల్సులో అయితే 2006-07లో 71.65 శాతం స్టేట్ యావరేజ్ వుంటే 77.69 శాతం ఉత్తీర్ణత శాతం వుంది. ఆ విషయాన్ని నేను చాలా గర్వంగా చెబుతున్నాను. వారి అందరిని అభినందిస్తున్నాను. ఇంటర్‌మీడియట్‌లో 2005-06లో57.33 శాతం స్టేట్ యావరేజ్ వుంటే 80.86 శాతం, 2006-07లో62.63 శాతం స్టేట్ యావరేజి వుంటే 84.43 శాతం పెద్ద ఎత్తున ఉత్తీర్ణత శాతం పెంచారు. రెసిడెన్షియల్ పాఠశాలలవ్యవస్థ చక్కగా పనిచేస్తుంది. అదే విధంగా హాస్టల్సులో కూడా స్పెషల్ కోచింగ్ ఇవ్వడం పరీక్షలలో ఫియర్‌నెస్ పోగొట్టడం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటున్న కారణంగా పెద్ద ఎత్తున వారు రిజల్ట్సు సాధిస్తున్నారు అంటే నిజంగా నేను చాలా గర్వపడుతున్నాను, ప్రిన్సిపాల్సుకు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్సు, సాంఘిక సంక్షేమ శాఖలో పనిచేస్తున్న అధికారులందరిని నేను అభినందిస్తున్నాను. బయట ప్రపంచం తోటి పోటీపడుతూ కార్పొరేట్ స్కూల్సుతో పోటిపడుతూ చక్కగా రిజల్ట్సు తీసుకొనివచ్చిన వారందరికి ఈ సభ ద్వారా ప్రత్యేమైన ధన్యవాదాలు నేను అందచేస్తున్నాను.

మేడం డిప్యూటి స్పీకర్: దేవేందర్‌గౌడ్‌గారు ఈ సభ తరుపున మీకు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: థ్యాంక్స్,

శ్రీ పి.సుభాష్ చంద్రబోస్: అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో షెడ్యూలు కులాల ఫైనాన్సు కార్పొరేషన్ 1975 సంవత్సరంలో ఈ సంస్థ ప్రారంభించబడింది. ఎస్.సి. కుటుంబాల వారు తమ సాంఘిక ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చుకోడానికి దాదాపు ఇప్పటివరకు 3,037.84 కోట్లరూపాయల వ్యయంతో 41,57,105 మంది లబ్దిదారులకు అందరికి కూడా సహాయం చేయడం జరిగింది. నిన్ననే గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక చక్కని స్టేట్‌మెంటు ఇచ్చారు. కలలో కూడా ఎవరు ఊహించలేదు, ఏ ఒక్కరు కూడాఊహించలేదు. ఇంత పెద్ద ఎత్తున ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటి, మహిళా, వికలాంగుల కార్పొరేషన్సు ద్వారా ఇప్పటివరకు ఉన్న

బకాయిలు 1690.60 కోట్ల రూపాయలు మాఫీ చేయడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారికి, ఎవరైతే లోన్సు తీసుకున్నారో వాళ్ల అందరి తరపున నా ప్రత్యేకమైన ధన్యవాదాలు సమర్పిస్తున్నాను. నిజంగా మంచి ఆలోచన ఇది దళితులందరిని కూడా అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రిగారు సరైన నిర్ణయం తీసుకోవడమే కాకుండా ఒక మంచి మాట చెప్పారు. ఈ కార్పోరేషన్సు అన్ని కూడా అప్పులు యిచ్చే సంస్థలు కాదు అవి అన్ని కూడా మనం వారికి సహాయం చేయాలని ఇదివరకు మార్జిన్ మనీలు అన్ని కూడా అప్పు ఇచ్చే ఒక అలవాటు వుండేది. దానిని కూడా మానుకుని పూర్తిగా సబ్సిడీలు ఇచ్చే ఆలోచనలు చేయడం తప్ప అప్పులు ఇచ్చే కార్యక్రమం చేయకూడదని కార్పోరేషన్సు అన్నీ కూడా ఒక మంచి నిర్ణయం తీసుకున్నారు. వారికి నా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. కొంతమంది విపరీతంగా వ్యాఖ్యానాలు చేయడం ధర్మం కాదు, గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. పేదవాళ్ల అందరికి కూడా 1600 కోట్ల రూపాయల రుణాలు మాఫీ చేశారు ఇది హర్షించతగ్గ విషయం . ముఖ్యమంత్రిగారు ఒక చక్కని కార్యక్రమం వారు తీసుకున్నందుకు మంచి సాయం ప్రజలందరికి చేయాలనే తపనతో గౌరవ ము ఖ్యమంత్రిగారు ఒక చక్కని ఆలోచనతో వారికి ధన్యవాదాలు సమర్పించడం తప్ప దీంట్లో ఏ విధమైన మరొకరకమైన ఆలోచనలు మనం తీసుకోకూడదని వారి అందరికి నేను మనవిచేస్తున్నాను. 1974-75లో తలసరి పెట్టుబడి 730 రూపాయలు వుంటే ఇటీవల 18 వేల రూపాయలకు పెరగడం జరిగింది. అంతేకాకుండా చిన్నతరహా నీటిపనులకు ఎలక్ట్రికల్ పనుల కోసం అవసరమైన కనక్షన్సు కాని డెవలప్మెంటు చార్జిస్ ఒక 20 వేల రూపాయలు ఎస్.సి. కార్పొరేషన్ నిధుల నుంచి ఎల్ర్ క్టిసిటి బోర్డుకు చెల్లించడం కూడా జరుగుతుంది. దళితుల అభివృద్ధి విషయంలో ఎస్.సి .కార్పొరేషన్ ప్రత్యేకమైన కార్యక్ర మాలు అన్ని కూడా తీసుకోవడం జరుగుతోంది. 1976 సంవత్సరంలో ప్రివెంటీవ్ అట్రాసిటి యాక్ట్ కొంత సమర్ధవంతగా అమలు చేయాలని 1976 సంవత్సరంలో ఐ.జి. ఆఫ్ పోలీస్ నేతృత్వంలో స్పెషల్ సెల్ ఒకటి క్రియేట్ చేయడం జరిగింది. ఈ రాష్ట్రంలో దళితులందరికి కూడా సివిల్ రైట్సు ప్రొటక్ట చేయాలని వారి మీద అట్రాసిటిస్ అన్ని నిరోదించాలని 1976లో ఐజి ఆఫ్ పోలీసుతో ఒక స్పెషల్సెల్ ఏర్పాటు చేయడం జరిగింది. దాంట్లో 12 మంది డిఎస్పిలు, 128 మంది ఆదనపు పోలీస్ ఆఫీసర్సు, అంతే కాకుండా 17 స్పెషల్ కోర్టులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంవత్సరం కొత్తగా 6 స్పెషల్ కోర్ట్సు మంజూరు చేయడం జరిగింది. దీంట్లో లాంగ్ పెడింగ్ సెన్సేషన్ కేసెస్ ఉన్నాయి. చాలా సంవత్సరాల నుంచి పెండింగ్ సెన్సేషనల్ కేస్స్ ఉన్నాయి వాటి అన్నిటిని కూడా ఒక 25 కేసులు సెలక్టు చేసి ప్రాధమికంగా 12 కేసులకు స్పెషల్ పి.పి.లు కూడా పెట్టడం సత్వరంగా పరిష్కారానికి కృషి చేయండని జిల్లా కలక్టర్సు అందరికి కూడా ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

మ. 12;10

అంతే కాకుండా 12 జిల్లాల్లో అట్రాసీటీ ప్లో ఏరియాలు గుర్తించి, అట్రాసీటీ ప్లో ఏరియాల్లో స్పెషల్ పోలీసు స్టేషన్లను కూడా పెట్టాలని, ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. అట్రాసీటీ ప్లో ఏరియాలుగా ప్రకాశం జిల్లా, గుంటూరు వేస్టు గోదావరి, నెల్లూరు, విజయనగరం, కర్నూలు, కడప, మహబూబ్నగర్, కరీంనగర్, ఖమ్మం, నిజామాబాదు, ఆదిలాబాదు జిల్లాలను గుర్తించడం జరిగింది. ఈ 12 జిల్లాల్లో అట్రాసీటీ ప్లో ఏరియాల్లో స్పెషల్ పోలీసు స్టేషన్లను కూడా పెట్టాలని, ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. There is proposal for starting an executive Police Station in each District to speed up the investigation and filing charge sheet pertaining to Attrocities cases.._ దాని ప్రపోజల్ హోం డిపార్టుమెంట్లో కూడా పరిశీలనలో వుంది. త్వరలో ఆ కార్య క్రమాన్ని కూడా చేయడానికి ప్రయత్నం చేస్తామని ఈ సందర్భంగా తమ అందరికి మనవి చేస్తున్నాను. అన్నింటికంటే ప్రధానంగా ఈ మధ్యనే షెడ్యూల్డు కులాల ఉప ప్రణాళిక క్రింద పెద్ద ఎత్తున

చర్చ జరుగడం కూడా జరిగింది. ఈ ఉప ప్రణాళిక నిధులను ప్రతి డిపార్టుమెంట్ కూడా షెడ్యూల్డు కులాల అభివృద్ధికి 16.2 శాతం వారి plan budget allocate చేయాల్సిన అవసరం వుంది. ఈ ప్లాన్ బడ్జెటులో ఎలకేట్ చేసిన నిధులు సక్రమంగా ఖర్చు పెడుతున్నారా? లేదా అనేది కూడా పర్యవేక్షించాలి. నిధులు అన్ని ఎలకేషన్‌లో ప్రాపర్‌గా జరుగుతున్నాయా లేదా అనేది పర్యవేక్షించడానికి జిల్లా స్థాయిలో అయితే కలెక్టర్ అధ్యక్షతన, రాష్ట్ర స్థాయిలో అయితే సోషల్ వెల్ఫేర్ అండ్ ట్రైబల్ వెల్ఫేర్ మంత్రుల స్థాయిలో ఒక కమిటీ. చీఫ్ సెక్రటరీ గారి స్థాయిలో ఒక కమిటీ, ఎపెక్స్ కమిటీ కూడా వుంది. గౌరవ ముఖ్య మంత్రి గారు అధ్యక్షులుగా వున్నారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి మేము పర్యవేక్షిస్తున్నాము. పర్యవేక్షిసూ బలహీన వర్గాల గృహ నిర్మాణ శాఖలో గాని, సహకార శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ, మత్స్య శాఖ, 3వ తేదిన జరిగిన ఉప ప్రణాళిక సమావేశంలో ఆర్ అండ్ బి డిపార్టుమెంట్‌కు, ఇరిగేషన్ డిపార్టుమెంట్‌కు కూడా ఆదేశాలు ఇచ్చాము పూర్తిగా 16.2 శాతం నిధులు వచ్చేలాగా ఖచ్చితంగా అమలు జరుపమని. దీనిని మరింత ప్రకడ్బందిగా అమలు చేయాలని, the stage of planned budget proportionate timeలోనే 16.2 శాతంగా కూడా తీసుకొని వచ్చినట్లైతే ఈ సంవత్సరం మరియు వచ్చే సంవత్సరం 17.30 శాతం నిధులను ఉప ప్రణాళిక క్రింద అన్ని డిపార్టుమెంట్‌లు కూడా కేటాయించాయనే విషయాన్ని నేను గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. డిసెంబర్, 31వ తేదికల్ల 12.67 శాతం నిధులను ఉప ప్రణాళిక క్రింద ఖర్చు చేయడం జరిగింది. మార్చి నెలకల్లా 16.2 శాతం నిధులు దాటే వుంటుంది తప్ప, ఎక్కడ కూడా మరి తక్కువ వుండదు. వచ్చే సంవత్సరం అయితే 17.30 శాతం నిధులు ప్లాన్ ఎలకేషన్ చూపించడం జరిగిందనే విషయం కూడా నేను గౌరవ సభ దృష్టికి తీసుకొని వస్తున్నాను. అందరిని మేము పూర్తిగా నిర్లక్ష్యం చేయడం లేదు. ప్రతి రెండు నెలలకు ఒకసారి ఖచ్చితంగా వివిధ డిపార్టుమెంట్ శాఖాధిపతులతో సమావేశం ఏర్పాటు చేస్తున్నాము. ఎక్కడైతే తక్కువగా ఖర్చు పెడుతున్నారో, మాకు అనుమానం వస్తే చాలు, ఖచ్చితమైన ఆదేశాలు ఇస్తున్నాము. వారి డబ్బును కూడా తిరిగి తీసుకొనమని reappropriate చేయమని ఆదేశాలు ఇవ్వడం వల్ల ఇప్పటికే 4,5 డిపార్టుమెంట్‌లు reappropriation అమలు జరుపడం, ఇంకా రూ.200 కోట్లు ఏపియస్‌యలెపికి కూడా ట్రాన్స్‌ఫర్ చేయమని కూడా ఇరిగేషన్ డిపార్టుమెంటు వారికి మేము ఆదేశాలు ఇవ్వడం, ఆర్ అండ్ బి డిపార్టుమెంట్‌కు ఈ సంక్షేమ శాఖ వసతి గృహాలే కాకుండా అంబేద్కర్ భవనాన్ని, సామాజిక భవనాలన్నింటిని కూడా నిర్మాణం చేయడానికి వచ్చే సంవత్సరం మీరు అందరూ కూడా ప్రణాళికలను సిద్ధం చేసుకోవల్సిందిగా వారికి ఆదేశాలు ఇవ్వడం కూడా జరిగింది. ఏ విధమైన అనుమానాలు కూడా పెట్టుకోవలసిన అవసరం లేదు. ఎవరైతే నోడల్ ఏజెన్సీని పెట్టమన్నారో, వారి ఆశలను వమ్ము చేయకుండా ఈ నోడల్ ఏజెన్సీకి పూర్తిగా 16.2 శాతం నిధులు ఖచ్చితంగా యస్సీ వేల్ఫేర్ activitiesకు అమలు జరుపుతామనే విషయాన్ని ఈ సందర్భంగా గౌరవ సభ్యులందరికీ కూడా నేను మనవి చేస్తున్నాను. ముఖ్య మంత్రి గారి పరిపాలన తీరును మనం ఆలోచించినట్లైతే అభివృద్ధికి గాని, సంక్షేమానికి గాని ఎక్కడ కూడా వెనుకబాటుతనం చూపించడం లేదు. అన్ని రంగాలలో కూడా అభివృద్ధిని ముందుకు తీసుకొని పోవాలనే ఆలోచనతో చేస్తున్నారని నేను ఈ సందర్భంగా గౌరవ సభ్యులందరికి మనవి చేస్తున్నాను. మన మాజీ రాష్ట్రపతి గారు ప్రస్తుత రాజకీయాల మీద ఒక మాట చెప్పారు. వారు చెప్పిన విషయం మన ముఖ్య మంత్రి గారు తు.చ. తప్పకుండా అమలు చేస్తున్నారు. అబ్దుల్ కలాం గారు చెప్పిన మాట ఏమిటంటే, రాజకీయాలలో రెండు రకాలు వున్నాయి. There are two components in politics. One is political politics. Important element is developmental politics. The other concentrating upon political policies, but not developmetal policies, but our Chief Minister is is giving importance for for Development politics, but not political politics. అందుచేతే ఈ రోజు రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధిలో గాని, సంక్షేమంలో గాని ముందు వుంటూ, ముఖ్యంగా పేద విద్యార్థులకు గాని, పేద వర్గాలకు గాని, ఆర్థికాభివృద్ధి గాని, విద్యాభివృద్ధి గాని పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తూ ప్రభుత్వం

పనిచేస్తున్న విధానాన్ని మనందరము కూడా గమనించాలని ఈ సందర్భంగా నేను అందరికి మనవి చేస్తున్నాను. దాదాపుగా 42 మంది గౌరవ సభ్యులు అందరు కూడా కోత తీర్మానాలు ఇచ్చారు. దీంట్లో అన్ని కూడా ఈ సంక్షేమ పట్ల గాని, డైట్ చార్జీల విషయంలో గాని, దుస్తులు ఎక్కువ ఇవ్వడంలో గాని, వారికి టాయిలెటు సౌకర్యంలో గాని, కన్‌స్ట్రక్షన్‌ల విషయంలో గాని, అన్ని విషయాలలో మేము పూర్తిగా కేంద్రికరించాము కాబట్టి, వారు అందరూ కూడా వాయిదా తీర్మానాలు ఉపసంహరించుకోవాలని, నేను కోరుతున్నాను. ఖమ్మం డిప్యూటీ డైరక్టర్ గారిని ట్రాన్స్‌ఫర్ చేయాలని, ఇద్దరు, ముగ్గురు గౌరవ సభ్యులు అడిగారు. అది కూడా ప్రాసెస్‌లో వుంది. గౌరవ సభ్యులు జె. రంగా రెడ్డి గారు అయితే 11 కోత తీర్మానాలు, గౌరవ సభ్యులు పాటూరి రామయ్య గారు అయితే 8 కోత తీర్మానాలు, గౌరవ సభ్యులు సున్నం రాజయ్య గారు అయితే 6 కోత తీర్మానాలు, గౌరవ సభ్యులు వెంకట నర్సయ్య గారు అయితే 5 కోత తీర్మానాలు, గౌరవ సభ్యులు నోముల నర్సింహయ్య గారు అయితే 2 కోత తీర్మానాలు, గౌరవ సభ్యులు వీరభద్రం గారు అయితే 2 కోత తీర్మానాలు, గౌరవ సభ్యులు కిషన్ రెడ్డి గారు అయితే 2 కోత తీర్మానాలు, గౌరవ సభ్యులు చాడా వెంకట రెడ్డి గారు అయితే 2 కోత తీర్మానాలు, గౌరవ సభ్యులు యం . నర్సింహ్మా గారు అయితే 1 కోత తీర్మానం, గౌరవ సభ్యులు పునకల్ లక్ష్మణమూర్తి గారు అయితే 1 కోత తీర్మానం, గౌరవ సభ్యురాలు అరుణ గారు 1 కోత తీర్మానం, గౌరవ సభ్యుడు కొమిరెడ్డి రాములు 1 కోత తీర్మానం యిచ్చారు. వారి అందరికి కూడా నేను మనవి చేస్తున్నాను. ఒక ప్రత్యేకమైన కార్యక్రమముతో సంక్షేమ శాఖ, వసతి గృహాలలో గాని, వారి ఆర్థిక అభివృద్ధిలో గాని, వారి మీద వున్న అట్రాసిటీ కేసులన్నీ కూడా finalize_చేయడం కోసం నేను ఇప్పుడే సమూలంగా, సవివరంగా గౌరవ సభ్యులకు తెలియజేయడం జరిగింది. ఆ కోత తీర్మానాలన్ని ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను. షెడ్యూల్డు కులాల సంక్షేమం కోసం రూ.2,251.03 కోట్లు కేటాయింపులు చేయడం, షెడ్యూల్డు కులాల అభివృద్ధి కోసం ఈ ప్రభుత్వానికి వున్న చిత్తశుద్ధిని, దృఢ సంకల్పాన్ని, అంకిత భావాన్ని సూచిస్తున్నాయని గౌరవ సభ్యులందరికీ కూడా ఇంతకు ముందే నేను మనవి చేశాను. షెడ్యూల్డు కులాల వారి విద్యకు గాని, విద్యాసంస్థలకు మౌలిక సదుపాయాల కొరకు ఈ బడ్జెటు కేటాయింపులకు నిజంగా మనందరు కూడా సంతోషపడాలి. మన గౌరవ ముఖ్య మంత్రి గారి నేతృత్వంలో ఈ ప్రభుత్వం షెడ్యూల్డు కులాల అభివృద్ధి కొరకు పెద్ద ఎత్తున శ్రమిస్తుంది. బడ్జెటు కేటాయింపులు గత సంవత్సరం కంటే రూ. 532.93 కోట్లు అదనంగా ప్రతిపాదించాము. అందుచేత గౌరవ సభ్యులందరికీ కూడా ఇంత పెద్ద ఎత్తున నిధులు కేటాయించినందుకు వారి కోత తీర్మానాలని కూడా ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను. డిమాండ్ 21 క్రింద 2008-2009వ సంవత్సరానికి ఈ సాంఘిక సంక్షేమ శాఖ క్రిద ప్రతిపాదించినవి 2,251కోట్ల 3 లక్షల 47 రూపాయలకు మించ కుడా డిమాండును యధాతదంగా గౌరవ సభ్యులు ఆమోదించమని, ఈ సందర్భంగా నేను కోరుతున్నాను.
మ.12.20

శైలజానాథ్ గారు మాట్లాడుతూ డీజీపి కార్యాలయంలో ఉన్న పీఓఏ మరియు పీసీఆర్ విభాగాలను, అందరికీ అందుబాటులో ఉండే విధంగా సంక్షేమ భవనంలోకి గానీ, పోలీస్ కంట్రోల్ రూమ్‌లకు దగ్గరలో ఉన్న ఆఫీసులలో గానీ నియమించాలని కోరారు. సంక్షేమ భవనంలో ఏర్పాటు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, గౌరవ సభ్యులు శైలజానాథ్ గార్కి విజ్ఞప్తి చేస్తున్నాను. షెడ్యూల్డ్ కులాల జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయించమని కూడా వారు కోరారు. గతంలో లేని విధంగా ఈ సంవత్సరం రూ.2,256 కోట్లను షెడ్యూల్డ్ కులాల సంక్షేమానికి కేటాయించడం జరిగింది. ఎస్సీ,ఎస్టీ లకు చెందిన పిల్లలందరికీ కూడా సరైన విద్యాపథకాలు, తల్లితండ్రులకు ఆర్థికాభివృద్ధి పథకాలు అమలు చేయమని వారు కోరారు. ఈ విధానంలో మేము వారికి ఉపకారవేతనాలు ఒక్కొక్కరికి రూ.450 నుంచి రు.850 వరకూ పెంచడం జరిగిందని

శైలజానాథ్ గారి దృష్టికి తీసుకువస్తున్నాను. అనంతపురం జిల్లా, సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల సంస్థల పరిధిలో, రెండు గురుకులాలు ఉన్నాయి. సరైన వసతులు లేని కారణంగా ఒక గురుకుల పాఠశాలను శింగనమల నియోజక వర్గంలోని అనువైన గ్రామానికి మార్చమని వారు కోరారు. దీని విషయమై అధికారులతో కూలంకషంగా చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని కూడా వారికి తెలియచేస్తున్నాను.

సున్నం రాజయ్యగారు మాట్లాడుతూ 2008-2009 సంవత్సరానికి గాను ప్రభుత్వం కేటాయించిన లక్ష కోట్ల నిధులలో, షెడ్యూల్డ్ కులాల జనాభా ప్రాతిపదికన 16.02 శాతం బడ్జెట్ కేటాయించమని కోరారు. షెడ్యుల్డ్ కులాల వారి అభివృద్ధికి గాను నిధులను ప్రభుత్వం కేటాయించింది కావున బడ్జెట్ కేటాయింపులను ఒకసారి గమనించమని గౌరవసభ్యులందరికీ తెలియజేస్తున్నాను. షెడ్యూల్డ్ కులాల వారి అభివృద్ధికి గాను ఉప ప్రణాళికా నిధులు రూ.7,500 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. నోడల్ ఏజెన్సీలలో అభివృద్ధిని ప్రతి రెండు నెలలకు ఒకసారి పర్యవేక్షిస్తున్నాం. సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలలో సరైన వసతులు లేవనీ, సరైన సదుపాయాలను కలుగచేయమని వారు కోరారు. ఆ దశలోనే మేము ఆలోచన చేస్తున్నాం. పాఠశాలలు తిరిగి ప్రారంభం అయ్యే నాటికే సంక్షేమ వసతి గృహాలను పునర్నిర్మాణం చేస్తామని తెలియజేస్తున్నాను.

శశిధర్ రెడ్డిగారు మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ శాఖ బడ్జెట్‌కు ప్రాధాన్యతను ఇచ్చి, వసతి గృహ విద్యార్థులకు చెల్లించిన భోజన ఖర్చులకు, చెల్లించిన ఉపకార వేతనాలకు హర్షం వ్యక్తం చేశారు. వారికి నా ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. ప్రతి వసతి గృహానికి కూడా త్రాగు నీరు, మరుగుదొడ్లు, ఫ్లోరింగ్‌లను ఏర్పాటుచేయమని వారు కోరారు. గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచనలకు అనుగుణంగా గతంలో లేని విధంగా వసతిగృహాలను రెనోవేట్ చేయబోతున్నాం.

గౌరవ సభ్యులు దేముడు గారు మాట్లాడుతూ, షెడ్యూల్డ్ కులాల వారికి కేటాయించిన, బ్యాక్ లాగ్ పోస్టులను త్వరితగతిన భర్తీ చేయమని కోరారు. తేది. 31.03.1999 వరకు 22,699 బ్యాక్‌లాగ్ పోస్టులను గుర్తించడం జరిగింది. ఇందులో 12,102 పోస్టులు ఎస్సీలతో, 10,587 పోస్టులు ఎస్టీలతో భర్తీచేయవలసినవి ఉన్నట్లుగా గుర్తించాం. ఇప్పటివరకూ 21,022 పోస్టులను భర్తీ చేయడం జరిగింది. ఇంకా 1667 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అందులో ఎస్టీలకు 517, ఎస్సీలకు 1150 పోస్టులు ఉన్నాయి. ఈ పోస్టులను భర్తీ చేయడానికి తేదీ 31.01.2008 వరకు సమయం ఉంది. తప్పకుండా ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు అన్నీ కూడా భర్తీ చేస్తామని తెలియజేస్తున్నాను. ఇప్పటివరకూ ఎస్టీ విద్యార్థులకు ఉపకార వేతనాల మంజూరు చేయలేదనీ, ఎస్టీ విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారని వారు తెలిపారు. ఎక్కడయితే ఉపకార వేతనాల మంజూరు జరగడం లేదో పరిశీలించి వెంటనే వాటిని మంజూరు చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీమతి క్రిస్టినా లాజరస్ గారు మాట్లాడుతూ, వసతి గృహాలకు ప్రహరీగోడలు, మరుగుదొడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయమని తెలిపారు. వసతి గృహాల నిర్మాణానికై 2007 -2008 సంవత్సరానికి గాను 22.56 కోట్లు వెచ్చించడం జరిగింది. 2008-09 సంవత్సరంలో అన్ని వసతిగృహాల నిర్మాణం పూర్తిచేస్తామని తెలియజేస్తున్నాను. సంక్షేమ శాఖ బాటలో, వారు కూడా సంక్షేమ హాస్టళ్లను పరిశీలన చేయడం జరిగింది. డైట్ చార్జీలను పెంచమని వారు కోరారు. డైట్ చార్జీలను పెంచుతామని వారికి తెలియజేస్తున్నాను.

కొత్తపల్లి సుబ్బరాయుడు గారు మాట్లాడుతూ, ఇండ్ల స్థలాల పంపిణీలో కేటాయింపులు సరిగా చేయడం లేదని అడిగారు. ప్రభుత్వం ఇళ్ల స్థలాలను పూర్తి స్థాయిలో ఇవ్వాలనే కమిట్‌మెంట్‌తో ఉంది. కోర్టులు ఇచ్చిన స్టేల వల్ల కొన్ని ఇళ్ల స్థలాలను ఇవ్వలేకపోయాం. తిరిగి కోర్టులకు వెళ్లకుండా రైతులను ఒప్పించాలనే ఉద్దేశ్యంతో, పట్టణ ప్రాంతాలలో 200 శాతం, గ్రామీణ ప్రాంతాలలో 100 శాతం పెంచడం జరిగింది. గౌరవ సభ్యులంతా సహకరించినట్లయితే ఇళ్ల స్థలాల కేటాయింపు విషయంలో కూడా ముందంజలో ఉంటామనే విషయాన్ని వారి దృష్టికి తీసుకువస్తున్నాను.

గౌరవసభ్యులందరికీ అన్ని విషయాలను, పూర్తి వివరాలతో నివేదించడం జరిగింది. గతంలో లేని విధంగా ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల విద్యాభివృద్ధికి, వసతి గృహాల నిర్మాణానికి గౌరవ ముఖ్యమంత్రి గారు శాచ్యురేషన్ కాన్సెప్ట్‌తో, పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాలను చేస్తున్నారు. వారు ఇచ్చిన పాత తీర్మానాలను ఉపసంహరించుకొని, పెద్దఎత్తున చేస్తున్న ఈ కార్యక్రమాలకు మద్దతు పలకమనీ, నేను ఇచ్చిన డిమాండ్‌కి ఆమోదం తెలియచేయమని గౌరవసభ్యులను కోరుతున్నాను. సభలో మాట్లాడడానికి అవకాశమిచ్చిన మీకు ధన్యవాదాలు తెలయజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి: అధ్యక్షా, మహిళాభ్యుదయ, శిశు మరియు వికలాంగ సంక్షేమ శాఖ 2008-09 సంవత్సరానికి డిమాండ్ నెంబరు 25 పై శాసనసభలో జరిగిన చర్చకు, సమాధానం ఇచ్చే అవకాశం కల్పించినందుకు తమరికి ముందుగా నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. 2008-09 ఆర్థిక సంవత్సరానికి గాను, మహిళాభ్యుదయ శిశు మరియు వికలాంగుల సంక్షేమ శాఖకు డిమాండ్ నెంబరు 25 ద్వారా 1,328.39 కోట్ల రూపాయలను ప్రతిపాదించడం జరిగింది. ఇందులో మహిళాభ్యుదయ శిశు మరియు సంక్షేమ శాఖకు 1,266.75 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగింది. వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖకు 43.40 కోట్ల రూపాయలను, బాల నేరస్థుల సంక్షేమ సంస్కరణలు, సర్వీసులు వీధి బాలల సంక్షేమ శాఖకు 1.17 కోట్ల రూపాయలను ఆమోదించవలసిందిగా గౌరవ సభ ముందు పెట్టడం జరిగింది. ఈ శాఖ కార్యక్రమాలు మరియు పని తీరు గురించి గౌరవ సభ్యులు చాలామంది మాట్లాడడం జరిగింది. కొందరు ఈ శాఖ పనితీరును, చేసిన కార్యక్రమాలను మెచ్చుకున్నారు. మరికొందరు బాగోలేదని విమర్శించడం జరిగింది. మా శాఖ కార్యకలాపాలను మెచ్చుకున్న వారికి మరియు నొచ్చుకున్న వారికి కూడా ముందుగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ రోజు ఆకాశంలో సగంగా చెప్పబడే మహిళల అభ్యుదయంతో పాటు, శిశువుల సమగ్రాభివృద్ధికి, అలాగే సమాజంలో నిర్లక్ష్యానికి గురవుతున్న వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమానికి, బాల నేరస్థులు, వీధి బాలల సంస్కరణకు, సంక్షేమానికి ఈ శాఖ నిబద్ధతతో కృషి చేస్తుందని గౌరవ సభ్యులందరికీ తెలియజేస్తున్నాను.
మ.12.30

అధ్యక్షా, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ రాష్ట్రంలో ఈ రోజు 385 ఐసిడిఎస్ ప్రాజక్టుల్లోని 73,944 అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సమగ్ర శిశు అభివృద్ధి పథకాల్ని అమలుచేస్తోంది. దీని ద్వారా అనుబంధ పౌష్టికాహారం, పాఠశాల పూర్వ విద్య, ఆరోగ్యం, పౌష్టికాహార విద్యను సమకూర్చడం జరుగుతుంది. దీని వల్ల 19.75 లక్షల మంది మహిళలు, అలాగే 69.90 లక్షల మంది ఆరు సంవత్సరాల వయస్సు లోపు పిల్లలు, 39.40 లక్షల కిశోర బాలికలు ఈ స్కీమ్ ద్వారా ప్రయోజనం పొందుతున్నారు. దీనికి తోడు, 9.39 లక్షల మంది గర్భిణులకు, పాలిచ్చే బాలింతలకు కూడా ఈ స్కీమ్ ద్వారా పౌష్టికాహారం సమకూర్చడం జరుగుతుంది.

రాష్ట్రంలో స్త్రీ, శిశు సంక్షేమం కోసం అమలవుతున్న అతి పెద్ద కార్యక్రమం ఇది. 73,944 మంది అంగన్‌వాడీ వర్కర్స్, 81,564 మంది హెల్పర్లు క్షేత్ర స్థాయిలో ఈ కార్యక్రమం అమలులో ఈరోజు పాలు పంచుకుంటున్నారు. ఈ పథకం అమలు చేస్తున్న కృషిని గమనించి, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే గౌరవ వేతనానికి అదనంగా కొంత మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం కూడా భరిస్తోంది. ఇటీవలనే అంగన్‌వాడీ కేంద్రాల సిబ్బంది యొక్క గౌరవ భృతిని పెంచాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం మీ అందరికీ తెలిసిందే. ఇప్పటి దాకా అంగన్ వాడీ కార్యకర్తలకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి రూ. 1000 గౌరవ భృతికి అదనంగా రూ. 400 లు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించడం జరుగుతుంది. అలాగే హెల్పర్లకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ. 500 లకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం మరో రూ. 200 కూడా చెల్లించడం జరుగుతుంది. ఈ ఆర్థిక సంవత్సరం నుండి అంగన్‌వాడీ కార్యకర్తలకు కేంద్ర ప్రభుత్వం నెలకు రూ. 500 అదనంగా పెంచడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా వెంటనే స్పందించి అదనంగా మరో రూ. 300 లు కూడా పెంచడం జరిగింది. దీని వల్ల ఈ రోజు అంగన్‌వాడీ కార్యకర్తల గౌరవ వేతనం రూ. 1400 నుండి రూ. 2200 లు వరకు పెరుగుతుంది. అలాగే అంగన్ వాడీ హెల్పర్లకు కేంద్ర ప్రభుత్వం రూ. 250 లు పెంచగా, రాష్ట్ర ప్రభుత్వం కూడా మరో రూ. 250 అదనంగా పెంచింది. దీని వల్ల హెల్పర్ల నెల వారీ గౌరవ భృతి రూ. 700 లు నుండి రూ. 1200 లకు పెరుగుతుంది. దీని వల్ల ఈ రోజు కేంద్ర ప్రభుత్వానికి రూ. 206 కోట్లు, అలాగే రాష్ట్ర ప్రభుత్వానికి రూ. 104 కోట్లు అదనంగా ఖర్చవుతుంది. అంగన్‌వాడీ కేంద్రాల సిబ్బందికి అంగన్‌వాడీ కార్యకర్త బీమా యోజన పథకాన్ని కూడా ప్రారంభించడం దరిగింది. దీని వల్ల మన రాష్ట్రంలో 1 లక్షా 55 వేల మంది లబ్ది పొందుతారు. దీనికి వారు ప్రీమియం చెల్లించవలసిన అవసరం లేదు. కేవలం రిజిస్టరు చేసుకుంటే సరిపోతుంది. ఈ పథకం ద్వారా బీమా పొందిన వారు సహజ మరణం పొందితే వారికి రూ. 30 వేలు, ప్రమాదవశాత్తు శాశ్వత వికలాంగులైతే రూ. 75 వేలు, పాక్షికంగా వైకల్యం సంభవిస్తే రూ. 37,500 చెల్లించడం జరుగుతుంది. దీనితోపాటు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలకు రూ. 20 వేలు కూడా వారికి చెల్లించడం జరుగుతుంది. అంతేకాకుండా, ఈ పథకం లబ్దిదారుల పిల్లలకు 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు వారికి స్కాలర్‌షిప్పులను కూడా అందచేయడం జరుగుతుంది. అర్హులైన అంగన్‌వాడీ సిబ్బందికి ఇందిరమ్మ పథకం ద్వారా ఇళ్లు కూడా కేటాయించడం జరుగుతుంది. అధ్యక్షా, అంగన్‌వాడీ కేంద్రాల పనితీరును ఇంకా మెరుగుపరచడమే కాకుండా, అంగన్‌వాడీ కేంద్రాల్లో గత ప్రభుత్వం విధించిన 58 మందిని మాత్రమే చేర్చుకునే పరిమితిని కూడా ఎత్తివేసి, ఎంత మంది వస్తే అంత మందికి ప్రయోజనం చేకూర్చడం జరుగుతోంది. అంగన్‌వాడీ కేంద్రాలకు స్వంత భవనాల కొరతను తీర్చడానికి త్వరలో అంగన్‌వాడీ భవనాల నిర్మాణం కూడా చేపట్టడానికి కూడా ప్రభుత్వం కృషి చేస్తోందని మీ ద్వారా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను.

ఈ రోజు రాష్ట్రంలో మహిళల రక్షణ కోసం గృహ హింస చట్టాన్ని సమర్థంగా అమలు జరుపుతున్నామని కూడా మీ ద్వారా సభకు తెలియచేస్తున్నాను. ఇప్పటికే జిల్లాల వారీగా రక్షణ అధికారుల్ని నియమించి, చట్టం అమలుకు కావలసిన యంత్రాంగాన్ని సమకూర్చడం జరిగింది. జిల్లాల ప్రాజక్టు అధికారులతోపాటు, ఆర్‌డిఓలను కూడా సంరక్షణాధికారులుగా నియమించడం జరిగింది. దీని వల్ల కేసుల సత్వర పరిష్కారానికి మరింత వీలు కలిగేలా చర్యలు చేపట్టడం జరుగుతున్నది. అంతేకాకుండా, 72 మంది ఎన్.జి.ఓ.లను సర్వీసు ప్రొవైడర్స్‌గా నియమించడం జరిగింది. ఈ చట్టం పట్ల అవగాహన కల్పించడానికి విస్తృతంగా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతున్నదని మీ ద్వారా ఈ సభకు తెలియచేస్తున్నాను. ర్యాగింగ్ పేరుతో కళాశాల విద్యార్థినుల మీద జరుగుతున్న అత్యాచారాలను నిరోధించడానికి ఆర్.కే. రాగాల కమిటీ సిఫార్సుల

మేరకు అన్ని కళాశాలల్లో ర్యాగింగ్ నిరోధక దళాల్ని నియమించడం జరిగింది. అలాగే మహిళల ఈవ్ టీజింగ్‌ను నిరోధించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతోంది.

రాష్ట్రంలో బాల్య వివాహాలను అరికట్టేందుకు, వరకట్న నిషేధ చట్టం అమలు చేయడంలో ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తున్న విషయం మీ ద్వారా సభకు తెలియచేస్తున్నాను. ఇటీవల పెచ్చు పెరిగిన ట్రాఫికింగ్ రుగ్మతలు రూపుమాపడానికి పోలీసు శాఖ సహాయంతో చర్యలు చేపట్టడం జరుగుతున్నది. సమాజంలో లింగ వివక్షత లేకుండా చూడటం, మహిళలకు సాధికారత కల్పించే దిశగా బాలికా విద్యను ప్రోత్సహించడం, పావలా వడ్డీకే ఋణాలు ఇచ్చి, స్వయం ఉపాధికి చేయూతను అందించడం జరుగుతోంది. ఆకాశంలో సగం అని చెప్పడంతోనే సరిపెట్టకుండా, సమాజంలో సమాన అవకాశాలు కల్పించడం ద్వారా సమాజంలో స్త్రీల భాగస్వామ్యాన్ని పెంచడానికి వారిని సాధికారిత వైపు నడిపించడానికి కూడా ఈ శాఖ కృషి చేస్తోంది అని తమరి ద్వారా గౌ.సభ్యులందరికీ తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, స్త్రీ శిశు సంక్షేమంతోపాటు, సమాజంలో నిర్లక్ష్యానికి గురైన వికలాంగుల కోసం ఈ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ చర్యలు చేపడుతోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు కేవలం 50 వేల మంది వికలాంగులకు 75 రూ.ల వంతున పెన్షన్ ఇచ్చే వారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ఈ మొత్తాన్ని రూ. 200 లకు పెంచడం జరిగిందని మీ ద్వారా సభకు తెలియచేస్తున్నాను. ప్రస్తుతం రూ. 500 ల నుండి గరిష్టంగా రూ. 700 దాకా పెన్షన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం కూడా తెలియచేస్తున్నాను. వికలాంగుల సంక్షేమం విషయంలో ఈ ప్రభుత్వం తీసుకున్న విప్లవాత్మకమైన నిర్ణయం ఇది అని చెప్పి నేను మీ ద్వారా సభకు తెలియచేస్తున్నాను. అంతేకాదు, గతంలో వికలాంగుల పెన్షన్‌కు 18 సంవత్సరాలు అని వయో పరిమితి విధించారు. 18 సంవత్సరాలు పుర్తయ్యే వరకు వారికి ఎటువంటి సౌకర్యం అందదు. దీని వల్ల పెన్షన్ పొందాలంటే వికలాంగులు 18 సంవత్సరాల వరకు ఎదురు చూడవలసి వచ్చేది గతంలో. దానితో తల్లిదండ్రులకు వారు భారంగా పరిణమించిన సంగతులు అందరికీ తెలుసు. ఫలితంగా చాలా తక్కువ మంది మాత్రమే పెన్షన్ పొందేవారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ఈ వయో పరిమితిని ఎత్తివేసి, అర్హులైన వారందరికీ పెన్షన్లు ఇవ్వడం జరుగుతున్నదని మీ ద్వారా తెలియచేస్తున్నాను. అయితే వికలాంగులందరికీ కాకుండా, వారికి ఉన్న వైకల్య శాతాన్ని బట్టి పెన్షన్లు మంజూరు చేయాలని ప్రస్తుతం ప్రభుత్వం నిర్ణయించింది. దీని ప్రకారం, 40 నుండి 60 శాతం వైకల్యం ఉన్న వారికి నెలకు రూ. 500 లు, 61 నుండి 80 శాతం వరకు వైకల్యం ఉన్న వారికి నెలకు రూ. 600, 81 నుండి 100 శాతం వరకు వైకల్యం ఉన్న వారికి నెలకు రూ. 700 పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

అధ్యక్షా, 2001 సంవత్సరపు జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో 13 లక్షల 64 వేల మంది వికలాంగులున్నారు. వారికి విద్య, ఉద్యోగాలలో 3 శాతం రిజర్వేషన్లను సక్రమంగా అమలు చేయడం జరుగుతోందని కూడా మీ ద్వారా సభకు తెలియచేస్తున్నాను. అన్ని ప్రభుత్వ విద్యా సంస్థల్లో వికలాంగులకు 3 శాతం రిజర్వేషన్ అమలు చేయడం జరుగుతోంది.

మ . 12 . 40

ఇంజనీరింగ్ కళాశాలలలో ఎంసెట్‌లో ఉత్తీర్ణులైన వారికి 3 శాతం రిజర్వేషన్ అమలవుతున్నది . ఆ విధంగా 2005 06 లో 251, 2006-07 లో 244, 2007-08 లో 610 సీట్లు అర్హులైన

వికలాంగుల ద్వారా భర్తీచేయడం జరిగిందని మీద్వారా సభకు తెలియజేస్తున్నాను . ఇతర విద్యాసంస్థలలో కూడా 3 శాతం రిజర్వేషన్ వారికి అమలవుతోందని కూడా సభ్యులకు తెలియజేస్తున్నాను . ఉద్యోగాలలో రిజర్వేషన్ గురించి చాలామంది ప్రశ్నించారు . అన్ని ప్రభుత్వ ఉద్యోగాలు అర్హులైన వికలాంగులకు అందరికీ కూడా 3 శాతం రిజర్వేషన్ అమలుచేయడం జరుగుతోందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను . గ్రూప్ వన్ సర్వీసులలో వికలాంగులకు 3 శాతం అమలుచేయాలని ప్రభుత్వం 9 .10 . 2006 లో జివో ఎంఎస్ నెం . 297, మహిళాభ్యుదయ, శిశు వికలాంగుల సంక్షేమ శాఖద్వారా జారీచేసింది . తద్వారా అర్హులైన వికలాంగులందరికీ 3 శాతం రిజర్వేషన్ వర్తింపజేయడం జరుగుతోంది . గ్రూప్ టు సర్వీసులలో వికలాంగులకు 3 శాతం రిజర్వేషన్ అమలుచేసేందుకు ప్రభుత్వం 13 . 4 . 2007 న జివో ఎంఎస్ నెం . 106 ను జారీచేయడం జరిగింది . దీనిద్వారా అర్హులైనవారికి గ్రూప్ టు లో కూడా మూడు శాతం రిజర్వేషన్ ఇవ్వడం జరుగుతోంది . డిసేబిలిటీ 1995, చట్టం ప్రకారం వికలాంగులకు 3 శాతం రిజర్వేషన్ ప్రతి ప్రభుత్వ సంస్థ అమలుచేసి తీరాలి . ఈ విషయంలో ప్రభుత్వం నిబద్ధతతో వ్యవహరిస్తుందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను . వికలాంగులకు బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి స్పెషల్ డ్రైవ్ ఏర్పాటుచేయడం జరిగిందని మరొకసారి తెలియజేస్తున్నాను . అందులో భాగంగా 31 . 3 . 2007 వరకు 2329 పోస్టులు భర్తీచేయడం జరిగింది .

డిఎస్‌సి ద్వారా 560, డిఎస్‌సి కాకుండా ఇతరత్రా 1711, హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ ద్వారా 58 పోస్టులు మొత్తం 2329 పోస్టులు భర్తీ చేయడం జరిగింది . ఇది కాక మరొక 245 బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీచేయాల్సి ఉంది . దీనికోసం 2009 మార్చి, 31 వరకు నియామకాల గడువు పొడిగించుతూ ప్రభుతవం 20 . 12 . 2007 న జివో జారీచేయడం జరిగింది . ఈ గడువులోగా వికలాంగులకు సంబంధంచి బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ అయేవిధంగా చూడాలని అన్ని జిల్లాల్లో అసిస్టెంట్ డైరెక్టర్లను ఆదేశించడం జరిగింది . వికలాంగుల సంక్షేమానికి సంబంధించి ప్రభుత్వం నవంబరు 23వ తేదీ ముఖ్యమంత్రిగారి సమక్షంలో శాఖాపరమైన సమీక్ష నిర్వహించి, అందులో కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవడం జరిగింది . ఆ తరువాత వికలాంగుల సంఘాలు కొన్ని డిమాండ్స్ ప్రభుత్వం ముందు ఉంచడం జరిగింది . వాటిపై దశలవారీగా జరిపిన సమావేశాలలో చర్చించిన మీదట ప్రభుత్వం మరికొన్ని నిర్ణయాలు తీసుకుంది . ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థుల మాదిరిగా వికలాంగ విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ మొత్తం పెంచాలని , ట్యూషన్ ఫీజు రీఇంబర్స్‌మెంట్ వర్తింపజేయాలని ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది . ఎస్‌సి ఎస్‌టి విద్యార్థుల తల్లిదండ్రుల ఆదాయ పరిమితి మాదిరిగా, వికలాంగ తల్లిదండ్రులకు ఆదాయ పరిమితి విధించుతూ ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలు జారీచేసింది . దీనివలన మరింత మంది వికలాంగ విద్యార్థులు, స్కాలర్‌షిప్స్, ట్యూషన్‌ఫీజు రీఇంబర్స్‌మెంట్ పొందే అవకాశం కలుగుతుంది . వికలాంగులను సకలాంగులు వివాహం చేసుకుంటే ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహక రాయితీ రు . 3000 ఉంటే, దానిని తప్పకుండా పెంచాలనే ఆలోచన అందరిలో వచ్చిన తరువాత రు . 10 వేలుగా పెంచాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను . అలాగే వికలాంగ విద్యార్థులకు వొకేషనల్ ట్రైనింగ్ సౌకర్యం కల్పించాలని , రాష్ట్ర, జిల్లా స్థాయిలో సొసైటీలను ఏర్పాటుచేసి వికలారగులకు సంబంధించి ఇతర శాఖలలో రిగే కార్యక్రమాలన్నింటినీ సమన్వయం చేసి, ఇంకా మెరుగైన సేవలు అందించాలని ఈ రోజు ప్రభుత్వం నిర్ణయించింది . ఇందిరమ్మ పథకం ద్వారా అర్హులైన వికలాంగులకు ఇండ్లు

కేటాయించడం జరుగుతుంది . మానసికంగా వికలాంగులైన వారి గార్డియన్స్‌కు ఈ ఇండ్లు చేయడం జరిగింది . ప్రస్తుత నిబంధనల ప్రకారం ఎటువంటి వివక్షత లేకుండా అర్హులైన వికలాంగులకు అందరికీ రెవిన్యూ శాఖ ద్వారా ఎసైన్ భూములను కేటాయించాలనీ, ప్రతి జిల్లాలో అంధ, బధిరులకు జిల్లాకు ఒకటి వంతున ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటుచేయాలని, బధిరులకు సంబంధించి రెండు పాఠశాలలు, ఇంటర్ మీడియట్ వరకు అప్‌గ్రేడ్ చేయాలనీ, వికలాంగులను దూషించేవారిని శిక్షించడానికి కొత్తగా చట్టం తేవాలనీ, ప్రభుత్వ శాఖలలో దారిద్ర్య నిర్మూలన కార్యక్రమాలనికి సంబంధించిన నిధులలో 3 శాతం వచ్చేవిధంగా మానిటరింగ్ చేయడానికి చట్టప్రకారంగా రాష్ట్ర జిల్లాస్థాయిలో కమిటీ ఏర్పాటుచేయాలని నిర్ణయించిన విషయం మరొకసారి మీద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను . వికలాంగులకు ఆటలపోటీలు పెట్టాలని చాలామంది అడగడం జరిగింది . రాష్ట్రస్థాయిలో ప్రతి సంవత్సరం డిసెంబరు 3 వ తేదీన శాప్ ద్వారా వీటిని నిర్వహించేలా నిర్ణయం తీసుకుంటున్నాము . పబ్లిక్ ప్రదేశాలలో పార్కింగ్, క్యాంటీన్లు కాంట్రాక్టులో వికలాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని కూడా నిర్ణయించాము . అలాగే ప్రవేశ పరీక్షలలో ఎస్‌సి, ఎస్‌టిలకు ఇచ్చే మార్కుల మినహాయింపును వికలాంగులకు కూడా వర్తింపజేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలియజేస్తున్నాను .

వారు ఎక్కడికయినా వెళ్లాలంటే కనీసం వీల్ ఛైర్స్ లేవనే అభ్యంతరం కొందరు లేవనెత్తడం జరిగింది . ఇది నా దృష్టికి వచ్చిన వెంటనే సెక్రటేరియట్‌లో ఉండే అన్నిబ్లాకులలో వీల్‌ఛైర్స్ ఏర్పాటుచేయడానికి చర్యలు తీసుకోవడం జరిగిందని తెలియజేస్తున్నాను . ఈ శా ఖ ద్వారా ఈ రోజు ఇంత ప్రయోజనకరమైన , అందరికీ ఉపయోగపడే కార్యక్రమాలు తీసుకుంటున్నా కూడా ఏ కార్యక్రమాన్ని తీసుకుంటున్నామో వీటికి సమాధానం ఇస్తున్నాము . డిమాండ్ సభముందుకు వచ్చినపుడు, సభ్యులు మాట్లాడేప్పుడు చాలామంది వివిధ విషయాల మీద కట్‌మోషన్స్ ఇచ్చారు . గౌరవసభ్యులు నోముల నర్సింహయ్యగారు 11 కట్ మోషన్స్ ఇచ్చారు . అలాగే రంగారెడ్డిగారు దాదాపు 7 కట్‌మోషన్స్ ఇచ్చారు . వాటన్నింటికీ కూడా నేను చాలావరకు ఇప్పుడు సమాధానాలు చెప్పడం జరిగింది . కొంతవరకు వారు లేవనెత్తిన అంశాలు చెప్పేదానికి ప్రయత్నం చేస్తాను . నోముల నర్సింహయ్యగారు ఆరోపణ చేసినవి, అంగన్‌వాడి కేంద్రాలలో స్వయం సహాయక గ్రూపులకు గానీ, స్వచ్ఛంద సంస్థలకు గానీ ఇచ్చే ప్రతిపాదన ఉందనే ఆందోళన వ్యక్తంచేశారు . అటువంటి ప్రతిపాదన ప్రభుత్వం ముందు ఏదీలేదని తమరిద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను . అంగన్‌వాడీ కేంద్రాలలో తప్పకుండా అర్హులైన వర్కర్లను హెల్పర్లను నియమించడం జరుగుతుంది . వర్కర్లు, హెల్పర్లు గౌరవవేతనాలు పొందుతున్న దృష్ట్యా వారికి వార్షిక ఇంక్రిమెంట్స్ ఇచ్చే ప్రొవిజన్ ఏమీలేదని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను . వర్కర్లు, హెల్పర్ల నియామకం కోసం జిల్లాస్థాయిలో, జిల్లా కలక్టరు అధ్యక్షతన సెలక్షన్ కమిటీని నియమించడం జరిగింది . అందులో ఇద్దరు అధికార సభ్యులతో పాటు సంబంధిత శాసనసభ్యులు అనధికార ప్రతినిధులుగా ఉంటారు . ఈ కమిటీ పారదర్శకంగా వర్కర్లు, హెల్పర్ల నియామకం చేస్తున్న విషయం మీదృష్టికి తెస్తున్నాను . కాబట్టి ఇందులో ఎటువంటి రాజకీయ జోక్యానికి ఆస్కారం లేదని తమరిద్వారా తెలియజే స్తున్నాను . నోముల నర్సింహయ్యగారు అంగన్‌వాడీ సిబ్బంది గౌరవ భృతి చెల్లింపులో జాప్యం అవుత్నుందనే ఆరోపణ చేశారు . అంగన్‌వాడీలకు రాష్ట్రప్రభుత్వం ఇచ్చేవేతనంతో పాటు కేంద్రప్రభుత్వ వేతనాలు కలిపి ప్రతినెల రెగ్యులర్‌గా చెల్లించడానికి చర్యలు తీసుకుంటున్న విషయం తెలియజేస్తున్నాను . అయితే, కొన్ని

సాంకేతిక కారణాల వలన అప్పుడప్పుడు వేతనాల చెల్లింపులో కొంత ఆలస్యం అవుతున్న మాట వాస్తవం . భవిష్యత్తులో ఇటువంటి జాప్యం లేకుండా ప్రతినెల వేతనం చెల్లించేవిధంగా చూస్తామని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను 2007-08 లో మొత్తం రు . 44 .13 కోట్లకు గాను రు . 22 . 79 కోట్లు ఏప్రిల్‌లో చెల్లింపు జరిగింది .

మ.12.50

మిగిలిన మొత్తం రు.21.34 కోట్లను 2008 ఫిబ్రవరి నెలలో విడుదల చేసి, అంగన్‌వాడి వర్కర్లకు, హెల్పర్లకు వేతనం చెల్లించడం జరిగింది. అంగన్‌వాడి సిబ్బంది గౌరవ భృతి పెంపుదల గురించి నోముల నర్సింహయ్య గారు ప్రస్తావించారు. అప్పటికి ఈ గౌరవ భృతి ఇంకా పెంచడం జరగలేదు. ఆ తరువాత పెంచడం జరిగింది, ఆ విషయాన్ని గురించి నా సమాధానంలో చెప్పడం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలసి అంగన్‌వాడీ వర్కర్లకు నెలకు రు.1400, హెల్పర్లకు రు.750 చెల్లించడం జరుగుతోంది. 2008-09 వార్షిక బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం అంగన్‌వాడి వర్కర్లకు నెలకు రు.500 చొప్పున .......

( సిపిఐ, సిపిఎం సభ్యుల నుంచి అంతరాయం )

మీరు వద్దు అంటే చెప్పను కాని చాలా మందికి ఇది కావాలి. సరే, దానిని వదిలేస్తున్నాను. అయితే, రు.2200, రు.1200 కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వస్తున్నదని మాత్రమే తెలియజేస్తాను. గౌరవ సభ్యులు ప్రశ్నలు వేస్తారు, కాని సమాధానం వినే ఓపిక లేదు.

అట్లాగే గౌరవ సభ్యులు గృహ హింస గురించి అడగడం జరిగింది. గృహ హింస చట్టాన్ని రాష్ట్రంలో పటిష్టంగా అమలు చేయడానికి ఎన్నో చర్యలు తీసుకున్నాము. సర్వీసు ప్రొవైడర్లను ఏర్పాటు చేసామని ఎన్‌జిఒ ల సర్వీసులను తీసుకుంటున్నామని, ఆర్‌డిఒలను రక్షణ అధికారులుగా నియమించడం జరిగిందని ముందుగానే చెప్పడం జరిగింది.

రక్తహీనత వల్ల మరణాలు సంభవిస్తున్నాయని, దీని మీద ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారని గౌరవ సభ్యులు నర్సింహయ్య గారు ప్రశ్నించడం జరిగింది. రాష్ట్రంలో ఎవరూ రక్తహీనతతో మరణించకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని మనవి చేస్తున్నాను. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అనుబంధ పౌష్టికాహారాన్ని ఇవ్వడం జరుగుతోంది. మీరు మామూలు పౌష్టికాహారం అనుకుంటారేమోనని, ఒక చిన్న మాటను ముందర చేర్చుతున్నాను. వారు తీసుకునే పౌష్టికాహారానికి అదనంగా అనుబంధ పౌష్టికాహారాన్ని ఐసిడిఎస్ ద్వారా అందిస్తున్నాము. 38,82,530 మంది దీనివల్ల లబ్ది పొందుతున్నారు.

( అంతరాయం )

చేసే పని చెప్పుకోకపోతే ఎట్లా తెలుస్తుంది ? సభ్యులు ఒక ప్రశ్న వేస్తారు, ఊరుకుంటారు. ఎంత మంది లబ్ది పొందుతున్నారు, ఈ శాఖ ఏమి చేస్తోంది, దీని వల్ల ఎంత వరకు ఆరోగ్య సేవలను అందిస్తున్నామనేది అవకాశం వచ్చినవపుడు చెప్పుకోవాలి కదా. ఇందులో పిల్లలే కాకుండా మహిళల వరకు మాత్రమే 10,00,725 మంది వున్నారు. రక్తహీనతను కేవలం అనుబంధ పౌష్టికాహారం వల్ల మాత్రమే సరిదిద్దలేమనే విషయం ఒక డాక్టరుగా తమకు కూడా తెలుసు. ఆరోగ్య శాఖ అనుసంధానంతో రిఫరల్‌గా,

ఆరోగ్యపరమైన అంశాలపై అవగాహన ఏర్పరచడం, ఆరోగ్యపరంగా జీవన ప్రమాణాలను పెంచుకునేలా ప్రచారం చేపడుతున్నామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మహిళా ప్రగతి ప్రాంగణాలను గురించి కూడా గౌరవ సభ్యులు నోముల నర్సింహయ్య గారు ప్రస్తావించడం జరిగింది. మహిళా ప్రగతి ప్రాం గణాలను వినియోగించుకోవడానికి ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిబద్ధతతో పనిచేస్తున్నది. 2007-08 ఆర్థిక సంవత్సరానికి మహిళా ప్రగతి ప్రాంగణాలకు రు.2.30 కోట్లు కేటాయించడం జరిగింది. ఇదే కాకుండా కుటుంబ సంక్షేమ శాఖ వారు రు.5.14 కోట్లను కేటాయించడం జరిగింది. దీని ద్వారా పునశ్చరణ తరగతులు, ఆశా శిక్షణా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోందని తెలియజేస్తున్నాను. జనవరి 2008 వరకూ రు.87.26 లక్షల ఖర్చుతో 36,427 మంది మహిళలకు పునశ్చరణ తరగతులను నిర్వహించడం జరిగింది.

( అంతరాయం )

మీరు నంబర్‌తో అడుగుతారు. ఎంతమందికి శిక్షణనిచ్చారు, ఎంత మందికి సర్టిఫికెట్లను ఇచ్చారని అడుగుతారు కదా, అందుకే నోట్ చేసుకోమని చెబుతున్నాను. 2,436 ఆశా శిక్షణా కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరిగింది. ప్రస్తుతం 1888 మంది మహిళలు శిక్షణలో వున్నారు. మెదక్, మహబుబబ్‌నగర్, జిల్లాలు మినహాయించి, ఇతర జిల్లాలలో మహిళా ప్రగతి ప్రాంగణాలలో అంగన్‌వాడి శిక్షణా తరగతులను నిర్వహించడం జరుగుతోంది. 2007-08 సంవత్సరానికి సంబంధించి, 2008 జనవరి నెల వరకూ రు.96.31 లక్షల ఖర్చుతో 14,365 మంది అంగన్‌వారి వ ర్కర్లకు, 559 మంది హెల్పర్లకు కూడా శిక్షణను ఇవ్వడం జరిగిందని తెలియజేస్తున్నాను. అట్లాగే జిల్లా స్థాయిలో డిఆర్‌డిఎ, ఐటిడిఎ, మునిసిపల్ కార్పొరేషన్, జిల్లా పరిషత్తుల ద్వారా నిధులను రాబట్టి శిక్షణా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోంది.

2007-08 సంవత్సరంలో 104.55 లక్షలతో 5,303 మంది మహిళలకు శిక్షణను ఇవ్వడం జరిగింది. వికలాంగులకు పెన్షన్ పెంచే విషయం కూడా ప్రస్థావించారు. దానికి సమాధానం కూడా చెప్పడం జరిగింది, ఇక దాని గురించి ప్రస్థావించదలచుకోలేదు. సభ్యులు సంతృప్తి చెందుతారని అనుకుంటున్నాను. గౌరవ సభ్యులు, మా సోదరులు నోముల నర్సింహయ్య గారి అభ్యంతరాలన్నిటికీ కూడా స్పష్టమైన సమాధానం ఇచ్చాననే అనుకుంటున్నాను. కాబట్టి వారు ఇచ్చిన కట్ మోషన్లను అన్నిటినీ ఉపసంహరించుకుని, మా శాఖ డిమాండ్‌ను ఆమోదించాలని కోరుతున్నాను. తరువాత నేను ముందే చెప్పినట్లుగా జూలకంటి రంగారెడ్డి గారు నోముల నర్సింహయ్య గారి తరువాత ఎక్కువగా 7 కట్‌మోషన్లను ఇవ్వడం జరిగింది.

మిర్యాలగూడ నియోజకవర్గం, హుజూర్‌నగర్, గోపాలపురం గ్రామాలలో అంగన్‌వాడి భవన నిర్మాణం గురించి వారు ప్రస్తావించడం జరిగింది. నిధుల కొరత వల్ల అంగన్‌వాడీ భవనాల నిర్మాణం కొంత నత్తనడక నడుస్తున్న మాట వాస్తవం . ఉన్నదున్నట్లుగా ఒప్పుకోవడంలో ఈ ప్రభుత్వం ఏ మాత్రం వెనుకాడదు. అయితే రంగారెడ్డి గారి పేరుతో వున్న అంగన్‌వాడి భవన నిర్మాణానికి తగు ప్రతిపాదనలు తయారు చేసి, నల్గొండ జిల్లా పరిషత్తుకు పంపించడం జరిగింది. మా శాఖ ద్వారా జిల్లా పరిషత్తు నిధులను మంజూరు చేసింది. వెంటనే అక్కడ అంగన్‌వాడీ భవన నిర్మాణం చేపట్టడం జరుగుతుంది. అంతే కాకుండా మిర్యాలగూడలో బాలల సదనం గురించి కూడా వారు ప్రస్థావించడం జరిగింది. మిర్యాలగూడ పట్టణంలో బాలల సదనం అద్దె భవనంలో కొనసాగుతోంది. బాలల భవన నిర్మాణానికి స్థలం కేటాయించవలసిందిగా జిల్లా కలెక్టర్‌ను కోరడం జరిగింది.

స్థలాన్ని కేటాయించిన వెంటనే భవన నిర్మాణం చేపట్టడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదే విధంగా వారి నియోజకవర్గంలో అంగన్‌వాడి భవనాల నిర్మాణం గురించి కూడా ప్రస్తావించారు. అంగన్‌వాడి భవనాల నిర్మాణంలో జాప్యం జరుగుతోందని కూడా వారు ప్రస్థావించారు. నేను ముందే చెప్పాను. నిధుల కొరత మా శాఖలో కొంత వుంది, తప్పకుండా నిధులను సేకరించి అంగన్‌వాడి భవనాల నిర్మాణానికి చర్యలు తసుకోవడం జరుగుతుందని, ఇది ఏ ఒక్కరి సమస్యో కాదదు, ప్రతి ఒక్కరి సమస్య కాబట్టి తమరి ద్వారా గౌరవ సభకు, గౌరవ సభ్యులందరికీ తెలియజేస్తున్నాను.

వీలైనంత త్వరలో నిధుల సమీకరణ చేపట్టి, అంగన్‌వాడి భవనాల నిర్మాణాన్ని చేపడతామని తెలియజేస్తున్నాను. నేరేడుచర్ల మండలం, కల్లూరు గ్రామంలో అంగన్‌వాడి భవనం లేదని వారు ప్రస్తావించడం జరిగింది. భవనాలు లేని చోట్ల గ్రామాలలో అయితే నెలకు రు.200, అర్బన్ ఏరియాలలో అయితే నెలకు రు.500 వరకు ఇచ్చి, అద్దెకు భవనాలను తీసుకుని అంగన్‌వాడీ సెంటర్లను నడపమని మా శాఖ ద్వారా ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అది అట్లా జరుగుతూ వుంటే, మేము ఏర్పాటు చేసే నిధుల లభ్యతనుబట్టి ఈ భవనాలను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది. అంగన్‌వాడీ సెంటర్లు అద్దె భవనాలలో వుంటున్నాయి కాబట్టి వసతి సౌకర్యం చాలడంలేదని, చాలా ఇరుగ్గా వున్నాయని – ఇటువంటి సూచనలు చేయడం జరిగింది.

తప్పకుండా వీటి మీద చర్యలు తీసుకుని, వీలైనంత త్వరలో డిజైన్ ప్రకారం ఈ భవనాలన్నీ పూర్తి చేయడం జరుగుతుంది. రంగారెడ్డి గారి తరువాత కట్టా నర్సయ్య గారు 3 కట్ మోషన్లను ఇవ్వడం జరిగింది. గ్రామాలలో భవన నిర్మాణానికి నిధుల గురించి చెప్పారు. ప్రతి ఒక్క సభ్యుడికీ, ప్రతి ఒక్క పార్టీలో వుండే వారికీ విజ్ఞప్తి చేస్తున్నాను, తప్పకుండా దీని మీద తగు చ ర్యలను తీసుకోవడం జరుగుతుంది.
మ. 1.00

ఈ బాలికా సంరక్షణ పథకం ద్వారా అందరికి వర్తింపచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలియచేస్తున్నాను. గ్రామాల్లో రు.20,000, పట్టణాల్లో రు.24,000 వార్షిక ఆదాయం ఉన్న కుటుంబాలన్నీ ఈ పథకం క్రిందకు వస్తాయి. గర్ల్‌చైల్డ్ క్రింద 17,099 మంది, ఇరువురు బాలికల పథకం క్రింద 1,56,323 మంది ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు. ఈ పథకాన్ని ఎల్ ఐసి సహకారంతో పగడ్బంధీగా అమలుచేయడానికి ఈ రోజు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న విషయం గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. మధిర నియోజకవర్గ పరిధిలో 19 మంది వర్కర్స్, ఆయాల నియామకం చేయలేదని చెప్పారు. ఈ విషయాల్లో తగు చర్యలు తీసుకుంటాము. గతంలో దీనికి సంబంధించి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలియచేస్తున్నాను. గౌరవ సభ్యులు కట్టా వెంకటనర్సయ్యగారు మాట్లాడారు. నేను చెప్పిన సమాధానం సంతృ ప్తి కలగచేస్తుందని అనుకుంటున్నాను. వారు ఇచ్చిన కట్ మోషన్స్ ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను. తమ్మినేని వీరభద్రం గారు రెండు కట్‌మోషన్స్ ఇచ్చారు. ఖమ్మం అంగన్‌వాడీ కార్యకర్తల గురించి అన్నారు. ఇంటర్వ్యూ నిర్వహించినా ఫలితాలు, నియామకాల్లో జాప్యం అన్నారు. వారికి కూడా సమాధానం చెప్పాను. అటువంటి విషయాలు మా దృష్టికి వస్తే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. వెంటనే సక్రమంగా అమలుజరిగేలా చర్యలు తీసుకుంటామని తెలియచేస్తున్నాను. ఇందిరమ్మ మొదటి దశ కార్యక్రమంలో అంగన్‌వాడీ భవనం మంజూరు కాలేదని ఖమ్మం మండలం, గారేడు గ్రామంలో ఆరోపణ వచ్చింది. అన్నింటిని తప్పకుండా పరిశీలిస్తాము. నిధులు ఇచ్చి వెంటనే చర్యలు చేపట్టడం జరుగుతుంది.

గౌరవ సభ్యులు లక్ష్మణమూర్తిగారు మాట్లాడారు. కిషన్‌రెడ్డిగారు, స్పెసిఫిక్‌గా బర్కత్‌పూర బాలసదన్‌లో నిధులు కేటాయించి భవన నిర్మాణం చేపట్టలేదన్నారు. ఈభవన నిర్మాణానికి రు.57.50 లక్షలు మంజూరు చేయడం జరిగింది. త్వరలో ఈ నిర్మాణం ప్రారంభం చేయడం జరుగుతుందని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. మహిళా సంక్షేమ కార్యక్రమాల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని గౌరవసభ్యులు కిషన్‌రెడ్డిగారు ఆరోపించారు. అటువంటి నిర్లక్ష్యం ఏదీ కూడ జరగడం లేదనేది తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. హిమాయత్‌నగర్ మండలంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అంబర్‌ప్పేటలో మొదట అమలుఅవుతుంది. బాలికా సంరక్షణ పథకం ద్వారా ఆ నియోజకవర్గంలో మొత్తం 74 మంది బాలికలు ఈ రోజు లబ్ధి పొందుతున్నారు. గౌరవసభ్యులు లాజరస్, సుబ్బారాయుడుగార్లు మాట్లాడిన వారందరూ సిమిలర్ క్వశ్చన్స్ వేశారు. నేను చెప్పిన సమాధానంతో అందరూ ఏకీభవిస్తారని వారిని కోరుతూ ఈ డిపార్ట్‌మెంట్ తరఫున ఇచ్చిన సమాధానాలకు తృప్తి చెంది ఇంకా ఏవయినా అనుమానాలు ఉంటే గౌరవసభ్యులను చెప్పమంటున్నాను. గౌరవసభ్యులు కొమిరెడ్డి రాములు రెండు కట్‌మోషన్స్ ఇవ్వడం జరిగింది. మెట్‌పల్లి నియోజకవర్గంలో మహిళా అభ్యున్నతి, శిశు అభివృద్ధి, వికలాంగుల సంక్షేమ కార్యక్రమాల ద్వారా అన్ని గ్రామాలకు సహాయం అందుబాటులో లేదని అన్నారని తెలియచేశారు. ఎటువంటి వివక్షత లేకుండా అన్ని నియోజకవర్గాలు శాఖాపరమైన కార్యక్రమాలను ప్రోత్సాహాలను అందచేయడం జరుగుతుంది. గౌరవసభ్యులు విద్యాపరమైన కొన్ని విషయాలు సభ్యులు ప్రస్తావించడం జరిగింది. ఉన్నత విద్యాశాఖ నుండి వాటిని రాబట్టవలసి ఉంది. వారికి ఈ విషయంలో తెలియచేస్తే ప్రయత్నం చేస్తామని గౌరవసభ్యులు ఇచ్చిన కట్ మోషన్స్ ఉపసంహరించుకొని డిమాండ్‌ను ఆమోదించవలసిందిగా తమ ద్వారా గౌరవసభ్యులను కోరుతున్నాను.

* శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ః గిరిజన సంక్షేమ శాఖాపద్దు మీద, డిమాండ్ మీద జరిగిన చర్చలో మొత్తం సంక్షేమం మీద మాట్లాడిన సభ్యులు 11 మంది ఉంటే అందులో కొంత మంది మాత్రమే గిరిజన సంక్షేమం గురించి చెప్పారు. గౌరవసభ్యులు స్వర్ణ సుధాకర్, శైలజానాథ్, సున్నం రాజయ్య, శశిధర్‌రెడ్డి, దేముడు, రవీంద్ర కుమార్, శ్రీమతి లాజరస్, అక్బరుద్దీన్, సుబ్బారాయుడు, కిషనరెడ్డి గార్ల మంచి సూచనలను దృష్టిలో పెట్టుకుంటాను. వారు చేసిన విమర్శలను ముఖ్యంగా దృష్టిలో పెట్టుకుంటాను. వారు సూచనలు చేసినందుకు మా గిరిజన సంక్షేమ శాఖ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. 2008-09కి రు.894.15 లక్షలు బడ్జట్‌ని ప్రతిపాదించడం జరిగింది. ఇది ఎంత ఎక్కువ అంటే గత సంవత్సరం కన్నా ఈ కరెంట్ ఇయర్ బడ్జట్ మీద రు.175 కోట్లు ఎక్కువ. అదే విధంగా ఎన్నికల సమయమయిన తెలుగుదేశం ప్రభుత్వం దిగిపోయిన సంవత్సరం వారు పెట్టిన బడ్జట్‌కన్నా నూట ఆరు శాతం ఎక్కువని తెలయచేయడానికి సంతోషిస్తున్నాను. ఏ రాష్ట్రంలో విద్యాభివృద్ధి ఉందో ఆ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది. రాష్ట్రంలో ఉన్న షుమారు 60 లక్షల మంది గిరిజన జనాభా కేవలం 37 శాతం అక్షరాస్యత ఉందనేది తెలియచేస్తే, గిరిజనులలో ఎక్కువ అక్షరాస్యత పెంచాలనే లక్ష్యంతో ఈ ప్రభుత్వం ఒక కమిట్‌మెంట్‌తో పని చేస్తుంది. అందుకోసం బడ్జట్‌లో రు.894.15 కోట్లలో , 71 శాతం నిధులను విద్యకు కేటాయించడం జరిగింది. షుమారు రు.635 కోట్లు వచ్చే సంవత్సరం 2008-09లో ఖర్చు పెట్టడం జరుగుతుంది. మొత్తం రాష్ట్రంలో వసతిగృహాలు, ఆశ్రమ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, ఇంగ్లీష్ మీడియం ప్రతిభా పాఠశాలలు, ప్రతిభా జూనియర్ కళాశాలలు, మిని గురుకులాలు, మొత్తం కలిపి 1326 సంస్థలు ఉన్నాయి. అందులో 216 సంస్థలను ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మంజూరు చేసి నెలకొల్పడం జరిగింది. ఈ మొత్తం

* An asterisk before the name indicates confirmation by the Member.

1,326 విద్యాలయాలు, షుమారు 2,80,000 మంది పైన గిరిజన విద్యార్థులు ఉంటే చదువుకుంటున్న విధానాన్ని తమ
ద్వారా రవసభ్యులకు తెలియచేస్తున్నాను.

ఐ. 1.10

డాక్టర్ రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలోని మా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గిరిజన బాలికల కొరకు 90 బాలికా విద్యాలయాలను మంజూరు చేసి ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా గురుకుల కళాశాలు కొత్తవి కాని, బైఫర్‌కేట్ చేసినవి కాని రెండూ కలిపి 45 జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగింది. రెసిడెన్షియల్ స్కూళ్లను కొత్తగా 4 మంజూరు చేయడం జరిగింది. ఇంటిగ్రేటెడ్ హాస్టల్ కాంప్లెక్సెస్ ప్రత్యేకంగా గిరిజన విద్యార్థులకు 14 ఏర్పాటు చేసి ఒక్కొక్క భవనానికి రు. ఒక కోటి 70 లక్షలు సుమారుగా మంజూరు చేసే కార్యక్రమం చేయడం జరిగింది. నూతనంగా రెండు హాస్టళ్లు ఏర్పాటు చేసి ఒక ఆశ్రమ పాఠశాలను మంజూరు చేయడం జరిగింది. అదేవిధంగా ఏజన్సీ ప్రాంతాల్లోని గిరిజన బాలికలు పదవ తరగతి చదువుతూ డ్రాపవుట్స్ ఎక్కువవుతున్నాయన్న ఉద్దేశంతో వారికి పదవ తరగతి తరువాత ఇంటర్మీడియట్ చదువుకునేందుకు అవకాశముండాలన్న భావంతో ప్రత్యేకంగా ఈ సంవత్సరంలో బాలికల జూనియర్ కళాశాలను మంజూరు చేసి ప్రారంభించడం జరిగింది. భవనాలకు ఒక్కొక్కదానికి రు. మూడు కోట్ల చొప్పున మంజూరు చేసి టెండర్లు పిలవడం జరిగింది. అదేవిధంగా ఏజన్సీ ప్రాంతాల్లో వున్న గిరిజన బాలురు ఇంటర్మీడియట్ తరువాత డిగ్రీ చదవడానికి సుదూర ప్రాంతాలలోని పట్టణాలకు వెళ్లాల్సి వస్తున్నందున అనేక ఇబ్బందులెదుర్కొంటున్నారు కనుక వారికి దగ్గరలోనే డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేసి ఇంటర్మీడియట్‌లో డ్రాపవుట్స్‌ను అరికట్టాలన్న ఉద్దేశంతో ప్రత్యేకంగా ఈ రాష్ట్రంలో ఐదు డిగ్రీ కళాశాలలనదు మంజూరు చేయడం జరిగింది. అదే విధంగా ఒక్కో డిగ్రీ కళాశాలకు అనుబంధంగా బాలురకు ఒకటి బాలికలకు ఒకటి చొప్పున రెండు హాస్టళ్లను మంజూరు చేసి ప్రారంభించడం జరిగింది. ఒక్కో డిగ్రీ కాలేజీని సమారు 15 నుండి 20 ఎకరాల భూమిలో ఏర్పాటు చేసే విధంగా ఒక్కో కాలేజీ భవనానికి రు. ఒక కోటి 25 లక్షల చొప్పున వెంటనే మంజూరు చేసి టెండర్లు కూడా పిలవడం జరిగింది. అదేవిధంగా ఏజన్సీ ప్రాంతాల్లో బాలికలకు కాని బాలురకు కాని హాస్టళ్లు ఏర్పాటు చేయడానికి అనువైన భవనాలు దొరకవు కాబట్టి బాలికల హాస్టల్ భవనానికి రు. 64 లక్షల చొప్పున, బాలుర హాస్టల్ భవనానికి రు. 50 లక్షల చొప్పున మంజూరు చేసి వాటికి టెండర్లు కూడా పిలవడం జరిగింది. రాష్ట్రంలోని ఏజన్సీ ప్రాంతాల్లో ఇప్పటివరకు గత 40,50 సంవత్సరాలుగా డిగ్రీ కళాశాలలు కేవలం రెండు మాత్రమే వుండగా మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఐదు డిగ్రీ కళాశాలలను ప్రత్యేకంగా మంజూరు చేసి గిరిజన పిల్లలు ఇంటర్మీడియట్ తరువాత డ్రాపవుట్‌కాకుండా డిగ్రీ చదవడానికి అవకాశం కల్పించిన ఘనత డాక్టర్‌రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వానికే దక్కుతుందని సవినయంగా మనవి చేస్తున్నాను. అదేవిధంగా వచ్చే 2008-09 సంవత్సరంలో ప్రత్యకంగా రాష్ట్రంలోని గిరిజన పిల్లలు పదవ తరగతి తరువాత డ్రాపవుట్స్‌ను నివారించడానికిగాను వారికి హాస్టల్ వసతి కల్పించి, పోస్ట్‌మెట్రిక్ స్కాలర్ షిప్పులు మంజూరు చేసి, వాళ్లు వుండడానికి హాస్టల్ ఫెసిలిటీ కల్పించాలన్న ఉద్దేశంతో 50 కళాశాలల హాస్టళ్లను మంజూరు చేయడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకోవడం

జరిగింది. దానికి కావలసిన నిధులు ఈ బడ్జెట్‌లో పొందుపరచడం జరిగింది. అదే కాక ఏజన్సీ ప్రాంతాల్లో వున్న ఆశ్రమపాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లు, ప్రాథమిక పాఠశాలలు కె. జి.బి.విద్యాలయాలు మొదలైన స్కూళ్లలోని టీచర్ పోస్టులను గిరిజనఅభ్యర్థులైన టీచర్లతోనేభర్తీ చేయాలన్న ఉద్దేశంతో వాటికి అవసరమైన శిక్షణ పొందిన అభ్యర్థుల కొరత వున్న కారణంగా గిరిజన అభ్యర్థులకు తగిన శిక్షణ ఇచ్చేందుకు గాను ప్రత్యేకంగా గిరిజన ప్రాంతాల్లో బి.ఇడి మరియు డి.ఇడి కాలేజీలను ఏర్పాటు చేయాలన్న ఉద్దేశంతో అరకు లోయ మరియు పాడేరు ఏజన్సీ ప్రాంతాల్లో ఒక బిఇడి కాలేజీని, అదేవిధంగా ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌లో ఒక బి.ఇడి కాలేజీని మంజూరు చేయడం జరిగింది అదేవిధంగా భద్రాచలంలోని బిఇడి కళాశాలలో అదనంగా వంద సీట్లను పెంచడానికి నిర్ణయం తీసుకొని ఉత్తర్వులు కూడా జారీ చేయడం జరిగింది. అదేవిధంగా రంపచోడవరంలో డి.ఇడి కళాశాల మంజూరు చేయడం జరిగింది. వీటన్నిటికీకావలసిన నిధులను ఈ బడ్జెట్‌లో పొందుపరచడం జరిగింది. గిరిజన పిల్లల విద్యాభివృద్ధి కొరకు డిగ్రీకాలేజీలు కాని, జూనియర్ కాలేజీలు కాని హాస్టళ్లు కాని, బి.ఇడి కాలేజీలు కాని, డి.ఇడి కాలేజీలు కాని, school of excellence కాని, college of excellence కాని ఇవన్నీ ఒకేసారి ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతనే మంజూరు చేసిన ఘనత డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వానికే దక్కుతుందని ఈ సందర్భంగా గౌరవ సభ్యులందరికీ తెలియజేస్తున్నాను. గతంలో ఇంతపెద్దయెత్తున ఏ ప్రభుత్వంలో కూడా, వరుసగా తొమ్మిది సంవత్సరాలు పరిపాలన చేసిన తెలుగుదేశం ప్రభుత్వంలో కూడా ఎప్పుడూ ఒక్క డిగ్రీ కాలేజీని పెట్టిన పాపాన పోలేదని తెలియజేస్తున్నాను.

అంతేకాకుండా గిరిజన పిల్లలు నేటి పోటీ ప్రపంచంలో పోటీకి తట్టుకొని భవిష్యత్తులో వాళ్లను ఇంజనీర్లుగా, డాక్టర్లుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ఆశ్రమ పాఠశాలలను, గురుకులాలను 235 ఇంటిగ్రేటెడ్ గురుకులాలుగా మారుస్తూ వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రత్యేకంగా 5వ తరగతి నుంచి ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టి ఒక్కొక్క క్లాసులో నాలుగు సెక్షన్లను ఏర్పాటు చేసి, ఒక్కో రెసిడెన్షియల్ స్కూలులో వారు ఇంటర్మీడియట్ పూర్తి చేసేవరకు 1120 మంది విద్యార్థులకు అకామడేషన్‌తో సహా అన్ని హంగులతో సౌకర్యాలు, సదుపాయాలు ఏర్పాటు చేసి బాగా చదువుకొని వృద్ధిలోకి రావడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకొని దానికి కావలసిన నిధులను ఈ బడ్జెట్‌లో పొందుపరచడం జరిగింది.

(తెలుగుదేశం గౌరవ సభ్యులు శ్రీ కె.అచ్చన్నాయుడు చే అంతరాయం )

అచ్చన్నాయుడు గారూ, మీకు అన్ని విషయాలూ చెబుతాను....... అదేవిధంగా 235 గురుకులాలను ఇంటిగ్రేటెడ్ గురుకులాలుగా మారుస్తూ , వాటి అకామడేషన్ మిగతా వాటన్నిటికి కావలసిన నిధులను బడ్జెట్‌లో పొందుపరచడం జరిగింది. ఒక్కొక్క సెక్షన్‌లో 35 మంది పిల్లల చొప్పున నాలుగు సెక్షన్లను ఐదవ తరగతి నుంచి ఇంగ్లీష్ మీడియంలో బోధించడానికి జిల్లా స్థాయిలో కామన్‌గా ఒక ఎగ్జామినేషన్ పెట్టి పిల్లలను సెలెక్షన్ చేయడం ద్వారా వారికి అడ్మిషన్ ఇచ్చిన తరువాత ఇంగ్లీష్ మాధ్యమంలో బోధన పొందడం ద్వారా వారు భవిష్యత్తులో ఈ పోటీ ప్రపంచంలో ఎక్కడైనా సరే ఉద్యోగావకాశాలు పొందేవిధంగా, ఈ పోటీ ప్రపంచంలో నిలదొక్కుకునేలా తయారు చేయాలన్న లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి గారు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ పిల్లలందరికీ కలిపి రాబోయే ఐదారేళ్లలో రు. ఆరు వేల కోట్ల రూపాయలు కేటాయించేవిధంగా అకామడేషన్‌తో సహా వారికి అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించి ఈ పోటీ ప్రంచంలో అగ్రవర్ణాల పిల్లలతో సమానంగా పోటీ పడే విధంగా, ప్రపంచంలో ఎక్కడికైనా పోయి ఉద్యోగాలు సంపాదించుకునే విధంగా తయారు చేయాలనే లక్ష్యంతో రూపకల్పనచేసి దానికి కావలసిన నిధులు ఈ బడ్జెట్‌లో కేటాయించడం జరిగిందని చెప్పడానికి నేను ఎంతో

సంతోషిస్తున్నాను. ఇదే కాక పోస్ట్‌మెట్రిక్‌స్కాలర్‌షిప్పులు మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి ఈ రాష్ట్రంలో మొత్తం ట్రైబల్ పిల్లలు సుమారు 83 వేల మందికి మాత్రమే మంజూరు చేసేవారు.

మ. 1.20

ఈరోజు ఈ సంఖ్య సుమారుగా 1.75 లక్షలకు పెరిగింది, అంటే ఈ నాలుగేళ్లలో ఈ పిల్లల సంఖ్య రెట్టింపు అయింది. దీన్ని బట్టి మీరు అర్థం చేసుకోవచ్చు, పదో తరగతిలో గానీ, ఇంటర్మీడియేట్ కోర్సులో గానీ, డిగ్రీలో గానీ డ్రాపవుట్స్ తగ్గిపోయారు. అందువల్ల ఈ సంఖ్య రెండింతలకు పెరిగిందని మనవి చేస్తున్నాను. 2005-06 లో పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్పులను 25 శాతం పెంచాం . దాన్ని ఈ మధ్యన గౌరవ ముఖ్యమంత్రి గారు 35 శాతానికి పెంచి 2003-04 లో రూ. 525 లున్నటువంటి పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్పును ఇప్పుడు రూ. 962 లకు పెంచడం జరిగింది. అదే విధంగా పిజి, డిగ్రీ చదివే పిల్లలకు సంబంధించిన పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్పును రూ. 682 లకు పెంచడం జరిగింది. ఇంటర్మీడియేట్ చదివే పిల్లలకు రూ. 520 లకు పెంచడం జరిగింది. 2003-04 లో పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్‌కు రూ. 43 కోట్లుంటే, ఈ కరెంట్ ఇయర్‌లో రూ. 90 కోట్లు మంజూరు చేసి మొత్తం కూడా రిలీజ్ చేసి మార్చి,31 లోపల ప్రతి పిల్లాడికి ఈ పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్పులు అందే విధంగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. రాష్ట్రంలో ఉన్నటువంటి హాస్టల్స్ గానీ, ఆశ్రమ పాఠశాలలు గానీ, గురుకుల పాఠశాలలు గానీ, జూనియర్ కళాశాలలు గానీ వీటిల్లో చదివే పిల్లలకు ఈ మధ్యన ముఖ్యమంత్రిగారు మెస్ ఛార్జీలు పెంచడం జరిగింది. 2006-07 లో ఈ ప్రభుత్వం మెస్ ఛార్జీలను 27శాతం పెంచింది. 2008-09 లో ఇంకొక 30 శాతం పెంచి, ఏడో తరగతి లోపల వున్న పిల్లలకు, తెలుగుదేశం ప్రభుత్వం దిగిపోయేటపుడు నెలకు రూ. 270 లు ఇచ్చేవారు, ఇప్పుడు దాన్ని రూ. 474 లకు పెంచడం జరిగింది. ఎనిమిది నుంచి ఇంటర్మీడియేట్ చదివే పిల్లలకు తెలుగుదేశం ప్రభుత్వం దిగిపోయేటపుడు నెలకు రూ. 330 లు ఉండేది, ఇప్పుడు దాన్ని రూ. 536 లకు పెంచాలని నిర్ణయం తీసుకుని కావలసిన ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

మొన్నటి వరకు ప్రతి పిల్లాడికి సంవత్సరానికి రెండు జతలు బట్టలు ఇచ్చే పద్ధతి వుండేది, ఆ రెండు జతల బట్టలు సంవత్సరానికి సరిపోక మధ్యలో చిరిగిపోయేవి. ఈ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు స్వయంగా హాస్టల్స్‌కు వెళ్లి, పరిస్థితిని చూసి, రెండు జతలు కాదు, వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రతి యస్టీ, యస్సీ, బిసి, మైనారిటీ బాలునకు, బాలికకు సంవత్సరానికి నాలుగు జతల బట్టలు ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకుని ఈ బడ్జెటులో నిధులు కేటాయించడం జరుగుతోందని గౌరవ సభ్యులకు మీద్వారా తెలియజేస్తున్నాను. సబ్బులు, నూనె కు అంటే కాస్మొటిక్ ఛార్జెస్‌కు సంబంధించి ఇప్పటి వరకు బాలురకైతే నెలకు రూ. 20 ఇస్తున్నారు, దాన్ని ఇప్పుడు రూ. 50 లకు పెంచి జీఓ. ఇవ్వడం జరిగింది. అదే విధంగా అమ్మాయిలకు రూ. 20 లు ఇచ్చేవారు నెలకు, దాన్ని ఇప్పుడు రూ. 75 లకు పెంచి ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. హెయిర్ కటింగ్‌కు ఇప్పటి వరకు రూ. 5 లు ఇచ్చేది, ఇప్పుడు దాన్ని రూ. 12 లకు పెంచడం జరిగింది. కుట్టుకూలీ గతంలో రూ. 20 లుండేది, ఇప్పుడు దాన్ని రూ. 40 లకు పెంచడం జరిగింది.

ఈ మధ్యనే ప్రధాన ప్రతిపక్షం వాళ్లు హాస్టల్స్‌కు పోయి పిల్లలకు బెడ్డింగ్ మెటీరియల్ సరిగా లేదంటూ రాజకీయ లబ్ధి పొందడానికి రకరకాల ప్రచారం చేశారు. వాళ్లు అధికారంలో వున్నపుడు పిల్లలకు ప్రతి సంవత్స రమూ బెడ్డింగ్ మెటీరియల్ ఇచ్చే పద్ధతి పెట్టింటే ఈ ఇబ్బంది వుండేది కాదు కదా ! రెండు సంవత్సరాలకు ఒకసారి బెడ్డింగ్ మెటీరియల్ ఇస్తే, అవి ఉండవు, చిరిగిపోతాయనే ఉద్దేశ్యంతో గౌరవ ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డిగారు – ప్రతి సంవత్సరమూ ప్రతి బాలుడికి, బాలికకు రూ. 300 ల విలువ గల పక్క బట్టలు ఇవ్వాలని నిర్ణయం తీసుకుని కావలసిన ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. ఈవిధంగా పిల్లలకు మంచి భోజనం, బట్టలు, పక్క బట్టలు, ఎకామొడేషన్ ఇచ్చి అన్ని రకాలుగా సౌకర్యాలు కల్పించి వాళ్లు బాగా చదవు కుని, వృద్ధి లోకి రావడానికి ప్రభుత్వం ఆవిధంగా నిర్ణయం తీసుకుంది. దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు, గిరి జన పిల్లల చదువు పట్ల గానీ , బలహీన వర్గాల పిల్లల చదువు పట్ల గానీ, వారి విద్యాభివృద్ధి పట్ల గానీ ఈ ప్రభు త్వానికి ఎంత చిత్తశుద్ధి వుందో ఒకసారి అర్థం చేసుకోవాలని మనవి చేస్తున్నాను.

గత ప్రభుత్వ హయంలో హాస్టల్స్‌కు గానీ, ఆశ్రమ పాఠశాలలకు గానీ, రెసిడెన్షియల్ స్కూల్స్‌కు గానీ ఎక్కడా కూడా కొత్తగా భవనాలు కట్టలేదు. అందుకే మా ప్రభుత్వం ఇప్పటి వరకు రూ. 223.82 కోట్లు భవనాలకు మంజూరు చేయడం జరిగింది, అవి వివిధ దశలలో వున్నాయి. కొన్నింటికి టెండర్లు పిలవడం జరు గుతోందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఒక్క గిరిజన సంక్షేమ శాఖ లోనే బిల్డింగులు కట్టడానికి రూ. 223.82 కోట్లు మంజూరు చేసి విడుదల చేయడం జరిగింది. 276 ఆశ్రమ పాఠశాలల్లో అదనపు వసతి కోసం సుమారుగా రూ. 22 కోట్లు మంజూరు చేయడం జరిగింది. ఈ విద్యా సంవత్సరంలో మౌలిక వస తులు కల్పించడానికి 255 విద్యా సంస్థలకు రూ. 12.28కోట్లు మంజూరు చేశాం, కనీస సదుపాయాలు కల్పించాలని డబ్బులు కేటాయించడం జరిగింది. వివిధ విద్యా సంస్థలలో మంచినీటి పథకాలకు రూ. 14.73 కోట్లు ఇవ్వడం జరిగింది. శానిటేషన్‌కు సంబంధించి 6939 యూనిట్లకు గానూ రూ. 15.46 కోట్లు మంజూరు చేయడం జరిగింది. ఆరు గురుకుల జూనియర్ కళాశాలలకు రూ. 7.5 కోట్లు మంజూరు చేయడం జరిగింది. ప్రత్యేకంగా జూనియర్ కళాశాలలకు, గురుకుల పాఠశాలలకు రూ. 118 కోట్లు భవనాల కోసం మంజూరు చేసి, వీటి నిర్మాణాలకు టెండర్లు పిలిచాం, కొన్ని ప్రోగ్రెస్‌లో వున్నాయని తెలియజే యడానికి సంతోషిస్తున్నాను.

గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా ' సంక్షేమ బాట ' కార్యక్రమాన్ని ప్రారంభించారు. హాస్టల్ గానీ, ఆశ్రమ స్కూల్స్ లో గానీ, రెసిడెన్షియల్ స్కూల్స్‌లో గానీ వాటిల్లో కనీస వసతులు లేకుండా వుండకూ డదు, తాగునీరు, శానిటేషన్, బాత్‌రూములు, ఎలక్ట్రిసిటీ తదితర వసతులు కనీసంగా వుండాలి, ప్రతి హాస్టల్‌లో ఈవిధంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రత్యేకంగా సంక్షేమ బాట అనే కార్యక్రమాన్ని పెట్టి మార్చి 1, 2 తారీఖులలో గౌరవ శాసన సభ్యులు, అదే విధంగా జడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు ఇంజినీరింగ్ అధికారులతో, నోడల్ అధికారు లతో కలిసి, ప్రతి హాస్టల్‌కు పోయి అక్కడ ఏమి ఇబ్బందులున్నాయి, ఏమి అవసరాలున్నాయనే విషయాన్ని గుర్తించగా, వాటిపై రిపోర్టును తెప్పించుకోవడం జరిగింది. ఇప్పటి వరకు మాదగ్గర వున్న లెక్కల ప్రకారం హాస్టల్స్, ఆశ్రమ పాఠశాలలు అన్నీ కలుపుకుని రూ. 283 కోట్ల ప్రతిపాదనలు వచ్చాయి.

మేడమ్ డెప్యూటీ స్పీకర్ ః మినిష్టర్‌గారూ, ఇంకా ఎంత సమయం కావాలి? లేకపోతే రేపు కంటిన్యూ చేస్తారా? ఎందుకంటే ఈరోజు ఈవెనింగ్ సెషన్ కూడా వుంది కదా !

శ్రీ డి.యస్. రెడ్యానాయక్ ః పదిహేను నిముషాలలో ముగిస్తాను మేడమ్. ప్రి-మెట్రిక్ స్కాలర్‌షిప్స్ విషయంలో కూడా Best Available Schools క్రింద 5753 మందికి మంజూరు చేశాం . రామంతపూర్, బేగంపేట పబ్లిక్ స్కూల్స్ పరిధిలో 307 మందికి, మొత్తం రూ. 14 కోట్లు మంజూరు చేయడం జరిగింది. ఈ రెండు స్కీములను గత ప్రభుత్వ హయాంలో తీసేయడం జరిగింది. వీటిని మేము తిరిగి పునరుద్ధరించడం జరిగింది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ట్రైకార్ క్రింద 4,93,880 మందికి లబ్ధి చేకూరడం జరిగింది. దీనికి రూ. 372 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. 40 వేల ఎకరాలలో కాఫీ తోటల పెంపకం చేప ట్టడం జరిగింది. అందులో 5 వేల ఎకరాలలో సేంద్రీయ పద్ధతిలో ఈ కాఫీ తోటలు సాగు చేస్తున్నారు. 11 వ పంచవర్ష ప్రణాళికలో 60 వేల ఎకరాలలో రూ. 144 కోట్లతో ఈ కాఫీ తోటల పెంపకం చేపట్టడం జరుగుంది.
మ. 1.30

ఈ సంవత్సరం 12,045 ఎకరాలలో ఒక కోటి అరవై అయిదు లక్షల రూపాయలతో కాఫి తోటలు వేయడం జరిగింది. రంపచోడవరంలో అయిదు వేల ఎకరాలలో రబ్బర్ తోటలను వేయడం జరిగింది. ఈ విధంగా పి.టి.జిల అభివృద్ధికి రెండు కోట్ల అరవై నాలుగు లక్షల రూపాయలు, దేవరకొండ ప్రాంతంలోని గిరిజనుల కొరకు ప్రత్యేక ప్యాకేజీ నిమిత్తం రెండు కోట్ల డెబ్బై నాలుగు లక్షల రూపాయలు, కదిరి ప్రాంతంలో రెండు కోట్ల తొంబై ఒక్క లక్ష రూపాయలు కేటాయించడం జరిగింది, ఖర్చు చేస్తున్నాము. యానాదుల అభివృ ద్ధి కోసం సుమారు 15 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగింది. మహదేవపూర్‌లో గిరిజనుల అభివృద్ధి కొరకు ప్రత్యేకంగా ఒక అభివృద్ధి సంస్థను ఆ ప్రాంతంలో మంజూరు చెయ్యడం జరిగింది. మైదాన ప్రాంతంలోని గిరిజనులు మాకు సరైన న్యాయం జరగడం లేదని ఎంతో కాలం నుండి ఆవేదన చెందుతున్నారు. మైదాన ప్రాంతాల అభివృద్ధి సంస్థను ఏర్పాటు చెయ్యాలని వారి డిమాండ్. మైదాన ప్రాంతంలో ముప్పై లక్షల మంది గిరిజనులు ఉన్నారు. లంబాడ, ఎరుకల, యానాదుల ఈ విధంగా ముప్పై లక్షల మంది ఉన్నారు. వారి డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి గారు మైదాన ప్రాంత గిరిజన అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేయడం జరుగుతోంది. ఈ బడ్జెట్‌లో రెండు కోట్ల రూపాయలు only establishment కి కేటాయించాము. ట్రైబల్ సబ్ ప్లాన్ నుండి అయిదు వందల కోట్ల రూపాయలను పోగు చేసి వాటికి ఖర్చు చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగిందని మా గిరిజన శాసనసభ్యులకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, గిరిజన ప్రాంతాలలో రోడ్ల అభివృద్ధికి, మౌలిక సదుపాయాల అభివృద్ధికి మొదటిసారి, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతరువాత నాబార్డ్ ఆర్థిక సహాయంతో రహదారులను తీసుకోవడం జరిగిందని తెలియజేస్తున్నాను. ఆర్.ఐ.డి.ఎఫ్. 9 క్రింద 34 కోట్ల 66 లక్షల రూపాయలు, ఆర్.ఐ.డి.ఎఫ్ 40 క్రింద 22 కోట్ల లక్ష రూపాయలు ఇవ్వడం జరిగింది. ఆర్.ఐ.డి.ఎఫ్. 13 క్రింద 108 కోట్ల 49 లక్షల రూపాయలకు గాను77 రహదారులు మంజూరు చెయ్యడం జరిగింది. ఇంకా 53 కోట్ల 54 లక్షల రూపాయల మంజూరు కొరకు నాబార్డుకు ప్రతిపాదనలు పంపించాము. వచ్చే ఏప్రిల్ నాటికి మంజూరు వస్తుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. త్రాగునీటికి ఆర్.ఐ.డి.ఎఫ్ 10 క్రింద 17 కోట్ల 82 లక్షల రూపాయలు, ఆర్.డబ్ల్యు.ఎస్ క్రింద 13 కోట్ల 16 లక్షల రూపాయలు, చిన్న నీటి వనరులకు 16 కోట్లరూపాయలు మంజూరు చేశాము. ఈ విధంగా మౌలికసదుపాయాల కోసం మంజూరు చేయడం జరిగింది. రంపచోడవరంలో మూడు మినిహైడల్ ప్రాజెక్టులను ఏర్పాటు చేశాము. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇవి నడపబడుతున్నాయి. వాటి మీద వచ్చే ఆదాయం ఈ మహిళలకే చెందుతుంది. రంపచోడవరం ప్రాంతంలో మెట్లపాలెం, వేటమామిళ్ల, మింజరికొండ లలో ఇవి ఏర్పాటు చేయడం జరిగింది. గిరిజన ప్రాంతాలలోని గిరిజనులకు వైద్య సౌకర్యాలను

అందించడంలో ఈ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తోంది. గతంలో 163 పి.హెచ్.సిలు ఉంటే, మా ప్రభుత్వం వచ్చిన తరువాత కొత్తగా 81 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మంజూరు చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు పి.హెచ్.సిలలో ముప్పై శాతం డాక్టర్ల పోస్టులను కూడా ఫిలప్ చెయ్యలేదు. మేము వచ్చినతరువాత వాటి స్థాయిని ఇప్పుడు డెబ్బై స్థాయికి పెంచాము. మిగతా ఇతర పోస్టులను భర్తీ చెయ్యడానికి ఈ ప్రభుత్వం కమిట్‌మెంట్‌తో ఉంది.

అధ్యక్షా, గిరిజన విద్యార్థుల కోసం "రాజీవ్ గిరి బాల రక్ష '' అనే కార్యక్రమం ఏర్పాటు చేసి, ప్రతి పిల్లవాడికి సంవత్సరానికి ట్రీట్‌మెంట్ నిమిత్తం అయిదు వేల రూపాయలు కేటాయించమని ఆదేశాలివ్వడం జరిగింది. పి.టి.జి కుటుంబాల వారికి ''జనశ్రీ బీమా యోజన'' పథకం ప్రవేశపెట్టడం జరిగింది. ప్రత్యేకంగా గిరిజన ప్రాంతాలలో బ్లడ్ బ్యాంక్స్ ఏర్పాటు చెయ్యడం జరిగింది.

అధ్యక్షా, అటవీ హక్కుల చట్టం అమలు గురించి చెప్పాలి. ఇది ప్రతిష్టాత్మకమైన చట్టం. ఒక చారిత్రత్మక నిర్ణయం గురించి గౌరవసభ్యులకు తెలియజెయ్యాలని అనుకొంటున్నాను. భారతదేశంలో వందేళ్లుగా, గిరిజన ప్రాంతాలలో తలెత్తిన అశాంతి, ముఖ్యంగా బ్రిటీష్ ప్రభుత్వ హయాంలో తలెత్తిన ఎన్నో తిరుగుబాట్లు, అమరవీరులైన అల్లూరి సీతారామరాజు, కొమరం భీమ్ వంటి వారి పోరాటాలు, అడవులలో నివసిస్తున్న గిరిజనులకు అటవీ హక్కుల సాధన కోసమే సంభవించిన సంగతి గౌరవసభ్యులకు తెలియనిది కాదా? భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత గిరిజన ప్రాంతాలలో శాంతిని, సుపరిపాలనను నెలకొల్పాలని భారత రాజ్యాంగం ఆశించింది. అడవులలో నివసిస్తున్న గిరిజనులకు అటవీ హక్కులు లేకపోవడం ఒక పెద్ద ఆటంకంగా వారి పురోగతికి అడ్డు పడింది. ప్రభుత్వాలు వెనుక ప్రభుత్వాలు గత ఇరవై ఏళ్లుగా ఈ సమస్యను గుర్తించి, పరిష్కరించడానికి ఎంతో కొంత ప్రయత్నం చేస్తూనే వచ్చాయి. కాని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని సాధించిన ఘనత మేడమ్ సోనియా గాంధి గారికి, ప్రధాని మన్మోహన్ సింగ్ గారికి, ఈ ప్రభుత్వానికి సాధ్యం అయ్యిందని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, వారు మాట్లాడినంతసేపూ మేము చాలా శ్రద్ధగా విన్నాము. కొత్త విషయాలు చెబుతారేమో అని అనుకున్నాము. మిత్రుడు నాయక్ చాలా వివరంగా చెబుతున్నారు. ఈ నాలుగేళ్ల కాలంలో సాధించిన ప్రగతి గురించి చెబుతుంటే కనీసం ఒక్కరైనా చెవి పెట్టి వినే ప్రయత్నం చెయ్యడం లేదు. నాయక్ గారు అథెంటింగ్ ఇన్‌ఫర్మేషన్ ఇస్తున్నారు. వారికి సమయం ఇస్తే ఇంకో గంట సేపైనా చెబుతారు. కంప్లీట్ డాటా ఇవ్వగలుగుతారు. అందరూ ఓపికగా వినాలి.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: అధ్యక్షా, 2006లో అటవీ హక్కుల గుర్తింపు చట్టం ఈ సంవత్సరం జనవరి, 1 నుండి అమలులోకి వచ్చిన నియమావళి ప్రకారం అడవులలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలకు, ఒకొక్క కుటుంబానికి పది ఎకరాలకు మించకుండా సాగుభూమి పై చట్టబద్ధ హక్కు ఏర్పడుతుంది. ఈ చట్టాన్ని సత్వరమే అమలు చేసి అక్టోబర్, 31వ తేదీకల్లా అర్హులైన గిరిజనులకు అటవీహక్కుల పత్రాలను అందించాలని, ప్రియతమ ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖరరెడ్డి గారు నిర్ణయం తీసుకున్నారని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. ఇందుకు గాను ఒక రోడ్డు మ్యాప్‌ను రూపొందించి, దానిని అమలు చెయ్యడానికి 20 కోట్ల రూపాయలు బడ్జెట్‌లో పొందుపరచడం జరిగింది. ఇప్పటికే ఆరున్నర కోట్ల రూపాయలను, దీని అమలుకు

రిలేజ్ చెయ్యడం జరిగింది. రాష్ట్రంలో, రాష్ట్ర స్థాయి కమిటీ, జిల్లా స్థాయి కమిటీ, సబ్ డివిజనల్ స్థాయి కమిటీలు గ్రామ స్థాయి అటవీ హక్కుల కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్రంలోని 13 లక్షల 36,379 గిరిజన లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చే ప్రయోజనం కూడా కల్పిస్తున్నాము. ట్రైకార్ నుండి, ఎన్.ఎస్.టి.ఎఫ్.డిసి నుండి తీసుకున్న రుణాలకు సంబంధించి 145 కోట్లరూపాయలు మాఫీ చేసి 13 లక్షల 36,379 గిరిజనలబ్ధిదారులకు మేలు చేసిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుందని తెలియజేస్తున్నాను. ఈ ప్రభుత్వం పూర్తి చిత్తశుద్ధితో 1/70 చట్టాన్ని అమలుపరుస్తుంది. 1/70 చట్టం క్రింద 1996 నుండి ఈ రాష్ట్రంలో ఎన్నో కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో స్టే ఆర్డర్స్ ఇచ్చారు కాని ఒక్క కేసు పరిష్కారానికి కూడా కృషి చెయ్యలేదు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 1996 నుండి 2005 సంవత్సరం వరకూ కోర్టులలో పెండింగ్‌లో ఉన్నకేసులు వంద అయితే, వాటిని పరిష్కారం చేసి, ట్రైబల్స్‌కి ఫేవర్‌గా జడ్జిమెంట్ ఇవ్వడం జరిగిందని తెలియజెస్తున్నాను.

మ.1.40

ఇపుడు సమయం లేదంటున్నారు. గిరిజన ఉప ప్రణాళిక నిధుల అమలుకు ఒక ప్రత్యేక నోడల్ ఏజెన్సీని గిరిజన సంక్షేమ శాఖామంత్రి అధ్యక్షతన ఏర్పాటుచేశాం. 6.6 శాతం నిధులు కాకుండా 8 శాతం నిధులను ఖర్చుచేసే విధంగా ఈ ప్రభుత్వం నోడల్ ఏజెన్సీని ఏర్పాటుచేసింది. ఏదైనా ఒకశాఖకు కేటాయించిన నిధులు ఖర్చుకాకపోతే తిరిగి రీఅప్రాప్రియేషన్ చేసి ఆ నిధులను అవసరమైన చోట ఖర్చు చేసుకునే విధంగా నోడల్ ఏజెన్సీని ఏర్పాటుచేసిన ఘనత డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారిదని తెలియజేస్తున్నాను. జిల్లా స్థాయిలో జిల్లా కమిటీలు, మున్సిపల్ స్థాయిలో మున్సిపల్ కమిటీలు, మండల స్థాయిలో మండల కమిటీలు ఏర్పాటుచేశాం. ఈ విధంగా గిరిజన ఉప ప్రణాళిక నిధులను ఖచ్చితంగా ఖర్చు అయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుంది.

గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను, వారి ఆచార వ్యవహారాలను పొందుపరచాలనే ఉద్దేశంతో ప్రత్యేకంగా ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత హైదరాబాదులోని శిల్పారామంలో గిరిజన ఉత్సవాలను నిర్వహించాం. రాష్ట్రంలోని గిరిజన కళాకారులందరినీ పిలిచి ఈ కార్యక్రమాలను ఏర్పాటుచేశాం . ఇట్లా చెబుతూ పోతే మేం చేపట్టిన కార్యక్రమాలు ప్రజలకు వివరించవలసినవి చాలా ఉన్నాయి. కానీ, గౌరవసభ్యులకు ఓపికలేదు కావున నేను ఎక్కువగా మాట్లాడడంలేదు.

గౌరవసభ్యులు మొత్తం 57 కోత తీర్మానాలు ఇచ్చారు. నోముల నర్సింహయ్యగారు పదహారు, కె.లక్ష్మణమూర్తి గారు పదమూడు, రంగారెడ్డిగారు ఎనిమిది, రాజయ్యగారు ఆరు, పాటూరి రామయ్యగారు మూడు, రవీంద్రకుమార్‌గారు మూడు, కట్టా వెంకటనర్సయ్యగారు రెండు, చాడ వెంకటరెడ్డిగారు రెండు, టి. వీరభద్రంగారు రెండు, చెంగల వెంకటరావు ఒకటి, కొమిరెడ్డి రాములుగారు ఒకటి ఇచ్చారు. ఈ తీర్మానాలను సంబంధిత అధికారులకు పంపించి తగు చర్యలు తీసుకోమని ఆదేశాలు ఇస్తాం, తగు చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను. దయచేసి కోత తీర్మానాలను ఉపసంహరించుకొంటే బాగుంటుందని కోరుతున్నాను.

డిమాండ్ నం .22 కింద 2008-09 ఆర్థిక సంవత్సరానికిగాను గిరిజన సంక్షేమ శాఖకు ప్రతిపాదించిన రూ.894,15,88,000/-లకు మించకుండా డిమాండ్‌ను యథాతథంగా ఆమోదించవలసిందిగా కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

MADAM DEPUTY SPEAKER: The House is adjourned to meet again at 4-30pm today.

(Then the House adjourned at 1-44pm. to meet again at 4.30 pm. )

(సభ సాయంత్రం గం.4.30 ని.లకు ప్రారంభమైంది)
(శ్రీ నాదెండ్ల మనోహర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

ఛైర్మన్ : గౌరవ సభ్యులకు నా మనవి ఏమిటంటే, I would request all the Floor Leaders to cooperate. I have gone through the Bills and I think we can club the Municipal Bills. We start with the Medicare Bill.

శ్రీ నోముల నర్సింహయ్య : ఏడవ బిల్లు వేరుగా తీసుకోండి సార్.

## ప్రభుత్వ బిల్లులు

## 1. 2008, ఆంధ్రప్రదేశ్ వైద్య సేవలలోని వ్యక్తుల, వైద్య సేవా సంస్థల (హింస, ఆస్తి నష్టముల నిరోధము) బిల్లు (2008/ఎల్.ఎ.బిల్లు నెం.2) (ఆమోదించబడినది)

SMT.GALLA ARUNA KUMARI, MINISTER FOR MEDICAL EDUCATION AND HEALTH INSURANCE: Sir, I beg to move:

"That the Andhra Pradesh Medicare Service Persons and Medicare Service Institutions (Prevention of Violence and Damage to Property) Bill, 2008 be taken into consideration".

CHAIRMAN: Motion moved. Now the question is:

"That the Andhra Pradesh Medicare Service Persons and Medicare Service Institutions (Prevention of Violence and Damage to Property) Bill, 2008 be taken into consideration".

CHAIRMAN : Now objects and reasons. స్టేట్‌మెంట్ చెప్పండి.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అధ్యక్షా, వైద్య సేవల్లో ఉన్న వ్యక్తులపై జరిగే హింసను, వైద్య సేవలను అందిస్తున్న వారి ఆస్థులను ధ్వంసం చేయడం నిషేధించుటకు మరియు వైద్యానికి సంబంధించి దాని పర్యావసాన విషయాల కొరకు నిబంధించుటకై ఈ బిల్లును పెట్టడం జరిగింది. రాష్ట్రంలో వైద్య సేవలు అందిస్తున్న వ్యక్తులపై దాడులకు పాల్పడటం వారికి ప్రాణ హాని కల్గించుట మరియు వైద్య సేవా సంస్థల ఆస్థులను ధ్వంసం చేయుట వంటి హింసాత్మక చర్యలు రోజు, రోజుకి పెరిగి పోతున్న కారణంగా వైద్య వృత్తిదారులను అశాంతికి గురి చేయుటతోబాటు రాష్ట్రంలో వైద్య సేవలు పూర్తిగా స్థంభించిపోతున్నందున అట్టి

అపరాధములను సరిచేయుటకు గాను జామీనుకు వీలు లేనట్లుగా చేయుట ద్వారా అట్టి హింసాత్మక చర్యలను నిషేధించ వలసిన అవసరం ఏర్పడింది. ఈ బిల్లు ద్వారా ఈ చట్టాన్ని సభ్యుల ఆమోదం కొరకు తీసుకు రావడం జరిగింది. ఇది చాలా చిన్న బిల్లు, అందరికీ సంబంధించి కాబట్టి చర్చ లేకుండా ఆమోదించవలసిందిగా గౌరవ సభ్యులను కోరుతున్నాను. అందరం గతంలో కోరుకున్నదే, అందిరికీ సంబంధించినది కాబట్టి సభ్యులందరూ ఈ బిల్లును యునానిమస్‌గా పాస్ చేయాలని కోరుతున్నాను.

DR.CH.SATYANARAYANA MURTHY (Palacole): The Andhra Pradesh Medicare Service Persons and Medicare Service Institutions (Prevention of Violence and Damage to Property) Bill, 2008, మేము తెలుగుదేశం పార్టీ తరపున ఈ బిల్లును స్వాగతిస్తున్నాం. నేను మంత్రి గారిని ఈ బిల్లు తీసుకు వచ్చినందుకు అభినందిస్తున్నాను. వైద్యులను, వైద్య సిబ్బందిని బెదిరించడం, హాస్పిటల్ మీద దాడి చేయడం, పరికరాలను పాడు చేయడం రోగికి గానీ, రోగి బంధువులకు సంబంధంలేని వారు వచ్చి దౌర్జన్యం చేయడం వీటిని ఎదుర్కోవడానికి ఈ బిల్లును తీసుకు వచ్చారు. ఇది సంతోషించ వలసిన విషయం. నేను కొన్ని విషయాలను ఈ సందర్భంగా చెప్పి తీరాలి.

ఇంచుమించుగా 4, 5 సంవత్సరాల నుంచి ముఖ్యంగా కొన్ని దౌర్జన్యాలు చాలా ఎక్కువయిపోయాయి. ఇట్లా చేయడం మూలంగా డాక్టర్లలో చాలా మందికి ముఖ్యంగా జూనియర్ డాక్టర్లు మానసిక స్థైర్యం కోల్పోతున్నారు. దాని వల్ల డాక్టర్లకు జరిగే నష్టం కన్నా రోగులకు, రోగి బంధువులకు, సమాజానికి ఎక్కువ నష్టం జరుగుతుంది. దీనికి కారణమేమంటే, ఉదాహరణకు 10 ఎమర్జెన్సీ కేసులు తీసుకుంటే ఏమవుతుందోనని భయంవేసి డాక్టర్లు చేయడం లేదు. దానితో నిజంగానే రిస్కు తీసుకొని చేసినట్లైతే 5 గురన్నా బ్రతకడానికి అవకాశం ఉంటుంది. పది మందినీ వదలి వేయడం వలన అందరికీ చాలా నష్టం జరుగుతున్నది. అందుచేత ఆ రకంగా చూస్తే ఈ బిల్లు చాలా మంచి బిల్లు అని నేను తెలుగుదేశం పార్టీ తరపున చెబుతున్నాను.

ఎవరూ కూడా కావాలని తప్పు చేయరు. తప్పు చేసేటప్పుడు చాలా విషయాలు దాంట్లో తీసుకోవలసి ఉంటుంది. డాక్టర్లలో కమ్యూనికేషన్ లోపం ఉండి ఉండవచ్చు. అది మనం కన్సిడర్ చేయవలసిన అవసరం చాలా ఉంది. ఇప్పటికీ శరీరంలో ఫిజియోలాజికల్ మెకానిజమ్ ఇప్పటికీ ఒక్క శాతం కూడా ఎవరికీ అర్థం కాదు. ఒక రోగానికి, ఇంకొక రోగానికి బిహేవియర్ ప్యాట్రన్ చాలా తేడా ఉంటుంది. మనిషికి, మనిషికీ తేడా ఉంటుంది. అందుచేత తెలుసుకోవడం చాలా కష్టం. ఇవన్నీ అర్థం చేసుకోకుండా ఆ టైములో ఉన్న ఆదుర్దా కొద్దీ దౌర్జన్యం చేయడం వల్ల చాలా అన్యాయం జరుగుతుంది. ఖచ్చితంగా ఈ బిల్లును స్వాగతిస్తున్నాం. చాలా మంది ఏమంటున్నారంటే డాక్టర్‌కి సహనం ఉండాలని అంటారు. సహనం ఉండాలి నిజమే కానీ రోగికి సీరియస్‌గా ఉన్నప్పుడు బంధువులకు ఎంత ఆదుర్దాగా ఉంటుందో డాక్టర్లకు కూడా అంతే ఆదుర్దాగా ఉంటుంది. అట్లా ఉన్నప్పుడు తరచుగా ఎవరో ఒకరు వచ్చి ఏమైంది? ఏమైంది అని అంటూ 10 సార్లు అడిగేసరికి డాక్టర్లు సహనం కోల్పోతారు. అప్పుడు దాని మీద శ్రద్ధ తగ్గిపోతుంది. కాబట్టి ఈ విషయాన్ని సభ్యులందరూ ఆలోచించవలసిన అవసరం ఉంది.

గతంలో డాక్టర్‌కి, రోగికి మంచి రిలేషన్‌షిప్ ఉండేది. డాక్టర్‌కి వైద్యం మీద శ్రద్ధ ఉండేది, రోగికి వైద్యం మీద నమ్మకం ఉండేది. కానీ ఈ రకంగా చేయడం వలన ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ నుంచి కూడా మనం దూరమైపోతున్నాయి. ఈ సమస్యలన్నీ వచ్చాయి. అందుచేత ఈ బిల్లు ఖచ్చితంగా మంచి చేస్తుంది. రోగికి,

డాక్టర్‌కి మధ్య మంచి రిలేషన్ తేవడానికి ఈ బిల్లు దోహద పడుతుందని అనుకొంటున్నాను. డాక్టర్ తప్పు చేసినట్లైతే దానికి చాలా రకాల మార్గాలున్నాయి. వినియోగదారుల కోర్టులున్నాయి, రెగ్యులర్ కోర్టులున్నాయి, మెడికల్ కౌన్సిల్ ఉంది, రైట్ టూ ఇన్‌ఫర్మేషన్ యాక్టు ఉంది ఇవన్నీ పరిధిలుగా తీసుకొని డాక్టర్ల మీద కేసులు పెట్టవచ్చు. అంతేగానీ దౌర్జన్యం చేయడం అన్యాయం. ఆ రకంగా చేయడం ఖచ్చితంగా మంచిది కాదు.

నేడు డాక్టర్‌కు నాలెడ్జ్ ఉన్నా, స్కిల్స్ ఉన్నా సరిపోవడం లేదు. చాలా టెక్నాలజీ వచ్చింది. దాని మూలంగా outcome is not important. ఒక పద్ధతి ప్రకారం చేశారా లేదా అనేది ముఖ్యం. కానీ అది చూడడం లేదు. అందుచేత జూనియర్ డాక్టర్లకు చాలా సమస్యగా ఉంటున్నది. జూనియర్ డాక్టర్లు మన స్థైర్యం కోల్పోవడం వలన, ఈ డాక్టర్ కోర్సు ఎందుకు చదివామా అని, క్వాలిటీ డాక్టర్లు తగ్గిపోయే ప్రమాదం వస్తుంది. అందుచేత ఖచ్చితంగా ఈ బిల్లు ఉండాలి. కమ్యూనిటీ స్కిల్స్ కూడా ఈ బిల్లు ద్వారా పరిచయం చేసినట్లైతే బాగుంటుందని నేను అనుకొంటున్నాను. ఈ బిల్లు తీసుకు రావడమే కాదు, ఈ బిల్లు ఖచ్చితంగా అమలు జరిగేలా చూడమని మంత్రి గారిని నేను ప్రత్యేకంగా కోరుతున్నాను. ఈ బిల్లు మాకు తెలీదండి, మేము చూడలేదు, మేము అరెస్టు చేస్తాం అనే భావన చాలా మందిలో ఉండవచ్చు. అందుచేత ఖచ్చితంగా అందరికీ అందేలా చూడమని మంత్రి గారిని కోరుకుంటూ, ఈ బిల్లును స్వాగతిస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రి గారు చెప్పినట్లు ఈ బిల్లును ఆమోదించవలసిందే కానీ చర్చ ఉండాలి. దీన్ని స్వాగతిస్తున్నాం. కానీ దీంట్లో ఉన్న ఉద్దేశాలకు, బిల్లులో ఉన్న కంటెంట్లకు మాత్రం పరస్పర విరుద్ధమైన పరిస్థితి ఉంది. వారు చెప్పిన దాని ప్రకారం 2007 లో గౌరవనీయులైన ఉన్నత న్యాయస్థానం ఇతర సేవకులతోబాటు జూనియర్ డాక్టర్లకు ప్రభుత్వ సేవకుల హోదా కల్పించుటకై ఉద్దేశాన్ని జారీ చేయవలసిన అవసరం ఉందని అభిప్రాయపడుతూ దానిని జారీచేయుటకు ఎప్పటిలోగా వీలు పడుతుందో తెలియజేయమని కోరారు. దానికి వీరు చేస్తున్నది ఏమిటి? పబ్లిక్ సర్వెంట్ అంటే Section 4 of the Indian Penal Code, భారత శిక్షాస్మృతి చట్టం సెక్షన్ 4 కు సంబంధించి చాలా వివరంగా ఎవరు పబ్లిక్ సర్వెంటో చెప్పారు. దాని ప్రకారంగా ఏమన్నారంటే the word 'servant' of the Government donated any office or servant continued appointed or employed in India or/or under the Authority of Indian Government.

సా. 04.40

దాని ప్రకారంగా ఏమంటే the word servant of the Government denoted any office or servant continued appointed or employed in India or workjing under the authority of Indian Government. పబ్లిక్ సర్వెంట్‌కు సంబంధించి ఇక్కడ డిఫైన్ చేసుంది. దాని తరువాత పనిష్మెంట్‌కు సంబంధించి కూడా వుంది 353. Assault or criminal forces to the retired public servant from the discharging of his duties. నేను అనేదేమంటే హైకోర్టుకు జూనియర్ డాక్టర్స్ వెళ్లినటువంటి కారణం, వాళ్ల మీద పదేపదే దాడులు జరుగుతున్నాయి, అందులో టీచింగ్ హాస్పిటల్స్, గవర్నమెంట్ హాస్పిటల్స్. మనం ఇక్కడ ఇచ్చింది ఏమిటి? ఈ బిల్లు ప్రకారంగా ఇచ్చినటువంటిది చూస్తుంటే చాలా ఆందోళనకరమైన పరిస్థితి. ఒకసారి మీరు చూడండి. 'Medicare Service Persons in relation to a medicare service institution' shall include,-

(a) Registered Medical Practitioners, working in Medicare Institutions (including those having provisional registration) ;
(b) Registered Nurses;
(c) Medical Students;
(d) Nursing Students; and

(e) Para Medical Workers employed and working in Medicare Service Institutions. అంటే నేను అనేదేమంటే, పబ్లిక్ సర్వెంట్ అని హైకోర్టు చెప్పిందంటారు, దాని ఉద్దేశాన్ని గురించి చెప్పింది అంటారు. మీరేమో అన్నీ including all paramedical services, nursing schools, అన్నింటిని తీసుకొచ్చి పెట్టారు. ఇక్కడ పెట్టడం తప్పు, వాళ్లని రక్షించడం తప్పని నేను అనడం లేదు . అంటే చట్టం అనేది ఎవడైతే తప్పు చేస్తాడో వాడిని శిక్షించడానికి వుండాలి. జరిగింది ఎక్కడ? వరుసగా ఉస్మానియా హాస్పిటల్, నీలోఫర్ హాస్పిటల్, మెటర్నిటీ హాస్పిటల్, మన హాస్పిటల్స్‌లో గొడవలు జరిగినాయి. దానికి అనేక రకాల కారణాలు వుండవచ్చు. దానికి మీరు హైకోర్టుకు వెళితే including all institutes అని చెబితే కట్టుకట్టే వాడితో సహా అని అన్నప్పుడు, మీకు చట్టముంది, పీనలైజ్ చేయడానికి మనకు క్రిమినల్ లాస్ వున్నాయి, అయినాసరే పబ్లిక్ సర్వెంట్స్‌కు సంబంధించి మీరు దీన్ని ఏ ఉద్దేశంతో డిఫైన్ చేస్తున్నారో దీనికి వివరణ చెప్పాలి.

రెండవది నేను మంత్రి గారిని కోరేదేమంటే డాక్టర్లను, సిబ్బందిని కాపాడాలి అది ప్రభుత్వ బాధ్యత. అదే పద్ధతిలో రోగులకు కావలసిన సేవలు అందిస్తున్నారా, లేదా చూడాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానిదే కదా? మీరే చెప్పారు, కార్పోరేట్ హాస్పిటల్స్ అన్నింటికీ డైరెక్ట్ చేసారు, మీ డిఎం అండ్ హెచ్ఓలు అందరికీ లిస్ట్‌లున్నాయని చెప్పారు, ప్రైవేట్ హాస్పిటల్స్‌కు సంబంధించి ఏఏ సేవలకు ఎంత తీసుకుంటారో కూడా పెట్టమంటే, ఏ ఒక్క హాస్పిటల్‌కు సంబంధించి కూడా ఇంతవరకూ ఇండెక్స్ బయటపెట్టలేదు. సిఎంఆర్ఎఫ్ తీసుకునిపోతే, అంతకుముందు 80 అంటాడు, సిఎంఆర్ఎఫ్ తీసుకునిపోయిన తరువాత మళ్లా ఈ 20 కూడా దాంట్లో కలుపుకుని ఎక్సెస్ వసూలు చేసుకునే పరిస్థితి వుంది. ఏం వాడికి చట్టం పనిచేయదా? వాడిని రక్షించాలి కానీ వాడు విననప్పుడు ఏమిటి? దానికి పరిష్కారం ఏమిటి? అందుకోసమనే మనం రక్షిస్తున్నామనే పేరుతో, వాళ్లను స్ట్రెంగ్తెన్ చేస్తున్నామనే పేరుతో, సర్వీసెస్‌కు నష్టం జరుగుతుంది. ఆ విషయాన్ని కూడా గమనించవలసిన అవసరం వుంది. దాని తరువాత గవర్నమెంట్ హాస్పిటల్స్, టీచింగ్ హాస్పిటల్స్ కు సంబంధించి పాపం ఆ రెసిడెంట్ డాక్టర్స్‌కు చాలా ఇబ్బందులు వున్నాయి. మీరు వట్టి బిల్లు తెస్తే ఏం లాభం ? రెసిడెంట్ డాక్టర్స్‌కు వున్నటువంటి అన్ని ఇబ్బందుల విషయాలలో లోతుకు వెళ్లండి, లోతుకు వెళ్లి, వాళ్లకు జరుగుతున్నటువంటి ఇన్‌కన్వీనియెన్స్ ఏమిటి? ఒకసారి 40, 50 మంది బాంబ్ బ్లాస్ట్‌ల్లో......

CHAIRMAN : Hope you are deviating Mr. Narasimhaiah garu....

శ్రీ నోముల నర్సింహయ్య ః సార్, బిల్స్‌లో కూడా మీరు అడ్డుకుంటే నేనేం చేయాలి?

CHAIRMAN : I feel you are deviating from the point, ఇప్పుడు మనం ఆర్డినెన్స్ తీసుకొచ్చింది protection of Junior Doctors and Paramedical Staff...

శ్రీ నోముల నర్సింహయ్య ః సార్, ఇప్పుడు మీకు మహా, అపారమైన మేధాశక్తి వుంది. మీ మేధాశక్తిని నేను అనేవాడిని కాను. సార్, బిల్లు విషయంలో నాకు వున్నటువంటి అనుభవం మేరకు, పెద్దలు రోశయ్య గారికి తెలుసు... బిల్లు విషయంలో ఇప్పుడు, ఇక్కడ రోగులకు సంబంధించి దాడులను, దౌర్జన్యాలను నిరోధించడానికి ఈ బిల్లు. రోగులకు సంబంధించిన ఇబ్బందులు ఆలోచించడానికి ఈ ప్రభుత్వానికి బాధ్యత లేదా? ఈ రెంటిని మనం ఆలోచించిన తరువాతే చట్ట రూపంలోకి తీసుకురావడం న్యాయం. కానీ, మా సోదరీమణి ఏదో ఈ బిల్లు చర్చ లేకుండా పాస్ చేయమని అంటే దీన్ని కాదు, మా పక్కన న్యాయ శాఖా మాత్యులు వున్నారు, ఆల్‌రెడీ పీనల్ లాస్ వున్నాయి. సార్, ఇప్పుడేమంటే నేను హాస్పటల్‌కు వెళ్లాను. నాకేమన్నా సర్వీసెస్ ఇవ్వకపోతే rash and negligent act క్రింద మాత్రమే కేసు రిజిస్టర్ అవుతుంది. డాక్టర్ ఏమన్నా తప్పు చేస్తే కన్స్యూమర్ ఫోరమ్‌కు పోతాం. పది మందిని వాహనంతో చంపినా కూడా అది 302 కాదు,

అది కేవలం rash and negligent మాత్రమే. నిర్లక్ష్యానికి సంబంధించిన చట్టం వుంటుంది. ఇక్కడ నేను అనేదేమంటే, మీరు ఈ బిల్లుతో ప్రొటెక్షన్ ఇస్తున్నారు. మీరు ప్రొటెక్షన్ ఇవ్వడానికి ఆల్‌రెడి చట్టం వుంది, కానీ అందరికిస్తున్నారే? మరి అందరికిస్తున్నప్పుడు అందరి సంగతేంటి? ప్రభుత్వ టీచింగ్ హాస్పిటల్స్‌కు సంబంధించిన ఇబ్బందులు మీరు చూడండి, ముందు వాళ్ల ఇబ్బందులు రెక్టిఫై చేయండి, వాళ్లకు జరుగుతున్న ఇబ్బందులు అన్నింటిని చేయండి, ఒట్టి బిల్లు పాస్ చేస్తే వచ్చేదేముంది? దానితోబాటు ప్రైవేట్ హాస్పిటల్స్‌కు సంబంధించిన ఈ దోపిడీని ఎట్లా అరికడతారు? శవాన్ని దగ్గర పెట్టుకొని శవానికి వైద్యం చేస్తున్నారు. వాళ్లు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు. వాళ్ల సంగతేమిటి? అందరూ చేస్తున్నారనడం లేదు. చేసిన వారి సంగతేమిటి? అందరూ కొట్టడం లేదు కదా? ఎప్పుడో ఒకసారి జరుగుతుంది. అందుకని శవానికి వైద్యం చేసేవాడు, శవాన్ని దగ్గర పెట్టుకొని లక్షల రూపాయలు వసూలు చేస్తున్నవారు, నిర్లక్ష్యంగా మాట్లాడే వాళ్ల సంగతేమిటో మీరు ఆలోచించకుండా.... సార్, నాణెం అన్నప్పుడు బొమ్మా బొరుసు రెండు వైపులా వుంటాయి. ఈ చట్టంతోబాటు హక్కులు, బాధ్యతలు రెండూ వున్నాయి. బాధ్యతలను గుర్తింపచేయడానికి మీరు మీ వైపు నుంచి ఆలోచించడం లేదు. బాధ్యతలు కూడా గుర్తింప చేయండి. దానితోబాటు మేనర్స్ కూడా వుండేట్లు చూడమనండి. డాక్టర్ అయినంత మాత్రాన మేనర్స్ లేకపోతే కుదరదు, మానవత్వం అనేది కూడా అవసరం. వీటన్నింటినీ కూడా క్రోడీకరించి వుండే విధంగా వుంటే ఇంకా బాగుండేది. హైకోర్టు అడిగింది ఒకటి, మీరు చేసింది మరొకటి. టీచింగ్ హాస్పిటల్స్, గవర్నమెంట్ హాస్పిటల్స్ పోయి రాష్ట్రంలో చివరికి ఆర్ఎంపి డాక్టర్లను కూడా అందులో తీసుకొచ్చి పెట్టారు. అందుకని ఇది ఒక్కటే సరిపోదు. ఉన్నటువంటి చట్టాలు చాలా వున్నాయి. మేము దీన్ని స్వాగతిస్తున్నాము. అయినాసరే దీని విస్తరణకు సంబంధించి, దీని పరిధికి సంబంధించి రోగులకు, వైద్య సేవలు కావాలసిన వాళ్లకు జరిగినటువంటి ఇబ్బందులు కూడా గమనించండి. మీరు ప్రైవేట్ హాస్పిటల్స్‌కు ఇది పెట్టారు, సంతోషం. ప్రైవేట్ హాస్పిటల్స్‌కు సంబంధించి హౌస్ కమిటీ చెప్పింది. 10 శాతం వైట్ రేషన్ కార్డ్ హోల్డర్స్‌కు వైద్యం అందించమని. మన నీళ్లు, మన గాలి పొల్యూషన్ చేస్తున్నారు, మన డబ్బు తీసుకుంటున్నారు, మన భూమి తీసుకుంటున్నారు, ఆవగింజంత వైద్యం చేయడంలేదు. అందుకని వీటన్నింటిని కూడా దయచేసి మంత్రి గారు ఆలోచించాలి. ఆలోచించకపోతే మనం ప్రజలకు సంబంధించిన వాళ్లం, మనం ప్రజలకు రక్షకులం, వీళ్లకి చట్టం చేయడం తోబాటు అది కూడా చూడవలసిన అవసరం వుందని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ (దేవరకొండ) : అధ్యక్షా, ఈ బిల్లుకు సంబంధించి సిపిఐ పార్టీగా మేము స్వాగతిస్తూనే, ఇందులో డాక్టర్ల మీద, లేకుంటే వైద్యశాలల మీద జరిగే దాడుల గురించి, వారి మీద దాడికి పాల్పడే వారి మీద నాన్ బెయిలబుల్ సెక్షన్‌లు పెట్టాలనే ఆలోచన తీసుకుని వచ్చిన ఈ బిల్లులో, ఒక ప్రక్క డాక్టర్ల సంక్షేమాన్ని కోరుకుంటున్నట్లుగా, దీని వెనకాల ఆ రోగులకు సంబంధించిన బంధువులు గాని, వారికి సంబంధించిన వాళ్లు ఈ డాక్టర్ల మీద చేయగలిగిన దాడుల గురించి ఆలోచించవలసిన అవసరం కూడా వున్నది. ముఖ్యంగా అనేక హాస్పిటల్స్‌లో మనం చూస్తున్నాం. ప్రమాదవశాత్తూ యాక్సిడెంట్ గాని, లేదా తీవ్రమైన జబ్బులతో మనం హాస్పిటల్స్‌కు వెళితే అందరు డాక్టర్లను అనకుండా, కొంతమంది డాక్టర్లు ఈ వెళ్లిన పేషెంట్లను గాని, వాళ్ల వెంట వెళ్లే వాళ్ల బంధువుల తరపు వాళ్లను గాని రిసీవ్ చేసుకొనే పద్ధతి చాలా దారుణంగా వుంటుంది.

అసలు ఈ హైదరాబాదు నగరం నడిబొడ్డున వున్న పెద్ద పెద్ద టీచింగ్ హాస్పిటల్స్ ఇటు ఉస్మానియా గాని, అటు గాంధీ మెడికల్ హాస్పిటల్ గాని అక్కడికి వెళ్లే రోగులకు సంబంధించిన విషయాలు తెలుసుకుంటే

చాలా దారుణంగా వుంటున్నాయి. మొన్న ఈ మధ్య కాలంలో నేను ఉదాహరణగా ఒక విషయాన్ని కూడా ఈ శాసనసభలో ప్రస్తావించాను. గాంధీ మెడికల్ హాస్పిటల్‌కు సంబంధించిన విషయంలో మా నియోజకవర్గానికి సంబంధించిన ఒక పేషెంట్ యాక్సిడెంట్ అయ్యాక అక్కడికి వెళితే, సుమారు సాయంత్రం 4 గంటల ప్రాంతంలో హాస్పిటల్‌కు వెళితే రాత్రి 10 గంటలకు అడ్మిట్ చేసుకోని పరిస్థితి వుంది. అదే సందర్భంలో నాకు సంబంధించిన వాళ్లు ఫోన్ చేసి చెబితే, నేను కూడా హాస్పటల్‌కు వెళ్లడం జరిగింది. సాయంత్రం 4 గంటలకు వెళ్లిన పేషెంట్‌ను రాత్రి 10 గంటల వరకు అడ్మిట్ చేసుకోని పరిస్థితి వుంది. ఇదేమిటయ్యా బాబూ అని అడిగితే, ఆ డాక్టరు గారు అంటారు నల్గొండ జిల్లాకు సంబంధించిన వారందరూ ఉస్మానియాకు పోవాలి గాని, గాంధీ హాస్పిటల్‌కు ఎందుకొచ్చారని అంటారు. ఇదెక్కడిది? తెలిసో తెలియకో ఈ హాస్పిటల్ బాగుంటుంది, కొత్తగా కట్టారు, నీట్‌గా వుంటుందని, వైద్య సేవలందిస్తారనే ఆలోచనతో పేషెంట్ అక్కడికి వెళితే , సాయంత్రం నాలుగు గంటలకు వెళ్లిన పేషెంట్‌ను రాత్రి 10 గంటల వరకు అడ్మిట్ చేసుకోకపోగా, శాసన సభ్యుడిగా నేను వెళితే కూడా నాతో గంట సేపు వాదన పెట్టుకుని, ఆ తరువాత మీరు వ్రాతపూర్వకంగా వ్రాసివ్వండి మేము అడ్మిట్ చేసుకుంటామని నాతో వ్రాయించుకున్న తరువాత అడ్మిట్ చేసుకున్నారు.

సా. 4.50

చావు బ్రతులకుల మధ్య పేషెంట్ బాధ పడుతుంటే వారితో మాట్లాడే పద్ధతి గానీ, పేషెంట్లతోపాటు వచ్చే వాళ్లను రిసీవ్ చేసుకునే పద్ధతులుగానీ చాలా దారుణంగా ఉంటున్నాయి. డాక్టర్లే కాదు, అక్కడుండే స్టాఫ్ కూడా అదే విధంగా ప్రవర్తిస్తున్నారు. ఇటువంటి పరిస్థితులలో పేషెంట్స్, వారితో వచ్చే అటెండెంట్స్ ఆవేదన చెందిన తరువాత జరగరానిది ఏదైనా జరిగి పేషెంట్ చనిపోతే హాస్పిటల్స్ మీద దాడులు జరిగిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఆ విషయంలో మనం ఆలోచించవలసిన అవసరం ఉంది. ఈ చట్టం తీసుకురావడం మంచిదే కానీ, డాక్టర్లు గానీ, స్టాఫ్‌గానీ పేషెంట్ల పట్ల, వారితో వచ్చే అటెండెట్ల పట్ల సక్రమంగా ప్రవర్తించేటట్లు చర్యలు ఏమైనా చేపడితే బాగుంటుందని, ఆ విషయమై తగు ఆలోచన చేస్తే బాగుంటుందని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. గ్రామీణ ప్రాంతాలలో మరీ ఎక్కువగా చిన్న మండలాలో ఉండే హాస్పిటల్స్‌లో ఉండే డాక్టర్లు తగిన క్వాలిఫికేషన్ లేకుండా సర్జరీలు చేసే సందర్భాలున్నాయి. ఇటువంటి పరిస్థితులలో కొన్ని ఆపరేషన్లు ఫెయిలయి పేషెంట్లు చనిపోయిన సందర్భాలున్నాయి. ఇటువంటి పరిస్థితులలో పేషెంట్లకు సంబంధించిన బంధువులుగానీ, ఇతరులుగానీ ఆయా హాస్పిటల్స్ మీద దాడి చేసినటువంటి సందర్భాలున్నాయి. పేషెంట్ యొక్క చికిత్స గురించి , కండిషన్ గురించి డాక్టర్లు సరిగా చెప్పకపోవడం వల్ల కొంత ఆందోళన చెంది హాస్పిటల్స్‌ను ధ్వంసం చేస్తున్నారు. హాస్పిటల్స్‌లో సరైన ఎక్విప్‌మెంట్స్ లేవు, తగినంత స్టాఫ్ లేరు కాబట్టి మేము కూడా ఏం చెయ్యలేని పరిస్థితులలో ఉన్నామని డాక్టర్లు చెబుతున్నారు. నల్గొండ జిల్లా దేవరకొండ మండలం చాలా మారుమూల గిరిజన ప్రాంతం . గుట్టలమీద నుండి గిరిజనులు అక్కడ ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు వస్తారు. ఏదైనా యాక్సిడెంట్స్ జరిగినప్పుడు వెంటనే డాక్టర్లు లేరు అని అనుకుంటారు. కాలింగ్ డ్యూటీలో ఉండే డాక్టర్లు స్టాఫ్ ఫోన్ చేసి పిలిపించాక వచ్చేలోపల పేషెంట్ పరిస్థితి సీరియస్‌గా ఉండి చనిపోతే పేషెంట్ పక్కన ఉన్న అటెండెంట్స్ డాక్టరు గనక వెంటనే ఉంటే మాకీ దుర్గతి పట్టదు కదా అని ఆందోళన చెంది మా హాస్పిటల్స్ మీద దాడి చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఈ బిల్లుకు సంబంధించి భవిష్యత్తులో ప్రైవేటు నర్సింగ్ హోమ్స్ గానీ, ప్రభుత్వ ఆసుపత్రులు గానీ డాక్టర్ల మీద దాడి చేసే వారిమీద, మరియు హాస్పిటల్‌లోని ఎక్విప్‌మెంట్స్‌ను ధ్వంసం చేసే వారి మీద నాన్ బెయిలబుల్ సెక్షన్స్ ప్రకారం చర్య తీసుకునే బిల్లు ఇది. గౌరవ మంత్రిగారు డాక్టర్లతో ఒక సమావేశం ఏర్పాటు చేసి డాక్టర్లు

పేషెంట్స్‌తో, వారితో వచ్చే అటెండెట్స్‌ను రిసీవ్ చేసుకునే పద్ధతి సక్రమంగా ఉండేటట్లుగా ఆలోచన చేస్తే బాగుంటుందని కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWIASI : Hon'ble Panel Speaker Sir, this Bill says to prevent violence against the Medicare Service Persons and to prevent damage to property in Medicare Service Institutions. Sir, violence needs to be condemned by one and all. Nobody should resort to violence. There is no reaction for no reason. If there is action then only there is a reaction. We are here protecting the Doctors and at the same time Sir, we are not concerned or bothered about those poor patients who go to the hospitals in particular, the Government Hospitals! For a poor man, the only mode of treatment is the Government hospital. If the Government is really sincere in protecting the Doctors first and foremost, the hospitals should be well equipped with 100% infrastructure facilities, with all the teaching staff and all the equipment operational.

We are not talking about making hospitals equipped enough with proper manpower to tackle any such situation, which arises. But, instead of that, we want to bring such a Bill and protect the Doctors forgetting the protection of the patients who come there. I might be wrong but that is what I feel. One reason for this sad state of affairs is that the entire medical system is built around the Doctors. This is really crazy. Health care is a service industry and should be designed around the patients. The best way of doing this would be empowering the patients with information so that they know how to get the best medical care in partnership with their Doctors. Unfortunately, patient education seems to be no ones baby as a result of which it is a relatively neglected area. This is shame because the potential cost benefit ratio is huge. By investing small amount of money it is possible to improve the health care of millions of patients who come there and take treatment but, nobody is thinking about the poor man. And about a public representative going to a hospital…… Sir, you are also a public representative. You go to a hospital if a common man calls you. The common man calls upon you with a hope and anticipation that so on so leader or public representative would come for his rescue and ask the Doctors to give proper treatment to a patient who is dying. There are many such instances.

Through you Sir, I would like to know from the Hon'ble Minister, can she give the figures of the total births and deaths in a day in all the Government hospitals. Why are people lying there? If my electorates call me, I go there and what happens? I am not supposed to ask doctor anything. If I ask, they will lodge a complaint against me. What about the poor man coming to the Hospital? Who is going to take care of the poor man who comes to the hospital? It is not that we are against the medical fraternity. My party is not against the medical fraternity.

As you all know under the Darusalam Educational Trust, our trust runs two big major hospitals. One is Super Speciality hospital and the other one is general hospital. We also run 5 health centres and 3 hospitals with 25 beds. We also run hospital at Hindupur in Nizamabad. We run Hospital at Kadapa and also at Kadiri. We also run hospital at Hyderabad , Hakimpet and Talabgatta. This particular Bill is arbitrary, unwarranted, one-sided and a bad piece of legislation. It has omnibus provision in definition. The Medical Service Institution has been defined to include a private medical institution also. The definition of Medicare Service Person includes medical and nursing students and paramedical workers. Similarly, the definition of violence includes intimidation, obstruction or hindrance to any Medical Service Person. The penalty is heavy and disproportionate as the Bill provides for imprisonment for a period of 3 years with fine up to Rs.50,000/- Moreover, the Bill has a provision which makes the offence cognizable and non bailable. Therefore, this Bill cannot be passed by this House in its present form. Most important, this Bill does not incorporate any Provision for redressal of grievances of patients and other attendants against Doctors, nurses, paramedical

staff, medical and nursing students, for negligence and not attending to patients in time and not providing proper treatment to patients. The Chief Minister had promised to constitute a grievance redressal mechanism for patients and attendants but the Bill solely lacks any provision against the Doctors for their negligence.

When the Ordinance was brought, the Hon'ble Chief Minister has promised to constitute a grievance redressal mechanism for patents and attendants but the Bill does not say a single word about this. The Government is yet to spell out the composition and powers of redressal authority.

Sir, Private medical establishments are left out. Why are the private institutions left out? What about the private run medical hospitals and medical colleges? I therefore, request all the political parties to strongly oppose this Bill which is one sided black legislation as it gives doctors and other medical persons licence to kill. I demanded on behalf of the AIMIM that this Bill should be referred to a Select Committee or to the Assembly so that enough safeguards are provided to the patients against the criminal negligence of doctors and other medical persons.

సా.5.00

అధ్యక్షా, ఈ రోజు బిల్లు ప్రవేశపెట్టడం జరిగింది. ఈ బిల్లుకు నేను పూర్తి మద్దతు ఇస్తున్నాను. ఈ నాడు ప్రభుత్వ బోధనా ఆసుపత్రులలో పరిస్థితి ఎలాగు వుంది అంటే పేరుగొప్ప ఊరు దిబ్బ అన్నట్లు వుంది. ఎలాంటి ప్రాథమిక సౌకర్యాలు అంటే కనీసం ఆక్సిజన్ లేని పరిస్థితి గాంధీ ఆసుపత్రి, కర్నూలు ఆసుపత్రి, ఉస్మానియా ఆసుపత్రులలో ఉన్నాయి. యూనిట్స్‌లో 30,40 శాతం మాత్రమే ఆక్సిజన్‌తో పనిచేసే పరిస్థితి వుంది. రోగులకు అత్యవసర సమయంలో వైద్యం చేయడానికి సరైన మందులు వుండవు. చీటీలు రాసి చేతిలో పెట్టే పరిస్థితి వుంది. ప్రభుత్వ వ్యవస్థలో ఈ లోపాలు ఉన్నప్పటికి ఈ రోజు జూనియర్ డాక్టర్సు ఆసుపత్రులలో పనిచేస్తున్నారు. ఎన్నోసార్లు ఆసుపత్రుల అభివృద్ధి కోసం, వైద్య విద్య కోసం రెసిడెన్షియల్ పద్ధతి కోసం జూనియర్ డాక్టర్సు ఆంధోళన చేశారు. ఈరోజువరకు ప్రభుత్వ ఆసుపత్రులలో వ్యవస్థ నాశనం అవుతుంది అన్న బాధ తప్ప, ఇక్కడ వాళ్ల పరిస్థితి కూడా మనం అర్థం చేసుకోవలసిన అవసరం వున్నది. తమప్రాణ రక్షణం కోసం జూనియర్ డాక్టర్సు రోడ్డు మీదకు రావలసిన పరిస్థితి ఏర్పడింది. ఇది పూర్తిగా ఆసుపత్రులలో సరైన వైద్యం పేషెంట్సుకు రాకపోతే అది జూనియర్ డాక్టర్సుది ఒక్కరిదే తప్పుకాదు. మన ప్రభుత్వానిది, సమాజానిది, వ్యవస్థది లోపం . అక్కడ కనీస సౌకర్యాలు లేకుండా వున్నది. అదే విధంగా ప్రయివేటు ఆసుపత్రులకు సంబంధించి పేషెంటు లోపలకు వెళ్లడం వరకే మన బాధ్యత వుంటుంది. అసలు పేషెంటు లోపలకు వెళ్లాడు అంటే వాడిని ఎక్కడ కోస్తారు, ఎన్నిసార్లు కోస్తారు, బిల్లు ఎంత వేస్తారు మన జేబు ఎంత ఖాళీ చేస్తారు? ఏది మన చేతుల్లో వుండదు. ఈ మధ్యన నా నియోజకవర్గం లోని నల్లకుంటలో హార్టు ఎటాక్ వచ్చి ఒక పేషెంటును తీసుకొనిపోతే మధ్య దారిలోనే చనిపోయాడు. చనిపోయాడని బయట డాక్టరు చెప్పినాడు, లోపలకి పోయిన అతన్ని బల్ల మీద పెట్టి ఆక్సిజన్ పెట్టినట్లు చేసి ఒక్కటిన్నర రోజులు పెట్టుకున్నారు. పేషెంటుని చూడడానికి ఎవర్నీ లోపలకు పోనీయలేదు , చూడనీయలేదు పేషెంటు బంధువులు గొడవపడి ఏమైనది మాకు ఎందుకు చూపించడం లేదు అంటే ఇప్పుడే చనిపోయాడని డెడ్‌బాడీ ఇచ్చారు. ఒకటిన్నర రోజులు పెట్టుకొని 60 వేల రూపాయల బిల్లు ఇచ్చారు. ఈరోజు ప్రయివేటు ఆసుపత్రులలో ఏ రకంగా దోపిడి జరుగుతుందనేదానికి ఇది తాజా ఉదాహరణ. రోశయ్యగారు, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రిగా ఉన్నప్పుడు దేనికి ఎంత చార్జీ చేస్తున్నారో డిస్‌ప్లే చేయాలని నిర్ణయం తీసుకున్నారు. పేషెంటుకు తెలియాల్సిన అవసరం వున్నది. వాళ్లు బిల్లు చేతిలో పెట్టినప్పుడు మాత్రమే బిల్లు ఎంత వస్తుంది అనేది తెలిస్తుంది. ప్రతి రోజు పేషెంటుకు ఎంత ఖర్చు అవుతుంది ఆసుపత్రులలో బోర్డు పెట్టాలని ఖచ్చితంగా నిర్ణయం తీసుకున్నారు. కాని

అది ఇంప్లిమెంటు కావడం లేదు. ఈ రకమైన దౌర్జన్యం జరిగే పరిస్థితి పేషెంట్సుకు సంబంధించిన వాళ్లు రెచ్చిపోయే పరిస్థితి వస్తావున్నది. ఈ రోజు పేషెంటుకు ఏదైనా అన్యాయం జరిగితే ఎవరికి చెప్పుకోవాలి? పేషెంటుకు అన్యాయం జరిగితే డిఎంహెచ్ చుట్టూ తిరగాలా, పేషెంట్సుయొక్క మంచిచెడ్డలు చూసుకోవాలా? ఇప్పుడు పేషెంటుకు ఏదైనా ఇబ్బంది జరిగితే, సరైన ట్రీట్‌మెంటు అందలేదని అనుకుంటే లేకపోతే బిల్లు ఎక్కువ వేశారని అనుకుంటే ఎవరికి చెప్పాలి? అది మంత్రిగారి బాధ్యత . ఈరోజు ఆసుపత్రులలో డాక్టర్సుకు మనం రక్షణ ఇస్తున్నాము చాలా సంతోషం . అదే స్థాయిలో పేషెంట్సుకు రక్షణ కల్పించవలసిన బాధ్యత ఈ రోజు ప్రభుత్వం మీద ఉన్నది. పేషెంటుకు సరైనటువంటి వైద్యం అందలేదంటే ఎవరికి చెప్పుకోవాలి? ఎవరికి కంప్లయింటు చేయాలి ? పోలీస్ స్టేషన్‌కు వెళ్లాలా లేకపోతే డిఎంహెచ్ఓ చుట్టూ తిరగాలా లేకపోతే పేషెంటును చూసుకోవాలా? ఈ వ్యవస్థ గురించి ప్రభుత్వం ఆలోచన చేయాలి, ఆ విషయం చెప్పవలసిందిగా నేను కోరుతున్నాను.2.12.07 రోజున నీలాఫర్ ఆసుపత్రిలో ఇద్దరు మహిళా డాక్టర్సు గాయపడ్డారు. అదే విధంగా నయాపూల్ ఆసుపత్రిలో 14.2.07రోజున కామాక్షి అనే జూనియర్ డాక్టర్ గాయపడ్డారు. కాబట్టి ఒక భయానకమైన పరిస్థితి జూనియర్ డాక్టర్సులో వున్నది. అంతేకాదు దయనీయమైన పరిస్థితులలో పేషెంట్సు కూడా ఉన్నారు. కాబట్టి పేషెంట్సు విషయంలో ప్రభుత్వం ఆలోచన చేయాల్సిన అవసరం వున్నది. పేషెంట్సుకు పూర్తి రక్షణ కల్పించాల్సిన అవసరం వున్నది. ప్రభుత్వ ఆసుపత్రులలో సౌకర్యాలు మెరుగుపర్చాల్సిన అవసరం వున్నది. నీలోఫర్ ఆసుపత్రికి సంబంధించిన డాక్టర్సు ఇప్పుడే వచ్చిపోయారు. అక్కడ డా. రవికుమార్ ఉన్నాడు, నాకు అయితే అర్థం కావడంలేదు. మొత్తం ఆసుపత్రిలో అందరు ఒక్కటే, ఆయన ఒక్కరే రోజు దౌర్జ న్యం చేస్తున్నాడు, గుండాయిజం చేస్తున్నాడు చాలా రోజుల నుంచి జరుగుతుందని ఆ విషయం మంత్రిగారికి చెప్పారు. ఆసుపత్రులకు సంబంధించి అడ్వైజరీ కమిటీలు ఉన్నాయి, అసుపత్రులలో రెగ్యులర్‌గా అడ్వైజరీ కమిటిలు జరుగుతున్నాయా? స్థానిక శాసన సభ్యులను పిలుస్తున్నారు. అడ్వైజరీ కమిటిలు అంటే డబ్బులు ఖర్చు చేసే దానికి ఎండార్సుమెంటు కోసం అడ్వైజరీ కమిటీలు జరుగుతున్నాయి. ఇది వాస్తవం కాదా? నేను కూడా రెండు ఆసపత్రులకు అడ్వైజరీ కమిటీలలో ఉన్నాను. వాళ్లు ఎజండా తయారు చేసి వాటిని ఎండార్సుమెంటు చేసుకోడానికి పిలుస్తారు తప్ప,

సా.5.10

ఈ రోజు ఆసుపత్రులలో సౌకర్యాలు మెరుగుపరచడం కోసం గాని, ఆసుపత్రులలో పరిశుభ్రత విషయంలో గాని, ఏ విషయంలో గాని ఆసుపత్రుల కమిటీలను ఇన్వాల్ చేయడం లేదు. మీటింగ్స్ కూడా 6 నెలలకు ఒక సారి, 8 నెలలకు ఒకసారి జరుగుతున్నాయి. కాబట్టి ఈ రకంగా ప్రభుత్వ ఆసుపత్రులలో అడ్వైజరీ కమిటీలు ఏవైతే వున్నాయో, అవి ఖచ్చితంగా 3 నెలలకు ఒకసారి జరిగే విధంగా, అదే విధంగా సౌకర్యాలు మెరుగుపరచే విధంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిందిగా, ఆ తర్వాతనే ఇటువంటి దాడులు ఈ చట్టం కారణంగా ఆగుతాయి, కాని, ఈ పోలీసు కేసుల కారణంగా ఆగవు. ఆసుపత్రులలో దోపిడి ఆగాలి, ప్రభుత్వం ఆసుపత్రులలో కనీస సౌకర్యాలు మెరుగుపరచాలి. ఈ రెండు జరిగితేనే, దాడులు ఆగుతాయి. అంత వరకు మీరు చట్టాలు చేసినంత మాత్రాన, పోలీసులను ఏర్పాటు చేసినంత మాత్రన ఏమి కాదని, నేను ప్రభుత్వ దృష్టికి తీసుకొనిపోతున్నాను.

శ్రీ పి. శశిధర్ రెడ్డిః సార్, ఈ బిల్లును పూర్తిగా స్వాగతిస్తూ, మంచి డాక్టర్స్‌కు, మంచి సిబ్బందికి ఈ బిల్లు ద్వారా మంచి రక్షణ కలుగుతుంది. నేను ఇక్కడ ఒక డెఫిని షన్ కూడా చెబుతున్నాను. అసలు డాక్టర్ల మీద, సిబ్బంది మీద దాడులు ఎందుకు జరుగుతున్నాయి? దానికి మూలం ఏమిటి? దానిని కనుకోవాల్సిన

విషయం ఎంతైన వున్నది. ప్రధానంగా కొన్ని సందర్భాలలో పేషంట్లు తమ జబ్బు గురించి, తమ దగ్గర వున్న attendants ఆసుపత్రులకు వెళ్లినప్పుడు అక్కడ వున్నటువంటి డాక్టర్స్ గాని, సిబ్బంది గాని తనయొక్క ఆతృత వున్నటువంటి ఆ యొక్క పేషంట్ గురించి ఏవిధంగా స్పంధిస్తారు? అలాంటి సవయాలలో ఆ డాక్టరు, వున్న డాక్టర్లు అందరిని నేను చెడ్డగా అనడం లేదు. కాని, మంచి డాక్టర్‌కు, మంచి సిబ్బందికి ఇది మంచి రక్షణ. సిబ్బంది అదే డాక్టర్ పేషంట్ పట్ల వ్యవహరించే తీరు పట్ల, పేషంట్‌కు, పేషంట్ వెంట వచ్చినటువంటి attendants కూడా అదే విధంగా వ్యవహరిస్తారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో వుండే అనేక ప్రభుత్వ ఆసుపత్రులలో కూడా సిబ్బంది మరియు డాక్టర్లు చాలా మంది నిర్లక్ష్యంగా, నిర్లిప్తంగా వ్యవహారించడం వల్లే, ఈ రోజు ఈ యొక్క బిల్లు తీసుకురావలసిన అవసరం ఏర్పడ్డదని, మీ ద్వారా తెలియజేస్తున్నాను. ప్రధానంగా ఆసుపత్రులు అన్ని కూడా యమలోకానికి ద్వారం కారాదు. ఆసుపత్రులలోని సిబ్బంది , డాక్టర్స్ గురించి కూడా ఈ బిల్లులో పొందుపరిచి, వచ్చినటువంటి పేషంట్ల విషయంలో ఏవిధంగా వ్యవహారించాలి. అనే విషయం కూడా ఈ బిల్లులో పొందుపరుస్తే బాగుంటుందని, మీ ద్వారా తెలియజేస్తున్నాను.

డా. యస్. శైలజానాథ్ః అధ్యక్షా, డాక్టర్‌గా, డాక్టర్ గారి నాయకత్వంలో వున్న ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుకు మద్దతు ఇస్తున్నాను. మీరు మూడు అంశాలుగా ఈ బిల్లును భావిస్తే, ప్రభుత్వం రైతులను ఒక వైపు, ప్రైవేట్ వైద్యం ఒక వైపు ప్రజలు ఎందుకనే విషయాన్ని ఇక్కడ జ్ఞాపకం పెట్టుకోవాలి. చట్టం మాత్రం చాలా శక్తివంతంగా కనిపిస్తుంది. నాకు అయితే , జామీనుకు వీలు లేకుండా మూడు సంవత్సరాలు శిక్ష, రూ.50,000/ జరిమానా అట్లాకాకపోతే 1864 Act ప్రకారం రెవిన్యూ రికవరీ ఇంత శక్తివంతంగా బిల్లును తయారు చేసిన న్యాయ శాఖ అధికారులకు నేను నా ధన్యవాదాలు తెలుపుతున్నాను. కాకపోతే ఇక్కడ నాకు ఒక బాధ మాత్రం కలుగుతుంది. ఎక్కడో లోపం కలుగుతుంది. అదేమిటంటే ప్రభుత్వ రంగంలో వున్న డాక్టర్‌లకు, జూనియర్ డాక్టర్‌లకు రక్షణ కల్పించే ఉద్దేశ్యంతో....... నిజమే ప్రభుత్వ డాక్టర్‌లుగా మేము పనిచేశాము. నిజంగా ప్రైవేట్ సెక్టారు నుంచి అరకొరగా దాదాపు చనిపోయే దశలో వారిని బయటికి నెట్టేసే, ఆ పేషంట్లు వచ్చి గవర్నమెంట్ ఆసుప్రతులలో పడితే, అక్కడ పని చేసే జూనియర్ డాక్టర్‌ల పైన పడే ఒత్తిడి, ఆ ఒత్తిడిని అధిగమించడానికి వారు పడే శ్రమ నాకు ఇంకా గుర్తు వుంది. ఆ క్రమంలో ఎవరి మీద తమ బాధను చూపించలేని పేద ప్రజానీకం గాని, లేకపోతే కొద్ది మంది గాని, ఒక్కొక్కసారి డాక్టర్స్‌తో దురుసుగా ప్రవర్తించిన సంఘటనలు కూడా వున్నాయి. కొన్ని సారులు కావాలని దౌర్జన్యపూర్తితంగా ప్రవర్తించే వ్యక్తులను, సంస్థలను కూడా నేను చూస్తున్నాను. నిజంగా వీరు అందరును రక్షించడం కోసం, ప్రభుత్వ రంగంలో వున్న డాక్టరుల పనితీరును మెరుగుపరుస్తు వారి రక్షణార్థం ప్రభుత్వం తన ఉద్యోగస్తుల రక్షణార్థం కోసం ఈ బిల్లును ప్రవేశపెట్టినందుకు నేను ధన్య వాదములు తెలుపుతున్నాను. కాకపోతే, అధ్యక్షా, ఇక్కడ ఒక కథ చెప్పాలి నిజంగా మా నాయకుడు రాజశేఖర రెడ్డి గారు కర్నూలు కంటే ఎక్కువ అనుకుంటా ఈ ప్రైవేటు రంగంలో వున్న వారు ఖచ్చితంగా ఒక సంఘాన్ని ఉపయోగించుకొని నిజంగా ఈ ప్రభుత్వం ప్రజలకు సకల రక్షణలు కలుగజేయాలి, కవచ కుండాలాలుగా వుండాలి, కాని నాకు ఏమనిపిస్తుందంటే ఈ బిల్లు చూచిన తర్వాత అన్ని ప్రైవేటు ఇన్‌స్టూట్యూట్షన్స్ అన్ని ఈ బిల్లులోకి వచ్చిన తర్వాత విది విధానాలు పొందుపరచబడకుండా, ప్రైవేట్ సెక్టారు యొక్క సోషల్ responsibilityని stress చేయకుండా కేవలం blanketగా వారికి రక్షణ కల్పించడం అన్నది వాళ్ల యొక్క నిరంతరం కొనసాగుతున్న ఒక దోపిడికి మనం మార్గం సుగుమము చేశామని అనిపిస్తుంది. దీనిని పరిశీలించమని నేను మంత్రిని కోరుతున్నాను. అదే విధంగా జూనియర్ డాక్టర్ల పరిస్థితిని కూడా మనం గమనించాలి? ఒక ఆర్‌టిసి డ్రైవర్ అనంతపురంలో బస్సు ఎక్కుతే బహుశా కడపలో దిగి ఇంకొక్క డ్రైవర్‌కు

అవకాశం ఇచ్చి పంపిస్తాడు. కాని, డాక్టరులు మాత్రం నైట్ డ్యూటీ చేయాల్సి వస్తే, ఉదయం 9.00 గంటలకు డ్యూటీకి ఎక్కితే మరుసటి రోజు మధ్యాహ్నం 2.00 గంటల వరకు, 3.00 గంటల వరకు పనిచేసే పరిస్థితిని నేను సభ దృష్టికి తీసుకొని వస్తున్నాను. 50 ప్రాణాలను చేతిలో పెట్టుకొని బస్సు నడిపే డ్రైవర్‌కి, 4 గంటల నుంచి 5 గంటలకు వారికి రిలీవ్ చేసే డ్రైవర్ వస్తే, ప్రాణాలను మేధస్సుతో కాపాడే డాక్టర్‌కు 36 గంటల పాటు ప్రభుత్వ ఆసుపత్రులలో పని చేసే విషయాన్ని కూడా మనం గుర్తు తెచ్చుకోవాలి. మినిమమ్ రిలాక్సేజేషన్‌ను కూడా అవకాశాన్ని కల్పించే ఒక ప్రక్రియను కూడా ఆలోచించమని వైద్య, విద్యా శాఖ మంత్రిని నేను కోరుతున్నాను. ఈ రోజున ఏ రంగములోనైన సరే, పేద ప్రజలకు వాయిస్ వుండదు. మిగతా సంఘాలలో వుండే నాయకులకు, డబ్బు వుండే వారికి అన్ని పనులు కూడా జరిగే అవకాశం వుంది. కాకపోతే పేద ప్రజలకు నోరులేని పల్లె ప్రజానీకానికి పలుకడానికి కూడా కష్టం వున్నది. కనుక దయచేసి ప్రైవేటు రంగంలో వ్యాపారంగా మారిన తర్వాత medical profession is no more a service sector, expect in the Government services తప్ప మిగతా బయట ఎక్కడ కూడా ఇది సర్వీసు రంగం మాత్రం కాదు. సేవా రంగం మాత్రం కాదు. ప్రైవేట్ రంగంలో వున్న అనేక లోటుపాట్లను సవరించే రీతిలో కూడా ఈ బిల్లులో ఏదో ఒక చోట చేర్చే బాధ్యత ప్రభుత్వానికి వుంటుందని నేను భావిస్తున్నాను.

CHAIRMAN : That is totally different point altogether. Please conclude.

డా. యస్. శైలజానాథ్: అధ్యక్షా, ఈ రోజుకు కూడా ప్రజల కోసం పని చేస్తున్న వైద్య రంగంలో ఎక్కువ షేర్ చేసుకుంటున్న ప్రభుత్వ రంగాన్ని బలంగా కాపాడి, అదే విధంగా పని చేస్తున్న మన personnel మొత్తాన్ని కూడా రక్షణ కల్పించడమే కాకుండా at the same time.

సా. 5.20

పేద ప్రజలకు అన్యాయం జరిగినప్పుడు వారికి న్యాయం జరిగే విధానాన్ని ఆలోచించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుకుంటూ, ఈ బిల్లును స్థూలంగా సమర్థిస్తూ, బిల్లును ఆహ్వానిస్తూ ధన్యవాదాలను తెలుపుతున్నాను.

CHAIRMAN: Minister garu, Most of them seem to suggest, Grievance box or Register in the Government Hospitals.

శ్రీమతి గల్లా అరుణ కుమారి: అధ్యక్షా, ఈ బిల్లును ఆహ్వానించినందుకు గౌరవ సభ్యులందరికీ ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. ఈ బిల్లును, ఈ విధంగా ఏ పరిస్థితులలో ప్రవేశపెట్టవలసి వచ్చిందో, సభలోని గౌరవసభ్యులందరికీ తెలిసిన విషయమే. నీలోఫర్ హాస్పిటల్, మెటర్నిటీ హాస్పిటల్స్‌లో వరుసగా జరిగిన దాడులను అనుసరించి, జూనియర్ డాక్టర్లు, గవర్నమెంట్ డాక్టర్లు అందరూ కూడా రోడ్ల మీదకు వచ్చి, వాళ్లకు న్యాయం చేయమని కోరుకుంటున్న సందర్భంలో, పేషెంట్స్‌కు అంతరాయం కలుగకుండా ఉండడం కోసం, ధర్నాలు జరగకుండా ఉండడం కోసం, ఇటువంటి సంఘటనల వల్ల చాలా మంది పేషెంట్స్‌కు ఇబ్బందులు కలుగుతున్న దృష్ట్యా ముఖ్యమంత్రి గారు ఎంతో ఆలోచించి, ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ లోనే ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. ఈ బిల్లుపై కొందరు ఆవేదన వ్యక్తం చేశారు, కొందరు స్వాగతించారు. అక్బరుద్దీన్ ఓవైసీ గారు ఈ బిల్లును సమర్థించలేదు. వారికి నిదానంగా ఈ బిల్లు ఉన్నత విధానాలు తెలుస్తాయని, అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.

అధ్యక్షా, ఈ బిల్లును స్వాగతించిన శ్రీ సత్యనారాయణ మూర్తికి ధన్యవాదాలు తెలియజేస్తూ, వారు సూచించిన విధంగా చర్యలు తీసుకుంటామని సభా ముఖంగా వారికి తెలియజేస్తు న్నాను. సోదరులు నోముల నర్సింహయ్య గారు మాట్లాడుతూ ఈ బిల్లును అందరికీ వర్తించేటట్లు చూడాలని అన్నారు. జూనియర్ డాక్టర్లు, కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తున్న వైద్యఅధికారులు, ప్రభుత్వ అధికారులు కాదు కాబట్టి , ఈ బిల్లును అందరికీ వర్తించే విధంగా రూపొందించబడింది. ప్రభుత్వేతర వైద్యులు, నర్సులు, నర్సింగ్ హోమ్‌లపై దాడులు జరిగిన సందర్భంగా అందరికీ ఉపయోగపడే విధంగా ఈ బిల్లు రూపొందించబడింది. చాలా చోట్ల నర్సుల మీద కూడా దాడులు జరుగాయి. ప్రధానంగా నీలోఫర్ హాస్పిటల్‌లో జరిగిన సంఘటనను నేను ప్రత్యక్షంగా చూశాను. అక్బరుద్దీన్ ఓవైసీ గారు రోగులు ఎలా చనిపోతున్నారని అడిగారు. నీలోఫర్ హాస్పిటల్ 750 పడకల సామర్థ్యం కలిగి ఉంది. నీలోఫర్ హాస్పిటల్‌లోని డాక్టర్లు అందరూ కూడా విరామం లేకుండా 24 గంటలూ, కష్టపడుతున్నారు. రోగులు ముందు ప్రైవేట్ హాస్పిటల్స్‌కు వెళ్లి , రూరల్ ఏరియాల్లో నాటు మందులు వాడి, రోగులైన పిల్లలను చివరి నిముషంలో, చివరి స్థితిలో ఇక్కడికి తీసుకు వస్తున్నారు. ప్రైవేట్ హాస్పిటల్స్ వారు, వారి హాస్పిటల్‌కు చెడ్డ పేరు వస్తుందని ఇటువంటి రోగులకు వైద్యం అందిచరు. అటువంటి పరిస్థితులలో గవర్నమెంట్ హాస్పిటల్స్‌కు రోగులు రావడం, వారిని తప్పని సరి పరిస్థితులలో చేర్చుకోవడం మూలంగా, రోగులు చనిపోవటం లాంటి పరిస్థితులను ఎదుర్కొన వలసి వస్తుంది. డాక్టర్ల నిర్లక్ష్యం వల్ల రోగులు చనిపోతున్నారనే విషయాన్ని నేను సమర్థించడం లేదు.

ప్రైవేట్ హాస్పిటల్స్ యొక్క క్రమబద్ధీకరణకు తగిన చట్టం రూపొందించబడింది. డిఎమ్‌డీసీలను రిజిస్టరింగ్ అధికారులుగా నియమిస్తూ, ఈ నెల రెండవ తేదీన గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వబడింది. ఈ చట్టం అమలు పరచడానికి తగిన చర్యలు తీసుకుంటామని, గౌరవ సభ్యులు నోముల నర్సింహయ్య గార్కి తెలియజేస్తు న్నాను.

రవీంద్రకుమార్‌గారు బిల్లును స్వాగతించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ, గాంధీ హాస్పిటల్‌లో వైద్యుని ప్రవర్తన గురించి వారు తెలిపిన విషయమై విచారణ జరిపాము. విచారణానంతరం ఆ వైద్యుడు, గౌరవ సభ్యునికి క్షమాపణ చెప్పినట్లుగా కూడా తెలిపారు. ఇటువంటి సంఘటన పునరావృతం కాకూడదని సంబంధిత వైద్యుని హెచ్చరించడం కూడా జరిగింది. అఫిషియల్‌గా తొందరలోనే ఒక లేఖను కూడా పంపండం జరుగుతోంది.

సీపీఐ పార్టీకి చెందిన రవీంద్రకుమార్‌గారు అడిగినట్లుగా వైద్యుల పోస్టులను భర్తీ చేయుటకు గత ఫిబ్రవరి మాసంలో, సుమారు 900 మంది డాక్టర్లను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నియమించడానికి తగిన చర్యలు తీసుకోవడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తు న్నాను. కాంగ్రెస్ గవర్నమెంట్ అధికారంలోకి వచ్చి, డా. వై.యస్. రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత వైద్య రంగానికి ఎనలేని సేవ చేస్తూ, వైద్య రంగానికి పెద్ద పీట వేసి, డాక్టర్లను, నర్సులను రిక్రూట్ చేయడం జరుగుతోంది. అక్బరుద్దీన్ ఓవైసీ గారు అడిగిన విధంగా, రోగుల చికిత్స కొరకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపడుతోంది. ఆధునిక వైద్య పరికరాలను కూడా ప్రవేశ పెట్టడం జరుగుతోంది. ఈ బిల్లు వైద్యులను రక్షించడానికి మాత్రమే రూపొందించారన్నది సరి కాదు. వైద్యులు మరియు తదితర వైద్య సంబంధిత సంస్థలను పెంపొందించడానికి, సిబ్బందిపై దాడులను అరికట్టడానికి, వారికి మానసిక స్థైర్యం కల్పించడానికి ఈ బిల్లు రూపొందించబడింది.

ముఖ్యంగా ప్రతి రోజూ దాడి జరిగిందంటూ డాక్టరు బయటకి రావడం, మిగిలన డాక్టర్లందరూ దానిని సమర్థించడం, రోగులందరూ ఇబ్బందుల పాలు కావడం చూస్తూ వూరుకోలేక ఈ బిల్లును తీసుకరావడం జరిగింది. ఈ బిల్లు ఆమోదం పొందినచో డాక్టర్లు ధైర్యంగా రోగులకు వైద్యం అందించడం జరుగుతుంది.

డా.శైలజానాథ్ గారు చెప్పినట్లు, 36 గంటలు డాక్టర్లు ఏకదాటిగా వైద్యం చేస్తారు. ఆర్టీసీ కండక్టర్లకైనా రిలీవింగ్ ఉంటుంది కానీ, డాక్టర్లకు రిలీవింగ్ ఉండదు. అటువంటి తరుణంలో వైద్యులు కష్టపడి వైద్యం అందించినప్పటికీ, చివరి నిముషాలలో ఉన్నటువంటి రోగులను బ్రతికించలేమని తెలియజేస్తున్నాను. అదే విధంగా పేషెంట్ల ఫిర్యాధులు పరిష్కరించడానికి గ్రీవెన్స్ రెడ్రెసల్ అథారిటీని ప్రభుత్వ హాస్పిటల్స్‌లో ప్రవేశపెట్టడానికి తగిన చర్యలు తీసుకోవడం జరిగింది. ఆ సభ్యుల బృందంలో, ఎన్‌జీవో కూడా సభ్యులుగా ఉన్నారు. హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీకి అనేకమైన చర్యలు తీసుకుంటున్నాం. పేషెంట్లకు ఇబ్బంది కలిగే విధంగా డాక్టర్లు ఎవరయినా ప్రవర్తించినట్లయితే వారి మీద కఠిన చర్యలు తీసుకుంటాం. పేదవారికి సంబంధించినఈ బిల్లుపై అందరు సభ్యులూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డాక్టర్ల కోసమే ఈ బిల్లును ప్రవేశపెట్టారని, పేదలకు రక్షణ ఉండదని కొంతమంది సభ్యులు ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు.

ముఖ్యమంత్రి గారు ప్రతి వ్యక్తికి మంచి వైద్యం అందాలనే ఉద్దేశ్యంతో ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ప్రభుత్వం వైద్య రంగంలో ముందుకు వెళుతూ, పట్టణాలలోనే కాకుండా, రూరల్ ఏరియాల్లో కూడా ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. త్వరలోనే ప్రతిపక్ష సభ్యులందరినీ పిలిచి, హాస్పిటల్స్‌కు సంబంధించిన ఒక మీటింగ్‌ను నిర్వహించి వారి సలహాలను కూడా తీసుకోవడం జరుగుతుంది.

కిషన్ రెడ్డి గారు ప్రభుత్వ హాస్పిటల్స్‌లో మందుల కొరత లేదా అని అడిగారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో మందుల కొరత లేదని వారికి నేను మనవి చేస్తున్నాను. పేషెంట్‌కు వైద్య సహాయం అందించడం లేదని భావించిన పక్షంలో, హాస్పిటల్ సూపర్ వైజర్‌ను కానీ, ఆర్‌ఎమ్‌ఓని కానీ సంప్రదించి ఫిర్యాదు చేస్తే సత్వర చర్యలు తీసుకోబడతాయి. టీచింగ్ హాస్పిటల్స్‌కు, ఆక్సిజన్ కొరకు మూడు నుండి ఆరు కోట్లను, మందులకుగాను 40 కోట్లను కేటాయించడం జరిగింది.

సా. 5.30

అదే విధంగా అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలుసుకోవలసిన విషయం ఏమిటంటే, గత తొమ్మిది సంవత్సరాల్లో ఎంతో వెనుకబడిపోయిన వైద్య రంగాన్ని ఈ మూడు సంవత్సరాలలోనే ప్రభుత్వం ఎంతో ముందుకు తీసుకునిపోయి, ఎంతో బాగా పని చేస్తోంది. కాబట్టి ఈ బిల్లును అందరూ సమర్థిస్తూ పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

MR. CHAIRMAN : The question is :

"That the Andhra Pradesh Medicare Service Persons and Medicare Institutions (Prevention of Violence and Damage to Property) Bill, 2008 be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

**Clauses 2-8, Clause 1, Enacting Formula and Long Title :**

CHAIRMAN: There are no amendments to the Clauses 2-8, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

" That Clauses 2 - 8, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill. "

(PAUSE)

The motion was adopted and Clauses 2 - 8, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MINISTER FOR MEDICAL EDUCATION & HEALTH INSURANCE : (SMT GALLA ARUNA KUMARI) : Sir, I beg to move:

"That the Andhra Pradesh Medicare Service Persons and Medicare Institutions (Prevention of Violence and Damage to Property) Bill, 2008 be passed."

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Medicare Service Persons and Medicare Institutions (Prevention of Violence and Damage to Property) Bill, 2008 be passed."

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

SRI AKBARUDDIN OWAISI: After passing the bill, what is the use? Many patients are dying. 36 hours that no Doctor do not work at all.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, కనీసం మా నిరశన అయినా తెలియచేయనీయండి.

ఛైర్మన్ : చెప్పండి. Do you want to register your protest.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, బిల్లు ఎలాగూ పాసవుతుంది. బిల్లు పాస్ కావలసిందే. మేము చెప్పితే ఆగేది కాదు. మేడమ్‌గారికి ఒక చిన్న రిక్వెస్టు ఏమిటంటే, గవర్నమెంట్ హాస్పిటల్స్‌కు సంబంధించి, పేద రోగులకు సంబంధించి, ఇతరులకు సంబంధించి ఒక కమిటీలాంటిది వేసి, దాన్ని పరిశీలన చేస్తామన్నారు. మరి కార్పొరేట్ హాస్పిటల్స్ సంగతి ఏమిటి? కార్పొరేట్ హాస్పిటల్స్‌కు సంబంధించి అన్ని రకాలుగా దగా చేస్తున్నారు. ఇప్పుడు మీరు వారికి ఈ చట్టం ద్వారా రక్షణ కల్పిస్తున్నారు. మరి ఈ చట్టంతో రక్షణ ఇచ్చేటప్పుడు దానికి కూడా కమిటీ వేయాలి కదా ! దీనికి సంబంధించి మీ గవర్నమెంట్ అఫీషియల్స్ అయిన డిఎం అండ్ హెచ్‌ఓను పెడతారా? డిఎంఇ పెడతారా, ఎవరిని పెడతారు? దానికి కూడా ఒక కమిటీని కానిస్టిట్యూట్ చేయండి వాళ్ల మీద వచ్చే ఫిర్యాదులకు సంబంధించి. ఇప్పుడున్న చట్టాల ప్రకారం వారిని ఏమి చేసేటట్లుగా లేదు. వారికి shelter ఇవ్వడమే తప్పు, ఆదేశించి నువ్వు చేస్తున్నది తప్పు అని నిర్దిష్టంగా చెప్పలేని పరిస్థితి ఉంటే ఎట్లా? దానికి ఏమి చేస్తారో చెప్పండి.

ఛైర్మన్ : ప్రొటెస్టు చెప్పండి. Please tell your protest.

(అంతరాయం)

CHAIRMAN: I am not going. Owaisi Saab , do you want to register your protest?

శ్రీ నోముల నర్సింహయ్య : మేడమ్‌ను చెప్పనీయండి సార్.

SRI M.A.GAFOOR: You can seek any clarification.

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Panel Speaker Sir, first we want to have a clarification. After a clarification then we will lodge our protest. You are not giving us a chance for a clarification also. We should get a reply for our clarification, that's what I am telling. Let us all have a clarification first. What is the urgency in it? The Government has the majority, they can pass the bill. Sir, the first clarification which I wanted to ask the Hon'ble Minister was that we had mentioned about the grievances. Why was this not included in this bill? When the Government took out the ordinance the Hon'ble Chief Minister came on record and said that the Grievances Redressal Authorities are proposed in all Government Hospitals to look into the complaints of medical negligence and grievances of the public. Why have they not included it in that? It is a fact that only a poor person goes to the Government Hospital. A rich and influential person goes to the corporate hospital. They can shell out the money. The poorest of the poor person only goes to the Government hospital. And where are the Doctors working for 36 hours? If they would have seriously worked for 36 hours and seriously dedicated to their noble profession, the Corporate hospitals would not have come into emergence. I would also like to ask another clarification. One laldy by name Zakira Begum was died in the hospital.Hon'ble Minister Saheba had come there at the Maternity Hospital and said that she will inquire. Why did that patient die? Because the baby in the stomach of the patient died three days before, and they never cleaned and took out the dead baby from the stomach of that patient. Madam had promised that she will inquire upon within one month, and give a report. What happened about that? So many patients are dying and nobody is bothered. I would like to tell one thing to the Government. All these Doctors, all these educated people, they come in very less percentage to poll and to vote. One who comes to vote is a poor person, and a poor man only comes out to vote for all political parties. We are not concerned and bothered about the poor man and we are more bothered about these Doctors. On one doctor, a Government spends Rs.5 lakhs. Hon'ble Minister K.Rosaiah Saab also came on record and said that they have spent 3.5 lakhs of rupees. In spite of spending so much of money on one Doctor, what are the duties they are doing? Today you are in power Sir. Tomorrow if you come in opposition, if you have to go to your Constituency Hospital and you go and talk to the Doctor, and they go and lodge a complaint against you. What is this bill Sir? I request that please send this to the Select Committee. If not include and make it properly balanced for the Doctors and at the same time, for the common man, the poor man who goes to the Government Hospital with a hope and anticipation. Hon'ble Madam and the Hon'ble Member was saying that in Government Hospitals, patients come only when they are at the verge of dying. No madam, they do not come when they are on the verge of dying. When their finances totally die, they do not have money, then they go to the Government Hospital. They do not have money. They are poor patients. They are the poor people. They are common people who vote for the political parties and who vote for all of us. We should think about those people. In the Osmania General Hospital, the C.T. Scan. At times it works and at times it does not. In the Generator, there is no diesel, it works or not. No proper facilities, no kits are there, no samples are there, no blood is there in the Blood bank, no proper Doctors are there. If we want to protect the Doctors let us give the full infrastructure, full manpower, full facilities, then only it will be better. If somebody is working properly,

(Interruptions)

శ్రీ జి. కిషన్ రెడ్డి : ప్రజల తరఫున మేము ఉన్నాము. మమ్మల్ని అడగనీయండి సార్.

MR.CHAIRMAN: Owaisi Saab, do you want to register your protest?

SRI AKBARUDDIN OWAISI: why do we need to protest?

శ్రీ జి. కిషన్ రెడ్డి : కార్పొరేట్ హాస్పిటల్స్‌కు సంబంధించి పేద ప్రజలు మీ దగ్గరకు వస్తారు కదా ! మీకు కూడా తెలుసు కదా అధ్యక్షా.

SRI AKBARUDDIN OWAISI : So, my clarification is that I have already asked for a clarification. What about the grievances of the common man?

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అధ్యక్షా, వారు చెప్పిన విషయాలన్నీ నోట్ చేసుకున్నాను. పేద ప్రజలకు తప్పకుండా సహాయం చేయడానికి ఈ ప్రభుత్వం ఎప్పుడూ ముందు ఉంటుంది. వారు చెప్పిన వాటన్నింటిని విచారించి తగిన చర్యలు తీసుకుంటాము. అలాగే అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్స్‌ను పిలిచి ఒక మీటింగ్ పెట్టి వారి యొక్క సూచనలు, సలహాలు తీసుకుని, వాటిని అమలు చేయడానికి తప్పకుండా చర్యలు తీసుకుంటామని గౌ.సభ్యులకు మనవి చేసుకుంటున్నాను. అదే విధంగా మళ్లీ ఒకసారి చెపుతున్నాను. ఈ ప్రభుత్వం చిట్టచివర ఉన్న పేద వాడు వైద్య సహాయం అందకుండా మరణించకూడదనే ఉద్దేశ్యంతోనే ఈ బిల్లును తీసుకుని రావడం జరిగింది. పేషెంట్స్ ఎప్పుడూ రోడ్ల మీదకు రాకూడదని, వారికి ఇబ్బంది కలగకూడదనే, వారిని దృష్టిలో పెట్టుకునే ఈ బిల్లు తీసుకుని రావడం జరిగింది. పేద వారి కోసం ఈ ప్రభుత్వం ఎప్పుడూ ముందు ఉంటుంది. గౌ.సభ్యులు సూచించిన విధంగా తప్పకుండా వాటిని పరిశీలించి, కమిటీలు వేసి, ఎంక్వయిరీలు జరిపి తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను....

శ్రీ నోముల నర్సింహయ్య : కార్పొరేట్ హాస్పిటల్స్ గురించి ......

శ్రీమతి గల్లా అరుణ కుమారి : కార్పొరేట్ హాస్పిటల్లో కూడా డాక్టర్లే కదా పనిచేసేది. కాబట్టి వారికి కూడా రక్షణ కల్పించవలసిన అవసరం ప్రభుత్వానికి ఉంది. కాబట్టి వారికి కూడా రక్షణ కల్పించాలనే ఉద్దేశ్యంతోనే ఈ ప్రభుత్వం ఈ బిల్లును తీసుకుని రావడం జరిగింది.

సా. 5 . 40

## 2. 2008, జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం (సవరణ) బిల్లు (2008/ఎల్.ఎ.బిల్లు నెం.3) (ఆమోదించబడినది)

SRI R. CHANGA REDDY, MINISTER FOR LAW AND COURTS, TECHNICAL EDUCATION AND ITI"S : Sir, I beg to move:

" That the Jawaharlal Nehru Technological University (Amendment)Bill, 2008 (L.S. Bill No. 3 of 2008) be taken into considertation"

CHAIRMAN: Motion moved. Now the question is:That the Jawaharlal Nehru Technological University (Amendment)Bill, 2008 (L.S. Bill No. 3 of 2008) be taken into considertation" మంత్రిగారూ, బిల్లు వుద్దేశాలు వివరించండి.

సా. 5.40

శ్రీ ఆర్ . చెంగారెడ్డి ః అధ్యక్షా, జెఎన్‌టియు సాంకేతిక విశ్వవిద్యాలయం 1972 లో 16వ చట్టం క్రింద స్థాపించబడింది . ఇతర విశ్వవిద్యాలయాలలో చట్టాలను నిబంధనలకు అనుగుణంగా లేకుండా ఛాన్సలర్ దానిని రద్దు చేయడానికి ఇతర యూనవర్సిటీలు అధికారం కలిగివున్నాయి . కానీ జెఎన్‌టియుకు ఆ ప్రొవిజన్ లేదు . అంతే కాదు విశ్వవిద్యాలయ చట్టాలలో ఏ అధికారి గానీ , స్టూడెంట్ గానీ ఏదన్నా వ్యధితుడైనా లేక అన్యాయం జరిగినపుడు అతనికి అపీల్ చేసుకోడానికి అవకాశం లేదు. ఈ బిల్‌లో ఆ ప్రొవిజన్ కల్పించుతూ, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌కు అప్పీల్ చేసుకోడానికి వీలు కల్పించబడుతుంది . ఇది చాలా సింపుల్ . ఇతర యూనివర్సిటీలలో ఉన్న సదుపాయాన్ని ఈ యూనివర్సిటీకి కూడా ఈ బిల్ ద్వారా కల్పించడం జరుగుతున్నది . ఛాన్సలర్‌కు అధికారాలు ఈ చట్టం ద్వారా పరిణీయములు, అధినీయములు గానీ అనుగుణంగా లేనట్టి ఏవేని విశ్వవిద్యాలయ ప్రొసీడింగులను రద్దుచేయుటకు, మరియు విశ్వవిద్యాలయ కార్యకలాపాల కౌన్సిల్ విశ్వవిద్యాలయ ఉద్యోగికి, లేక విద్యార్థి అప్పీల్ చేసుకునే హక్కు కలిగి ఉండడానికి జెఎన్‌టియు సాంకేతిక విశ్వవిద్యాలయం చట్టంలో తగువిధంగా సవరణ చేయాలని నిర్ణయించింది . ఇది చాలా సింపుల్ కాబట్టి దీనికి ఎటువంటి అభ్యంతర ం లేకుండా ప్రతిపక్షాలు పాస్‌చేయాలని కోరుతున్నాను .

MR.CHAIRMAN: It is an amendment. The Members should cooperate.

డా . సిహెచ్ . సత్యనారాయణ మూర్తి ః స్పీకర్ సర్, ఈ జెఎన్‌టియు యాక్ట్, 2008 ని మేము స్వాగతిస్తున్నాము . కానీ మంత్రిగారికి ఒక సజెషన్ చెప్పదలచుకున్నాను . This is a very good University. చాలామంది ఇంజనీర్లు ఇక్కడనుండే వచ్చారు . టెక్నోలాజికల్ ఒక్కటే కాకుండా బిహేవియర్ సైన్సెస్ కూడా మొదలుపెడితే బాగుంటుందని సజెస్ట్ చేస్తున్నాను . కోకొనెటివ్ సైన్సెస్ అండ్ బిహేవియర్ సైన్సెస్ now the fourth pillar. Because Information Technology, Motion Technology, ఐ టి, బయో టెక్నాలజీ, మ్యానర్ టెక్నాలజీ ఇవన్నీ కాకుండా definitely యూనివర్సిటీ పెట్టి చాలాకాలం అయింది కాబట్టి, వీటిని కూడా పెడితే చాలా మంచి యూనివర్సిటీ అవుతుంది, అది కూడా కన్సిడర్ చేయాలని నేను కోరుకుంటున్నాను .

శ్రీ నోముల నర్సింహయ్య ః అధ్యక్షా ఈ బిల్ ప్రవేశపెట్టినందుకు రెడ్డివారి చెంగారెడ్డి, న్యాయ మరియు కోర్టు , సాంకేతిక విద్య, ఐట ఐ ల శాఖామాత్యుల వారికి నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను . 1972 లో దీనికి సంబంధించి ఒక ఇంట్రడక్షన్ ఇచ్చి, విద్యార్థిగానీ, any victim ఇంతకాలం మనకు ఎవ్వరికీ ఏరకమైన బాధలు కలుగలేదా ? బాధలు కలిగిన వారు ఏమన్నా ఎప్పడనా ఆ రకమైన పద్ధతులలో వెళితే నిరాకరించబడ్డారా ? ఇప్పుడు ఏ రకమైన ఆలోచనతో వెలుగులోకి వచ్చిందో మంత్రిగారు చెప్పించి ఉంటే , మంత్రిగారు చాలా లోతుకు వెళ్లి 1972 నుండి ఈ రకంగా

ఉన్నదానిని బయటకు తెచ్చినందుకు కృతజ్ఞతలు. ఇది మంచికా చెడుగా, మీరు మంచి చేస్తున్నారా చెడుకు చేస్తున్నారా తెలియాలి. అది కూడా చెప్పి ఉంటే బాగుండేదని తమరిద్వారా కోరుతున్నాను.

శ్రీ పి. వెంకటేశ్వర్లు (బూర్గంపహాడ్) : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బిల్‌ను సిపి ఐ పార్టీ నుండి సపోర్ట్ చేస్తున్నాము. ఈ బిల్ ప్రధాన ఉద్దేశ్యం విశ్వవిద్యాలయంలో ఉన్న ఎవరన్నా అధికారి తీసుకున్న నిర్ణయంపైన దానికి బాధితులైన ఆ విశ్వవిద్యాలయపు ఉద్యోగి గానీ విద్యార్థి గానీ తీసుకున్న నిర్ణయం వలన, వేరే యూనివర్సిటీలలో ఈ కౌన్సిల్స్ చట్టరూపంలో ఉన్నప్పటికీ, ఏదయితే ఈ చట్టం తేవాలని మంత్రిగారు ప్రవేశపెట్టారో ఈ జెఎన్‌టియు కు కూడా తేవడం సంతోషం. అయినప్పటికీ రాష్ట్రంలో ఇంజనీరిరిగ్ కాలేజ్‌లు చాలా వున్నాయి. గత సంవత్సరం ఎంసెట్ పాసయిన వారు మాత్రమే కాకుండా ఇతరులు జాయిన్ అయినా ఇంకా సీట్లు సుమారు 10, 12 వేలు మిగిలిపోవడం జరిగింది. ఇంకా కొత్త ఇంజనీరింగ్ కాలేజ్‌లు తేవాలని గవర్నమెంట్ ఆలోచనలో ఉన్నారు. బిల్ మంచి ఉద్దేశ్యంతో చేశారు. ఇప్పుడు ఉన్న కాలేజ్‌లలో స్టాఫ్ సరిగా లేరు. దానిని ఎవరూ పట్టించుకోవడంలేదు. దానితోపాటు ఫీజులు కూడా విపరీతంగా వసూలుచేస్తున్న కాలేజ్‌లు ఉన్నాయి. దానిపై ప్రభుత్వం నియంత్రణ చేయాలి. కనీస సదుపాయాలు లేని కాలేజ్‌లు అనేకం ఉన్నాయి. దీనిపైన మంత్రిగారు ప్రత్యేకదృష్టి పెట్టాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములు : అధ్యక్షా, బిల్‌ను స్వాగతించుతూ, దీనికి సంబంధించి రెండు మూడు నిముషాలు సమయం తీసుకుంటాను. జెఎన్‌టియు ఇక్కడ ఉన్న కాలేజెస్‌కు ఎఫిలియేషన్ ఇస్తుంది. 1972 నుండి గ్రీవెన్సెస్‌కు అవకాశం లేకుండా ఉన్నదానిని, ఇంతకుముందు గ్రీవెన్సెస్ రిప్రజెంట్ చేసుకోడానికి అనకాశం రాకుండా ఉన్నదానిని మంత్రిగారు ఇపుడు తీసుకువచ్చిందునకు వారిని అభినందిస్తున్నాను. చంద్రబాబు నాయడుగారి ప్రభుత్వం ఉన్నపుడు మెట్‌పల్లి కోరుట్ల మధ్యన తిరుమల ఇంజనీరింగ్ కాలేజ్ అని ఇచ్చారు. మళ్లీ డబ్బుల కోసం దానిని తీసుకుని వచ్చి హైదరాబాద్‌లో వేశారు. ఆ కాలేజ్‌ను వాపసు తెమ్మని అడిగితే, అంతకుముందు ఉన్న నాయిని నర్సింహా రెడ్డిగారు ఇస్తామని అన్నారు. ఇంతవరకు తీసుకుని రాలేదు. ఉదయం కూడా ఈ ఇష్యూ వచ్చింది. మీద్వారా నేను కోరేది, గ్రీవెన్సెస్‌కు ఏ విధంగా అవకాశం ఇచ్చారో అదేవిధంగా కాలేజెస్‌ను కూడా రిడ్రెసల్ చేయడానికి చట్టం తేవాలని కోరుతున్నాను. కాలేజ్ పెట్టినాయన ఆయన పార్టీలోనే ఉంటారని చ ంద్రబాబు నాయుడుగారు అనుకున్నారు. ఆయన పార్టీ మారిపోయారు. ఏది ఏమైనా తిరుమల ఇంజనీరింగ్ కాలేజ్‌ను కావలసిన మెషినరీతో సహా తిరిగి మా ప్రాంతానికి తేవాలని కోరుతున్నాను.

శ్రీ కె. మురళీ మోహన్ : అధ్యక్షా, ఈ బిల్‌ను స్వాగతిస్తున్నాను. చాలా ఆనందంగా ఉంది. ఇది 1972 లో ఈ యూనివర్సిటీ ప్రారంభించారు. దేశంలోనే ఇది ఒక ప్రత్యేకమైన యూనివర్సిటీగా గుర్తింపు పొందడం జరిగింది. ఈ రోజు సుమారుగా 300 ఇంజనీరింగ్ కాలేజ్‌లు జెఎన్‌టియు క్రింద వుండి చాలా మంది విద్యార్థులు, స్టాఫ్ ఉండడం జరుగుతున్నది. రోజు గౌరవ ముఖ్యమంత్రిగారు జెఎన్‌టియును కూడా సెంట్రల్‌గా పెట్టాలని నిర్ణయించడం జరిగింది. వీటికి గ్రీవెన్సెస్ ఇప్పటివరకు ఛాన్సలర్‌కు ఇవ్వలేదు. ఏదన్నా నిర్ణయాలు తీసుకునేప్పుడు తప్పయితే

దానిని ఛాన్సలర్‌గారికి చెప్పడం వారు ఇన్‌వాల్వ్ అయి న్యాయం చేయడం జరుగుతుంది . ఈ బిల్ వలన అన్ని వర్గాలకు సంతోషకరమైన బిల్ అని మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి , ప్రభుత్వానికి థ్యాంక్స్ చెబుతున్నాను .

సా.5.50/బిపిఆర్/ఎల్‌టిఆర్

శ్రీ ఆర్. చెంగారెడ్డి : అధ్యక్షా, చాలా సంతోషం, గౌరవ సభ్యులందరూ కూడా స్వాగతించారు. ఎందుకంటే, ఇంతకు ముందు 1972లో జెఎన్‌టియు యాక్ట్ పాస్ అయినపుడు ఈ ప్రొవిజన్ ఇందులో లేదు. మీకందరికీ తెలుసు, అందరూ చాలా అనుభవజ్ఞులు. మనం యాక్ట్ పాస్ చేసిన తరువాత, దానిని అమలులోకి తెచ్చిన తరువాత కొద్ది రోజులకు అందులో ఏమేమి లోపాలున్నాయో తెలుసుకోవడానికి వీలు కలిగింది. మనకు కొంత వ్యవధి పట్టింది. నోముల నర్సింహయ్య గారు ఇప్పుడు పెట్టవలసిన అవసరం ఏమొచ్చిందని అన్నారు. చట్టం లోపభూయిష్టంగా వున్నపుడు, దానిని మనం చూచినపుడు, దానికి మనం అమెండ్‌మెంట్ తీసుకురావడం సహజం, వారికి చెప్పేటంత వాడిని కూడా కాదు నేను. చాలా సంతోషం, వారు స్వాగతించారు. డాక్టర్ సత్యనారాయణ గారు కూడా మాట్లాడారు. బిహేవియర్ సైన్సెస్ వంటివి కూడా ప్రవేశపెడితే బాగుంటుందని సూచించారు. తరువాత సిపిఐ పార్టీకి చెందిన వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఇంజనీరింగ్ కాలేజీలలో అభివృద్ధి చేయాలని కోరారు. అదే విధంగా గౌరవ సభ్యులు రాములు గారు మాట్లాడుతూ తిరుమల కాలేజ్‌ను తీసుకుపోయారు, దానిని తిరిగి మెట్‌పల్లికి తీసుకు రావాలని కోరారు. దానిని కూడా పరిశీలించడం జరుగుతుందని సవినయంగా మనవి చేస్తున్నాను. అట్లాగే కొండ్రు మురళి గారు కూడా ఈ బిల్లును స్వాగతించారు. అందరూ దీనిని స్వాగతించారు కాబట్టి ఈ బిల్లును పాస్ చేయమని గౌరవ సభ్యులందరినీ మీ ద్వారా కోరుతున్నాను.

CHAIRMAN: The question is:

"That the Jawaharlal Nehru Technological University (Amendment) Bill, 2008 be taken into consideration."

(Pause)
The motion was adopted and the Bill was considered.

**<u>Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title</u>**

CHAIRMAN: The question is:

"That Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI R.CHENGA REDDY: Sir, I beg to move:

"That the Jawaharlal Nehru Technological University (Amendment) Bill, 2008 be passed."

CHAIRMAN: Motion moved. The question is:

"That the Jawaharlal Nehru Technological University (Amendment) Bill, 2008 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

## 3. 2008, ఆంధ్రప్రదేశ్ భూ సంస్కరణల (వ్యవసాయ కమతాల పై గరిష్ఠ పరిమితి) (సవరణ) బిల్లు (2008/ఎల్.ఎ.బిల్లు నెం.1) (ఆమోదించబడినది)

SRI DHARMANA PRASADA RAO: Sir, I beg to move:

"That the Andhra Pradesh Land Reforms (Ceiling on Agricultural Holdings) (Amendment) Bill, 2008 be taken into consideration."

CHAIRMAN: Motion moved. I request the Minister to make a brief statement on the Bill.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, 1973లో ఈ రాష్ట్రంలో వ్యవసాయ భూములను రెగ్యులేట్ చేసే ఒక చట్టాన్ని తీసుకురావడం జరిగింది. అటువంటి చట్టం ద్వారా మిగులు భూములుగా గుర్తించినటువంటి వాటిని ఈ రాష్ట్రంలో భూమి లేని నిరుపేదలకు పంపిణీ చేయడం జరిగింది. సుమారు 6.03 లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేస్తే, ఎవరైతే అందువల్ల లబ్ది పొందారో, ఆ లబ్దిదారులు ఈ చట్టంలో వుండే సెక్షన్ 14 ప్రకారం, అలాట్‌మెంట్ ఆర్డర్ పొందిన లబ్దిదారులు కొంత మొత్తాన్ని ప్రభుత్వానికి చెల్లించవలసి వుంది. ఆ మొత్తాన్ని చెల్లించేంత వరకూ ఆ లబ్దిదారునికి పూర్తి హక్కులు రావు. పల్లపు భూమి అయితే ఎకరానికి రు.1200, మెరక భూమి అయితే రు.375 వరకూ చెల్లించాల్సి వుంది.

6 లక్షల ఎకరాల భూమిని సుమారు 5 లక్షల మందికి పంపిణీ చేస్తే, నేటికి 4 లక్షల ఎకరాలకు చెందిన లబ్దిదారులు డబ్బులు కట్టలేకపోయినందువల్ల వారికి టైటిల్ రాలేదు. కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లోను, మా క్యాబినెట్ కొలీగ్ కోనేరు రంగారావు గారి కమిటీ అధ్యయనంలోను మాకు వచ్చిన సలహా ఏమిటంటే, ప్రభుత్వానికి చెల్లించాల్సిన మొత్తాన్ని రద్దు చేసే విధంగా చర్యలు తీసుకుని, ఫ్రీ ఆఫ్ కాస్ట్ ఈ భూమిని ఇస్తే, నాలుగున్నర లక్షల ఎకరాలకు టైటిల్స్ ఇవ్వడానికి అవకాశం వుంటుంది, ప్రభుత్వం ఇటువంటి వారి కోసం ప్రవేశపెట్టిన పథకాలలో అందించవలసిన ఇన్‌సెంటివ్స్ అన్నీ అందించడం జరుగుతుందని చెప్పడం జరిగింది. ఇటువంటి రికమండేషన్స్‌ను గతంలో ఈ సభలో అన్ని పక్షాల వారూ స్వాగతించి, త్వరగా వీటిని అమలు చేయాలని కోరారు.

ఇది 1973 చట్టానికి ఒక చిన్న సవరణ. ఇంతకు ముందు ఇచ్చిన భూములకు ఎవరైతే డబ్బులు చెల్లించలేదో, వారికి ఉచితంగా ఇచ్చినట్లయితే, వారికి టైటిల్ డీడ్స్ ఇవ్వడానికి అవకాశం వుంటుంది. అదే విధంగా కొన్ని సందర్భాలలో ల్యాండ్‌ను రెజ్యూమ్ చేసినపుడు ఇంతకు మువందు ఆర్‌డిఓకు అధికారాలు వుండేవి, ఇప్పుడు తహసీల్దారును పెట్టాము. ఆర్‌డిఓ పరిధి విస్తృతంగా వుంటుంది కాబట్టి ఆయన సక్రమంగా నిర్వర్తించలేరు కాబట్టి తహసీల్దారును పెట్టాము. పెద్దఎత్తున రాష్ట్రంలో బీదలకు ప్రభుత్వం ఒక సదుపాయాన్ని కలుగజేసే సవరణ కాబట్టి దీని మీద పెద్దగా చర్చించవలసిన అవసరం లేదని నేను భావిస్తున్నాను. దయచేసి ఈ బిల్లును పాస్ చేయవలసిందిగా తమరి ద్వారా సభ్యులదరినీ కోరుతున్నాను.

శ్రీ పి. కేశవ్(ఉరవకొండ) :  అధ్యక్షా, పేద వాడి భూమిని పెద్దలకు కట్టబెట్టే ప్రభుత్వం పేద వాడి భూమిని పేదవాడికే ఇస్తామని అంటే మేము దానికి అడ్డం పడము.  కోనేరు రంగారావు గారి కమిటీ ఆ సలహా ఇచ్చింది, ఈ సలహా ఇచ్చిందని అంటున్నారు.  అంటే ప్రభుత్వానికి అవసరం వచ్చినపుడు మాత్రమే ఆ రిపోర్టు గుర్తుకు వస్తుంది.  కాని అట్లా కాకుండా వారు ఇచ్చిన మొత్తం నివేదికను ఆమోదించాలని కోరుతున్నాను. ప్రభుత్వానికి ఆ నివేదికను ఇన్ టోటో ఆమోదించే ఆలోచన లేదు.  ప్రభుత్వానికి ఎక్కడైతే అనుకూలంగా వుంటుందో, ఎక్కడైతే ఆదాయం పెరుగుతుందో, పెద్దలకు ప్రయోజనం చేకూర్చే అవకాశం ఎక్కడైతే వుందో, అక్కడ మాత్రమే కోనేరు రంగారావు గారి కమిటీని గుర్తు తెచ్చుకుంటారు.

రెజమ్షన్ ఆఫ్ ల్యాండ్‌ను ఎంఆర్ఓకు ఇచ్చారు.  వారి కమిటీ అధ్యయనం చేసిందని అంటున్నారు కాబట్టి, సుదీర్ఘంగా వారు అధ్యయనం చేసే వుంటారు.  కాని అర్బన్ ప్రాంతాలలో – అంటే హైదరాబాదు, రంగారెడ్డి, మెదక్ వంటి జిల్లాలలో ఎంఆర్ఓ వంటి వ్యక్తికి ల్యాండ్ రిజమ్షన్ చేసే పవర్ ఇస్తే క్షేత్ర స్థాయిలో చాలా సమస్యలు వస్తాయి కాబట్టి, గవర్నమెంట్‌ను ఇంకొకసారి పునరాలోచించమని కోరుతున్నాను.  పేదవారికి ఉచితంగా టైటిల్ డీడ్‌ను ఇవ్వడానికి తెచ్చిన అమెండ్‌మెంట్‌ను తెలుగుదేశం పార్టీ తరపున మేము తప్పకుండా స్వాగతిస్తున్నాము.

రెజమ్షన్ ఆఫ్ ల్యాండ్ విషయంలో కాని,  అసైన్‌మెంట్ ఆఫ్ ల్యాండ్ విషయంలో కాని ప్రభుత్వం అన్ని పక్షాల వారినీ సమావేశ పరచి అందరి సలహాలూ తీసుకుంటే బాగుంటుంది.  పెద్ద ఎత్తున ఈ సభలోనే చర్చలు జరిగాయి కాని సలహాలను తీసుకునే ధోరణిలో ప్రభుత్వం లేదు.  దీనిని కేవలం ఒక ప్రచార వేదికగా చేసారే తప్ప అన్ని పార్టీలనూ పిలిచి చర్చించలేదు.  భూమి అనేది ప్రధానమైన అంశం కాబట్టి, అది ఆదాయ వనరే కాదు, ఆత్మగౌరవానికి సంబంధించింది కూడా కాబట్టి ప్రభుత్వం అన్ని పక్షాలనూ పిలిచి వారి సలహాలను తీసుకోవాలని కోరుతున్నాను.
సా.6.00

శ్రీ కట్టా వెంకటనర్సయ్య (మధిర):  అధ్యక్షా, మా పార్టీ తరఫున ఈ బిల్లును స్వాగతిస్తున్నాము. బలహీనవర్గాలు, పేదలకు పంచే భూమికి డబ్బు వసూలు చేసే అంశం.  గతంలో చాలా మంది చెల్లించనందున పట్టాలు ఇవ్వకుండా ఆపడం జరిగిందన్నారు. మూడు లక్షల ఎకరాలకు పైగా  దున్నుకున్నవారికి  దీని వల్ల  ఇలా రావడం చాలా సంతోషంగా ఉంది.  కోనేరు రంగారావుగారు ఈ అంశాన్ని వారి రిపోర్ట్‌లో  తీసుకువచ్చి మంచి పని చేశారని భావిస్తున్నాను.  దీనిలో చెప్పిన దాని ప్రకారంగా ఆమోదిస్తూనే దయచేసి ఇప్పటికి పంచి పెట్టిన భూముల విషయం కాకుండా మిగిలిన భూములకు ఈ సవరణ తీసుకువచ్చిన ఉద్దేశ్యం మంచి ఉద్దేశ్యం. పేదలకు భూమి ఇచ్చే  విషయం మంచి ఉద్దేశ్యం. కానీ ఆ భూములు  ఏమి ఉన్నాయో  అవి  ఇప్పటికీ  లక్షలాది ఎకరాలు కోర్టుల్లో బయట  ఉన్నవి ఉదయం కూడా జరిగిన  చర్చల్లో వచ్చాయి.  లక్షలాది ఎకరాలు పంచిపెట్టకుండా ఉన్న భూములు, సరెండర్ చేసిన భూములు, భూ సంస్కరణల చట్టం క్రింద వచ్చిన భూములన్నీ 35 సంవత్సరాలయినా, ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్న విషయం వెంటనే క్లియర్ చేసి  సవరణ ద్వారా పేదలకు పూర్తిగా ఇవ్వాలంటే వెంటనే చర్యలు తీసుకొని వెంటనే కోర్ట్‌లలో ఉన్న బూములు బయట భూములను పేదలకు పంచి పెట్టాలని, ఈ సవరణలో మండల తహశీల్దార్‌కి ఇచ్చే అవకాశాన్ని, జాగ్రత్తగా పరిశీలించాలని కోరుతూ, ఈ బిల్లును మేము బలపరుస్తున్నాము.

శ్రీ చాడా వెంకటరెడ్డిః రెవెన్యూ శాఖా మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లు, ఇది ఏదయితే ఉందో, ఈ భూ సంస్కరణల చట్టానికి సవరణ తీసుకువచ్చి మొత్తం మీద దీని క్రింద భూములు పంపిణీ చేసారో, రెగ్యులరైజ్ చేయడానికి వారికి పూర్తిగా హక్కులు కల్పించడానికి చట్ట సవరణ ద్వారా ప్రయోజనం చేకూర్చడానికి మంచి ఆలోచన చేస్తున్నారు. ఈ బిల్లును స్వాగతిస్తున్నాము. డబ్బులు కట్టలేదనే ఉద్దేశ్యంతో రెగ్యులరైజ్ చేయలేదు. దీనికి సంబంధించి 1973 భూ సంస్కరణల చట్టానికి సంబంధించి 14వ ఉపరిచ్ఛేదంలో, ఉప పరిచ్ఛేదంలో 2,3,5 వీటిని సవరించారు. వాస్తవంగా, భూ సంస్కరణల చట్టానికి సవరణ తీసుకురావాలని 1980లో సుప్రీం కోర్ట్ తీర్పు ఇచ్చింది. ఇప్పటికీ ఈ ప్రభుత్వానికి కనువిప్పు కలగడం లేదు. దానిని గమనంలోకి తీసుకుంటే మంచిది. ఇప్పటికీ భూ సంస్కరణ చట్టానికి సంబంధించి అనేక కేసులు ట్రిబ్యునల్స్‌లో వివిధ సెషన్ కోర్ట్‌లలో హైకోర్ట్‌లో, సుప్రీం కోర్ట్‌లో పెండింగ్‌లో ఉన్నాయి. దాని మూలంగా, చాలా మందికి ఇళ్ల స్థలాలు లేని వారికీ, సాగు భూములు పంపిణీ చేయని పరిస్థితి ఉంది. దానికి సంబంధించి ప్రభుత్వం చొరవ చూపట్టాలని చర్యలు తీసుకోవాలనీ, కోనేరు రంగారావు కమిటి చేసిన సిఫారసులకు సంబంధించి ఒక సవరణ తీసుకొని చేశామని చెబితే సరిపోదు. దానికి సంబంధించి పూర్తిగా అమలు చేయడానికి ఆ సిఫారసులను ఇప్పటికి ప్రభుత్వం గుర్తించిందో అమలు చేయడానికి నిర్ణయించిందో వాటికి ఈ రకంగా చట్టానికి సవరణ తీసుకోవడానికి చర్యలు చేపట్టాలని మంత్రిగారిని కోరుతున్నాను.

جناب سید احمد پاشاہ قادری: اسپیکر صاحب! غریبوں کو اراضیات دینے کے تعلق سے ہاؤز میں جو واقف کرایا گیا ہے، ایم آئی ایم پارٹی کی طرف سے ہم یقیناً اس کی تائید کریں گے، لیکن جہاں کونیرو رنگا راؤ کمیٹی کی سفارشات پر عمل کیا جا رہا ہے، وہیں پر ہم چاہتے ہیں کہ مسلمانوں کو بھی اسی طریقہ سے اراضیات دی جائیں، ان کو بھی زمینات دی جائیں۔ سچر کمیٹی کے recommendations، ان کے سفارشات میں بتایا گیا کہ غریب سے غریب تر اگر کوئی ہیں، تو وہ مسلمان ہیں، جو غربت کے انتہائی آخری درجہ پر ہیں، تو مسلمانوں کو کیوں نہ اراضیات دی جائیں؟ ہمارے اراضیات گئے Agricultural Land Ceiling Act کے تحت، Urban Land Ceiling Act کے تحت، Inam Abolition Act کے تحت، Jagir Abolition Act وغیرہ کے تحت، سب سے زیادہ زمینات ہماری گئیں، لیکن آج ہر موقع پر مسلمانوں کو اراضیات سے محروم رکھا جاتا ہے۔ آپ برابر غریبوں کو زمینات دیجئے، ہم اس کی مخالفت نہیں کریں گے، لیکن ہاؤز میں کبھی ایسا بھی اعلان کیجئے کہ مسلمانوں کی ایک بڑی تعداد میں ہم اتنی اراضیات کو تقسیم کریں گے، تو یقیناً ہم اس کو welcome کریں گے، ہم اس کا خیر مقدم کریں گے۔ لہذا ہماری ایم آئی ایم پارٹی اس بل کی تائید کرتے ہوئے حکومت سے مطالبہ کرتی ہے کہ اراضیات کی تقسیم میں مسلمانوں کو بھی زمینات دینا چاہئے۔

శ్రీ ధర్మాన ప్రసాదరావుః అధ్యక్షా, ఇప్పుడు చేస్తున్న సవరణవల్ల ప్రయోజనం ఏమంటే, రాష్ట్రంలో 4,82,979 ఎకరాలు ఈ చట్టంలో ఉన్న నామిని కాస్ట్ చెల్లించకపోవడం వల్ల 3,71,546 మంది ఈ ప్రయోజనం పొందలేకపోయారు. ఇటువంటి ఎక్సెస్ మొట్టమొదట ఇచ్చినప్పుడు అలాట్‌మెంట్ ఆర్డర్స్ ఇస్తారు. చట్టంలో పేర్కొన్న మొత్తం చెల్లించిన తరువాత 15 సంవత్సరాల కాలం ఇచ్చి, చెల్లించిన తరువాత వారికి టైటిల్ డీడ్ ఇవ్వడం జరుగుతుంది. ఇది చెల్లించినందువల్ల ఇన్ని లక్షల మంది టైటిల్ డీడ్ పొందకుండా ఇంత ఎక్స్టెంటెంట్‌కి ఆగినందువల్ల ఈ సవరణ తీసుకురావడం జరిగింది. ఒక ఎక్స్‌పర్ట్ కమిటి రంగారావుగారి

ఆధ్వర్యంలో వేశారు. వారు స్టడీ చేసి రెకమెండేషన్స్ ఇచ్చారు. కలెక్టర్ కాన్ఫరెన్స్‌లో కూడా ఈ రెకమెండేషన్ ప్రభుత్వానికి వచ్చింది. అందువల్ల ఈ సవరణ ప్రతిపాదించడం జరిగింది. ఇంత పెద్ద ఎత్తున బీద వారికి ప్రయోజనం జరుగుతుంది కాబట్టి అందరూ ఆమెదించారు. చాలా సంతోషం. సబ్ సెక్షన్ 5కి సంబంధించి రెవెన్యూ డివిజనల్ అధికారి బదులుగా తహశీల్దార్ ఉద్దేశ్యం ఏమిటంటే, రిజన్షన్ అంటే, వాయిలేషన్ అన్నప్పుడు రిజన్షన్, ఈ చట్టాన్ని మరింత క్లోజ్‌గా మానిటరి చేయడానికి తక్కువ పరిధి ఉన్న తహశీల్దార్ అయితే ఇటువంటి రిజన్షన్స్ వయిలేషన్ ఉన్నప్పుడు త్వరగా జరుగుతాయనేది రంగారావుగారి కమిటిలో అధ్యయనం చేసిన తరువాత వచ్చింది. కాబట్టి ఇది ప్రత్యేకంగా మరొకసారి చర్చించవలసిన అవసరం లేదు. ఎక్స్‌పర్ట్స్ చాలా కాలం దీనికి వెచ్చించి మంచి రెకమెండేషన్స్ ఇచ్చారు. ఆ రెకమెండేషన్స్ ఆమోదించిన నేపధ్యంలో ఈ సవరణ వచ్చింది కాబట్టి యదాతథంగా అందరూ ఆమోదిస్తే ప్రయోజనకరంగా ఉంటుందని భావిస్తున్నాను.

CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Land Reforms (Ceiling on Agricultural Holdings) (Amendment) Bill, 2008 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

**Clause 2 and Clause 1, Enacting Formula and Long Title**

CHAIRMAN: The question is:

"That Clause 2 and Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 2 and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI DHARMANA PRASADA RAO: Sir, I beg to move:

"That the Andhra Pradesh Land Reforms (Ceiling on Agricultural Holdings) (Amendment) Bill, 2008 be passed."

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Land Reforms (Ceiling on Agricultural Holdings) (Amendment) Bill, 2008 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

సా.6.10

## చట్టబద్ధ తీర్మానము

**1. 2008, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల పన్ను విధింపు (సవరణ) ఆర్డినెన్సు (2008/ ఆర్డినెన్సు నెం.1) (నిరాకరించబడినది)**

CHAIRMAN: I request Sri Nomula Narsimhaiah Garu to move the statutory resolution.

SRI M.A. GAFOOR: Chairman sir, I beg to move:

" That this House disapproves the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Ordinance, 2008 (A.P. Ordinance No.1 of 2008) promulgated by the Governor on 2nd January, 2008. "

CHAIRMAN: Statutory Resolution moved.

## ప్రభుత్వ బిల్లులు

**4. 2008, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల పన్ను విధింపు (సవరణ) బిల్లు (2008/ఎల్.ఎ.బిల్లు నెం.11) (ఆమోదించబడినది)**

SRI KANNA LAKSHMINARAYANA: Chairman sir, I beg to move:

" That the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 2008 be taken into consideration. "

CHAIRMAN: Motion moved. Now, the Minister may explain the salient features of the Bill.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః అధ్యక్షా, ఈ బిల్లులో మూడు అంశాలున్నాయి. ఇది చిన్న బిల్లు. 25.5.2006న ఒక ఆర్డినెన్స్ ద్వారా రు. 3.50 లక్షల కంటే ఎక్కువ ధర వున్న మోటార్ క్యాబ్స్ వంటి వాహనాలను ఆ రోజున్న పరిస్థితులను బట్టి లైఫ్ ట్యాక్స్ పరిధిలోకి తీసుకొచ్చాము. ఇప్పుడు చిన్న కార్లు వచ్చిన తరువాత దానిని దృష్టిలో పెట్టుకొని ఎక్కువ మంది

ట్యాక్సీ కోటా క్రింద మిస్‌యూజ్ చేయటం జరుగుతున్నదన్న విషయం మా దృష్టికి వచ్చిన తరువాత దానిని అరికట్టాలన్న ఉద్దేశంతో లైఫ్ ట్యాక్స్ పరిధిలోకి తీసుకురావాలన్న నిర్ణయం తీసుకోవటం జరిగింది. ఆ తరువాత రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో ఎప్పటి నుంచో బస్టాండ్లలోనూ, రైల్వే స్టేషన్లలోనూ, హాస్పిటల్స్ వద్ద అంబాసిడర్ కార్లను నడుపుకుంటున్న వారు మేం చాలా కాలంగా చిన్న చిన్న పాత వాహనాలు పెట్టుకొని నడుపుకుంటున్నాము. కాబట్టి ఆ పాత వాహనాలకు లైఫ్ ట్యాక్స్ వేయటం వల్ల మేం భరించలేమని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకురావటం వల్ల ఈ రోజు వరకున్న పాత వాటిని మాత్రం పాత ట్యాక్సేషన్ సిస్టం క్రింద వుంచి ఈ బిల్లు పాస్ అయిన తరువాత కొనే కొత్త కార్లు, వాహనాలను మాత్రమే లైఫ్ ట్యాక్స్ పరిధిలోకి

తీసుకురావటం అన్నది ఒక అంశం . ఇక రెండవ అంశం institutional vehicles అంటే ఏవైతే కంపెనీ owned vehicles లేకపోతే ఏదైనా అర్గనైజేషన్ వెహికల్స్‌కు లైఫ్ ట్యాక్స్ తొమ్మిది శాతం బదులుగా 12 శాతానికి తీసుకురావాలన్నది...... అలాగే మూడవ అంశం ఏమిటంటే ఒక యజమానికి ఒకే వాహనం కాకుండా రెండు లేదా మూడు వాహనాలుంటే మనకు ప్రస్తుతం పెరిగిపోయిన ట్రాఫిక్ రద్దీని, అట్లాగే పొల్యూషన్‌ను నియంత్రించాలన్న ఉద్దేశంతో రెండవ వాహనం కొనుగోలు చేసినప్పుడు ప్రస్తుతమున్న తొమ్మిది శాతం లైఫ్ ట్యాక్స్‌కు బదులు 12 శాతం మేరకు విధించాలన్నది.....ఈ మూడు అంశాలు ఈ బిల్లులో వున్నాయి. ఇది చాలా చిన్న బిల్లు . దీనిపై పెద్దగా డిస్కషన్ లేకుండా ఈ బిల్లును ఆమోదించాలని గౌరవ సభ్యులను కోరుతున్నాను.

శ్రీ పి.కేశవ్ః అధ్యక్షా, మంత్రి గారు చాలా చిన్న బిల్లు అంటున్నారు. మరోపక్క మంత్రిగారు ఆర్థిక శాఖా మాత్యులతో చర్చలు జరుపుతూ ప్రభుత్వ ఖజానాను నింపుకునేందుకు ఒక మార్గంగా ఇద్దరూ కూడబలుక్కొని ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టినట్లుంది. ఇది చిన్న వారికి, శ్రామిక వర్గానికి వ్యతిరేకంగా వుంది. ఒకవైపు మంత్రిగారేమో రు. 3 లక్షల 50 వేలకంటే తక్కువ ధర వున్న వాటిని కూడా లైఫ్ ట్యాక్స్ పరిధి క్రిందకు తెస్తూ మరో వైపు ఒక కారు కంటే ఎక్కువగా రెండవ కారు మరియు మూడవ కారు కొన్న వారికి రెండవ కారు నుంచి లైఫ్ ట్యాక్స్‌ను తొమ్మిది శాతం నుండి 12 శాతానికి పెంచుతున్నాము. రు. 3.50 లక్షల కంటే తక్కువ ధర వున్న వాటిని, మ్యాక్సి క్యాబ్స్ లాంటి వాటిని గవర్నమెంటు ఇచ్చే లోన్ల ద్వారా కొనుక్కొని స్వయం ఉపాధి పొందుతున్న నిరుద్యోగుల వంటి వారిని ప్రోత్సహించాల్సిందిపోయి దానిపై లైఫ్ ట్యాక్స్ పెంచితే ఎట్లా? ప్రభుత్వమిచ్చే రుణంతో రు. 3.50 లక్షలకు వాహనం కొన్న స్వయం ఉపాధి దారులకు మార్జిన్ మనీ క్రింద ఇవ్వాల్సిన దానిపై ఒకవైపు కోత పెడుతున్నారు.దాని వల్ల నిరుద్యోగులకు రుణం మంజూరు చేయడానికి బ్యాంకర్స్ జడుసుకుంటున్నారు. మరోవైపు మీరు లైఫ్ ట్యాక్స్ పెంచడం వల్ల లైఫ్ ట్యాక్స్ మొత్తం, అదేవిధంగా ఇన్సూరెన్స్ మొత్తం ఏ బ్యాంకులూ అప్పుగా ఇవ్వరు. రు. 3.50 లక్షల రుణంలో మార్జిన్ మనీ 30 శాతం అంటే దాదాపు లక్ష రూపాయలు, వాటిలో పది శాతం మరియు ఈ లైఫ్ ట్యాక్స్ కలిపి మొత్తం దాదాపు 20 శాతంవరకు నిరుద్యోగులు సొంతంగా తమ జేబు నుంచి భరించుకునే పరిస్థితి వస్తుంది. ఈ రోజున డబ్బున్న వారు రు. 3.50 లక్షలు అంతకన్నా తక్కువ ధర వున్న కార్లలో తిరగరు. నిరుద్యోగులు, స్వయం ఉపాధి దారులు మాత్రమే అలాంటి కార్లు కొనుక్కుంటారు. ఈ రోజున పోలీసు,రవాణా ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ మొదలైన ప్రభుత్వ యంత్రాంగం వున్నప్పటికీ దుర్వినియోగం జరుగుతున్నదని ట్రాఫిక్ మరియు పొల్యూషన్ సాకు చూపించి పేదవారిని, స్వయం ఉపాధి పొందుతున్న వారిని దెబ్బ తీసేవిధంగా ముఖ్యంగా యువతకు వ్యతిరేకంగా పోయే చర్యను ఈ ప్రభుత్వం ఈ బిల్లు ద్వారా తీసుకొని తమ ఖజాను నింపుకోవడానికి చేసే ప్రయత్నం తప్ప ఇందులో ఏ విధమైన సదుద్దేశం కనపడడం లేదు. అట్లాగే institutional vehicles పట్ల ఉదారంగా వుండాల్సిన అవసరముంది. ఎట్లా అంటే ఎడుగేకేషనల్ ఇన్‌స్టిట్యూషన్, రెలిజియస్ ఇన్‌స్టిట్యూషన్స్ మరియు ఎన్‌జీవోస్ లాంటి సోషల్ ఆర్గనైజేషన్స్ అదేవిధంగారిమోట్ ఏరియాస్‌లో టూరిజం క్రింద క్యాబ్స్, కార్స్ వంటి వాటి ద్వారా స్వయం ఉపాధి పొందుతున్న వారిని ప్రోత్సహించాల్సిన అవసరమున్నది. ఒకవైపు టూరిజం డెవలప్‌మెంట్ కోసం ప్రభుత్వం ప్రోత్సహించాల్సింది పోయి అలాంటి వారిని దెబ్బతీసే విధంగా ప్రభుత్వం ఈ బిల్లు తెస్తున్నది. ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ లాంటి వాహనాలపై భారం మోపడం వల్ల అది విద్యార్థుల మీద తద్వారా వారి తలిదండ్రుల మీద పడుతుంది. అట్లాగే వికలాంగులు ఉపయోగించుకునే చిన్నన్న వాహనాలుంటాయి. వీటన్నిటినీ పరిగణనలోకి తీసుకోకుండా మంత్రి గారు ఆర్థిక శాఖామాత్యులతో కలిసి కేవలం ప్రభుత్వ ఖజానాను పెంచడానికిఈ బిల్లు తెచ్చినట్లు కనపడుతుంది. ఇవ్వాళ లక్ష రూపాయల కారు వస్తుందని చెబుతున్నారు. అది గనక వస్తే సామాన్యుడు తన కుటుంబంతో కలిసి సరదాగా సినిమా చూసే

పరిస్థితి వస్తుందని మేం భావిస్తుంటే ప్రభుత్వం తెస్తున్న ఈ బిల్లు వల్ల ఇవ్వాళ సామాన్యుడు కారులో తిరిగే పరిస్థితి వుండదు. ఇవ్వాళ కేవలం శాసనసభలోని మనం మాత్రమే కార్లలో తిరగాలా సార్? సామాన్య ప్రజలు కారులో తిరగకూడదా? సామాన్యుడు కారులో తిరిగితే తప్పేమొచ్చింది?సామాన్యులను మీరు కారులో తిరగనివ్వరా? మీరు తెస్తున్న బిల్లు పెద్దలకు ప్రయోజనం చేకూరే విధంగా వుంది తప్ప పేద వారికి నష్టం జరిగే పరిస్థితి వుంది. మంత్రి గారు పేదల సంక్షేమం కోసం ఆత్మసాక్షిగా అలోచించి ఈ బిల్లును ప్రవేశపెట్టలేదు. అందువల్ల పేదల ప్రయోజనాలను దెబ్బ తీసే ఈ బిల్లును వెనక్కు తీసుకొని మేం చెప్పిన విధంగా పేదలకు ఉపయోగపడేలా తగిన సవరణలు చేసి ఈ బిల్లును ప్రవేశపెట్టాలని నేను డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డిః అధ్యక్షా, ఇది చాలా చిన్న బిల్లు అని మంత్రి గారు అన్నారు. కాని ఇది చిన్న బిల్లు కాదు. రు. 3.50 లక్షలకంటే తక్కువ ధర వున్న వాహనాలపై ట్యాక్స్ పెంచడం జరుగుతున్నది. మూడున్నర లక్షల కంటే తక్కువ ధర వున్న వాహనాలను కేవలం నిరుద్యోగులు, స్వయం ఉపాధి పొందేవారు, స్వచ్ఛంద సంస్థల వారు సర్వీస్ ఆర్గనైజేషన్స్ లాంటి వాళ్లు ఎక్కువగా వాడతారు. ఈ బిల్లు ఆమోదం పొందితే ప్రభుత్వానికి వచ్చే ఆదాయం కేవలం రు. 9 నుండి రు. 15 కోట్లు మాత్రమే. లక్ష కోట్ల రూపాయలకుపైగా వున్న బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఈ ప్రభుత్వానికి ఇది ఎంత మాత్రం చెప్పుకోదగిన మొత్తం కాదు. కేవలం రు. 15 కోట్ల ఆదాయం కోసం ఈ బిల్లు తీసుకురావడమనే ఇంత పెద్ద కార్యక్రమం తీసుకురానవసరం లేదు.

సా. 6.20

అందువల్ల చిన్నవాళ్లకు చాలా నష్టం జరుగుతుంది. వాళ్లు వాహనాలు కొనుక్కోలేని పరిస్థితి వస్తుంది కాబట్టి ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని మేము ప్రభుత్వాన్ని కోరుతున్నాం . అలాగే థాయిలాండ్, సింగ పూర్, హాంకాంగ్ దేశాలతో పోల్చుకుంటున్నారు. వాళ్లెక్కడ మనమెక్కడ సార్? ఆ దేశాల వాళ్లతో పోల్చుకుని మనం ఏదో మాట్లాడితే ఎలా? అక్కడ వున్న రోడ్లు వేరు, అక్కడ వున్న కండీషన్స్ వేరు, అక్కడ వున్న వాహ నాలు వేరు, ఆ వాహనాల కండీషన్ వేరు, అక్కడ మనుష్యులు వేరు, ఆ మనుష్యుల ఆరోగ్యం వేరు, ఆ సిటీలు వేరు, ఆ మనుష్యుల అందాలు వేరు, అక్కడ వున్న రోడ్ల అందాలు వేరు. కాబట్టి థాయిలాండ్, సింగపూర్, హాంకాంగ్ దేశాలతో పోల్చుకుని ఇక్కడ మనమేదో చేయడం సరైనది కాదు . రెండు, మూడు వాహనాలున్న పెద్ద వాళ్లు కూడా ఒకేసారి ఆమూడు వాహనాలలో ప్రయాణం చేస్తారా సార్? స్టేటస్ కోసం రెండు మూడు వాహనాలు కొంటారు, ఒక వాహనంలో మాత్రమే తిరుగుతారు. మూడు, నాలుగు వాహనాలలో ఒకేసారి, ఒకే టైములో ప్రయాణం చేయడం కుదిరే పని కాదు. ఆవిధంగా రెండో వాహనం కొన్న వాళ్ల మీద 9 శాతానికి బదులు 12 శాతం ట్యాక్స్ వేయాలని నిర్ణయించడం కూడా సరైనది కాదు. మంత్రిగారు ఏమి చెబుతున్నా రంటే, ఈవిధంగా వాహనాలు రావడం మూలంగా పొల్యూషన్ పెరుగుతోంది, ఈవిధంగా ఎక్కువ ట్యాక్స్ వేయడం వల్ల కంట్రోల్ అవుతుంది, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేయడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. ఆవి ధంగా ఎక్కువ ట్యాక్స్ విధించడం వల్ల మంత్రిగారు అనుకుంటున్నట్లుగా జరగదు. రోడ్లు విస్తరించడం వల్ల ట్రాఫిక్ కంట్రోల్ అవుతుంది, కావలసిన యంత్రాలు ఉపయోగించడం వల్ల పొల్యూషన్ తగ్గుతుందే తప్ప ఈ పన్నులు వేయడం వల్ల ట్రాఫిక్ సమస్య పరిష్కారం అవుతుంది , పొల్యూషన్ తగ్గుతుందని చెప్పడం ఏమాత్రం శాస్త్రీయంగా లేదు.

ట్రాన్స్‌పోర్టు రంగంలో పని చేసే కార్మికుల కష్టాల గురించి, వారి జీతభత్యాలగురించి, వారికి కావలసిన విశ్రాంతి భవనాల గురించి, వారి ఆరోగ్యం గురించి ,యాక్సిడెంట్ అయినపుడు కావలసిన ఇన్సూరెన్స్, ఇటు

వంటి కార్మికులకు సంబంధించిన సంక్షేమ విషయాలపై ఏమాత్రం శ్రద్ధ పెట్టడం లేదు. లక్షలాది మంది ఈరోజు ట్రాన్స్‌పోర్టు రంగంలో పని చేస్తున్నారు. అనేక యాక్సిడెంట్లు జరిగి చనిపోతున్నారు. వికలాంగులుగా తయారవుతున్నారు. వారి కుటుంబాలు మొత్తం రోడ్డున పడుతున్నాయి. కార్మికుల సంక్షేమం గురించి దయచేసి మంత్రిగారు, ప్రభుత్వం ఆలోచించి వారి సమస్యలను పరిష్కారం చేయడానికి ప్రయత్నించండి. ఈ చిన్న బిల్లు చిన్న వాళ్లకు నష్టం కలిగించే విధంగా వుంది కాబట్టి దయచేసి మీరు ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని చెబుతూ, ఈ బిల్లును మేము వ్యతిరేకిస్తున్నాం, గౌరవ మంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ చాడ వెంకటరెడ్డి : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ఈ బిల్లు గురించి చెబుతూ, చిన్న బిల్లు, పెద్దగా చర్చ అవసరం లేదు, దీన్ని ఆమోదిస్తే మంచిదనే అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రధానంగా ట్రాన్స్‌పోర్టుకు సంబంధించి మోటార్ క్యాబ్స్ ఎక్కువగా పని చేస్తున్న విషయం చెప్పనక్కర్లేదు. ఈరోజు నిరుద్యోగ యువకులు చాలా మంది వాటి మీద ఆధారపడి జీవనం గడుపుతున్నారు. ఆ విషయం మంత్రిగారికి, ప్రభుత్వానికి, అందరికీ తెలుసు, ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇంత వరకు ఏదైతే కొనసాగుతున్న సిస్టం వుందో, దాన్ని లైఫ్ ట్యాక్స్ కేటగిరి క్రిందకు తీసుకరావడం వల్ల కొన్ని సాధకబాధకాలున్నాయి. వాటిని కొంత పరిశీలిస్తామని మంత్రిగారు చెప్పారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ రీరిజిస్ట్రేషన్ చేసుకుంటే పన్ను సంవత్సరానికి ఒకసారి విధించే చట్టాలు కూడా వున్నాయి. అయితే మూడు మాసాలకు ఒకసారి రూ. 330 లు వాహన పన్నును విధించడం జరుగుతుందని మంత్రిగారు చెబుతున్నారు. దీని విషయంలో కొత్త ఆలోచన వచ్చింది. జీవిత కాలపు పన్ను క్రింద తీసుకొస్తామనే ఆలోచన వచ్చింది, దానిపై మరింత లోతుగా అధ్యయనం చేస్తే బాగుంటుందని నా అభిప్రాయం . ఈ రాష్ట్రంలో నిరుద్యోగ యువకులు ఎలాంటి ఉద్యోగాలు లేకుండా నిరాశలో వున్నారు. వారికి సంబంధించిన అంశాలు ఆలోచన చేయాలి. రోడ్ల పై రద్దీ బాగా పెరుగుతోంది, ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతోంది కాబట్టి వాహనాల సంఖ్యను నియంత్రించడానికి థాయిలాండ్, సింగపూర్, హాంకాంగ్ దేశాల మాదిరిగా మనం కూడా ఇక్కడ ఒక వావానం కంటె ఎక్కువ వాహనాలు కొనుగోలు చేస్తే, సదరు ఎక్కువ వాహనాల మీద అధిక ట్యాక్స్ విధిస్తే ఎక్కువ వావానాలు కొనుగోలు చేయడానికి సంశయిస్తారు, తగ్గించుకునే ఆలోచన చేస్తారని మంత్రిగారు చెబుతున్నారు. ఒక వాహనం కంటె ఎక్కువ వాహనాలుంటే ఎక్కువగా వున్న వాహనాలకు తొమ్మిది శాతానికి బదులు పన్నెండు శాతాన్ని ట్యాక్స్ విధిస్తాం, అప్పుడు వాహనాలు కొనుక్కోవడం తగ్గుతుందని చెబుతున్నారు. కొనుక్కునే వాళ్లు ఎలాగైనా కొనుక్కుంటారు. అయితే ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని ఈ బిల్లులో పొందుపరచడం జరిగింది. నా అభిప్రాయం ఏమంటే, వాహనాల సంఖ్య పెరుగుతోంది, ఎవ్వరూ తగ్గించుకునే పరిస్థితి లేదు. అయితే రోడ్లు విస్తరణ చేయాలి . జనాభా పెరుగుతూ వుంది. అవసరాలు పెరుగుతున్నాయి, గతంలో కంటె ఇప్పుడు చాలా మార్పులు వచ్చాయి. రవాణా సౌకర్యాలు పెరిగిన పరిస్థితిని నేను చెప్పనక్కర్లేదు. రవాణా సౌకర్యాలు మెరుగైన పరిస్థితుల్లో వున్నాయి కాబట్టి దీనికి సంబంధించి ప్రభుత్వం కొంత ఆలోచన చేస్తే బాగుంటుంది. ఎందుకంటే ట్యాక్సులు పెంచి, జీవిత కాలపు ట్యాక్సులు వేసి తద్వారా రూ. 9 కోట్లు, లేకుంటే ఇంకొక రూ. 3 కోట్లు, మరొక రూ. 3 కోట్లు ఈ రకంగా రూ. 15 కోట్ల ఆదాయం వస్తే ప్రభుత్వ ఖజానా నిండుతుందన్నది కాదు. సమస్య ఏమంటే ఈ ట్యాక్సుల ద్వారా నిరుద్యోగులైన యువకులకు భారం కాకుండా చూస్తే మంచిదని, ఈ బిల్లుపై పునరాలోచించి చర్చిస్తే బాగుంటుందని సిపిఐ పార్టీ తరపున తమరి ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను.

శ్రీ యస్. ఉదయభాను (జగ్గయ్యపేట) : సార్, ఇది మోటార్ వెహికిల్ లైఫ్ ట్యాక్స్‌కు సంబంధించిన బిల్లు . రూ. 3.50 లక్షల లోపు విలువ గల లైట్ మోటార్ వెహికిల్స్ కొన్నపుడు, వాటి లైఫ్ ట్యాక్స్‌కు సంబంధించి ప్రత్యేకంగా ఈరోజు అమెండ్‌మెంటు తీసుకరావడం జరిగింది. వెహికిల్‌ను సెల్ఫ్ ఎంప్లాయి మెంటు క్రింద కొన్నా, లేక ఇండివిడ్యువల్ ఓనర్ క్రింద కొన్నా మూడు మాసాలకు ఒకసారి (క్వార్టర్ ట్యాక్స్) లైఫ్ ట్యాక్స్‌ను కట్టాలి. అయితే చాలా మంది ఓనర్స్ సెల్ఫ్ ఎప్లాయిమెంట్ క్రింద కొన్నా, లేక చిన్నచిన్న కార్మి కులు కొన్నా వాళ్లు ఈ ట్యాక్స్‌ను రెగ్యులర్‌గా కట్టడం లేదు. దాని మూలంగా ఏదైనా యాక్సిడెంట్ అయిన పుడు ఆ వెహికిల్ ఇన్సూరెన్స్ క్లెయిమ్ వారికి రాకపోవడం, అనేక కష్టాలు పడడం, ఆ ఫైనాన్స్ కంపెనీ సదరు వెహికిల్‌ను సీజ్ చేయడం వల్ల ఇండివిడ్యువల్ ఓనర్స్ నష్టపోతున్నారు. ఆవిధంగా జరగకుండా వుండాలనే ఈ బిల్లు ద్వారా అమెండ్‌మెంటు తీసుకొస్తున్నారు. ముందు కొంత భారమైనా తొమ్మిది శాతం వున్న లైఫ్ ట్యాక్స్ ఒకేసారి కట్టడం వల్ల లాంగ్ రన్‌లో వెహికిల్ ఓనర్‌కు చాలా ఉపయోగకరంగా వుంటుంది. ఏదైనా యాక్సిడెంట్ జరిగినపుడు నష్టం లేకుండా వుంటుందన్నది నా ఉద్దేశ్యం . కాబట్టి ఈ బిల్లును కంపల్సరీగా పాస్ చేయడానికి అందరూ సహకరించాలని కోరుతున్నాను. దీని వల్ల ప్రభుత్వానికి కలిగే లాభం కన్నా వెహికిల్ కొనుగోలుదారునికి ఎక్కువ సేఫ్టీ ఉంటుంది. వారి పెట్టుబడికి ఎటువంటి ధోకా ఉండదు. అలాగే కంపెనీలకు కూడా నష్టం లేదు. బహుళ జాతి కంపెనీలు, ఫర్మ్స్ సెకండ్ వెహికిల్ కొన్నపుడు 9 శాతానికి బదులు 12 శాతం లైఫ్ ట్యాక్స్ కట్టడంలో వారికి భారం ఉండదు. పైగా సెకండ్ వెహికిల్, థర్డ్ వెహికిల్ కొన్నపుడు మ్యాన్యు ఫ్యాక్చరింగ్ కంపెనీలు కొంత డిస్కౌంట్ ఇస్తున్నాయి. ఆవిధంగా వాహనాలను తయారు చేసే కంపెనీలు కొను గోలుదారులకు డిస్కౌంట్ ఇస్తున్నాయి కాబట్టి రెండు, మూడు శాతం అధికంగా ట్యాక్స్ కట్టడంలో వెహికిల్ రిజిస్ట్రేషన్ చేయించుకునే వాళ్లకు, కొనే వాళ్లకు ఇబ్బందేమీ లేదు. మ్యాన్యుఫ్యాక్చరర్స్‌లో కూడా పోటీ ఎక్కువగా ఉంటోంది, స్టార్ కంపెనీలు ఎక్కువగా వున్నాయి , కాబట్టి సెకండ్ వెహికిల్ కొన్నపుడు కొంత బెని ఫిట్ ఇస్తున్నారు . ఒక్కొక్కసారి మ్యాన్యుఫ్యాక్చరర్సే ట్యాక్స్ కడుతున్నారు కాబట్టి దీని వల్ల ఎవ్వరికి భారం ఉండదు. సెకండ్ వెహికిల్ , థర్డ్ వెహికిల్ కొనమని ఈరోజు ప్రభుత్వం ఎవ్వరినీ ప్రోత్సహించడం లేదు. ఎందుకంటే మనకున్న రహదార్లు తెలుసు, పొల్యూషన్ సమస్య తెలుసు కాబట్టి . లిమిటెడ్‌గానే వెహికిల్స్‌ను వాడమని ప్రభుత్వం చెబుతోంది. కాబట్టి లైఫ్ ట్యాక్స్ ఉండడంవల్ల వెహికిల్ ఓనర్‌కే ఎక్కువ లాభం కలుగు తుందని నా అభిప్రాయం . కాబట్టి ఈ బిల్లును పాస్ చేయవలసిందిగా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

సా. 6.30

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, ఈ బిల్లు ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడుతుందో చెప్పలేదు. ఎంతసేపూ ఆదాయాన్ని ఏ విధంగా పెంచుకోవాలి అని చూస్తున్నారు. ఈ బిల్లు ద్వారా ప్రజలకు లాభం చేకూరుతుందని అనుకోవడంలేదు. కొత్త వాహనాలకు రిజిస్ట్రేషన్ సమయంలో 12 శాతం ట్యాక్స్ వేస్తామని చెప్పారు. వాహనం ఇదివరికే రిజిస్టర్ చేయబడినచో, రిజిస్టర్ అయిన మాసం నుండి దాని వయస్సు రెండు సంవత్సరాలు అయితే 11 శాతం, మూడు సంవత్సరాలైతే 10 శాతం ట్యాక్స్ అని అంటున్నారు. ఒకసారి ఒక వ్యక్తి లైఫ్ ట్యాక్స్ కడతాడు. అతని దగ్గర నుండి మళ్లీ వాహనాన్ని ఎవరైనా కొంటారు అప్పుడు పేరు మార్చుకుంటూ ఇతను రిజిస్ట్రేషన్ చేయించుకుంటారు. అప్పుడు ఈ రకంగా ట్యాక్స్ వసూలు చేస్తారా లేక ఈ చట్టం అమలులోకి రాక మునుపు ఉన్నటువంటి వెహికిల్స్‌కి ట్యాక్స్ వేస్తారా అనేది క్లారిఫై చెయ్యాలి?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: అధ్యక్షా, అదర్ స్టేట్ వెహికిల్స్ రీరిజిస్ట్రేషన్‌కి ఈ స్టేట్‌కి వచ్చినప్పుడు ఇది అప్లై అవుతుంది. ఈ స్టేట్‌లో ఉన్నటువంటి వెహికిల్స్‌కి ఇది అప్లై కాదు.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, రెండు వెహికిల్స్, మూడు వెహికిల్స్ ఉంటే 9 శాతం నుండి 12 శాతానికి ట్యాక్స్ పెంచాలని ప్రతిపాదించారు. ఇది చాలా అన్యాయం. రెండు వెహికిల్స్ ఉన్న వారు చాలా మంది ఉన్నారు. ఈ రకంగా పెంచడం అనేది అన్యాయం. ఇది సమర్థనీయం కాదు. రెండు వెహికిల్స్ ఉన్నా రోడ్డు మీద ఒక వెహికిల్‌లోనే ప్రయాణం చేస్తాడు. ఒక వ్యక్తి రెండు వెహికిల్స్ నడపలేడు. ఆ కారులో ఒక కాలు, ఈ కారులో ఒక కాలు వెయ్యలేడు. ఈ బిల్లులో క్లారిటీ లేదు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, కేశవ్ గారు మాట్లాడుతూ కాలేజ్ బస్సుల మీద, ఇతరత్రా వాటి మీద భారం వేస్తున్నారని అన్నారు. వారు బిల్లును సరిగ్గా చూసి ఉండరు. Not exceeding 10%. కాలేజీ ప్రిన్సిపాల్ లేక సెక్రటరీ, ఆ కాలేజీ పేరు మీద కొనుకున్న పర్సనల్ వెహికిల్‌కి 12 శాతం ట్యాక్స్ తప్ప కాలేజీ బస్సుల మీద ట్యాక్స్ వెయ్యడం లేదు. నాన్ ప్రాఫిటబుల్ ఆర్గనైజేషన్స్‌కి సంబంధించి ఫైనాన్షియల్ సపోర్ట్ లేకుండా ఉన్నటువంటి వెహికిల్స్‌కి టైం టు టైం ట్యాక్స్ ఎగ్జెంప్షన్ ఇస్తున్నాము. పేద వాడు వాడుతున్నటువంటి వెహికిల్స్‌కి లైఫ్ ట్యాక్స్ వేయడం లేదు. సెకెండ్ వెహికిల్ ఎవరు కొంటారు ఇప్పుడు? సెకెండ్ వెహికిల్‌కి 12 పర్సెంట్ ట్యాక్స్ ఉంటుంది. మనకున్నటువంటి రోడ్ల పరిస్థితి బాగాలేదు. ఇప్పటికే 70 లక్షల వెహికిల్స్ అయ్యాయి. ఈ 5 ఏళ్లలో అబనార్మల్‌గా వెహికిల్స్ ఇంక్రీజ్ అయ్యాయి. రోడ్ వైడెనింగ్ అయ్యే పరిస్థితి లేదు. ఎన్ని ఎక్కువ వెహికిల్స్ కొంటే అంత ట్యాక్స్ ప్రభుత్వానికి వస్తుంది. లైఫ్ ట్యాక్స్ అనగానే భారం పడుతుందని అనుకోవడం కరెక్ట్ కాదు. లైఫ్ ట్యాక్స్ సిస్టిమ్ ఆ ప్రభుత్వం పెట్టిందే ! మేము పెట్టింది కాదు. వాళ్లే ఆ సిస్టమ్‌ను ఇంట్రొడ్యూస్ చేశారు.

శ్రీ పి. కేశవ్ : అధ్యక్షా, నేను అడిగేది ఒక్కటే. గత ప్రభుత్వం లైఫ్ ట్యాక్స్ పెట్టిందని అన్నారు. గత ప్రభుత్వం లైఫ్ ట్యాక్స్ ఇంట్రొడ్యూస్ చేసింది ప్రైవేట్ వెహికిల్స్‌కి, డబ్బు ఉన్నవా రికి, పెద్ద వారికి సార్. ట్యాక్సీ నడుపుకుంటున్న వారికి లైఫ్ ట్యాక్స్ లేదు. వారు మూడు వందల రూపాయలు మూడు నెలలకు కట్టేవారు. లైఫ్ ట్యాక్స్ కట్టడం వల్ల రేపు ఏదైనా జరిగితే వాళ్లకు భద్రత ఉంటుందని ఉదయభాను గారు చెప్పారు. వారితో నేను ఏకీభవిస్తున్నాను. ప్రభుత్వాని concern ఉంటే 9 శాతం నుండి 1 శాతానికి ట్యాక్స్‌ను దించమనండి. ప్రభుత్వ చిత్తశుద్ధిని మేము అంగీకరిస్తాము. రాజీవ్ గాంధి గారి పేరుతో ఈ ప్రభుత్వం అన్ని కార్యక్రమాలను చేస్తుంది. రాజీవ్ గాంధి గారు ఏ విధమైన కలలు కన్నారు? సామాన్యుడికి కారు ఉండాలని ఆయన కలలు కన్నారు. ప్రైవేట్ ఇండస్ట్రియలిస్ట్స్ వచ్చి ధరలు తగ్గించి లక్ష రూపాయలకు కారు తెస్తుంటే, ముప్పై అయిదు వేల రూపాయలు ట్యాక్స్ రూపంలో ఈ ప్రభుత్వం పేద వాడి నుండి వసూలు చేస్తున్నారు. మళ్లీ పేదవాడి గురించి మాట్లాడే హక్కు ఈ ప్రభుత్వానికి ఎక్కడ ఉంది? గ్రామీణ యువకులకు, పట్టణ యువకులకు ఉపాధి అవకాశాలన్నారు. ఈ ఆటోలు, ఫోర్ వీలర్ వెహికిల్స్ వచ్చాయి, వాటి నుండి గురించి మాట్లాడమంటే మంత్రి గారు కన్వీనియెంట్‌గా ఎస్కేప్ అవుతున్నారు. అది చెప్పిన తరువాత మా స్టాండ్ మారుతుందేమో చూస్తాము.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, అనేక అంశాలు సభ్యులు చెప్పారు, మంత్రి గారు కూడా వివరించారు. ప్రత్యేక అంశం ఏమిటంటే, వెహికిల్స్ పెరగడం వల్ల రోడ్డు రద్దీ పెరుగుతుంది. దానిని ప్రివెంట్ చెయ్యడం కోసం, రెండవ వెహికిల్ కొన్నవాడికి అదనపు ట్యాక్స్ వేస్తున్నామని చెబుతున్నారు. ఇది మంచిదే. ట్యాక్స్ వసూలు ఒక్కటే సరిపోదు. రోడ్డు వైడెనింగ్‌కి మీరేమో అనేక ఇబ్బందులున్నాయని చెబుతున్నారు. ట్యాక్స్

పేయర్ నుండి ట్యాక్స్ వసూలు చేస్తారు. ట్యాక్స్ పేయర్ ఫెసిలిటీస్ ఏమున్నాయో చూస్తాడు. అది జనరల్ రూల్. మీరు ఏ విధమైన సౌకర్యాలు ఇస్తున్నారు? యాక్సిడెంట్స్ అయితే, ట్రాన్స్‌పోర్ట్ వారికి అర్ అండ్ బి వారికి ఇద్దరికీ సంబంధం ఉంటుంది. జాయింట్ మెజర్స్ తీసుకోవలసిన బాధ్యత వారి పై ఉంది. అది జరగకపోవడం వల్ల యాక్సిడెంట్స్ పెరిగిపోతున్నాయి. వెహికిల్స్ తగ్గించినంత మాత్రాన రద్దీ తగ్గుతుంది, సేఫ్ జర్నీ ఉంటుందని అనుకోకండి . మీ వాళ్లు co-ordinate చేయడం లేదు. తాగిన వాడే కడతాడు తాళ్ల పన్ను అన్నట్లు ఉంది. మీరు రద్దీ తగ్గించడానికి ట్యాక్స్ పెంచుతున్నారు. మీ డిపార్ట్‌మెంట్, రోడ్స్ అండ్ బిల్డింగ్స్ డిపార్ట్‌మెంట్, పోలీస్ డిపార్ట్‌మెంట్ ఈ మూడు డిపార్ట్‌మెంట్స్ co-ordinate చేసుకొని యాక్సిడెంట్స్‌ను కర్బ్ చెయ్యడానికి, సేఫ్ జర్నీ కోసం తగినటువంటి చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : ఆటోలకు ఆల్‌రెడీ లైఫ్ ట్యాక్స్ ఉంది. దానిని పెంచడం లేదు. ఫోర్ వీలర్ ఆటోస్‌కి లైఫ్ ట్యాక్స్ 9 పర్సెంట్ ఉంది. అది వాళ్లు పెట్టిందే, మేము పెట్టింది కాదు. ఫస్ట్ వెహికిల్‌కి 9 శాతం ట్యాక్స్ ఉంటుంది. సెకెండ్ వెహికిల్‌కి 12 శాతం ట్యాక్స్ చేస్తామన్నాము.

సా.6.40

గత ప్రభుత్వం విధిరించిన తొమ్మిది శాతం పన్నులో ఏమాత్రం మార్పు లేదు. మూడు లక్షల పదిహేను వేల రూపాయల లోపు ఉన్న క్యాబ్స్ వాహనాలకు జీవితపన్ను లేదు. కొత్తగా మేం చేసింది ఏమీ లేదు. కానీ క్యాబ్స్ గురించి సవరణ తీసుకొచ్చాం. గౌరవసభ్యులు అడిగిన వాటికి సమాధానం చెప్పాను. నోముల నర్సింహయ్యగారు రోడ్డు భద్రత గురించి చెప్పారు. ఈ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు భారతదేశంలో ఏ రాష్ట్రమూ తీసుకోవడం లేదు. గత సంవత్సరం యూజర్ ఛార్జీల కింద మోటారు వాహనదారులనుంచి వసూలుచేసిన మొత్తం నుంచి పది కోట్ల రూపాయలు రోడ్డు భద్రతకు కేటాయించాం. అది గాక రవాణా శాఖ రోడు భద్రతకు అనేక చర్యలు తీసుకొంటున్నాం. రోడ్లు భవనాల శాఖ కూడా అనేక చర్యలు తీసుకుంటున్నది. రోడ్డు భద్రత గురించి ఒక కమిటీ కూడా ఉంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ఒక కమిటీ ఉంది. రవాణా శాఖామంత్రి అధ్యక్షతన ఒక కమిటీ కూడా ఉంది. ఈ కమిటీలో వైద్య, ఆరోగ్య శాఖ, పోలీసు, రోడ్లు, భవనాల శాఖలన్నింటి నుంచి సంబంధిత అధికారులు సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ ప్రతి ఆరు నెలలకు ఒకసారి సమావేశమై రోడ్డు భద్రతకు కావాలసిన తగు చర్యలు తీసుకొంటుందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తూ, ఈ బిల్లును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

CHAIRMAN: The question is:

" That this House disapproves the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Ordinance, 2008 (A.P. Ordinance No.1 of 2008) promulgated by the Governor on 2nd January, 2008. "

(PAUSE)

The Statutory Resolution was lost.

CHAIRMAN: The question is:

" That the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 2008 be taken into consideration. "

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**<u>Clauses 2-5, Clause 1, Enacting Formula, Long Title:</u>**

CHAIRMAN: The question is:

" That Clauses 2-5, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill. "

(PAUSE)

The motion was carried and the Clauses 2-5, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI KANNA LAKSHMINARAYANA: Chairman sir, I beg to move:

" That the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 2008 (L.A. Bill No.11/2008) be passed. "

CHAIRMAN: Motion moved. The question is:

" That the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 2008 (L.A. Bill No.11/2008) be passed. "

(PAUSE)

The motion was carried and the Bill was passed.

CHAIRMAN: As requested by the Hon'ble Members, L.A. Bill Nos.5,6,9, 8 & 10 కలిపి తీసుకుందాం. L.A. Bill No.7 విడిగా తీసుకుందాం.

## 5. 2008, ఆంధ్రప్రదేశ్ నగరపాలక సంస్థల (సవరణ) బిల్లు (2008/ఎల్.ఎ.బిల్లు.నెం.5) (ఆమోదించబడినది)

SRI KONERU RANGA RAO: Chairman sir, I beg to move:

"That the Andhra Pradesh Municipal Corporations (Amendment) Bill, 2008 (L.A. Bill No.5 of 2008) be taken into consideration."

CHAIRMAN: Motion moved.

## 6. 2008, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (సవరణ) బిల్లు (2008/ఎల్.ఎ.బిల్లు.నెం.6 ) (ఆమోదించబడినది)

SRI KONERU RANGA RAO: Chairman sir, I beg to move:

" That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2008 (L.A. Bill No. 6 of 2008) be taken into consideration. "

CHAIRMAN: Motion moved.

## చట్టబద్ద తీర్మానము

**2. 2007, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాలు, పట్టణ ప్రాంతాల (అభివృద్ధి)(సవరణ) ఆర్డినెన్సు (2008/ ఆర్డినెన్సు నెం.15) (నిరాకరించబడినది)**

SRI M.A. GAFOOR: Chairman sir, I beg to move:

" That this House disapproves the Andhra Pradesh Municipal Laws and Urban Areas (Development) (Amendment) Ordinance, 2007 (A.P. Ordinance No.15 of 2007) promulgated by the Governor on 14th December, 2007. "

CHAIRMAN: Statutory Resolution moved.

## ప్రభుత్వ బిల్లులు

**7. 2007, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాలు, పట్టణ ప్రాంతాల (అభివృద్ధి)(సవరణ) బిల్లు (2008/ ఎల్.ఎ.బిల్లు నెం.9) (ఆమోదించబడినది)**

SRI KONERU RANGA RAO: Chairman sir, I beg to move:

" That the Andhra Pradesh Municipal Laws and Urban Areas (Development) (Amendment) Bill, 2008 (L.A. Bill No. 9 of 2008) be taken into consideration. "

CHAIRMAN: Motion moved.

**8. 2008, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (మూడవ సవరణ) బిల్లు (2008/ఎల్.ఎ.బిల్లు నెం.8 ) (ఆమోదించబడినది)**

SRI KONERU RANGA RAO: Chairman sir, I beg to move:

" That the Andhra Pradesh Municipal Laws (Third Amendment) Bill, 2008 (L.A. Bill No.8 of 2008) be taken into consideration. "

CHAIRMAN: Motion moved.

**9. 2008, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాలు, ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంతాల (అభివృద్ధి)(రెండవ సవరణ) బిల్లు (2008/ఎల్.ఎ.బిల్లు నెం.10 ) (ఆమోదించబడినది)**

SRI KONERU RANGA RAO: Chairman sir, I beg to move:

" That the Andhra Pradesh Municipal Laws and Andhra Pradesh Urban Areas (Development (Second Amendment) Bill, 2008 (L.A. Bill No.10 of 2008) be taken into consideration. "

CHAIRMAN: Motion moved. Minister Garu, now you kindly explain the aims and objects of all these Bills in brief.

శ్రీ కోనేరు రంగారావుః అధ్యక్షా, ఎల్.ఏ బిల్ నం.5 చాలా చిన్నది. ప్రస్తుతమున్న ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టం నిబంధనల ప్రకారం 2005వ సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో 14 మేయర్ల పదవులలో షెడ్యూల్డు కులాలకు ఒకటి, వెనుకబడిన తరగతులకు ఐదు, మహిళలకు మూడు, ఇతరులకు ఐదు కేటాయించడం జరిగింది. కానీ ఇందులో షెడ్యూల్డు తరగతులకు ఒక్క పదవి కూడా కేటాయించలేదు. తదుపరి తిరుపతి మున్సిపల్ కార్పోరేషన్ ఏర్పాటుచేయడం వల్ల రాష్ట్రంలో మున్సిపల్ కార్పోరేషన్ల సంఖ్య 14 నుంచి 15కు పెరిగింది. ఈ పదిహేను కార్పోరేషన్లలో షెడ్యూల్డు తెగల జనాభా ప్రాతిపదికన మున్సిపల్ కార్పోరేషన్ మొత్తం జనాభా 1.16 శాతం ఉంది. దీని ప్రకారం వారికి కూడా ఒక పదవి కేటాయిస్తే బాగుంటుందనే ఉద్దేశంతో ఈ రిజర్వేషన్ చట్టం తీసుకరావడం జరిగింది. పై పరిస్థితుల దృష్ట్యా షెడ్యూల్డు తెగల జనాభా అవసరమైన దానికనా తక్కువగా ఉన్నా, వారికి కనీసం ఒక్క మేయర్ పదవి అయినా రిజర్వ్ చేయాలని ప్రభుత్వం భావించింది. పైన తెలిపిన నిర్ణయం అమలుచేయడానికి ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టాన్ని సవరించాలని ప్రతిపాదించడమైనది. తదనుసారంగా రాష్ట్ర శాసనసభ సమావేశంలో లేనందున గవర్నర్‌గారితో ఆర్డినెన్స్ జారీచేయించడం జరిగింది. అందుచేత పై ఆర్డినెన్స్ స్థానే ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. కావున దీనిని ఆమోదించవలసిందిగా గౌరవసభ్యులను కోరుతున్నాను.

అధ్యక్షా, ఎల్.ఏ బిల్లు నం .6కు సంబంధించి సూక్ష్మంగా వివరిస్తాను. 31.1.2008కన్నా ముందున్న మునిసిపల్ చట్టం ప్రకారం మున్సిపల్ కార్పోరేషన్లలో మేయర్ లేదా మెంబర్లు, మున్సిపాలిటీలలో ఛైర్ పర్సన్లు లేదా మెంబర్లు పదవీ బాధ్యతలు స్వీకరించక ముందు ప్రమాణస్వీకారం చేయవలసి ఉంది. మున్సిపల్ చట్టాన్ని 6.8.2005లో సవరించక ముందు మేయర్ లేదా ఛైర్‌పర్సన్‌ల ఎన్నికకు ప్రత్యక్ష ఎన్నికలు ఉన్నందున మున్సిపల్ చట్టంలో పైన తెలిపిన ప్రొవిజన్స్ ఏర్పాటుచేయడం జరిగింది. తదుపరి 2005వ సంవత్సరంలో చట్టం 29 ద్వారా మేయర్ లేదా ఛైర్‌పర్సన్ పదవులకు పరోక్ష ఎన్నికలద్వారా ఎన్నుకొనుటకు వీలు కల్పించడం జరిగింది. కానీ ఇంతకు ముందున్న ప్రొవిజన్స్ అనగా ప్రత్యక్షంగా ఎన్నుకొనుటకు మేయర్ లేదా ఛైర్‌పర్సన్ ప్రమాణం చేయడానికి సంబంధించిన నిబంధనలు సవరించడం జరగలేదు. కానీ మున్సిపల్ చట్టంలో పమాణ స్వీకారం చేయు విషయంలో మేయర్ మరియు ఛైర్‌పర్సన్ పదవులను సవరించిన సెక్షన్లలో అనగా హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్ చట్టం 1955 లోని సెక్షన్ 673-ఏ మరియు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ చట్టం 1965లోని సెక్షన్ 386లో ఉన్న మేయర్ మరియు ఛైర్‌పర్సన్ల పదాలను తొలగించడానికి నిర్ణయించడం జరిగింది. అప్పుడు రాష్ట్ర శాసనసభ సమావేశంలో లేనందున, రాష్ట్ర గవర్నర్‌గారు మున్సిపల్ చట్టానికి ఆర్డినెన్స్‌ను 31.1.2008న జారీ చేసియున్నారు. సదరు ఆర్డినెన్స్ స్థానే ఈ బిల్లు ప్రవేశపెట్టడం జరిగింది. గౌరవసభ్యులు ఈ బిల్లును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

సా.6.50

L.A.Bill No.9 of 2008 కి సంబంధించి ః

హైదరాబాదు పురపాలక కార్పోరేషన్ల చట్టము, 1955 లోని షెడ్యూల్ యు మరియు వి లలో సదరు చట్టములోని నిబంధనలను ఉల్లంఘించినందుకు రు.5/- నుండి రూ.1000/- ల వరకు జరిమానాలు విధించుటకు సాధ్యపడుతుంది. కానీ ఉల్లంఘనలు క్రమబద్ధీకరించడం గానీ మాఫీ చేయడం గానీ కుదరదు. షెడ్యూల్ యు లో జరిమానాల రేట్లు 50 సంవత్సరాల క్రితం నిర్ణయించిన వనియూ, అవి ఏ మాత్రం కఠినంగా లేవనియూ గౌరవనీయమైన ఉన్నత న్యాయస్థానం 2-2-2006 వ తేదీ గల రిట్ అపీల్ నెం.2130/2005 లో అభిప్రాయ పడింది. ఇకనైనా సదరు షెడ్యూల్ యు ను సవరించాలని భవన నిర్మాణ నిబంధనలను ఉల్లంఘించిన వారికి గణనీయమైన జరిమానాలు విధించాలని గౌరవ ఉన్నత న్యాయస్థానం సూచించింది. సదరు ఉన్నత న్యాయస్థానం ఆదేశాలను పురస్కరించుకొని హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టము, 1955 యొక్క షెడ్యూల్ యు ని మరియు ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టము, 1994 ను మరియు ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఏరియాస్ డెవలప్‌మెంట్ యాక్ట్, 1975 లోని సెక్షన్ 46 కు చేయవలసిన సవరణలను సూచించుటకు ప్రభుత్వం జి.వో.ఆర్.టి.నెం.177 ఎం.ఏ. & యు.డి. తేదీ 18.02.2006 లో ఒక ఉన్నత స్థాయి నిపుణుల కమిటీ నొకదానిని ఏర్పాటు చేసింది. ఉన్నత స్థాయి నిపుణుల కమిటీ 17.05.2006 వ తేదీన ఒక నివేదిక ఇవ్వగా, ప్రభుత్వం దాన్ని పరిశీలించినది. ప్రస్తుతం ఉన్న భవనములు మరియు లేఅవుట్లు కాంపౌండింగ్ ఆఫ్ వయొలేషన్లకు సంబంధించి తీసుకోవాల్సిన తదుపరి చర్యల గురించి సూచనలేవీ సదరు నివేదికలో లేవని గమనించిన ప్రభుత్వం ఆ విషయాన్ని ఇంకా లోతుగా పరిశీలించి నివేదిక సమర్పించాలని తదనంతరం కమిటీ తన నివేదికను తేదీ 2.7.2006 న ప్రభుత్వానికి సమర్పించగా ప్రభుత్వం దాన్ని గౌరవ ఉన్నత న్యాయస్థానానికి సమర్పించింది. గౌరవ ఉన్నత న్యాయస్థానం వారు 23.7.2006 తేదీ గల ఉత్తర్వుల్లో మొదట మరియు రెండవ నివేదికల్లో సూచించిన జరిమానాలు చాలా తక్కువనియూ మరియు అనధికార కట్టడాలు మరియు మంజూరైన ప్లానుకు విరుద్ధంగా నిర్మిస్తున్న భవన నిర్మాణాలను అరికట్టేందుకు, అత్యధిక మొత్తంలో జరిమానాలు విధించుటకు నిబంధనలు చేయడం ప్రభుత్వానికి తప్పనిసరని అభిప్రాయ పడింది మరియు సంబంధిత స్టాట్యుటరీ ప్రొవిజన్లు సవరించు సమయంలో భవన నిర్మాణాల నియంత్రణకు దోహదపడే మున్సిపల్ యాక్టు మరియు అటువంటి ఇతర స్టాట్యూట్స్‌లోనూ కాంపౌండింగ్ ఆఫ్ వయొలెన్స్ సంబంధించిన నిబంధనలను తొలగిస్తే ప్రభుత్వం ప్రశంసాపాత్రమవుతుందని ఉన్నత న్యాయస్థానం భావించింది. అలా చేయుట ద్వారా అనధికార మరియు అక్రమ కట్టడాల బెడదను అరికట్టడం సాధ్యపడుతుంది. అట్టి అనధికార మరియు అక్రమ కట్టడాలను నిర్మించుటకు అపరాధంగా cognizable offence గా భావించి సదరు కేసులను విచారించుటకు ప్రత్యేక న్యాయస్థానములను ఏర్పాటు చేయాలని ఉన్నత న్యాయస్థానం భావించింది. గౌరవ ఉన్నత న్యాయస్థానం అభిప్రాయాల ఆధారంగా ఉన్నత స్థాయి కమిటీ తన రివైజ్డ్ రికమెండేషన్లను సవరించి, సిఫారసులను ప్రభుత్వానికి సమర్పించింది.

ఉన్నత స్థాయి కమిటీ ఉల్లంఘనలు గణనీయంగా ఉన్న కొన్ని కేసుల్లో భవన నిర్మాణ ప్రాంతం దాని వినియోగ స్వభావం మొదలైనవి పరిగణనలోకి తీసుకొని భూమి విలువలో కొంత శాతం జరిమానాగా విధించుట ద్వారా, జరిమానా గణనీయంగా పెరిగి చాలా వరకు అక్రమ కట్టడాలను నిరోధించుటకు తోడ్పడుతుందని సూచించింది. ఉన్నత స్థాయి కమిటీ తన రెండవ నివేదికలో బిల్డింగు రూల్స్, జోనల్ రెగ్యులేషన్స్ ఉల్లంఘించి, నిర్మించిన ప్రస్తుత భవనాలకు జరిమానా విధించుటకు ప్రస్తుతం ఉన్న లెజిస్లేషన్సు కొన్ని సవరణలను మరియు

వివిధ జరిమానా రేట్లను సూచించింది. పైసూచనలకు అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయించిన ప్రోసీజర్ ప్రకారం అక్రమ కట్టడాలను, అతిక్రమణలను **one time major** గా జరిమానా విధించుటకు అందరి మునిసిపల్ కమీషనర్లకు, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్ ఛైర్మన్లకు అధికారం ఇస్తూ, హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ యక్టు, 1955, ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీస్ యాక్టు, 1965 మరియు ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఏరియాస్ డెవలప్‌మెంట్ యాక్టు, 1975 లకు సవరణ చేయాలని ప్రతిపాదించడమయినది. గౌరవ ఉన్నత న్యాయస్థానం ఆదేశాల దృష్ట్యా హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ యాక్టు, 1955 లోని 220 సెక్షన్‌లో అక్రమ నిర్మాణాలపై విధించే ఆస్థి పన్ను మీద పెనాల్టీని 10 శాతం నుండి 25 శాతం నకు పెంచాలని నిర్ణయించడమయినది. ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులకు అనుగుణంగా శాంక్షన్డ్ ప్లాను లేకుండా నిర్మించిన భవనాలను మంజూరైన ప్లానులకు విరుద్ధంగా నిర్మించిన భవనాలను పెనాల్టీ విధించి వాటిని క్రమబద్ధీకరించుటకు నిబంధనలను చేస్తూ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ యాక్టు, 1955 లోని 455 వ సెక్షన్, ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీస్ యాక్టు, 1965 లోని 218వ సెక్షను, ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఏరియాస్ డెవలప్‌మెంట్ యాక్టు, 1975 లోని 46 వ సెక్షను ను సవరించడమయినది.

Andhra Pradesh Regulation of Unauthorised Constructions in Municipalities, Corporations ;
Municipalities and Urban Developments Authorities Act, 2003 ను నిరుపయోగమైనదని భావిస్తూ దాన్ని రద్దు చేయడం అవసరమని భావించింది. రాష్ట్ర శాసనసభ అప్పట్లో సమావేశంలో లేనందున మరియు పై నిర్ణయములను వెంటనే అమలు చేయవలసిన అవసరం ఉందని నిర్ణయించినందున14.12.2007 వ తేదీన రాష్ట్ర గవర్నరు గారు, Andhra Pradesh Municipal Laws and Urban Areas Development Amendment Ordinance ను 2007 (Ordinance No.15, 2007) ను జారీ చేశారు. సదరు ఆర్డినెన్సు స్థానే ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. ఈ బిల్లును ఆమోదించవలసిందిగా గౌరవ సభ్యులను అభ్యర్థిస్తున్నాను.

L.A.Bill No.8 of 2008 కి సంబంధించి ః

రాష్ట్ర శాసన పరిషత్తు సభ్యులు పట్టణ స్థానిక సంస్థలలో పదవీ రీత్యా సభ్యులుగా చేయుట. ఈ బిల్లు చాలా చిన్నది. పంచాయతీరాజ్ సంస్థలలో ఇదివరకు సభ్యులుగా ఉన్న వ్యక్తులను పురపాలక సంఘ ఎన్నికల్లో పోటీ చేయుటకు అర్హులుగా చేయుట. పార్టీ విప్‌కు వ్యతిరేకంగా ఓటు వేసిన సభ్యుణ్ణి అనర్హుడిగా చేయుట, ముందు విన్నవించుకొనుటకు ఒక అవకాశం ఇచ్చి అందుమూలంగా వచ్చు వివాదములను పరిష్కరించుటకు నివేదిక ఏర్పాటు చేయుట.

బిల్లులోని ముఖ్యాంశాలు ః శాసన పరిషత్తు సభ్యుడిగా నామినేషన్ దాఖలు చేయు తేదీ నాటికి పట్టణ స్థానిక సంస్థ ప్రాంతంలో ఓటరుగా నమోదు; ప్రతి యొక్క రాష్ట్ర శాసనపరిషత్తు సభ్యుడు పట్టణ స్థానిక సంస్థల్లో పదవీ రీత్యా సభ్యులుగా ఉందురు. గ్రామ పంచాయతీ సభ్యుడు లేదా మండల ప్రజా పరిషత్తు సభ్యుడు లేక జిల్లాపరిషత్తు సభ్యుడు అయి ఉన్నచో సదరు సభ్యుడు పట్టణ స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో పోటీ చేయుటకు అనర్హుడు. పార్టీ విప్‌ను ఉల్లంఘించినందున సభ్యుడు పదవిని కోల్పోయిన పిదప అతడు జిల్లా న్యాయస్థానమునకు నిర్ణయం కొరకు దరఖాస్తు చేసుకొనవచ్చును. కాబట్టి ఈ బిల్లును ఆమోదించవలసిందిగా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

L.A.Bill No.10 of 2008 కి సంబంధించి :

అనధికార నిర్మాణ కార్యకలాపములు విచారణ యోగ్యమైనవిగా పరిగణించుటకు మరియు వాటిని నిలిపివేయుటకు ఇతర రాష్ట్రాల శాసనాల్లో ఉన్నట్లుగా, హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్ల చట్టము, 1955, ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీస్ చట్టము, 1965, ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఏరియాస్ డెవలప్‌మెంట్ చట్టము, 1975 మరియు ఇతర మునిసిపల్ కార్పోరేషన్ చట్టాలలో నిర్దిష్టమైన నిబంధనలు ఏవియూ లేవు. గౌరవ ఉన్నత న్యాయస్థానం వారు రిట్ అప్పీల్ నెం.2130/2005 లో అక్రమ కట్టడాల బెడదను పరిశీలిస్తూ అనధికార లేదా అక్రమ నిర్మాణం చేయుటకు అనధీకృత అభివృద్ధి చేయుటను అపరాధంగా భావించాలని సూచించింది. అంతేకాకుండా 2005 లో రిట్ పిటీషన్ నెం.26365లో రాష్ట్ర గవర్నరు గౌరవ ఉన్నత న్యాయస్థానం ఆదేశాలననుసరించి ఎక్కువ ఎత్తుగల భవనాలలో high rise building లలో అగ్నిమాపక భద్రతకు సంబంధించిన ఉన్నత స్థాయి నిపుణుల కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. సదరు ఉన్నత స్థాయి నిపుణుల కమిటీ చట్టంలోని షెడ్యూల్ యు మరియు వి లను సవరించుట ద్వారా అక్రమ కట్టడాలకు సంబంధించిన వివిధ అపరాధములకు, ఉల్లంఘనలకు వేసే జరిమానాలను పెంచాలని సిఫారసు చేయడం తోపాటు అక్రమ లేదా అనధికార నిర్మాణాలు చేయుట అపరాధముగా cognizable offence గా చేయాలని సిఫారసు చేసింది.

రా. 7.00

మహారాష్ట్రలోని టౌన్ ప్లానింగ్ మరియు మున్సిపల్ లాస్ మరియు ఢిల్లీ డెవలప్‌మెంట్ యాక్ట్ 1975 ప్రకారం అనధికార కట్టడాల మూసివేతకు, సీలువేయుటకు కొన్ని నిబంధనలు వున్నాయి. తదనుసారంగా అనధికార కట్టడాలను నిర్మించుటను అపరాధంగా భావించుట మరియు వాటిని మూసివేయుటకు, సీలువేయుటకు సంబంధించి అలాంటి నిబంధనలను హైకోర్టు మున్సిపల్ కార్పోరేషన్ ఆఫ్ హైదరాబాద్, మున్సిపల్ కార్పోరేషన్ యాక్ట్ 1955, ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీస్ యాక్టు 1965 మరియు ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఏరియాస్ డెవలప్‌మెంట్ యాక్టు 1975 లోని నిబంధనలను తగిన విధంగా సవరించి ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ చట్టాలలో కూడా చేర్చాలని నిర్ణయించడమైనది. ఈ బిల్లుపై నిర్ణయం అమలుచేయుటకు ఉద్దేశించబడినది. కాబట్టి ఈ బిల్లును కూడా గౌరవ సభ్యులు ఆమోదించవలసిందిగా కోరడమైనది.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : మీకసలు.... ఏమున్నా ఏమీ లేనట్టే కనపడుతుంది సార్ వాళ్లకు.. అదీ సమస్య అధికార పక్షం వాళ్లకు. సార్ బిల్లు నెం. 5 ను మేము సమర్థిస్తున్నాము. మరి తిరుపతి విషయంలో స్టే రావడం జరిగింది. అదేవిధంగా రేపు రాబోయే రోజుల్లో ఈ ఎస్‌టిల రిజర్వేషన్ ఏదైతే వుందో మరి రొటేషన్‌లో ఇస్తారా ఏమిటనేది క్లారిఫై చేయాలని కోరడమైనది. అలాగే బిల్లు నెం. 6 లో డైరెక్ట్ ఎలక్షన్స్ నుంచి ఇన్‌డైరెక్ట్ ఎలక్షన్స్ రావడం మూలాన oath of allegiance గురించి అమెండ్‌మెంట్ తీసుకురావడం జరిగింది. ముఖ్యంగా ఇవాళ డైరెక్ట్ ఎలక్షన్స్ నుండి ఇన్‌డైరెక్ట్ ఎలక్షన్స్ రావడం మూలాన పురపాలన స్తంభించిపోయింది. వర్గ రాజకీయాలతో అక్కడ వున్న పురపాలన ముందుకు వెళుతున్న పరిస్థితి లేదు. ప్రజల సమస్యలు పట్టించుకునే పరిస్థితి లేదు. ఏదోఒకవిధంగా ఎన్నికల్లో పరోక్ష విధానం పెట్టడం మూలాన కార్పోరేటర్లనో, కౌన్సిలర్లనో మేనేజ్ చేసి, అధికారంలోకి రావడమే ధ్యేయంగా జరుగుతున్న పరిస్థితులు చూస్తున్న నేపథ్యంలో మరి ఈ యొక్క విధానం తీసుకురావడం వల్ల మున్సిపాలిటీలకు అక్కడున్న పరిపాలనకు తీవ్రమైన విఘాతం క

లిగిందని తెలియజేస్తున్నాను. అలాగే దీన్ని కూడా మేము సమర్థిస్తున్నాం. అలాగే ముఖ్యంగా బిల్లు నెం. 9 గురించి మంత్రి గారు చెబుతున్నారు, హైకోర్టు ఆదేశాల మేరకు ఏవైతే ఈ అనాథరైజ్డ్ కన్‌స్ట్రక్షన్స్, డీవియేషన్స్ వున్నాయో, వీటన్నింటి గురించి పెనాల్టీస్ తక్కువగా వున్నాయి కాబట్టి పెనాల్టీస్ ఎక్కువ వేసేదాన్లో, పెనాల్టీస్ నిర్ధారించే ప్రక్రియలో ఈ బిల్లు తీసుకువచ్చామని చెప్పారు. ఒకసారి నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే ఏ పెనాల్టీ మనం విధించినా సామాన్యుడు కట్టగలిగే పరిస్థితిలో వుండాలి. గతంలోకూడా 1995 లో ఏవైతే ఈ అక్రమ కట్టడాలు ఏవైతే వున్నాయో వీటి కోసం ఈ బిఆర్ఎస్ స్కీం తీసుకురావడం జరిగింది. అవి వాలంటరీగా పెట్టారు. ఎవరికి వారు వచ్చి డిస్క్లోజ్ చేయడం, వచ్చిన వాళ్లు కట్టిన అనాథరైజ్డ్ కన్‌స్ట్రక్షన్స్‌ను రెగ్యులరైజ్ చేసుకునే విధంగా పెట్టారు. కానీ ఇక్కడేమంటే కంపల్సరీగా పీనల్ ప్రొవిజన్స్ పెట్టారు, కంపల్సరిగా ఎక్కడైనాసరే చిన్న డీవియేషన్ వున్నా కూడా వాళ్ల నెత్తిన భారం మోపే విధంగా ఈ బిల్లును తీసుకురావడం జరిగింది. కాబట్టి ఈ ప్రొవిజన్సను మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. ఎందుకంటే ఇక్కడ ఒక్కసారి మంత్రి గారు చూడాల్సిన అవసరముంది. ఈ పెనాల్టీలను మీరు చూస్తే, ఇది ఏవిధంగా సాధ్యమో చెప్పాల్సిన అవసరం ఈ ప్రభుత్వానికి వుంది. ఈ పీనల్ ప్రొవిజన్స్‌లో పెట్టారు. In respect of non high rise buildings, violation of set backs on each side of the floor అంటే fine equivalent to 200 per cent of the value of the land in question అని చెప్పి as fixed by the Registration Department అని ప్రొవిజన్ పెట్టారు. అలాగే అధ్యక్షా, non high rise buildings and work commenced contrary to the act అంటే fine equivalent to 400 percent of the value of the land in question, high rise buildings, or work commenced contrary to the act అంటే fine equivalent to 600 percent of the value of the land in question అన్నారు. ఎట్లా సాధ్యమిది? ఇప్పుడు ఇవాళ మన పట్టణ ప్రాంతాల్లో ముఖ్యంగా కార్పోరేషన్లలో ఎక్కడైతే మున్సిపాలిటీలు వున్నాయో అక్కడ మీరు పెనాల్టీలు వేసేటప్పుడు 200 percent, 300 percent, 400 percent వేస్తే ఇది ఆచరణ సాధ్యమా ల్యాండ్ వేల్యూ మీద? ఇవాళ ఒకవైపు ముఖ్యమంత్రి గారు ఈ మధ్య చెప్పారు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ల్యాండ్ వేల్యూస్ విచ్చలవిడిగా పెంచారు. అందులో ఇదేమిటని ప్రశ్నిస్తే ముఖ్యమంత్రి గారు ఏం చెప్పారంటే, ఏదో ఇవాళ కొత్తగానే వచ్చినట్టు, గతంలో కూడా మార్కెట్ వేల్యూ ఎక్కువ వుంటుంది, రిజిస్ట్రేషన్ వేల్యూ తక్కువ వుండటమనేది ఆనవాయితీ. ఇవాళ మీరు వచ్చినతరువాత ఇక్కడున్న రియల్ ఎస్టేట్ మార్కెట్టును పెంచాలనే ఉద్దేశంతో, ఈ యొక్క భూముల ధరలను విపరీతంగా పెంచడం జరిగింది. అటువంటప్పుడు మీరు ఈ 200, 300, 400 పర్సెంట్ పెనాల్టీలు కట్టడం సాధ్యపడుతుందా అని నేను మంత్రి గారిని అడుగుతున్నాను. అసలు ఎవరన్నా సామాన్యుడో, మధ్యతరగతి వ్యక్తో పొరపాటున పర్మిషన్ లేకుండా ఇల్లు కట్టుకుంటే...

(అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం )

ఉంది సార్ దీన్లో...దీన్లో non high rise buildings అంటే ఏదైనా సరే ... ఇవన్నీ పీనల్ ప్రొవిజన్స్ సార్. ఎక్కడన్నా చిన్న వైలేషన్ వుంటే, చిన్న సెట్ బ్యాక్ వుంటే ఇక వాడు స్థలంలో ఇల్లు కట్టుకుని, ఇల్లు ఎంతవరకుందో ఆపేసి మీకు అప్పజెప్పి వెళ్లాల్సిందే. ఆ రకమైన ప్రొవిజన్స్ వున్నాయి. మంత్రిగారు మీరొక్కసారి చదవండి. ఇవన్నీ మీరు బిల్లులో పెట్టిన పీనల్ ప్రొవిజన్సే 200, 400, 600 శాతం. అలాగే ఈ విధమైన పీనల్ ప్రొవిజన్స్‌తో మరి ప్రభుత్వం ఏవిధంగా ఆలోచన చేస్తుందో అర్థం కావడం లేదు. అందులో కూడా అధ్యక్షా, కొన్ని పెనాల్టీలు మనం చూసుకుంటే ఎంత ఇదిగా వుందంటే, ఇంతకుముందు పది వేలు రూపాయలు వుండేది, ఇవాళ ఎక్కడన్నా వైలేషన్ జరిగితే 20 % of the value of the land in question as fixed by the Registration Department. అలాగే పీనల్ ప్రొవిజన్ ఏమిటి one percent of the value of the land in

question ఏదన్నా వాడు ఇచ్చిన ఆర్డరు తరువాత కట్టకపోతే one percent of the value of the land అని పీనల్ ప్రొవిజన్ క్రింద పెట్టారు. అంటే మీరు ఒకవైపేమో భూముల ధరలను విపరీతంగా పెంచుకుంటూ పోతున్నారు. మీరు ఈ విధమైన పీనల్ ప్రొవిజన్స్ వుంటే అసలు ఏవిధంగా ఒక మధ్యతరగతి వ్యక్తి చిన్న చిన్న వైలేషన్స్ వుంటే అతను ఇల్లు కట్టుకునే పరిస్థితి వుందా? కాబట్టి నేను మంత్రిగారిని కోరుతున్నాను, ఈ బిల్లు నెంబరు 9 ని విత్‌డ్రా చేసుకోవాలని తెలియజేస్తున్నాను. ఎందుకంటే మంత్రిగారు ఇక్కడ హైకోర్టు ఆర్డరు పేరుతో .... అధ్యక్షా, ఖచ్చితంగా అనాథరైజ్డ్ కన్‌స్ట్రక్షన్స్ ఎక్కడన్నా వస్తే వాటిని నిరోధించాల్సిన అవసరముంది, అక్రమ కట్టడాలను నిరోధించాల్సిన అవసరముంది, violation of laws వుంటే వాటిని కంట్రోల్ చేయాల్సిన అవసరముంది . కానీ హైకోర్టు పేరు చెప్పి ఈ విధమైన పీనల్ ప్రొవిజన్స్ పెడితే అసలు ఏవిధంగా ఇది సాధ్యమని నేను ప్రశ్నిస్తున్నాను. అదేవిధంగా మీరు ఇక్కడ చూస్తే పేజి నెం. 28 లో any person failing to comply with the order, the fine may extend to one percent of the value of the land in question. సార్, 'everyday' అధ్యక్షా. ఏంటి సార్ ఇది. ప్రతిరోజూ కూడా one percent of the value of the land ఏదైతే వుందో దాన్ని పెనాల్టీ క్రింద ప్రతిరోజూ వేస్తారా మీరు? ఎట్లా సార్ ఇది? ఇవాళ ఈ ప్రొవిజన్స్ పెట్టుకొని కేవలం అదాయం తెచ్చుకొనే మార్గంగా వుంది తప్పితే, ఎవరన్నా చిన్న చిన్న సెట్ బ్యాక్స్, చిన్నచిన్న తప్పులు చేస్తే వాళ్లను ఇంత కఠినంగా శిక్షించాల్సిన అవసరముందా? కాబట్టి నేను కోరేది ఒక్కటే. మంత్రి గారు ఏం చెబుతున్నారంటే ఇది సామాన్యులకో, ఎవరికో కాదు.... in respect of non high rise buildings. ఇక్కడేమంటున్నారు 10 per cent of permissible set backs కనుక దాటితే fine equivalent to the one hundred percent of the value of the land fixed by the Registration Department.
రా. 7.10

ఈ పెనాల్టీలు ఏ విధంగా ఏ ఆలోచనతో వేశారని ప్రశ్నిస్తున్నాను. సామాన్యులు ఎవరైనా వయొలేట్ చేసి కడితే ఈ పెనాల్టీ కట్టాలంటే సాధ్యపడుతుందా ? మనం వాటి మీద సొమ్ము చేసుకునే మార్గం చూడకుండా వాటిని మరింత సరళతరం చెయ్యవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. మేము ఈ బిల్లు నెం . 9 ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని తెలియజేస్తున్నాము. హైకోర్టు పేరుతో సామాన్యులను, మధ్యతరగతి వ్యక్తులను దోపిడీ చేసే విధానం ఏదైతే ఉందో దానిని పునరాలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

బిల్లు నెం . 8 ని ఆమోదిస్తున్నాము అధ్యక్షా.

బిల్లు నెం . 10 మంత్రిగారు ఎక్స్ట్రార్డినరీగా అధికారులకు అధికారాలు ఇచ్చారు. Imprisonment for violation, which may extend to three yeas or with fine, which may extend 10% value of the land or building including the land in question as fixed by the Registration Department. మీరు పీనల్ ప్రొవిజన్స్ ఎంత ఘోరంగా పెడుతున్నారు. ప్రధానమైన మునిసిపల్ కార్పొరేషన్స్‌లో తీసుకువచ్చారు. ఇవాళ మునిసిపాలిటీస్‌లోను, కార్పొరేషన్లలోనూ ల్యాండ్ ధరలు ఏ విధంగా ఉన్నాయి? మీరు వాటి మీద 10శాతం, 200శాతం, 300శాతం, 400 శాతం పీనల్ ప్రొవిజన్స్ క్రింద పెట్టడమనేది సరైన విధానం కాదని మంత్రిగారికి తెలియజేస్తున్నాను. కమీషనర్లకు విస్తృతమైన అధికారాలిచ్చారు. వాటిని కొంత బాలెన్స్ చెయ్యవలసిన అవసరం ఉంది. ఇవాళ వ్యవస్థలో చాలా లోపాలున్నాయి. ఈ లోపాల వల్ల అధికారులు ఏ విధంగా కావాలంటే ఆ విధంగా వినియోగించుకునే అవకాశం ఉంది. దీనిని మంచిపనులకు ఉపయోగిస్తే ఫరవాలేదు కానీ, విస్తృతమైన అధికారాలతో సామాన్య ప్రజానీకాన్ని ఇబ్బంది పెట్టే పరిస్థితి కరక్ట్ కాదు. కాబట్టి బిల్ నం. 9,10లో పీనల్ ప్రొవిజన్స్, మీరు వేస్తామంటున్న ఫైన్స్, అమెండ్‌మెంట్స్ ఇవి సామాన్య ప్రజానీకానికి ఎంతైనా

ఇబ్బంది కలుగుతుంది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలో కార్పొరేషన్లలో ఎవరైతే ఉన్నారో వాళ్ల మీద పెట్టే పీనల్ ప్రొవిజన్ వల్ల వాళ్లు బ్రతకలేని పరిస్థితి వస్తుంది. కాబట్టి మీరు వీటిని మరింత సరళతరం చెసి ఈ బిల్లును సభముందు పెట్టాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఈ రెండింటిని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము.

CHAIRMAN : I hope you will concentrate primarily on your Statutory Regulations.

శ్రీ ఎం ఎ. గఫూర్ : సార్, బిల్ నం . 5 ఉద్దేశ్య మంచిదే. ఉద్దేశానికి సంబంధించినంత వరకు మాకేమీ అభ్యంతరం లేదు . కానీ, అధికార పార్టీ రాజకీయ దురుద్దేశం కూడా ఇందులో ఇమిడి ఉంది. ఎందుకంటే ఈ గవర్నమెంటు అధికారంలోకి వచ్చిన వెంటనే మునిసిపల్ ఎన్నికలు జరగలేదు. చాలా టైం ఉంది. ఆ రోజు జనజాతులకు, షెడ్యూల్డ్ ట్రైబల్స్‌కు కూడా ఇవ్వాలని గుర్తుకు రాలేదా? ఇప్పుడు మినిస్టర్ గారు ఎటూ పర్సంటేజ్ పెరిగింది కాబట్టి ఇవ్వాలని అనుకుంటున్నాము అన్నారు.తిరుపతిలో వీళ్లు ట్రైబ్స్‌కు రిజర్వ్ చెయ్యదలుచుకున్నారు. దానిని హైకోర్టు ఆపివేసింది. మంత్రిగారు ఎలా చేస్తారో నాకు తెలియదు. బిల్ యొక్క ఉద్దేశాన్ని సమర్ధిస్తున్నాను. అయితే మనం రాజకీయ కారణాలతో కాకుండా తప్పనిసరిగా ఎస్‌సి ఎస్‌టిలకు ఒక్క మేయర్ పోస్ట్ రిజర్వ్ చెయ్యడం జరిగింది. జనాభా హైయ్యర్ పాపులేషన్ ఎక్కడ ఉందో అక్కడ చెయ్యండి. ఆ రకంగా రొటేషన్ పెట్టండి మాకేమీ అభ్యంతరం లేదు. ట్రైబల్స్‌కు మేయర్‌షిప్ ఇవ్వడమనేదానిని మేము ఆహ్వానిస్తున్నాము. బిల్లును బలపరుస్తున్నాము.

బిల్ నెం. 6 కు సంబంధించిన ఒక విషయం నాకు అర్థం కావడం లేదు. ఎమ్ఎల్ఏలుగా మనమందరం ఎలెక్ట్ అయిన తరవాతనే ఇక్కడ కు వచ్చాము. మాకు ఇక్కడే ప్రమాణ స్వీకారం చేయించారు. ఇందులో నుండి కొంతమంది మంత్రులవుతారు. మరి వాళ్లు ప్రమాణ స్వీకారం చెయ్యాలా? చెయ్యకూడదా? సెపరేట్‌గా ప్రమాణ స్వీకారం చేస్తారు. మరి విశాఖపట్టణంలో మేయరుగారికి ప్రమాణస్వీకారం చేసే తీరుబడి లేదా? లేదా అధికార పార్టీ వాళ్లు ప్రమాణ స్వీకారం చేయించాలని గుర్తు చెయ్యలేదా? ఇప్పుడు ఈ బిల్లు ఎందుకు వచ్చింది? విశాఖపట్టణంలోని మేయరుగారు ప్రమాణ స్వీకారం చెయ్యకపోతే ఈ మేయరు చట్టరీత్యా మేయరు కాదు అని ఎవరో కోర్టులో వేశారు. ఇటువంటి పొరపాటు జరగకూడదు ఎందుకంటే మనం రాజ్యాంగాన్ని గౌరవించాలి. జరిగిన పొరపాటును సరిదిద్దడానికి శాసనసభ సమయాన్ని వృథా చెయ్యడమే తప్ప మరొకటి కాదు. ఆల్‌రెడీ మెంబరు గనక మేయర్‌గా ప్రమాణ స్వీకారం చెయ్యక్కర్లేదు అంటారు. నేనదేమంటే లిమిటెడ్ పీరియడ్ పెట్టండి. భవిష్యత్ లోనైనా కొంచెం ఒళ్లు దగ్గర పెట్టుకొని ప్రమాణ స్వీకారం చేయించమనండి సార్. ఇందులో తప్పేముంది? ప్రమాణ స్వీకారం చెయ్యడానికి కూడా ఎగ్జంప్షన్ ఇచ్చే పద్ధతి ఉంటే ఎక్కడికి వెడుతుంది ఈ వ్యవస్థ? ఏదైతే ఇర్రెగ్యులారిటీ జరిగిందో దానిని కవర్ చేస్తే మంచిది తప్ప ఇర్రెగ్యులారిటీని రెగ్యులరైజ్ చేసే పద్ధతి మంచిది కాదు. కాబట్టే ఆ ఉద్దేశ్యంతో ఈ బిల్లును మేము బలపరుస్తున్నాము.

బిల్ నం . 8 నాకు ఒక క్లారిఫికేషన్ కావాలి సార్. పేజి నెం 2,3 లో ఉంది . ఎమ్ఎల్ఏలు, ఎమ్‌పిలు ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఉన్నారు. ఇప్పుడు మనకు కౌన్సిల్ వచ్చింది కాబట్టి ఎమ్ఎల్‌సీలను కూడా ఎక్స్ అఫిషియో సభ్యులుగా చెయ్యాలనుకుంటున్నారు మంచిదే. దాని పరంగా మాకు ఎటువంటి వ్యతిరేకత లేదు.

"(iv-a) Every Member of the Legislative Council of the State registered as an elector within the area of Municipal Corporation as on the date of filing of nomination for

becoming the Member of Legislative Council or on the date of the nomination by the Governor, as the case may be, shall be ex-officio member of the Corporation." ఈ ఫ్రేజాలజీ నాకు అర్థం కావడం లేదు. From the date of the election as Council Member అంటే అభ్యంతరం లేదు. కానీ from the date of nomination అంటే నామినేషన్ కు చాలామంది ఫైలింగ్ చెయ్యవచ్చు. కాబట్టి నాకు బిల్లు వరకు అభ్యంతరం లేదు. From the date of filing nomination for becoming Member of the Legislative Council అనేది నాకు కొంచెం ఎక్స్‌ప్లెయిన్ చెయ్యవలిసిందిగా కోరుతున్నాను. ఈ బిల్లును మేము బలపరుస్తున్నాము.

సార్, చాలా దుర్మార్గమైనవి, ప్రజాస్వామ్య వ్యతిరేకమైన బిల్లులు 9,10. బిల్ నం . 9 ని మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నాము. హైకోర్టు యొక్క ముసుగులో దీనిని దాటవేయాలని చూస్తున్నారు. హైకోర్టు ఇంత దుర్మార్గంగా ప్రజలమీద దాడి చెయ్యమని చెప్పలేదు సార్. "ఇప్పుడు ఉన్నవి చాలా తక్కువ ఉన్నాయి, ఎప్పుడో 50 సంవత్సరాల క్రితం పెట్టారు, అవి రివైజ్ చేస్తే మంచిది '' అని హైకోర్టు చెప్పింది. రివైజ్ చేస్తే మాకభ్యంతరం లేదు సార్. కానీ ఈ రోజు చూస్తే ఈ బిల్లు రాకముందే ఆర్డినెన్స్ వచ్చింది. ఆర్డినెన్స్ యొక్క సపోర్టుతో ఇప్పటికే జి.వోలు జారీ అయ్యాయి. ఈ జి.వోలు హైకోర్టుకు వెళ్లాయి. ఈ జి.వోల పరిస్థితి చాలా దారుణంగా ఉన్నది. పేదవాళ్లకు అసలు భారమే లేదుంటున్నారు. వాళ్లకు 100 గజాల వరకు ఎగ్జంప్షన్ ఇచ్చారు. చాలా సంతోషం . కానీ లోయర్ మిడిల్ క్లాస్ వారు 200 గజాలు కొన్నారనుకోండి లేదా చిన్న చిన్న ఉద్యోగస్తులు గనక కొన్నారనుకోండి వాళ్ల పరిస్థితి ఏమిటి? మీరు పెట్టేటువంటి పీనల్ ఛార్జెస్ వల్ల వాళ్లు కొత్తగా ఇళ్లు కొనుక్కుంటే ఎంత అవుతుందో అంత డబ్బు ఖర్చు అవుతోంది. అది కూడా మీరు వాలంటరీ అని పెట్టలేదు. కంపల్సరీ అంటున్నారు. ప్రతి ఒక్కరు అప్లికేషన్ పెట్టాలి. అప్లికేషన్ పెట్టకపోతే కూల్చివేస్తామని బెదిరిస్తున్నారు.
రా.7.20

మేము టౌన్సులో చూశాము లే అవుట్ వుండే వాళ్లుఇప్పుడు ఏమి చేయాలి ?ఈ నాటి భూమి ధరలను బట్టి ఆ భూమికి డబ్బు కట్టాలి . అన్‌ఆథరైజ్డు లే అవుట్సు ఎలా రెగ్యులరైజ్ అవుతాయి? రెగ్యులరైజ్ చేయడానికి మళ్లా ఏమి చెప్పారుంటే ఓపెన్ ఫేస్ కాస్టు దానికి 10 శాతం కట్టాలి . ఆ తరువాత బిల్డింగ్ పెనాల్టీ కట్టాలి. అది కట్టాలి అంటే చదరపు గజానికి ఇంత అనే పద్దతిలో పెట్టినారు. దానికి అనేక లెక్కలు ఇచ్చారు. ఇది లక్షల రూపాయల్లో అవుతుంది. చాలా దుర్మార్గంగా వుంది బిల్డర్ బిల్డింగ్ కట్టినారు. ఇప్పుడు బిల్డర్ కొత్తగా కట్టి హ్యాండ్ఓవర్ చేయడం కాదు. అల్‌రెడి బిల్డర్ కట్టివేసినాడు. ఇప్పుడు దాంట్లో ఫ్లాట్ కొనుక్కున్నవాడు ఉన్నాడు. మీరు ఇప్పుడు ఏమి చేస్తు న్నారు? 10 సంవత్సరాల క్రితం వైలేషన్ జరిగింది కాబట్టి ఇప్పుడు కట్టమంటున్నారు. ఎవరు కట్టాలి బిల్డర్ కట్టడు, ఆక్యుపేషన్‌లో ఉన్నవాడు కట్టాలి ఇది లక్షల రూపాయలు అవుతుంది. మీరు అనుకుంటున్నారు ఇది ఏదో సులభంగా అయిపోతుందని, బలం వుంది కాబట్టి పాస్ చేసుకోవచ్చు. కాని గ్రౌండ్ రియాల్టీ ఏమంటే పట్టణాలలో అధికార పార్టీకి చాలా తీవ్రమైన వ్యతిరేకత వెల్లువ వచ్చేటటువంటి ప్రమాదం కూడా వుంది, దయచేసి ఆలోచించండి. రెగ్యులరైజేషన్ కావలసిందే మాకు ఏమి అభ్యంతరం లేదు రెగ్యులరైజేషన్ వరకు ఈ బిల్లులో ఉన్న క్లాజ్‌స్ బలపరుస్తాము. మీరు పెట్టినటువంటి పీనలైజ్ చార్జెస్ చాలా అన్యాయంగా ఉన్నాయి, దారుణంగా ఉన్నాయి. లోకల్ బాడీస్‌లో వాళ్ల టాక్సేషన్ పర్యంటేజి ఇవ్వడంలేదు. గ్రాంటు ఇవ్వడంలేదు, సిబ్బందికి వేతనాలు ఇవ్వడం లేదు. అది అంతా లోకల్ బాడీస్ మీద బర్డెన్ పడుతుంది. దానికి తోడుగా గవర్నమెంటు డిపార్టుమెంట్సు బిల్డింగ్స్‌కు ప్రాపర్టీ ట్యాక్సీ కట్టడం లేదు. మా కర్నూలు కార్పొరేషన్‌లో 8 కోట్ల రూపాయలు ప్రభుత్వం బకాయి వున్నది. అంటే మీరు పన్ను ఎగవేస్తారు,

మీరు ప్రభుత్వ బిల్డింగ్స్‌కు పన్నులు కట్టరు. కాబట్టి పీనలైజేషన్ చార్జీస్ దయచేసి రెడ్యూస్ చేయండి లేదా మీరు ఈ బిల్లును సెలక్టు కమిటికి పంపించండి. సెలక్టు కమిటికి పంపితే పీనలైజేషన్ చార్జీస్ రెవ్యూ చేద్దాము రెగ్యులరైజేషన్ స్పిరిట్‌ని మేము బలపరుస్తాము. మీరు తెలుగుదేశం పార్టీని చాలా విమర్సిస్తూవుంటారు కదా, మీ లెక్కలో తెలుగుదేశం పార్టీ వాళ్లు అన్నీ పాపాలు చేసుకున్నారు కదా? 1998లో రెగ్యులరైజేషన్ చార్జీస్ ఏవయిత్ ఉన్నాయో అవి పెట్టండి ఏమి అభ్యంతరం లేదు, ప్రజలు కట్టుకుంటారు. ట్రాఫిక్ పోలీసు బయట నిలబడి ఉంటారు రాంగ్ రూటులో పోతేనో, వన్‌వేలో ఎవరైనా పోతేనో రు. 50, రు. 100ఫైన్ వేస్తారు. మన మున్సిపల్ శాఖ మంత్రిగారు ఏమో దాని టైర్లు పీక్కుంటామని అంటున్నారు. వన్‌వేలో పోకూడదు కదా మీరు పోయినారు టైర్లు పీక్కుంటామని అట్లా వున్నది ఈ పీనలైజేషన్ చార్జీస్ దయచేసి బిల్లు నెం .9 మాత్రం దుర్మార్గమైంది, దారుణమైంది, ప్రజా వ్యతిరేకమైంది. దీనిని మాత్రం ఈసభలో బలపర్చడానికి మేము సిద్దంగా లేము. దయచేసి మీరు సెలక్టు కమిటికి పంపండి, రేట్సు తగ్గించండి ప్రజల మీద భారం వేసేటటువంటి పద్దతి మాత్రం మీరు మార్చుకొండి అని నేను మనవిచేస్తున్నాను. ఆ తరువాత ఇంకో దారణమైనది హైద్రాబాదు నుంచి మాకు రిపోర్టు వచ్చింది. హైద్రాబాదులో రోడ్సు వైడన్ చేసినప్పుడు కాని మిగతా టౌన్సులో మీరు ఎగ్జంప్షన్ వాళ్లకి ఇచ్చినారు. ఇప్పుడు ఏమి అంటున్నారు ఎగ్జంప్షన్ కాదు మీరు కట్టాల్సిందే అని అంటున్నారు. చాలా అన్యాయం, రోడ్డు వైడనింగ్‌లో బిల్డింగ్‌పోగొట్టుకొని పైన కట్టుకుంటే వాళ్లకి కూడా మీరు పెనాల్టి వేస్తామంటే చాలా అన్యాయంగా ఉన్నది. 1998 తెలుగుదేశం పార్టీ వాళ్ల రేట్సు పెట్టండి మీకు మంచి పేరు వస్తుంది. ఆ రకంగా దీనిని సవరిస్తే బలపర్చడానికి మాకు అభ్యంతరం లేదు. అట్లా కాకుండా మేము దీనిని పాస్ చేసుకొని పోతామంటే మేము తీవ్రంగా వ్యతిరేకిస్తాము. బిల్లు నెం .10కి సంబంధించి ప్రాస్‌పెక్టు తప్పులేదు చేయకూడదని మేము ఒప్పుకున్నట్లు అయితే బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ ఏమి చేస్తున్నారు, టౌన్ ప్లానింగ్ డిపార్టుమెంటు ఏమి చేస్తుంది. వాళ్లు కట్టకపోతే జైల్లోపెట్టాలని ఆశక్తి తప్ప, అధికారులతో పనిచేయించాలని ఆలోచన ఆశక్తి లేదు కాబట్టి స్ట్రీమ్‌లైన్ చేయండి. ఈమధ్య బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్సు మీద టౌన్ ప్లానింగ్ డిపార్టుమెంటు మీద రైడ్సు జరుగుతున్నాయి ఎక్కడికి పోయినా కోట్ల రూపాయలు దొరుకుతున్నాయి ఎక్కడ నుంచి వచ్చినాయి ఇవి అన్ని అండీ, వాళ్లు చేస్తూపోతారు, ఇప్పుడు కట్టకుంటే జైలుకుపోవాలా? మీ సంగతి తేల్చాలి ఏమి అన్యాయం ఇది. మన రాష్ట్రం చాలా శరవేగంగా అభివృద్ది చెందుతావుంటే మీరు ఇట్లా బ్రేకులు వేసుకుంటూపోతే చాలా అవ్యాయంగా వుంది. బిల్లు నెం .9 మాత్రము ఎట్టి పరిస్థితులలో ఆమోదించడానికి వీలులేదని చెప్పి మీ ద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ షేక్ నాసర్ వలి (విజయవాడ – వెస్ట్): అధ్యక్షా, ఈ 5 బిల్సుకు సంబంధించి మాకు అభ్యంతరం లేదు. ఎందుకంటే నగరాలలో ఎస్.సి., ఎస్.టి. రిజర్వేషన్‌కి ప్రత్యేకమైన లోపం వుంది అనుకోండి, తీసుకొని వస్తున్నారు అది అభ్యంతరం లేదు. అలాగే బిల్లు నెం .6 ఇవాళ నగరపాలక సంస్థలో కార్పొరేటర్‌గా ఎన్నికైతే ప్రమాణస్వీకారం చేస్తారు. తదుపరి మేయర్ అయిన తరువాత ప్రమాణ స్వీకారం చేయవలసిన అవసరం వున్నది. విశాఖపట్టణంలో ఎందుకు అధికారులు వారికి సలహా ఇవ్వలేదు? లేకపోతే వీరికి ఆలోచన లేదా అనే దాని మీద ఈ బిల్లు వచ్చిన పరిస్థితి. ప్రమాణ స్వీకారం చేయలేదు కాబట్టి కోర్టుకు వెళ్లడం జరిగింది. ఈ బిల్లు మీద మాకు ఏమి అభ్యంతరం లేదు. అలాగే బిల్లు నెం .8 కి కూడా అభ్యంతరం లేదు. బిల్లు నెం .9 అయితే చాలా దారుణమైన పరిస్థితి. కమీషనర్‌కు ఏది తోస్తే ఆ విధంగా పెనాల్టి వేయడం . బిల్డింగ్ రెగ్యులరైజేషన్ చేసే దాంట్లో దానిని కట్టిన వాడు బాగానే వున్నాడు, అమ్మిన వాడు బాగానే వున్నాడు, వారు సొమ్ము చేసుకున్నారు, అధికారులు కనస్ట్రక్షన్ చూస్తూ వున్నారు. వారికి ముట్టేది వారికి ముట్టింది. ఇవాళ కొనుక్కున్నవాడు రెగ్యులరైజ్ కావాలంటే లక్షల రూపాయలు ఖర్చు పెట్టాలి ఇది పెద్ద సమస్య అయినది.దీనికి రాయితీలు

ఇవ్వవలసిన అవసరం వున్నది. ఇవాళ 100 గజాలు కాదు 200 గజాలకు రాయితీ ఇవ్వవలసిన అవసరం వున్నది. ఈ బిల్లు నెం .9కి మేము అభ్యంతరం తెలియచేస్తున్నాము. మేయర్‌ని లక్షలాది మంది ప్రజలు ఎన్నుకుంటారు. మేయర్‌కి ఎలాంటి అధికారాలు ఉన్నాయి? ప్రభుత్వం నియమించిన కమీషనర్‌కి మొత్తం అధికారాలు ఉన్నాయి తప్పితే పేరుకు మాత్రమే మేయర్. వారికి ఎలాంటి అధికారాలు లేవు. మేయర్ ఇన్‌స్పెక్షన్‌కు వెళితే ఒక ట్యాప్ కావాలన్నా, ఏ దన్నా కావాలన్నా ఒక లక్ష రూపాయలో రు. 50 వేలరూపాయలో ఇచ్చే అధికారం లేదు. పేరుకు మటుకే గొప్ప అధికారాలు మటుకు శూన్యం . ఇవాళ కౌన్సిలింగ్ ఏర్పాటు చేస్తామన్నారు అనేక సందర్భాలలో వాగ్దానం చేసినారు. 73, 74 రాజ్యాంగ సవరణ ప్రకారం స్థానిక సంస్థలకు అధికారాలు ఇస్తామని చెబుతున్నారు. అధికారాలు ఎక్కడ ఇచ్చింది కనపడడం లేదు. మేయర్‌కు అధికారం వుంటే ఇన్‌స్పెక్షన్‌కు వెళితే ఆ ప్రాంతంలో ప్రజలు అడిగితే 50 వేల, లక్ష రూపాయలు గ్రాంటు చేయడానికి ఆమెకు అధికారం ఉండే పరిస్థితి వుంటుంది. కాబట్టి మార్చవలసిన అవసరం వున్నది. బిల్లు నెం .9కి ఇవాళ అనేక రాయితీలు ఇవ్వవలసిన అవసరం వున్నది. ఎట్టి పరిస్థితులలోను దానిని ఆమోదించే సమస్యలేదు. రెగ్యులరైజేషన్ మీద మాకు ఏమి అభ్యంతరం లేదు. దానికి ఎంత చార్జీ చేయాలి ఏమిటి అన్నది అక్కడ ఉన్న మేయర్, అన్నీ పార్టీలతో కలిపి మాట్లాడి దానిని నిర్ణయం చేయాలి అలా కాకుండా కమీషనర్ ఏకపక్షంగా నిర్ణయం చేసి ప్రజల మీద రుద్దడం అంటే అది చాలా దారుణమైన విషయం .

రా.7;30

అధ్యక్షా, కాబట్టి ఈ రెండు బిల్స్‌కు కూడా నేను అభ్యంతరం తెలియజేస్తు, ఈ యొక్క బిల్స్ అంటే 5,6,8 బిల్స్‌ను ఆమోదించడానికి నాకు ఏమి అభ్యంతరం లేదు.

చైర్మన్ కిషన్ రెడ్డి గారు

శ్రీ షేక్ నాసర్ వలి: మేయర్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వాన్ని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డిః మంత్రి గారు ఏకధాటిగా 5 బిల్స్‌ను పెట్టి కలిపి కొడుతున్నారు. అందులో మహిళల రిజర్వేషన్‌కు సంబంధించి మేము పూర్తిగా సమర్థిస్తున్నాం. అందులో ఏ రకమైన రెండవ అభిప్రాయం లేదు. కాని, విశాఖ పట్టణానికి సంబంధించి మీరు చేస్తున్న పొరపాట్లు గాని, అధికారులు చేస్తున్న పొరపాటుకు ఇంత సభ సమయాన్ని దుర్వినియోగం చేసి ఈ రకంగా చట్టాన్ని తీసుకొని రావలసిన పరిస్థితి, మీరు తీసుకురావడం ఏదైతే వున్నదో, అది చాలా విచారకరం. ఇకపోతే ఏదైతే ఏ2 గా వున్నదో, ఇది పూర్తిగా మీరు గ్రేటర్ హైదరాబాదు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మీరు యంయలేసీలందరికీ ఓటు హక్కు కల్పిండం కోసం ఈ బిల్లు మీరు ప్రవేశపెడుతున్నట్లు కనిపిస్తున్నది. కాని, ఈ రోజు స్థానిక సంస్థలకు సంబంధించి ప్రజల అభిప్రాయాలను కాల రాచేటటువంటి పరిస్థితి ఎప్పుడు కూడా రాకూడదు. ఈ రోజు మనం చాలా మంది సభ్యులను కోఆప్ట్ చేసుకుంటున్నాము. వాళ్లను మెంబర్స్‌గా చేర్చుకుంటున్నప్పుడు రాజ్య సభ సభ్యులను, శాసన మండలి సభ్యులు గాని, వారు పరోక్షంగా ఎన్నికయ్యె ఈ రోజు ప్రజల యొక్క తీర్పును మార్చేటటువంటి పరిస్థితి వున్నది. ప్రజల యొక్క తీర్పును కాల రాచేటటువంటి పరిస్థితి ఏర్పడుతున్నది. కాబట్టి మనం ఈ విషయం కూడా మనం ఈ యొక్క శాసన సభలో ప్రజల తీర్పు ఏదైతే వున్నదో దానిని కాల రాయకుండా

చూడాల్సిన అవసరం వున్నది. ఇందులో రాజ్య సభ సభ్యులకు, శాసన మండలి సభ్యులకు ఓటు హక్కు వుంటుందా? ఇది పరోక్ష ఎన్నికలకు కూడా క్లారిఫికేషన్ చేయాల్సిందిగా నేను కోరుతున్నాను. ఈ రోజు ప్రధానంగా తీసుకొనివచ్చినటువంటి 9,10కి సంబంధించిన విషయంలో మరి ఈ రోజు ఆంధ్ర ప్రదేశ్‌లోని అన్ని పటణాలలో కూడా ప్రజలు తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మీరు ఇటీవల ఈ యొక్క జీఓ జారీ చేస్తున్నప్పుడు కూడా బిల్డింగ్ penalization స్కీమ్ ఏదైతే వున్నదో, ఇది ప్రభుత్వానికి లక్షలాది రూపాయలు వసూలు చేయడం కోసం ప్రయత్నం చేస్తునట్లు కనిపిస్తుంది. ఇది నూతన సంవత్సరం కానుకగా ఈ రోజు జీఓ 91, 92 జారీ చేశారు. దీనిపైన అనేక రకాలుగా ఫిర్యాదులు వచ్చినప్పుడు దానిని మార్చి వేసి జీఓ 112, 113 తీసుకొని రావడం జరిగింది. కాని, ఈ కొత్త జీఓల ద్వారా పెద్ద మార్పులు ఏమి లేవు. ఇది ప్రజలపై భారం తగ్గించమని ఒక వైపు ప్రభుత్వం చెప్పుకుంటున్నప్పుడు, ఈ రోజు అదే సమయంలో మీరు రిజిస్ట్రేషన్ యొక్క ల్యాండ్ విలువ పెంచి పాత జీఓలు ఏవైతే 91,92 వున్నాయో, దానికి దీనికి పెద్ద తేడా లేకుండా ఈ ప్రభుత్వం ప్రజల మీద భారం వేసింది. ఒక దిక్కు మేము ఈ జీఓల ద్వారా penalization కు సంబంధించిన రేటు తగ్గిస్తున్నామని చెబుతూ, అదే సమయంలో మరొక వైపు ల్యాండ్ యొక్క విలువ పెంచిన తర్వాత పెద్ద మార్పు రాలేదని నేను మనవి చేసుకుంటున్నాను. ఈ రోజు శాసన సభ్యులుగా మనం అందరము వున్నాం. అందరూ ఈ బిల్లును study చేయాల్సిన అవసరం వుంది. ఏ రకంగా ఈ రోజు అధ్యక్షా, ఉదాహరణకు గ్రామ పంచాయితీ అనుమతితో ఏర్పడిన లే అవుట్ వ్యవస్థలో ఇంటి నిర్మాణం చేసుకున్న వాళ్లు ఈ రోజు Director of Town and country Planning ఆమోదం లేనట్లైతే, ఈ పథకం ద్వారా గజానికి రూ. 200 నుంచి రూ. 500 వరకు అపరాధ రుసుం చెల్లించవలసినటువంటి పరిస్థితి ఏర్పడుతుంది. అదేవిధంగా ఉదాహరణకు అధ్యక్షా, 250 చదరపు గజాలలో ఒక ఇళ్లు నిర్మించుకున్నట్లైతే, టౌన్ ప్లానింగ్ పర్మిషన్ లేనటువంటి వాళ్లు ఈ రోజు సరాసరి రూ. 1,00,000 అపరాధ రుసుం ఈ బిల్లు ద్వారా చెల్లించాల్సినటువంటి పరిస్థితి వస్తుంది. 250 గజాల ఇళ్లు కట్టుకున్నట్లైతే అదే విధంగా ఒక వేళ డిటిసిపి ఆమోదం వున్నప్పటికి లే అవుట్ ప్రకారం 10 శాతం ఖాళీ స్థలం వదలని పక్షంలో దరఖాస్తు చేసుకునేటటువంటి వాళ్లు ప్రభుత్వ భూమి ప్రకారం తమ ఇంటి స్థలంలో 10 శాతం విలువను అపరాధ రుసుంగా చెల్లించాలి. ప్రతి చదరపు అడుగుకు రూ. 20 నుండి రూ. 100 భూమి విలువ మీద 20 శాతం నుండి 100 శాతం వరకు అపరాద రుసుం చెల్లించాలి. ఉదాహరణకు 1,000 చదరపు అడుగుల అదనపు నిర్మాణానికి రూ. 50,000 ఈ రోజు ప్రజల మీద భారం పడుతుంది. అదే విధంగా అధ్యక్షా, లే అవుట్ అనుమతి వుండి, భవన నిర్మాణ అనుమతి వుండి, అపార్టుమెంట్‌ల నిర్మాణం చేపట్టినట్లైతే చదరపు అడుగుకు రూ.60 నుంచి 100 ఒక్కొక్క అపార్టుమెంట్‌కు రూ. 10,000 నుంచి 40,000 వరకు భూమి విలువపైన చదరపు గజానికి 50 శాతం నుంచి 100 శాతం అపరాధ రుసుం చెల్లించాలి. దీని వలన 200 చదరపు గజాల ఇంటి నిర్మాణానికి సుమారుగా రూ.2,00,000 అదనంగా అపరాధ రుసుం చెల్లించాల్సిటువంటి పరిస్థితి వస్తుంది. అదే విధంగా లే అవుటుకు కూడా అనుమతి యిచ్చి వున్నప్పటికి కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారుస్థులు లేఅవుటుకు అనుమతి లేకుండా మనకు ప్లాట్లు విక్రయిస్తే, ఆ పాపానికి ఈ రోజు ప్రజలు గజానికి రూ.200 నుంచి 500 వరకు భూమి విలువపైన 25 శాతం నుంచి 100 శాతం వరకు నిర్మించిన ఇంటికి చదరపు అడుగుకు రూ.100 చెల్లించే నిబంధనలు ఈ పథకంలో వున్నాయి. అంటే 200 గజాల ఇంటికి రూ. 1,00000 పైన చెల్లించాలి. భవన నిర్మాణాలు సక్రమంగా వున్నప్పటికి వాస్తు ప్రకారమో, ఇతరత్రా ఇబ్బందులు పెట్టుకుంటే చాలా కష్టం ఏర్పడుతుంది. అధ్యక్షా, ఈ స్కీమ్‌కు 9, 10 బిల్సు ఏవయితే తీసుకవచ్చారో, అది అంగీకరించకపోతే ఏమి చెబుతారు. బిపియస్ పథకానికి దరఖాస్తు చేసుకొని ఇల్లు అంది కూడా ఇల్లు రాని అపార్టుమెంట్ల వారందరికీ మొదటగా Red corner నోటీసు ఇస్తారంటా, రెండవ దశలో ఇళ్లకు సంబంధించినటువంటి నీరు, డ్రైనేజీ, ఎలక్ట్రిసిటీ నిలిపి వేస్తారంటా, 3వది అపథ రుసం చెల్లించనట్లైతే

ఇల్లు, ప్లాట్లు కూల్చివేస్తామని, ఆ తర్వాత ఎలాంటి నిర్మాణాలకు అనుమతి ఇవ్వరంటా. అధ్యక్షా, మీరు ఆలోచన చేయవలసిన అవసరం వుంది. ఈ యొక్క బిల్డింగ్ penalization స్కీమ్‌లో ఏదైతే జీఓ 112 వున్నదో, ఇది కొద్దిగా రేట్లు తగ్గించారు, తప్ప, జీఓలో సరైన దృక్పదం లేదు. మంజూరైనటువంటి భవనాలకు అసలు ప్లాన్ లేకుండా, భవనాలు నిర్మించినప్పుడు దానికి పరిశీలించేటప్పుడు, అలాగు నిర్మించడానికి గల కారణాలు కూడా పరిగణనలోకి తీసుకోవాల్సినటువంటి అవసరం వుంది. అలాంటప్పుడు వ్యక్తిగత గృహాలు, అపార్టుమెంట్స్ విడివిడిగా చూడాలి. అపార్టుమెంట్స్ అంటే అధ్యక్షా, అపార్టుమెంట్ ఓనర్ కడుతాడు. వ్యక్తిగతంగా వున్నటువంటి ఇళ్లు కొంత వాస్తు ప్రకారం గాని, ఇతరత్రా గాని ఈ రోజు ఒక ఇంట్లో స్థలం లేనటువంటి పరిస్థితిలో, విపరీతంగా ధరలు పెరిగినటువంటి పరిస్థితుల్లో కొంత మంది కిరాయికి ఇవ్వాలని, కొంత additionalగా వేసుకుంటాడు. కొంత మంది వాస్తు ప్రకారం మార్పులు చేసుకుంటారు. కొంత మంది అన్నదమ్ములు పెరిగిన తర్వాత ఒకే ఇంట్లో అదనంగా ఇళ్ల నిర్మాణం చేసుకుంటారు. కాబట్టి దానికి, ఈ రోజు అపార్టుమెంట్లకు ఒకటే రేటు పెట్టినట్లైతే చాలా కష్టం వుంటుంది. కాబట్టి ముందు వ్యక్తిగత నివాస గృహాల విషయంలో కొంత ఆలోచన చేయాల్సినటువంటి అవసరం వుంది. ఈ రోజు తమ కుటుంబానికి కొంత ఆదాయం వస్తుందనే దృక్పదంతోటి ఆలోచన చేస్తారు. కాబట్టి ఆ విషయంలో కూడా కొంత ఆలోచన చేయాల్సిందిగా మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

రా.7.40

112 జీవోను డీవియేషన్ చేసిన బిల్డర్లను, బ్లాక్‌లిస్ట్‌లో పెడతామని ప్రభుత్వం చెప్పింది. ఈ విధంగా చేసినట్లయితే అపార్ట్‌మెంట్స్ కట్టే బిల్డర్లందరు బ్లాక్ లిస్ట్‌లోనే ఉంటారు. బిల్డర్లను బ్లాక్ లిస్ట్‌లో పెడితే, కంపెనీల పేరు మార్చి అపార్ట్‌మెంట్స్‌ను నిర్మిస్తారు. పేద, మధ్యతరగతి ప్రజలు కొన్న అపార్ట్‌మెంట్స్ 90 శాతం డీవియేషన్‌లోనే వున్నాయి. ప్రజలు వారి అవసరార్థం అపార్ట్‌మెంట్స్ కొనుకున్న నేరానికి, వారిపై పీనలైజేషన్ చేస్తామని, కరెంట్ సప్లై, డ్రైనేజ్, వాటర్ సప్లైలను ఆపేస్తామని ప్రభుత్వం అంటోంది. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం పట్టణాల చుట్టుప్రక్కల అనేక రకాల ప్లాట్ల నిర్మాణం చేస్తున్నారు. ప్రభుత్వానికి అవి కనిపించడం లేదా? ఇటుకలు, ఐరన్ రాడ్లు, రాళ్లు పాతుతున్నప్పుడు రెవెన్యూ డిపార్ట్‌మెంట్ వారు ఏమి చేస్తున్నారు? ప్రభుత్వ అనుమతి లేకుండా నిర్మాణాన్ని ఎలా చేస్తున్నారని ప్రభుత్వం బిల్డర్లను ప్రశ్నించదా? అనేక ప్రాంతాలలో ప్లాట్లు అమ్మబడును అనే బోర్డులు పెడుతున్నారు. బోర్డులు పెట్టిన వెంటనే, బోర్డు ఎవరు పెట్టారు, ఎవరు ఐరన్ కడ్డీలను, రాళ్లను పాతారు అనే విషయాలపై విచారించి, అనుమతి లేని లేఔట్లు వేసిన కంపెనీలను ప్రభుత్వం ప్రాసెక్యూట్ చేయాలి. హుడా, టౌన్ ప్లానింగ్ విభాగం ఆమోదం లేకుండా, ప్రభుత్వ అనుమతి లేకుండా, అనేక కంపెనీలు ప్లాట్ల బిజినెస్ చేస్తుంటే ప్రభుత్వానికి కనిపించడం లేదా? పేపర్ ప్రకటనలలో కంపెనీలు చేసే మోసాలు ప్రభుత్వానికి తెలియవా? ప్రజలు ప్లాట్లను కొన్న తర్వాత ప్రాసెక్యూట్ చేయడం ఎంత వరకూ సమంజసమో ప్రభుత్వం ఆలోచించాలి.

ప్రజల నుండి రూ.10,000 కోట్లను వసూలు చేయడం కోసం 9, 10 బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. దీని కారణంగా పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజల మీద అదనపు భారం పడుతోంది. ఇది ప్రభుత్వం యొక్క అసమర్థతను తెలుపుతోంది. రియల్ ఎస్టేట్ వ్యాపారులపైన చర్యలు తీసుకోకుండా, సామాన్య ప్రజలపై మాత్రమే చర్యలు తీసుకోవడం ఎంతవరకూ సమంజసమో ప్రభుత్వం సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. పెనాల్టీల విషయంలో 1998 నాటి బీఆర్ఎస్ స్థాయిని తగ్గించవలసి ఉంది. అపార్ట్‌మెంట్స్ నిర్మాణ విషయంలో అప్లికేషన్ పెట్టుకోవడానికి గడువు సమయాన్ని పెంచాలి. అపార్ట్‌మెంట్స్

నిర్మాణంలో పెనాల్టీలను, బిల్డర్లు, టౌన్ ప్లానింగ్ అధికారుల నుండి వసూలు చేయాలి తప్ప, ప్రజలను బాధ్యులను చేయకూడదు.

శ్రీ గాదె వెంకటరెడ్డిః కిసన్ రెడ్డి గారూ, అధికారులు ఎవరయినా అవినీతి పరులైతే, వారి మీద చర్యలు తీసుకోవాలని మీరు మాట్లాడాలి తప్ప, అక్కడ కూర్చున్న అధికారులందరినీ ఉద్దేశించి మాట్లాడటం చారిటబుల్ కాదు. మీరు మాట్లాడిన వాక్యాన్ని ఉపసంహరించుకోవాలి. సభలో, ఎవరినీ జనరలైజ్ చేసి మాట్లాడకూడదు. It is very bad.

శ్రీ జి.కిసన్ రెడ్డిః అధ్యక్షా, సభలో నేను ఏ అధికారులనూ ఉద్దేశించి మాట్లాడలేదు. నేను మాట్లాడిన వాక్యాన్ని ఉపసంహరించుకుంటున్నాను. బిల్డర్లు బోర్డులు పెట్టినప్పుడు, లే అవుట్స్ వేసినప్పుడు, రాళ్లు పాతినప్పుడు, పేపర్ ప్రకటనలు చేసినప్పుడు ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్లాటింగ్ ఏ విధంగా చేస్తున్నారు, ప్లాట్లను ఏ పద్ధతిలో అమ్ముతున్నారనే విషయాన్ని పరిశీలించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను కానీ, ఏ అధికారినీ ఉద్దేశించి నేను మాట్లాడలేదు. ఇల్లీగల్‌గా నిర్మాణం జరుపుతున్న అపార్ట్‌మెంట్స్ బిల్డర్లు, మున్సిపాలిటీలో పనిచేసే ఉద్యోగస్తులకు డబ్బులివ్వనట్లయితే మున్సిపాలిటీ అధికారులు బిల్డర్లకు అనుమతిని ఇవ్వరు. నేను బిల్డర్ అయినా, అధికారులు బిల్డర్లయినా, టౌన్ ప్లాన్ అధికారులకు పైకం ముట్ట చెప్పకుండా పర్మిషన్ ఆర్డరు బయటకు రాదు. అపార్ట్‌మెంట్స్‌ను నిర్మిస్తున్నప్పుడు మున్సిపాలిటీ అధికారులు వచ్చి ఈ బిల్డింగ్ ప్లాన్ ఇల్లీగల్‌గా ఉంది, మాకు ఏమి ఇస్తారు అంటారు. అధికారులకు లంచం ఇవ్వగానే అది లీగలైజ్ అయిపోతుంది. బిల్డర్లు మున్సిపాలిటీ అధికారులకు లంచం ఇచ్చి, పర్మిషన్ తీసుకొని ప్లాట్లు కట్టి ప్రజలకు అమ్మి వెళ్లిపోతారు. తప్పుచేసిన బిల్డరును బ్లాక్ లిస్ట్‌లో పెడతామంటున్నారు. బ్లాక్ లిస్ట్‌లో పెట్టినా బిల్డరుకు ఏమీ నష్టం జరుగదు. కంపెనీల పేర్లు ఈ రోజు ఎ, బి, సి, డి పెడితే దానిని తర్వాత బి, సి, డి, ఈ లుగా మారుస్తారు. ఈ విధమైన చర్యల వలన బిల్డర్లు నష్టపోరు. ప్రజలే నష్టపోతారు. ప్రభుత్వానికి నేను చెప్పేదేమిటంటే, నిర్మాణానికి సంబంధించిన ప్లాన్ మంజూరు చేసుకొని, దానిని వాణిజ్య ప్రయోజనాలకు ఉపయోగిస్తే వాణిజ్య భవనాలకు విధించే పెనాల్టీ మాత్రమే విధించే విధంగా రూల్స్ మార్చాల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రాష్ట్రంలో జరుగుతున్న తీవ్రమైన విషయాలను తెలుపడానికి సమయం ఇవ్వవలసిందిగా తమరిని కోరుకుంటున్నాను. పెనాల్టీలు విధించేటప్పుడు, స్థలం కొన్న నాటి రిజిస్ట్రేషన్ విలువను ప్రాతిపదికగా తీసుకోవాలి. అపార్ట్‌మెట్ కొన్నప్పుడు ఆ రోజున ఉన్న రిజిస్ట్రేషన్ రేటు మీద పెనాల్టీ వేయాలి. కానీ ఈ రోజు మార్కెట్ విలువ కట్టమంటే ఇది ఎంతవరకు న్యాయమో చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. అపార్ట్‌మెంట్స్ నిర్మాణాన్ని ఇప్పుడు రెగ్యులరైజ్ చేస్తున్నారు. ఇన్ని రోజులూ నిద్ర పోయారా? ఎందుకు దాని గురించి మాట్లాడలేదు? నిర్మాణం పూర్తయి బిల్డర్ నుంచి ప్రజలు ఫ్లాట్లను కొనుకున్న తర్వాత కరెంటు, వాటర్ కనెక్షన్ ఇస్తున్నారు. మున్సిపల్ టాక్స్ వేస్తున్నారు. నిర్మాణమంతా పూర్తయిన తర్వాత అధికారులు నిద్రలేచి బిల్డర్ తప్పుచేశాడు, కాబట్టి మీరు డబ్బులు కట్టండని ప్రజలను చెవులు పిండడం చాలా అన్యాయం . మీరు రిజిస్ట్రేషన్ చేసిన రోజు మార్కెట్ రేటు ప్రకారం టాక్స్ వసూలు చేయాలి. కోర్టులలో, మున్సిపాల్టీలలో చెల్లించ వలసిన పెనాల్టీలను మినహాయించాలని మంత్రిగారిని కోరుతున్నాను. లే అవుట్ ఆమోదంలేని స్థలంలో ఇప్పటికే ఇల్లు నిర్మించి ఉంటే, లే అవుట్ క్రమబద్ధీకరణ పెనాల్టీ లేకుండా కేవలం బిల్డింగ్ పెనాల్టీతో క్రమబద్ధీకరించాల్సిందిగా కోరుతున్నాను. స్థలంలో బిల్డింగ్ ఉందా, లేదా అనే విషయాలతో నిమిత్తం లేకుండా ఓపెన్ స్పేస్ చార్జీలను రిజిస్టర్ చేసుకున్న దాని నుంచి రిజిస్ట్రేషన్ విలువను ప్రాతిపదికగా పెట్టుకోవాలి. ఇప్పటికే ప్లాట్లు కొనుకున్న వారి లే-అవుట్‌లకు రూ. 11

నుంచి మినహాయింపు ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను. ఇప్పటికైనా రియల్ ఎస్టేట్ వ్యాపారులు చట్టబద్ధమైన అనుమతి పొందకుండా లే-అవుట్స్ వేయడాన్ని నిరోధించాలి. అలాగే నిర్మాణాలు మొదలు పెట్టకూడదు. బిల్లు ప్రవేశ పెట్టిన తర్వాత కూడా అనేకమైన అపార్ట్‌మెంట్స్ రాష్ట్ర వ్యాప్తంగా, లోకల్‌గా కడుతున్నారు. హైదరాబాదు మరియు ఇతరత్రా కార్పొరేషన్లలో, మున్సిపాలిటీలలో ఏ రకంగా అయినా ఆదాయం సమకూర్చుకోవడం కోసం ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెట్టింది. అవినీతి, అక్రమాలను అరికట్టాలనే దృష్టి ప్రభుత్వానికి లేదు. ఆర్థిక శాఖ, మున్సిపాల్టీలు ఆర్థిక పరంగా పొట్టనింపుకోవడం కోసం పేద ప్రజల మీద ప్రభుత్వం భారం వేస్తోంది. ప్రభుత్వ పరంగా ఇళ్ల నిర్మాణం చేయడం లేదు. హౌసింగ్ బోర్డు నిర్వీర్యమై పోయింది. ప్రభుత్వం తరపున మీరు గృహనిర్మాణాలను జరపడం లేదు. ప్రైవేట్ వ్యాపారస్తుల మీద ఆధారపడి గృహాలను నిర్మించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం హౌసింగ్ బోర్డు భూములను, ప్లాట్లు చేసి ఎందుకు అమ్మడం లేదు. ప్రభుత్వం ప్లాట్స్ ఇవ్వదు. ప్రైవేట్ వారు అక్రమాలు చేస్తే చూస్తూ కూర్చొని, తరువాత ప్రజల మీద భారం వేస్తామనడం అన్యాయం . 910 జీవో కు సంబంధించి బిల్లులను మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం.

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాసరావు (విశాఖపట్నం -1): గౌరవ కిసన్ రెడ్డి గారిని, మేము మాట్లాడడానికి అనుమతి ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. అధ్యక్షా, అపార రాజకీయ అనుభవం ఉన్న రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రివర్యులు, మా పితృ సమానులు అయిన పెద్దలు కోనేరు రంగారావుగారు ప్రవేశపెట్టిన మున్సిపల్ బిల్లులు 5, 6, 8, 9, 10 బిల్లులను నేను స్వాగతిస్తున్నాను. ముఖ్యంగా 5, 6 బిల్లులను ఆమోదిస్తూ, 8 వబిల్లును ఆమెదిస్తూ 9 వ బిల్లులో కొన్ని అంశాల మీద తెలుగుదేశం, భాజాపా మరియు ఇతర వామ పక్ష సభ్యులు కొన్ని అభ్యంతరాలు తెలియజేశారు.

రా.7.50

కొన్ని అపవాదులు కూడా రాష్ట్ర ప్రభుత్వంపై చేయడం చాలా దురదృష్టకరమైన సంఘటనగా నేను భావిస్తున్నాను. ముఖ్యంగా డా.రాజశేఖర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత నగరాల్ని, పట్టణాల్ని అభివృద్ధి చేయాలని ఒక ప్రణాళికబద్ధంగా ముందుకు తీసుకుని పోవాలని, ఇక్కడ మౌలిక సదుపాయాల్ని కల్పించాలనే చిత్తశుద్ధితో పనిచేస్తున్న ఈ ప్రభుత్వం కొన్ని కీలకమైన నిర్ణయాలు తీసుకుంది.

ముఖ్యంగా నగరాలు, పట్టణాలలో అక్రమ కట్టడాల క్రమబద్ధీకరణ, భవనాల నిర్మాణ అనుమతులలో కఠిన నిబంధనలకు సంబంధించిన రెండు బిల్లులు విషయానికి వస్తే, పట్టణాలలో అస్తవ్యస్తంగా పుట్టుకు వస్తున్న భవనాలు, కట్టడాలకు భవిష్యత్తులో ఆస్కారం లేకుండా ఉండేందుకు ఈ బిల్లులు దోహదం చేయాలని భావిస్తున్నాను. నగరాలు, పట్టణాలలో అక్రమ భవనాల నిర్మాణం జగమెరిగిన సత్యం. తెలిసో, తెలియకో అక్రమ నిర్మాణాలను కొనుగోలు చేసిన వారికి రెగ్యులరైజేషన్ కోసం అవకాశం కల్పించడం శుభ పరిణామం. అదే సందర్భంలో భవిష్యత్తులో అక్రమ కట్టడాలు, నిర్మాణాలు లేకుండా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించవలసి ఉంది.

అక్రమ నిర్మాణాల విషయంలో చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న కొంత మంది మున్సిపల్ సిబ్బంది పైనా, బిల్డర్లపైనా కఠిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. అక్రమ నిర్మాణాలపై నిరంతర నిఘా

ఉంచేందుకు వీలుగా మునిసిపాలిటీలలో శాశ్వత ప్రాతిపదికన విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేయాలి.

ప్రస్తుతం ప్రభుత్వం చేపట్టిన రెగ్యులరైజేషన్ ప్రాసెస్‌లో భాగంగా వసూలు చేసే పీనల్ ఛార్జెస్ మొత్తాన్ని ఆయా మున్సిపల్ ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు ఖర్చు చేయాలి. రెగ్యులరైజేషన్ ప్రాసెస్‌లో భాగంగా వసూలు చేసే అపరాథ రుసుం మొత్తం ఎంత వుండవచ్చునో మంత్రిగారు తెలియచేయాలి. అలాగే ఆ మొత్తాన్ని ఏ విధంగా, ఏ ఏ కార్యక్రమం కోసం వినియోగిస్తారో కూడా వివరించాలని కోరుతున్నాను. పెరుగుతున్న పట్టణ జనాభా అవసరాలకు అనుగుణంగా, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో వుంచుకొని మాస్టర్ ప్లాన్‌ను సవరించడానికి కూడా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఇందుకు సంబంధించి అధికారులు, ఆయా పట్టణాల ప్రజా ప్రతినిధులు, మేధావులు, నిపుణులతో విస్తృత సమావేశాలు నిర్వహించి, సలహాలు తీసుకోవాలని కోరుతున్నాను. వేర్వేరు కేసుల్లో ఆనరబుల్ హైకోర్టు వారు ఇచ్చిన తీర్పులకు, ఆదేశాలకు అనుగుణంగా కూడా ప్రస్తుత మున్సిపల్ చట్టాలలో సవరణలను ఈ బిల్లులో పొందుపరిచారు.

పెరుగుతున్న పట్టణ జనాభా అవసరాలకు అనుగుణంగా తీసుకుంటున్న చర్యలకు మరింత బలాన్ని చేకూర్చే బిల్లు నంబర్లు 5,6,8,9 మరియు 10 మున్సిపల్ బిల్లులకు మద్ధతు తెలియచేస్తూ వాటిని సభ ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, బిల్లుల మీద గౌ.సభ్యులు నరేంద్ర కుమార్‌గారు, గఫూర్‌గారు, షేక్ నాజర్ వలీ, కిషన్‌రెడ్డిగారు, మా ద్రోణంరాజు శ్రీనివాస్‌గారు మాట్లాడారు. మాట్లాడిన వంటి సభ్యులు 9 మరియు 10 నంబర్ల బిల్లుల మీదనే ఎక్కువగా దృష్టి కేంద్రీకరించి మాట్లాడారు. మిగతా బిల్లులకు కూడా వారు సాధ్యమైనంత వరకు అనుకూలంగానే స్పందించారు.

అధ్యక్షా, నరేంద్రకుమార్‌గారు మాట్లాడుతూ, రిజర్వేషన్‌లో రొటేషన్ ఉంటుందా అని అడిగారు. తప్పకుండా ఉంటుంది. అదే విధంగా పెనాల్టీ ఎందుకు ఎక్కువగా విధిస్తున్నారని అన్నారు. జరిమానా ఎక్కువగా ఉంటే, అనధికార కట్టడాల్ని కంట్రోలు చేయవచ్చును అనే ఉద్దేశ్యంతోనే ఈ బిల్లును తీసుకుని రావడం జరిగింది. దీని వల్ల ఏదో డబ్బు వసూలు చేసుకుని, మేమేదో డిపార్టుమెంటును నడుపుకోవాలని కాదు. అదే విధంగా ఈ విషయంలో హైకోర్టు ఆదేశాలిచ్చింది. ఆ ఆదేశాల్ని కూడా మేము గౌరవించాలి. మేము స్వచ్ఛందంగా ఎవరి మీదో ఎక్కువగా పెనాల్టీ వేసి మేము డబ్బు వసూలు చేసుకుని, మా డిపార్టుమెంట్‌ను నడుపుకోవాలనే ఉద్దేశ్యం ఎంత మాత్రం లేదు. రెండవది ఏమిటంటే, హైకోర్టు ఆదేశం ఉంది. మూడవది, అనధికార కట్టడాలను నిర్మించే వారిని కంట్రోలు చేయడానికి గాను ఎక్కువగా పెనాల్టీ వస్తే, భవిష్యత్తులో అలాంటి అక్రమ కట్టడాలు కట్టడానికి, నిబంధనలు అతిక్రమించడానికి అవకాశం ఉండదనే ఉద్దేశ్యంతోనే ఈ విధంగా చేస్తున్నాము తప్ప, వారి మీద భారం పడాలనే ఉద్దేశ్యం మాది కాదు. ప్రజల మీద భారం వేస్తున్నారని నరేంద్ర కుమార్‌గారు అన్నారు. వారికి ప్రజల మీద ఏ విధంగా అభిమానం ఉందో, మాకు కూడా ఆ విధంగానే అభిమానం ఉంది. ఆ ప్రజలు మాకు, మీకు అందరికీ కూడా సమయం వచ్చినపుడు ఉపయోగపడేవారు. వారి మీద మాకు కూడా సానుభూతి ఉంది. బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్‌లో పేద, మధ్య తరగతి వారికి చాలా తక్కువగా పెనాల్టీలు విధిస్తున్నాము. పేద, మధ్య తరగతి వారిని నిర్లక్ష్యం చేయడం అనేది జరగదని చెప్పి నేను తమరి ద్వారా నరేంద్ర కుమార్‌గారికి మనవి చేస్తున్నాను. ఎంతో యోచనతో

పెనాల్టీని విధించడం జరిగింది. ప్లాన్‌కు విరుద్ధంగా కట్టిన ఏరియాకు మాత్రమే మేము ఈ పెనాల్టీ విధించడం జరిగింది తప్ప, అన్ని చోట్ల పెనాల్టీ విధించము. ఈ చట్టం ద్వారా కమీషనర్లకు అధికారాలు ఇచ్చారని అన్నారు. ఆ విధంగా అధికారాలు ఇవ్వడం లేదు. సమయం వచ్చినపుడు కోర్టుల ద్వారా కమీషనర్లకు అధికారాలు ఇస్తే ఇవ్వొచ్చు కాని, ఈ బిల్లు ద్వారా ఇవ్వడం లేదు. అదే విధంగా వారి అధికారాలను మేము తీసుకోము. వారికి ఎక్కువ అధికారాలిచ్చి, ప్రజల్ని పీడించమని చెప్పే ఆలోచనే ఈ ప్రభుత్వానికి లేదని నేను మనవి చేస్తున్నాను. ఇదొక మంచి స్కీమ్. ఎంతో ఆలోచనతో తీసుకుని వచ్చిన స్కీమ్ ఇది. అందుచేత దురుద్దేశ్యం అనేది ఈ ప్రభుత్వానికి కాని, అధికారులకు గాని లేదని తమరి ద్వారా గౌ.సభ్యులకు మనవి చేస్తున్నాను. 5వ షెడ్యూల్ ( బి ) లో ఉన్న పెనాల్టీల యొక్క ముఖ్యోదేశ్యం అక్రమ కట్టడాల్ని నిరోధించడానికి మాత్రమే. వారి చేత అక్రమ కట్టడాల్ని కట్టించి, వారి మీద ఏదో పెనాల్టీలు విధించి మేము డబ్బులు వసూలు చేసుకోవాలనే దురుద్దేశ్యం, దురాలోచన ఏ మాత్రం లేదని గౌ.సభ్యులు నరేంద్ర కుమార్‌గారికి మనవి వచేస్తున్నాను. ఈ పీనలైజేషన్ చట్టం తీసుకుని రావడానికి ముఖ్య ఉద్దేశ్యం భవిష్యత్తులో ఏ విధమైన పొరపాట్లు జరగకుండా, అక్రమ నిర్మాణాలు జరగకుండా ఉండేందుకే ఈ బిల్లును తీసుకుని రావడం జరిగింది. వారికి హెచ్చరిక చేయడానికి మాత్రమే ఈ బిల్లును తీసుకుని రావడం జరిగింది. గఫూర్‌గారు జనాభా ప్రాతిపదికన మేయర్ పదవిని రొటేషన్ పద్ధతిలో ఎన్నుకోవాలని చెప్పారు. అదే విధంగా ప్రస్తుతం అమలు జరుగుతోంది. జనాభా ప్రాతిపదికనే జరుగుతున్నది. అందుకే రిజర్వేషన్ తీసుకొని వచ్చింది. ఆ విధంగా చేయకపోతే ఎలక్షన్ కమీషన్ కూడా ఒప్పుకోదు. గఫూర్‌గారికి ఆ విషయం బాగా తెలుసు. ఏదో ప్రశ్నలు అడిగి, సమాధానం రాబట్టుకోవాలనే ఉద్దేశ్యంతోనే అది చెప్పినట్లుగా ఉంది. నామినేషన్ వేసే నాటికి ఏ మున్సిపాల్టీలో అయితే ఎమ్.ఎల్.సి. ఓటరుగా ఉంటారో, ఆ మున్సిపాల్టీలోనే ఆయన ఎక్స్ అఫిషియో మెంబరుగా ఉంటారు తప్ప, ఓటు హక్కు కలిగి ఉంటారు తప్ప, మా కిషన్‌రెడ్డిగారు రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని చెప్పినట్లుగా ఉండదు. అలాంటి ఉద్దేశ్యంతో అయితే మేము ఈ బిల్లును తీసుకునే రావలసిన అవసరం లేదు.

రా. 8.00

(నామినేట్ చేసుకోవచ్చు . లోగడ అలాంటి సిస్టం ఉంది . గఫూర్‌గారికి తెలుసు . ప్రస్తుతం అలాంటిది లేదు . రోడ్ల వెడల్పులో స్థలం పోయినవారికి ఈ నిబంధనలో మినహాయింపు ఇవ్వడం జరుగుతుందా అన్నారు , తప్పకుండా ఇవ్వడం జరుగుతుంది . చిన్న నిర్మాణాలకు ఉన్న పెనాల్టీ రేటు 1978 బిఎస్ రేట్లకంటే తక్కువగా ఉనాయి . ఎక్కువచేసే సమస్య లేదు . 1998 లో పెట్టిన రేట్లు పెట్టమని అన్నారు . 120 గజాల లోపల ఉన్న ప్లాట్లకు జి ప్లస్ వన్ కట్టుకుంటే ఈ పీనలైజషన్ ప్రకారం ఏ విధమైన పీజులు, పెనాల్టీలు వసూలు చేసేది లేదు . జి ప్లస్ వన్ కంటే ఎక్కువ వేసుకుంటే వారికి పెనాల్టీ వేయడం జరుగుతుంది . ఇప్పుడు ఉన్న రేట్లు 1998 సంవత్సరం కంటే తక్కువగా ఉన్నాయి . ముఖ్యంగా పేద మధ్య తరగతి వాళ్లకు చాలా తక్కువగా ఉంది . వీటికి సంబంధించి ప్రత్యేకంగా మేము రూల్స్ రూపొందిస్తున్నాము . అట్లాగే మేయర్‌కు ఎలాంటి అధికారాలు లేవని అన్నారు . మేయర్ లోగడ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్‌గా ఉండేవారు . అధికారాలు వారికి ఉండేవి . స్టాండింగ్ కమిటీ అధికారాలు తీసివేసి మేయర్‌కు సర్వాధికారాలు ఇచ్చామని నాజర్‌వలీగారు చెప్పారు . మేయర్‌కే ఇంకా ఇచ్చే అవకాశాలు ఉనాయి . ఇంకా ఇస్తున్నాము . అధికారులకు అధికారాలు ఇచ్చి వారిని డీటెయిన్ చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని తమద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను . కిషన్‌రెడ్డిగారు మేయర్‌కు రిజర్వేషన్

హైదరాబాద్‌ను దృష్టిలో పెట్టుకుని ఎక్స్ అఫీషియో మెంబర్లుగా వారు ఇందాక చెప్పారు. మాకు ఆ విధమైన దురుద్దేశ్యం ఉంటే ఈ రకమైన బిల్లు తీసుకుని రావలసిన అవసరం లేదు. ఈ బిల్లు తీసుకుని రాకుండా గతంలో రాజ్యసభ సభ్యులను ఎక్కడయితే తక్కువ వోట్లు ఉన్నాయో, అవసరమైనపుడు అక్కడకు గవర్నమెంట్ గతంలో నామినేట్ చేయడం ఉండేది. వారు ఏ పట్టణంలోనయితే వోటరుగా ఉంటారో ఆ పట్టణంలోనే సమావేశాలకు హాజరయ్యేవిధంగా, ఎక్స్ అఫీషియో మెంబరుగా అధికారం వచ్చేవిధంగా మేము ఈ బిల్లును తీసుకునిరావడం జరిగింది. అందుచేత ఆ విధమైన ఆలోచన లేదని కిషన్‌రెడ్డిగారికి మనవిచేస్తున్నాను. భూమి విలువ పెంచి అపరాధ రుసుము వసూలుచేస్తున్నట్లుగా మాట్లాడారు. అపరాధ రుసుము వేసేప్పుడు భూమి విలువను దృష్టిలో పెట్టుకోవడం జరిగింది. దీనివలన అన్నిప్రాంతాలకు ఒకేవిధమైన రేటు కాకుండా కొన్నిచోట్ల ఎక్కువరేట్లు, చిన్నప్రాంతాలలో తక్కువ ఖరీదు నిర్ణయించడం జరిగింది. బంజారాహిల్స్, జుబిలీహిల్స్ ప్రాంతాలలో ఉండే భూములకు మల్కాజగిరిలో ఉండే భూములకు ఒకేరేటు నిర్ణయించాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదు. ఆ ప్రాంతంలో ఉన్న రేట్లను బట్టి యూనిఫాంగా ఈ రేట్లు నిర్ణయించే అవకాశం లేదు. ఆ విధంగా చేయాలనే ఉద్దేశ్యం కూడా ప్రభుత్వానికి లేదు. దానిని గురించి ఆందోళన చెందవలసిన అవసరంలేదని కిషన్‌రెడ్డిగారికి తెలియజేస్తున్నాను. బిల్డింగ్ పీనలైజేషన్ స్కీము సమీకరించుటకు కాదు. ఇది కేవలం అనధికార నిర్మాణాలను అదుపు చేయడానికి ఈ స్కీము పెట్టాము. దాని గురించి చెప్పాను. ఇది అపార్ట్‌మెంట్స్‌కు డిక్లరేషన్ ఇవ్వడం అనేది నిజం కాదు. ఆ విధమైన ఆలోచన ప్రభుత్వానికి లేదు. పీనలైజేషన్ విషయంలో డబ్బులు వసూలు చేశామని అడిగారు. పీనలైజేషన్ ప్రకారం పెనాల్టీ మినహాయించుకుని, ఇప్పుడు ఉన్న పెనాల్టీల ప్రకారం మిగిలిన దానిని తిరిగి వారికే ఇవ్వాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉంది. తప్పకుండా తిరిగి ఇస్తామని మనవిచేస్తూ, ప్రజాసంక్షేమానికి, ప్రజాహితానికి వారికి మంచి జరగడానికి చేసిన ఈ బిల్లును మీరంతా ఏకగ్రీవంగా ఆమోదించాలనీ, వారు ఇచ్చిన స్టాట్యుటరీ రిజల్యూషన్‌ను ఉపసంహరించుకోవాలని మాట్లాడిన పెద్దలను కోరుకుంటూ, ఈ బిల్లులకు సంబంధించి చాలా సూచనలు ఇచ్చారు. వాటిని దృష్టిలో పెట్టుకుని తప్పకుండా అనుసరించడానికి ప్రయత్నం చేస్తామని చెప్పి వారికి తెలియజేస్తూ, దీనిని ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

ఖీజ్బీ ఋఖీజిట్బ ్కట్బఛ్ఫీటఙి ఙఖిజీఞ్బజూ ఞౌటఞౌట్బజ్ౌఓట(అర్ఖ్ఛుఛీర్ఖ్ఛ్బ) ఆజీజూజూ, 2008

CHAIRMAN: The question is:

" That the Andhra Pradesh Municipal Corporations (Amendment) Bill, 2008 (L.A. Bill No.5 of 2008) be taken into consideration. "

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**CLAUSES 2 AND 3, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE:**

CHAIRMAN: The question is:

" That Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill. "

(PAUSE)

The motion was carried and Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI KONERU RANGA RAO : Sir, I beg to move:

" That the Andhra Pradesh Municipal Corporations (Amendment) Bill, 2008 (L.A. Bill No.5 of 2008) be passed. "

CHAIRMAN: Motion moved. The question is:

" That the Andhra Pradesh Municipal Corporations (Amendment) Bill, 2008 (L.A. Bill No.5 of 2008) be passed. "

(PAUSE)

The motion was carried and the Bill was passed.

The Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2008

CHAIRMAN: The question:

“ That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2008 (L.A. Bill No.6 of 2008) be taken into consideration. “

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**CLAUSE 2-5, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE:**

CHAIRMAN: The question is:

" That Clauses 2-5, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill. "

(PAUSE)

The motion was carried and the Clauses 2-5, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI KONERU RANGA RAO: Sir, I beg to move:

“ That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2008 (L.A. Bill No.6 of 2008) be passed. “

CHAIRMAN: Motion moved. The question is:

“ That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2008 (L.A. Bill No.6 of 2008) be passed. “

(PAUSE)

The motion was carried and the Bill was passed.

**The Andhra Pradesh Municipal Laws and Urban Areas (Development) (Amendment) Bill, 2008**

**STATUTORY RESOLUTION:**

CHAIRMAN: The question is:

“ That this House disapproves the Andhra Pradesh Municipal Laws and Urban Areas (Development) (Amendment) Ordinance, 2007 (A.P. Ordinance No. 15 of 2007) promulgated by the Governor on 14th December, 2007. ”

(PAUSE)

The statutory resolution was lost.

CHAIRMAN: The question is:

“ That the Andhra Pradesh Municipal Laws and Urban Areas (Development (Amendment) Bill, 2008 (L.A. Bill No.9 of 2008) be taken into consideration. “

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**CLAUSES 2-6, CLAUSE 1 ENACTING FORMULA AND LONG TITLE:**

CHAIRMAN: The question is:

“ That Clauses 2-6, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill. “

(PAUSE)

The motion was carried and the Clauses 2-6, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI KONERU RANGA RAO: Sir, I beg to move:

“ That the Andhra Pradesh Municipal Laws and Urban Areas (Development) (Amendment) Bill, 2008 (L.A. Bill No.9 of 2008) be passed. “

CHAIRMAN: Motion moved. The question is:

“ That the Andhra Pradesh Municipal Laws and Urban Areas (Development) (Amendment) Bill, 2008 (L.A. Bill No.9 of 2008) be passed. “

(PAUSE)

tHE MOTION WAS ADOPTED AND THE BILL WAS PASSED

( టిడిపి, సిపి ఐ, సిపిఎం గౌరవసభ్యులచే అంతరాయం )

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, 9, 10 బిల్లులు మా అభిప్రాయాలు విన్న తరువాత పాస్ చేయండి ముందుగా ఎలా పాస్ చేస్తారు?.

CHAIRMAN: Do you want to register your protest for the Bill Nos.9 & 10?

రా. 8.10

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, బిల్ నెం.9కు సంబంధించి అన్ని వైపుల నుంచి మాట్లాడిన సభ్యులూ చాలా విషయాలను చెప్పారు. కాని పెద్దలు రంగారావు గారు చాలా అంశాలలో విశాలమైన ఆలోచనలతో చాలా రిపోర్టులను ఇచ్చారు. ఇందులో హైకోర్టు చెప్పింది కాబట్టి వాటిని రెగ్యులరైజ్ చేయడం జరుగుతోందని చెప్పారు. డబ్బు వసూలు చేస్తున్న విషయం గురించి చెప్పారు. ఆ డబ్బును ఏమి చేస్తున్నారు ? స్లమ్‌ల అభివృద్ధికి ఖర్చు చేస్తున్నారా ? లేదే. పారేస్తున్నారా, లేదే. మరి ఏమి చేస్తున్నట్లు ?

హైకోర్టు చెప్పింది కాబట్టి చేస్తున్నామని అంటున్నారు. హైకోర్టు చెప్పినవన్నీ మీరు చేసేస్తున్నారా ? అర్బన్ ఏరియాలలో వున్న కుంటలు, చెరువులలో వుండే భూములను పబ్లిక్ పర్పస్ కొరకు వుంచాలని చెప్పారు. మరి ఆ పని చేస్తున్నారా ? ఎవరెవరు ఎంతెంత ఆక్రమించిందీ మీకు తెలియదా ? మరి హైకోర్టును అడ్డం పెట్టుకుని, హై పవర్ కమిటీని అడ్డం పెట్టుకుని మీరు చేస్తున్నది పూర్తిగా అప్రజాస్వామికమైనది. ఇప్పటిదాకా మీరు ఎలక్ట్రిసిటీ సదుపాయాన్ని ఇచ్చారు, వాటర్ ఫెసిలిటీని ఇచ్చారు. ఇతరత్రా పట్టణాలలో కల్పించే సదుపాయాలను అన్నిటినీ కల్పించారు. 12 సంవత్సరాలు ఏ భూమి అయినా స్వాధీనంలో వుంటే ఆడ్వర్స్ పొసెషన్ వస్తుంది. 30 సంవత్సరాలు ప్రభుత్వ భూమిలో వుంటే టైటిల్ వస్తుంది. పొసెషన్ ఈజ్ బెటర్ దాన్ టైటిల్.

ఇప్పుడు మేము ఇంత గొప్పగా పని చేస్తున్నాము, రెగ్యులరైజ్ చేస్తున్నాము, భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా చూస్తున్నాము అంటే, మీరు చేస్తున్నది, గోళ్లు ఊడగొట్టి మరీ డబ్బులు వసూలు చేస్తున్నారు. అందుకని, ఈ బిల్లు ఉద్దేశ్యాలు, కారణాలు పట్టణ ప్రాంత ప్రజలకు వ్యతిరేకంగా వున్నాయి. ఈ బిల్లును మీరు డ్రాప్ చేసుకోకండి. దీనిని సెలక్ట్ కమిటీకి పంపించండి. నిపుణులతో మాట్లాడండి. ఎన్నికలు వస్తున్నాయి. మీరు నష్టపోతారు. కాబట్టి మీరు నష్టపోవద్దు, సుభిక్షంగా వర్ధిల్లాలని మాత్రమే మేము కోరుకుంటున్నాము. ఏ పరిస్థితులలో కూడా ఈ బిల్లును పాస్ చేయడానికి వీలు లేదు. మేము ఓటింగ్ కోసం ప్రెస్ చేస్తున్నాము.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, గౌరవ మంత్రి గారు ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు వున్నాయి, తప్పనిసరి పరిస్థితులలో జరిమానాను రు.5 నుంచి రు.1000 వరకూ పెంచడానికి నిర్ణయించామని బిల్లులో పొందుపరిచారు. ఇది చాలా అన్యాయంగా వుంది. ఇర్రెగ్యులారిటీస్ ఎందుకు జరుగుతాయి ? సిబ్బంది అంతా సక్రమంగా పర్యవేక్షిస్తే ఇట్లా జరగడానికి అవకాశం వుండదు. దొంగ, చీకటి ఒక్కటే అయినట్లుగా తెలిసే జరుగుతోంది. ఒకేసారి ఇంత జరిమానాలు వేసి ప్రజల మీద మీరు ఇంత భారం వేస్తే వారికి చాలా కష్టమవుతుంది. ఒక వైపున ఎన్నికల సంవత్సరం కాబట్టి మీరు వరాలు కురిపించి, ఇంతింత పెనాల్టీలు వేస్తే

మీకు చెడ్డపేరు రావడానికి అవకాశం వుంటుంది, మీరు ప్రజలకు దూరమయ్యే ప్రమాదముంది. అందుచేత ఈ బిల్లును త్వరపడి పాస్ చేయకుండా సెలక్ట్ కమిటీకి పంపించమని కోరుతున్నాను.

శ్రీ డి. నరేంద్ర కుమార్ (పొన్నూరు) : అధ్యక్షా, మంత్రి గారు చాలా పెద్దాయన. విజ్ఞతతో ఈ బిల్లును వెనక్కి తీసుకుంటారని అనుకుంటే, ఇది చాలా మంచి బిల్లని ఎంతో ఉదారంగా మాట్లాడడం చాలా అన్యాయం . పట్టణ ప్రాంతాల గురించి చెబుతున్నారు. కంపల్సరీ రెగ్యులరైజేషన్‌ను పెట్టినందువల్ల అధికారులు సామాన్య, మధ్యతరగతి వారు వుండే ఎపార్ట్‌మెంట్లకు వెళ్లి, 20 నుంచి 30000 దాకా మీరు కడతారా లేక ఛస్తారా అని బెదిరిస్తున్నారు. వారికి ప్రభుత్వం వారు మంచినీటి కనెక్షన్లు, విద్యుత్ కనెక్షన్లు, అన్నీ ఇచ్చారు. ఈ రోజు అక్రమ కట్టడాలని ప్రతి అపార్ట్‌మెంట్‌కూ తిరిగి ఆఫీసర్లు భయాందోళనలను సృష్టించే పరిస్థితి వుంది.

మేము చాలా ఉదారంగా చేస్తామని మంత్రి గారు చెబుతున్నారు. మల్కాజిగిరిలో చేసేటపుడు అక్కడ వుండే రేట్లను పరిగణనలోకి తీసుకుంటామని అంటున్నారు. అది కరెక్టే. కాని ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత భూమి విలువలను విపరీతంగా పెంచింది. గతంలో అట్లా లేదు, చదరపుటడుగుకు ఇంత అని ఫిక్స్ చేసారు. కాని మీరు పెంచిన భూముల విలువ మీద పెనాల్టీలను ఫిక్స్ చేస్తున్నారు. రిజిస్ట్రేషన్ విలువలను బాగా విపరీతంగా పెంచుకుంటూ పోయింది ఈ ప్రభుత్వం . సామాన్యులు, మధ్య తరగతి వారు భరించలేని పరిస్థితి వుంది. ఇది సామాన్యులకు, మధ్య తరగతి వారికీ వ్యతిరేక ప్రభుత్వం . మేము మళ్లీ మళ్లీ డిమాండ్ చేస్తున్నాము, దీనిని విత్‌డ్రా చేసుకోండి, లేకపోతే సెలక్ట్ కమిటీకైనా పంపించండి. ఆ విధంగా పంపి, మరింత సరళతరం చేసుకుంటే తప్ప ఉపయోగం లేదు. హైకోర్టు పేరు చెప్పి ప్రజలను దోచుకునే పద్ధతిలో ఈ విధంగా జరిమానాలను విధించడం చాలా అన్యాయమని తమరి ద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఈ రోజు అపార్ట్‌మెంట్స్‌లో వుండే వారందరూ ధనవంతులు. గత 3 సంవత్సరాల క్రితం అపార్ట్‌మెంట్లలో పేద వారు వుండే వారు. మీ ప్రభుత్వం వచ్చిన తరువాత కేవలం ధనవంతులు మాత్రమే వుండగలుగుతున్నారు. మధ్యతరగతి ప్రజలు అక్కడ లేరు. అధికారులు, బిల్డర్లు చేసిన అపరాధానికి పేద, మధ్య తరగతి ప్రజలను, ఉద్యోగస్తులను బలి చేయడం మంచిది కాదు. మంత్రి గారు ఒక మాట అన్నారు. ఈ బిల్లు ద్వారా అక్రమ నిర్మాణాలను ఆపాలనుకుంటున్నామని చెప్పారు. ఈ బిల్ పాస్ అయినప్పటి నుంచి కాని, ఆర్డినెన్సును తెచ్చినప్పటి నుంచి కాని దీనిని వర్తింపజేయండి. గతంలో వచ్చిన నిర్మాణాలకు మినహాయింపు ఇవ్వండి. గతంలో వచ్చిన నిర్మాణాలకు కూడా ఇప్పుడు జరిమానాలు విధించడం చాలా అన్యాయం . ఈ బిల్లును సెలక్ట్ కమిటీకి పంపించండి, లేకపోతే ఓటింగ్ పెట్టండి.

శ్రీ కొమిరెడ్డి రాములు : స్పీకర్ సర్, పెద్దలు కోనేరు రంగారావు గారు పెట్టిన బిల్లు చాలా మంచి బిల్లు, దీనిని సపోర్ట్ చేయవలసిందిగా అందరినీ కోరుతున్నాను. సెలక్ట్ కమిటీకి పంపించవలసిన అవసరం లేదని, ఓటింగ్ కూడా అవసరం లేదని తమ ద్వారా సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ మేము ఏదో ఈ బిల్లును తీసుకొచ్చి ప్రభుత్వానికి ఆదాయం పెంచుకోవాలనుకుంటున్నట్లుగా చెబుతున్నారు. ఒక్క నయాపైసా కూడా ఈ పీనలైజేషన్ వల్ల ప్రభుత్వానికి వచ్చేది లేదు. కార్పొరేషన్లలో, మునిసిపాలిటీలలో, గ్రేటర్ హైదరాబాదులో మేము వసూలు చేస్తున్న ఈ డబ్బులను ఆయా పట్టణాలను అభివృద్ధి చేయడానికి ఉపయోగిస్తాము తప్ప, మా

ప్రభుత్వానికి ఒక్క నయాపైసా కూడా రాదని వారికి స్పష్టం చేయదలచుకునాను. ఆ విషయాన్ని గౌరవ సభ్యులు గుర్తించాలని కోరుతున్నాను.

పేద, మధ్య తరగతి ప్రజలను పీడించాలనో, బాధించాలనో ఈ బిల్లును తీసుకురాలేదు. పూర్వం ఎప్పుడో వున్న రేట్లు ఇప్పుడు కూడా వుండకూడదని ఈ విధంగా చేస్తున్నాము. కిషన్ రెడ్డి గారికి మనవి చేస్తున్నాను. ఇక నుంచి ఇటువంటి అక్రమ కట్టడాలు రాకూడదనే ఉద్దేశ్యంతో ఈ పీనలైజేషన్ స్కీమ్ తెచ్చాము తప్ప, పూర్వం వుండే వాటికి కూడా వసూలు చేయాలని మా ఉద్దేశ్యం కాదు.

రెండో విషయం ఏమిటంటే, ఎక్కడైనా ఒక అపార్ట్‌మెంట్‌లో కాని, ఒక బిల్డింగ్‌లో కాని, డీవియేషన్‌లు, సెట్‌బ్యాక్‌లు ఏ మేరకు వుంటే, ఆ మేరకు మాత్రమే, అన్ని అడుగులకు మాత్రమే మేము పీనలైజేషన్ చేస్తున్నాము తప్ప, బిల్డింగ్ అంతటికీ చేయడం లేదు, వారు బిల్డింగ్ మొత్తానికి పీనలైజేషన్ చేస్తున్నామనే అభిప్రాయం వచ్చేటట్లుగా మాట్లాడుతున్నారు కాని అది కరెక్ట్ కాదు. మాకూ ప్రజలు కావాలి, పేద వారు, మధ్యతరగతి వారు కావాలి, వారు కూడా మమ్మల్ని అధికారంలోకి తెచ్చారు, భవిష్యత్తులో కూడా మళ్ళీ మమ్మల్ని అధికారంలోకి తీసుకువస్తారనే విశ్వాసం నాకుంది. అటువంటి వారిని పీడించాలని కాని బాధించాలని కాని వైఎస్ రాజశేఖర రెడ్డిగారి ప్రభుత్వం ఏ పథకాన్ని, స్కీమ్‌నూ ఈ రాష్ట్రంలో తేలేదని నేను తమరి ద్వారా స్పష్టం చేయదలచుకున్నాను. ప్రజాహితాన్ని కోరి మాత్రమే మేము ఈ రాష్ట్రంలో ఏ స్కీమ్‌నైనా అమలు చేస్తున్నాము, దానిని గ్రహించాలని మనవి చేస్తూ, దయచేసి గౌరవ సభ్యులందరూ దీనిని ఏకగ్రీవంగా ఆమోదించాలని తమరి ద్వారా కోరుతున్నాను.
రా.8.20

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, టెక్నికాలిటీస్‌లోకి నేను వెళ్లడం లేదు కాని, తమరు వాయిస్ ఓటుతో బిల్లు పాస్ అయిందని చెప్పారు. అయినా పెద్దలు సలహాలను ఇస్తారనే ఉద్దేశ్యంతో వారిని మాట్లాడమని అన్నారు. కిషన్ రెడ్డి గారు మంచి అడ్వొకేటు. బిల్ పాస్ అయింది. నేను టెక్నికాలిటీస్‌లోకి వెళ్లడం లేదు కాని, వారు చెప్పేది, ఈ భారం పేద వారి మీద పడుతుందని అన్నారు. నర్సింహయ్య గారు, కిషన్‌రెడ్డి గారు, నరేంద్ర కుమార్ గారు ఒక్క విషయం వినాలి. గతంలో, అంటే 2002 లో ప్రాపర్టీ టాక్స్‌ను రాష్ట్రం మొత్తం మీద ప్రతి 5 సంవత్సరాలకు పెంచాలని ఒక నిర్ణయం తీసుకున్నారు. ఆ డెసిషన్ ప్రకారం 2007లో పెంచాలని అనుకున్నాము. మీలాంటి పెద్దలందరూ వచ్చి, ఇప్పటికే పన్నుల భారం ఎక్కువైంది, వద్దు అని అంటే, ముఖ్యమంత్రి గారు 50 శాతం తగ్గించారు. మళ్లీ వచ్చి అది కూడా ఎక్కువవుతుంది, పెంపుదల వద్దని చెప్పారు. దానిని గౌరవించి, సన్నకారు, మధ్యతరగతి ప్రజల క్షేమాన్ని దృష్టిలో వుంచుకుని, దానిని కూడా విరమించుకోవడం జరిగింది.

ఇప్పుడు ఎవరి మీదనో భారం వేయాలని కాదు. అనాథరైజ్డ్‌గా వస్తూ వుంటే, దీనిని పీనలైజ్ చేయకుండా వుంటే, మిగిలిన వారిని ఈ రకంగా పొండి అని చెప్పినట్లుగా వుంటుందనే ఉద్దేశ్యంతో చేయడం జరిగింది. ఏదో ఒక పాయింట్ దగ్గర ఆపాలి కదా. వయొలేషన్ ఎంత వుంటే, అంత వరకే చేస్తామని చెప్పారు. కాబట్టి పాస్ అయిన ఈ బిల్లును పాస్ అయిందని డిక్లేర్ చేయవలసిందిగా కోరుతున్నాను, అంతకంటే ఎక్కువ అక్కర లేదని మనవి చేస్తున్నాను.

SRI M.A.GAFOOR: Sir, we are pressing for division.

SRI D.NARENDRA KUMAR: We want voting Sir.
(INTERRUPTIONS)

CHAIRMAN: O.K., we will proceed for division.

(Pause)

The House divided thus:

| | | |
|---|---|---|
| Ayes | -- | 44 |
| Noes | -- | 27 |
| Neutrals | -- | Nil |

The motion was adopted and the Bill was passed.

**The Andhra Pradesh Municipal Laws (Third Amendment) Bill, 2008(L.A. BILL NO. 8 OF 2008)**

CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Municipal Laws (Third Amendment) Bill, 2008 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

**Clauses 2 to 7, Clause 1, Enacting Formula and Long Title**

CHAIRMAN: The question is:

"That Clauses 2 to 7, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and the Clauses 2 to 7, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI KONERU RANGA RAO: Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipal Laws (Third Amendment) Bill, 2008 be passed."

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Municipal Laws (Third Amendment) Bill, 2008 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

**<u>The Andhra Pradesh Municipal Laws and Andhra Pradesh Urban Areas (Development) (Second Amendment) Bill, 2008(L.A. BILL NO. 10 OF 2008)</u>**

CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Municipal Laws and Andhra Pradesh Urban Areas (Development) (Second Amendment) Bill, 2008 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

**<u>Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title</u>**

CHAIRMAN: The question is:

"That Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI KONERU RANGA RAO: Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipal Laws and Andhra Pradesh Urban Areas (Development) (Second Amendment) Bill, 2008 be passed."

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Municipal Laws and Andhra Pradesh Urban Areas (Development) (Second Amendment) Bill, 2008 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

**10. 2008, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (రెండవ సవరణ) బిల్లు (2008/ఎల్.ఎ.బిల్లు నెం.7 ) (ఆమోదించబడినది)**

SRI KONERU RANGA RAO: Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2008 be taken into consideration."

CHAIRMAN: Motion moved. Minister Garu, brief statement on the Bill.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, భారత ప్రభుత్వం 2005-06 సంవత్సరంలో రు.50 కోట్ల అంచనాలతో జెఎన్ఎంయుఆర్ఎం ను ప్రారంభించింది. ఈ కమీషన్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం, పట్టణ పరిపాలన మరియు సేవలను మెరుగుపరచే రీతిలో అందించుట కొరకు, పట్టణ స్థానిక సంస్థలు భరించగలిగిన రీతిలో నూతన కార్యక్రమాలను చేపట్టడానికి వీలుగా వాటిని ఆర్థికంగా పటిష్టపరుచుటకు భారత ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం పొందడానికి, రాష్ట్ర స్థాయిలో 7 ఆదేశిక మాండేటరీ సంస్కరణలు అమలు చేయవలసి

వుంది. పట్టణ సంస్కరణలను చేపట్టి అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం భారత ప్రభుత్వంతో 27-3-2000 నాడు ఒక అంగీకారం కుదుర్చుకున్నది. సదరు అంగీకారాన్ని అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ఇతర సంస్కరణలతోపాటుగా ఈ క్రింది సంస్కరణలను చేపట్టవలసి వుంది.

వార్డు కమిటీలు, వార్డు సభ్యుల ప్రాంతీయ సభల ఏర్పాటు ద్వారా పాలన నిర్వహించుట కోసం ప్రజలు పాల్గొనడానికి వీలుగా ఒక శాసనం చేయుట, పరిపాలక శాసనములలో నూతన అధ్యాయమును చొప్పించుట ద్వారా ప్రజలకు సమాచారం అందించే శాసనములు చేయుట, 74వ రాజ్యాంగ సవరణ ప్రకారం కొత్తగా 4 విధులను, పట్టణ స్థానిక సంస్థలకు బదిలీ చేయుట ఈ బిల్లుపై తెలిపిన అంశాలను అమలు చేయుటకు ఉద్దేశించబడి వున్నవి. ప్రతి పట్టణ స్థానిక సంస్థలలో, ప్రతి వార్డులో ఒక వార్డు కమిటీ ఏర్పాటు చేయుట, వార్డు కౌన్సిలర్స్ వార్డు కమిటీ చైర్మన్‌లుగా వుంటారు.

**రా.8.30**

కార్పోరేషన్ లేక కౌన్సిల్ చేత పౌర సంఘాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న నాలుగు నుండి పది మంది వరకు నామినేట్ చేయబడటం జరుగుతుంది. వార్డు కమిటీ ఈ క్రింద తెలిపిన పనులు నిర్వహిస్తుంది. పారిశుద్ధ్యపనులు, డ్రైనేజీ నిర్వహణ, నీటిసరఫరా, వీధి దీపముల నిర్వహణ, రోడ్లకు చిన్నపాటి మరమ్మత్తులు, మార్కెట్ల నిర్వహణ, పార్కులు మరియు ఆటస్థలముల నిర్వహణ పేదరిక నిర్మూలనా కార్యక్రమములు అమలు పరచుట, పురపాలక కార్పోరేషన్ నియంత్రణలో ఉన్నట్టి పాఠశాలలు మరియు ప్రసూతి కేంద్రాలు మరియు ఔషధాలయములు మరియు ఆరోగ్య కేంద్రాలను మానిటరింగ్ చేయుట, ఆర్థిక మరియు సామాజిక అభివృద్ధి కొరకు ప్రణాళికలు తయారు చేయుట, పట్టణ అటవీ పెంపకం, పరిసరాల సంరక్షణ మరియు పర్యావరణ సమతుల్యతను కాపాడుట, అశక్తత మరియు బుద్ధి మాంద్యత కలిగిన వారితో సహా సంఘంలోని బలహీన వర్గాల ప్రయోజనాలు కాపాడుట, సాంస్కృతిక, విద్య మరియు కళారంగాలను ప్రోత్సహించుట, మురికివాడలను అభివృద్ధిపరిచి వాటిని ఉన్నత శ్రేణికి తీసుకొని వచ్చుట మరియు పట్టణ పేదరికాన్ని నిర్మూలించుట మొదలైన వాటి కొరకు ఈ బిల్లు ఉద్దేశించబడినది. కనుక అందరు గౌరవ సభ్యులు ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి.నరేంద్ర కుమార్‌: అధ్యక్షా, ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించటానికి మాకు అభ్యంతరం లేదు. కాకపోతే మేము కొన్ని అమెండ్‌మెంట్స్ చేయాలని ప్రతిపాదిస్తున్నాము కాబట్టి వాటిని సవరిస్తే అందుకు మాకు అభ్యంతరం లేకుండా పాస్ చేస్తాము. ముఖ్యంగా మనం చూస్తున్నాము. గ్రామాలలోని ఇందిరమ్మ కమిటీల విషయంలో గ్రామ సర్పంచులు గ్రామ సభలు జరిపి లబ్దిదారుల పేర్లను ప్రతిపాదించినా వాటిని పక్కన పెడుతున్నారు. ఇప్పుడు కూడా కౌన్సిలర్‌లను వార్డు కమిటీఅధ్యక్షులుగా నియమిస్తే బాగుంటుంది. వాళ్లు ఏ పార్టీ వారైనా సరే! ఇప్పుడు మీరు తెస్తున్న జెఎన్ఎన్‌యు ఆర్ఎమ్ చట్టం మీరు చెప్పినట్లు పారదర్శకతతో లేదు. రిఫార్మ్స్ తీసుకొస్తామని మీరు చెప్పిన దానికి భిన్నంగా ఇందులోని అంశాలు పొందుపరచటం జరిగింది. మీరు తెస్తున్న ఈ చట్టం వల్ల నామినేషన్ సంస్కృతి పెరిగిపోయి రాజకీయ ఆశ్రిత పక్షపాతం మరింతగావిస్తరించి పోయే పరిస్థితి వస్తుంది. మీరు ఒకవైపు సంస్కరణలు తీసుకొస్తామని చెబుతూ, పారదర్శకతతో వ్యవహరిస్తామని చెబుతూ మరో వైపు మీరు ఈ చట్టం ద్వారా వార్డులలో అమలు చేయాలనుకుంటున్న సామాజిక, అభివృద్ధి కార్యక్రమాలు బాగానే వున్నప్పటికీ వాటిని పర్యవేక్షించే బాధ్యతను ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ఇవ్వకుండా మీకు అనుకూలమైన వారిని నియమించుకొని వారి ద్వారామీకు అవసరమైన కార్యక్రమాలను చేయించుకోవాలనుకునే ఈ నామినేటెడ్ సాంప్రదాయం ప్రజాస్వామ్య స్ఫూర్తికి

పూర్తి భిన్నంగా వుంది.  మీరుచెప్పినట్లు నడుచుకునే వారిని  ఈ చట్టం ద్వారా తీసుకొచ్చి వారి చేత మీకు ఇష్టమైన పద్ధతుల్లో పనులు చేయించుకునేందుకు వీలుగా ఈ చట్టాన్ని తీసుకొస్తున్నారు.

వార్డు కమిటీల ద్వారా సామాజిక మరియు అభివృద్ధి కార్యక్రమాల అమలు మరియు పర్యవేక్షణకు ఉద్దేశించిన ఈ బిల్లు లోని అంశాలు ఉద్దేశాలు మంచివే కాబట్టి  ఈ బిల్లును మేం వ్యతిరేకించటం లేదు కాని ఈ బిల్లులో పొందుపరచినట్లు ఆ బాధ్యతలను నామినేటెడ్ పద్ధతుల్లో అప్పగించడమనేది మాత్రం మీరు చెప్పిన పారదర్శకతకు గాని రిఫార్మ్స్‌కు కాని పూర్తి వ్యతిరేకంగా వున్నాయని తెలియజేస్తూ  ఈ బిల్లుకు మేం ప్రతిపాదిస్తున్న సవరణలతో బిల్లును ఆమోదించాలని మా తెలుగుదేశం పార్టీ తరఫున కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, దురదృష్టం ఏమిటంటే  అపారమైన పరిపాలనానుభవం మరియు రాజకీయానుభవం కలిగిన ఒక జాతీయ పార్టీ వారసత్వం నుంచి వచ్చిన అపారమైన అనుభవం వున్న మంత్రి గారైన గౌరవనీయులు కోనేరు రంగారావు గారు ఈ బిల్లును ఈ శాసనసభలో ప్రవేశపెట్టడం పట్ల నేను చింతిస్తున్నాను.  మొత్తం రు. 50 వేల కోట్లు ఉపయోగించిదేశ వ్యాప్తంగా వున్న మునిసిపాలిటీలలో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించేందుకు మరియు ఆ కార్యక్రమాలు సక్రమంగా జరుగుతున్నాయా లేదా అన్న విషయా లను పర్యవేక్షించేందుకు ఉద్దేశించిన ఈ బిల్లు విషయంలో ఏదైనా చెప్పాల్సివస్తే ఎన్నికైన ప్రజాప్రతినిధులను గాలికి వదిలేసి ప్రభుత్వం తమకు అనుకూలమైన వారిని వార్డు కమిటీలలో సభ్యులుగా నామినేట్ చేసి వారికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చి వాళ్ల చేత తమ కనుకూలమైన పద్ధతుల్లో అభివృద్ధి కార్యక్రమాలనండి మరేమైనా అనండి ఆ పనులు చేయించుకోవడం మరియు పర్యవేక్షించుకునే పద్ధతుల్లో ఈ బిల్లును తీసుకురావడం జరుగుతున్నది.  వార్డు కమిటీలు నిర్వర్తించే విధులేమంటే పారిశుద్ధ్యపనులు, డ్రైనేజీ నిర్వహణ, నీటిసరఫరా, వీధి దీపముల నిర్వహణ, రోడ్లకు చిన్నపాటి మరమ్మత్తులు, మార్కెట్ల నిర్వహణ, పార్కులు మరియు ఆటస్థలముల నిర్వహణ పేదరిక నిర్మూలనా కార్యక్రమములు అమలు పరచుట, పురపాలక కార్పోషన్ నియంత్రణలో ఉన్నట్టి పాఠశాలలు మరియు ప్రసూతి కేంద్రాలు మరియు ఔషధాలయములు మరియు ఆరోగ్య కేంద్రాలను మానిటరింగ్ చేయుట, ఆర్థిక మరియు సామాజిక అభివృద్ధి కొరకు ప్రణాళికలు తయారు చేయుట, పట్టణ అటవీ పెంపకం, పరిసరాల సంరక్షణ మరియు పర్యావరణ సమతుల్యతను కాపాడుట, అశక్తత మరియు బుద్ధి మాంద్యత కలిగిన వారితో సహా సంఘంలోని బలహీన వర్గాల ప్రయోజనాలు కాపాడుట, సాంస్కృతిక, విద్య మరియు కళారంగాలను ప్రోత్సహించుట, మురికివాడలను అభివృద్ధిపరిచి వాటిని ఉన్నత శ్రేణికి తీసుకొని వచ్చుట మరియు పట్టణ పేదరికాన్ని నిర్మూలించుట మొదలైన వాటినన్నింటినీ చేస్తుందట!  విచిత్రమేమంటే గెలిచిన అభ్యర్థుల కంటే ప్రభుత్వం తాను అపాయింట్ చేసిన వ్యక్తులతో ఈ పనులు చేయించాలనుకోవడం లేదా పర్యవేక్షించుకోవడం. ఇంతకంటే దారుణమేమైనా ఉందా? నిత్యం రాజీవ్ గాంధి పేరు జపించే ఈ ప్రభుత్వం, రాజీవ్‌గాంధీ పేరు మీ యొక్క అన్ని కార్యక్రమాలలో వినియోగించుకుంటున్న ఈ ప్రభుత్వం రాజీవ్ గాంధీగారున్నప్పుడు నిర్వీర్యమై పోయిన స్థానిక సంస్థలను బలోపేతం చేయాలని, వాటికి నిధులు, విధులు సమకూర్చాలని తీసుకొచ్చిన సవరణలను ఈవిధంగా గంగపాలు చేస్తుంటే మరి రాజీవ్‌గాంధీ గారిపై వీళ్లకు ఎంత ప్రేమ వుందో తెలుస్తున్నది.  వార్డులలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల చేత ఎన్నుకోబడిన వారు నిర్వహించలేరా? వాళ్లు అంత చేతకానివారా? అంటే ప్రజలెన్నుకున్న వారి మీద ఈ ప్రభుత్వానికి నమ్మకం లేదా? అంటే ప్రజల చేత ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన స్థానిక సంస్థల ప్రతినిధులంతా పనికిమాలిన వాళ్లన్నది ఈ ప్రభుత్వ ఉద్దేశమన్న మాట! వారిని ఈ ప్రభుత్వం విశ్వసించడం లేదని దీనివల్ల స్పష్టమౌతుంది.  మేం ఎన్ని చెప్పినా మీరు ఈ బిల్లు పాస్ చేసుకుంటారు.  కాని

మా ఆవేదన ఏమిటన్నది కూడా మేము చెప్పుకోవాలి కదా? మీరు నామినేట్ చేయాలనుకున్న వ్యక్తుల విషయంలో సమాజంలోని సమభావన మరియు సామాజికానుభవం కలిగినవారు, సామాజిక స్పృహ, సామాజికరంగాలలో అనుభవం, ఖ్యాతి గడించిన డాక్టర్లు, లాయర్లు సంఘ సేవకులు మొదలైన వారిని నియమించి వారిఅపారమైన అనుభవాలను వినియోగించుకుంటే ఎంతో బాగుంటుంది. కాని ప్రభుత్వం ఆ దిశలో ఆలోచన చేయకుండా తమకు అనుకూలురైన వాళ్లను నియమించడం ద్వారా తమ పబ్బం గడుపుకోవాలని చూడడం అన్యాయం.దారుణం. కోనేరు రంగారావు గారికి కాన్షియస్ ఒప్పుకుంటే ఈ బిల్లును పాస్ చేసుకోమనండి. ఇంత దుర్మార్గమైన పనికి పూనుకోవడం ప్రభుత్వానికి మంచిది కాదు. కాబట్టి ఈ బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపించాలని మా పార్టీ తరఫున నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.
రా. 8.40

ఈ బిల్లు బాగోలేదు, మీరు బైపాస్ చేస్తున్న తీరు బాగోలేదు. ఎలెక్టెడ్ వాళ్లను మీరు ఇప్పటికే నిర్వీర్యం చేశారు, ఇంకా నిర్వీర్యం చేసే పద్ధతి బాగోలేదు. అందుకే ఒక క్రైటేరియా పెట్టండి, ఏ ఏ వర్గం నుంచి ఎవరెవరిని పెడతారో వివరాలు ఇవ్వండి. మీరు ఈ బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపండి, ఆ విధంగా పంపి కూలంకషంగా చర్చించిన తర్వాత డబ్బంతా ఖర్చు పెట్టండి, అప్పటి వరకు ఈ బిల్లు వద్దనేది తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

శ్రీ చాడ వెంకటరెడ్డి : అధ్యక్షా, ప్రధానంగా భారత ప్రభుత్వం జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ నవీకరణ మిషన్ భారతదేశంలో అమలు చేయడానికి రూ. 50వేల కోట్లు ఖర్చు చేయబోతోంది. నగరపాలక సంస్థలలో అన్ని రకాలుగా మౌలిక సదుపాయాలు కల్పించాలని, కొన్ని మార్పులు తీసుకరావడానికి ఈ బిల్లును పెట్టారు. స్వావలంబనకు ఒక మార్పు తీసుకొచ్చిన మహనీయుడు జవహర్‌లాల్ నెహ్రూగారు. వారి పేరుతో కొత్త పథకాన్ని తీసుకొచ్చారు. ఏడు ఆదేశిక సంస్కరణలు, ఐదు ఐచ్ఛిక సంస్కరణలు ఏడు సంవత్సరాల కాలంలో అమలు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ బిల్లు ఉద్దేశ్యం మంచిదే. మొత్తం మీద చాలా వార్డులలో మౌలిక సదుపాయాలు లేక, త్రాగునీరు లేక, డ్రెయినేజీ సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అష్టకష్టాలకు గురవుతున్నారు. ఈ కమిటీల ఏర్పాటు విషయంలో అసలు ప్రభుత్వ ఆలోచన ఏమిటి? ఏ రకంగా ఈ కమిటీలను నియమించబోతున్నది? మంత్రిగారు పూర్తి వివరాలు ఇవ్వలేదు. పౌర సమితి అంటే ఎవరన్నది స్పష్టంగా చెప్పవలసిన అవసరం వుంది. జనరల్‌గా గ్రామసభ ల లో అభివృద్ధి కమిటీలను ఎన్నుకుంటారు. ఏ వార్డులో వుండే ప్రజలు ఆ వార్డులో ఒక కమిటీని వేసుకుని పథకాన్ని అమలు చేయడానికి ఆలోచిస్తే బాగుంటుంది. కార్పోరేటరు ఎవరైతే ఉంటారో వారే దానికి ఛైర్మన్‌గా వుంటారు, అప్పుడు దానికి చట్టబద్ధత వుంటుంది, ఆ వార్డు సభకు చట్టబద్ధత ఉంటుంది. ప్రజల భాగస్వామ్యం చేత, ప్రజల చేత అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసినట్లుగా వుంటుంది, ఆ రకమైన పద్ధతిలో ఆలోచన చేస్తే బాగుంటుంది. మళ్లీ పరోక్షంగా నామినేట్ చేసే పద్ధతి వస్తే, మీరు అధికారంలో వుండవచ్చు, రేపు ఇంకొకరు అధికారంలో ఉండవచ్చు, ఎవరు అధికారంలోకి వచ్చినా రాజకీయ కార్యకర్తలకు, రాజకీయ నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించినట్లవుతుంది. దాని మూలంగా అవినీతి చోటు చేసుకునే అవకాశం ఉంటుంది. వీధి దీపాలు, మురికి కాలువల నిర్వహణ తదితరవన్నీ కూడా అవినీతిమయం అయ్యే పరిస్థితి వస్తుంది. జవహర్‌లాల్ నెహ్రూగారి పేరుతో ఈ స్కీమును పెట్టారు, ఆ పేరుకు మచ్చ తెచ్చినట్లవుతుంది. పరోక్షంగా ఈ నామినేట్ చేసే విధానం గురించి ప్రభుత్వం ఆలోచిస్తే మంచిది, అందువల్ల ఈ బిల్లుపై క్లారిటీ కోసం మంత్రిగారు ఒకసారి పునఃపరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి ః అధ్యక్షా, ఇందులో సింపుల్‌గా ఒకటి చెబుతాను. వార్డు సభ ఏర్పాటు చేయడమన్నది ఇందులో స్పష్టంగా వుంది. వార్డులో వున్న ఓటర్లందరూ వార్డు సభ సభ్యులుగా వుంటారు, కౌన్సిలర్ కన్వీనర్‌గా వుంటారని చెప్పారు. కాబట్టి వార్డు సభలో వార్డు కమిటీని ఎలెక్ట్ చేసుకోండి. చాలా ఈజీగా వుంటుంది. ప్రజలు ఎవరికి ఓట్లు వేయాలనుకుంటున్నారో వారికి వేస్తారు. ఐదు మందినో, ఆరు మందినో ఎలెక్ట్ చేసుకోండి ఆవిధంగా . ఆవిధంగా డెమోక్రటిక్ పద్ధతిలో చేస్తే, రాజీవ్‌గాంధీగారు చెప్పిన స్ఫూర్తి బాగా ప్రస్ఫుటిస్తుంది. ఆయన పేరుతో పని చేస్తున్న మీకు మంచి పేరు వస్తుంది, అక్కడ మంచి వారు ఎలెక్ట్ అవుతారు. ఏర్పాటు చేయబోతున్న వార్డు కమిటీ ఐదు సంవత్సరాలు ఉంటుందట, కౌన్సిలర్, కౌన్సిల్ ఉన్నన్ని రోజులూ ఈ కమిటీ ఉంటుందని చెబుతున్నారు, కాబట్టి వార్డు సభలో ఈ కమిటీని ఎన్నుకునే విధంగా అమెండ్‌మెంటును మేము ప్రతిపాదిస్తున్నాం .

శ్రీ కొమిరెడ్డి రాములు ః అధ్యక్షా, చాలా రాత్రి అయిపోయింది, అందరూ ఇళ్లకు పోయే తొందరలో ఉండవచ్చు, మీరు కూడా తొందరగా ముగిద్దామనకుంటున్నారు, పెద్దాయన బిల్లు పెట్టారు. నేను ఇప్పుడు చెబుతున్నది this is only a human part of it., సీరియస్‌గా కాదు. మన కామ్రేడ్ నోముల నర్సింహయ్య గారు ఇంతకు ముందు అన్నారు, బందిపోట్లను ఆదర్శ రైతులుగా పెట్టారని. ఎవరైనా బందిపోట్లు వెయ్యి రూపాయల పనికి దొరుకుతారా సార్? మాదగ్గర నిజమైన రైతులకు వెయ్యి రూపాయలు ఇస్తామన్నా ఆదర్శ రైతులుగా వుండడం లేదు. ఇబ్రహీంపట్నం, మెట్‌పల్లి లో సెలెక్ట్ చేస్తే ఉండనే ఉండమని అంటున్నారు. కొంతమంది రిజైన్ చేశారు కూడా . బందిపోట్లు చాలా costly గా వున్నారు సార్. We are against to the nomination system అని ఇంతకు ముందు కామ్రేడ్ గఫూర్‌గారు అన్నారు. I respect him very much. నామినేషన్ సిస్టం ఎక్కడ లేదు, రాజ్య సభలో నామినేషన్ పద్ధతిలో ఎన్నికవుతున్నారు, యంయల్‌సీలు ఆవిధంగానే నామినేట్ అయి వస్తున్నారు, పెద్దపెద్ద వాళ్లు నామినేట్ కాబడుతున్నపుడు, చిన్నచిన్న వాళ్లు గల్లీలలో నామినేట్ చేయబడితే ఏమవుతుంది సార్? Now, I am coming to my point. మెట్‌పల్లి కొత్తగా మున్సిపాలిటీ అయింది. దానికి మంత్రిగారు కొంచెం ఎక్కువ డబ్బులు ఇవాలి కదా సార్. నేను రిక్వెస్ట్ చేస్తున్నాను మంత్రిగారిని, కొత్తగా ఏర్పడిన మెట్‌పల్లి మున్సిపాలిటీకి ఫైనాన్షియల్‌గా సపోర్ట్ ఇవ్వాలని కోరుతున్నాను, దానికి రూ. 100, 150 కోట్లు ఇచ్చేలా చూడండి.

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాస్ ః అధ్యక్షా, గౌరవ పురపాలక శాఖామంత్రి పెద్దలు కోనేరు రంగారావుగారు ప్రవేశ పెట్టిన బిల్లు, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జెయన్‌యన్‌యుఆర్‌యం స్కీముకు సంబంధించి కొన్ని కొన్ని కారణాల వల్ల నిర్ధేశిత మార్పులకు సంబంధించి పెట్టిన ఈ బిల్లు చాలా ముఖ్యమైనది. ఈ బిల్లును మేము హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నాం . ముఖ్యంగా మన అదృష్టంకొద్దీ కేంద్రంలో యుపిఏ ఛైర్‌పర్సన్ శ్రీమతి సోనియాగాంధీగారు, భారత ప్రధానమంత్రి శ్రీ మన్మోహన్ సింగ్ గారు, అలాగే మన రాష్ట్రానికి చెందిన కేంద్ర పట్టణాభివృద్ధి శాఖా మంత్రి శ్రీ జైపాల్‌రెడ్డిగారు అక్కడ ఉండడం వల్ల జెయన్‌యన్‌యుఆర్‌యం స్కీముకు భారతదేశంలో శ్రీకారం చుట్టడం జరిగింది. , అందులో మన రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖర్‌రెడ్డిగారి కృషి, చొరవతో ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రధాన నగరాలైన గ్రేటర్ హైదరాబాదు, గ్రేటర్ విజయవాడ, గ్రేటర్ విశాఖపట్నం లకు జెయన్‌యన్‌యుఆర్‌యం స్కీము ద్వారా హెచ్చు నిధులు కేటాయించడం జరిగింది. ఈ కార్యక్రమం తీసుకోవడం నిజంగా మన అందరి అదృష్టంగా భావిస్తున్నాను. ముఖ్యంగా ఈ జెయన్‌యన్‌యుఆర్‌యం స్కీము క్రింద మన రాష్ట్రానికి రూ. 50వేల కోట్ల నిధులు లభిస్తు

న్నాయి. గ్రేటర్ హైదరాబాదు, గ్రేటర్ విశాఖపట్నం, గ్రేటర్ విజయవాడ లలో జవహర్‌లాల్‌నెహ్రూ జాతీయ పునర్మిర్మాణ పథకం క్రింద సిటీ లెవెల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం 35 ప్రాజెక్టులు మంజూరయ్యాయి. ఇదే పథకం క్రింద అదర్ టౌన్స్‌లో Urban Infrastructure development Scheme for Small and Medium Towns క్రింద 39 పట్టణాలలో రూ. 1314 కోట్లతో 44 ప్రాజెక్టులు అమలవుతున్నాయి. జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ పునర్మిర్మాణ పథకం క్రింద నిధులు పొందడానికి వీలుగా కేంద్ర ప్రభుత్వం సూచించిన మేరకు మున్సిపల్ కార్పోరేషన్లు, మున్సిపాలిటీ లలో అమలుచేయవలసిన సంస్కరణలపై రాష్ట్రం యంఓయు కుదుర్చు కుంది. మున్సిపాలిటీలలో ఆర్థిక క్రమశిక్షణ పాటించి, సంస్కరణలు అమలు పరచడానికి ఉపయోగించే ఈ చర్యల వల్ల మన పట్టణాలు, నగరాలు మరింత వేగవంతంగా అభివృద్ధి చెందే ఆస్కారం ఏర్పడింది. కేంద్ర పట్ట ణాభివృద్ధి శాఖా మంత్రి మన శాఖతో కుదుర్చుకున్న ఒప్పందానికి వీలుగా ప్రస్తుత చట్టాలలో తగు సవరణలు ప్రతిపాదించి ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ లా, సెకండ్ అమెండ్‌మెంటు యాక్ట్, 2008 కు పూర్తిగా మద్దతు తెలియ జేస్తున్నాం . దివంగత ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీగారి స్ఫూర్తితో అమలులోకి వచ్చిన 74 వ రాజ్యాంగ సవరణ ప్రకారం అర్బన్ లోకల్ బాడీస్‌కు ప్రభుత్వం కొన్ని ఫంక్షన్స్‌ను బదిలీ చేయాలని కూడా ఈ బిల్లులో ప్రతిపా దించడం ఆహ్వానించదగ్గ పరిణామంగా భావిస్తూ ఈ బిల్లును హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నాం .

రా. 8.50

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, ఈ జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం అనేది ఒక బృహత్తరమైన కార్యక్రమం. ఈ దేశంలో అన్ని రాష్ట్రాలలో మెరుగైన సేవలు అందించడానికి గాను కేంద్రప్రభుత్వం యాభై వేల కోట్ల రూపాయలతో ఈ స్కీమ్‌ను ప్రతిపాదించడం, మంజూరు చెయ్యడం జరిగింది. భారతదేశంలో రెండు రాష్ట్రాలు కేంద్రప్రబభుత్వం నుండి ఎక్కువ నిధులు తెచ్చుకున్నాయి. మొదటి రాష్ట్రం మహారాష్ట్ర , మనది రెండవ రాష్ట్రం. ఇప్పటికే పది వేల కోట్ల రూపాయలు మన రాష్ట్రం తెచ్చుకుంది. మన అధికారులు ప్రాజెక్ట్ తయారుచేసి ఈ నిధులను తీసుకురావడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారికి, కేంద్ర మంత్రి అయిన జయపాల్‌రెడ్డి గారికి మన రాష్ట్రం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ ప్రాజెక్ట్ డీటెయిల్డ్ రిపోర్ట్స్‌ని వారికి అందించడం వల్ల కేంద్రం నుండి నిధులు రావడానికి అవకాశం కలిగింది. ఇంకా ఎక్కువ నిధులు వచ్చే అవకాశ ం కూడా ఉంది. కొన్ని వేల కోట్ల రూపాయలు వస్తాయి. గవర్నమెంట్ ఈ కమిటీలను నామినేట్ చేస్తుందని నరేంద్ర కుమార్, నోముల నర్సింహయ్య గారు, చాడా వెంకట్‌రెడ్డి గారు మాట్లాడారు. నోముల నర్సింహయ్య గారికి ఒక విషయం చెబుదామని అనుకుంటున్నాను. మేము, ఈ స్కీమును అమలుజరపబోయే ముందు, ముందుగా నిధులు తెచ్చుకున్న రాష్ట్రాలు, ఏ విధంగా అమలుజరుపుతున్నాయో అని కొన్ని రాష్ట్రాల అధికారులు మన దగ్గరకు వచ్చి పరిశీలించారు. అందులో పశ్చిమ బెంగాల్ రాష్ట్రాం వారు కూడా ఉన్నారు. పశ్చిమ బెంగాల్‌లో ఈ స్కీమ్‌ను అమలుపరచడానికి గజదొంగలను, దోపిడీ దొంగలను నామినేట్ చేసి ఉంటే మేము కూడా ఆ విధంగానే నామినేట్ చేసామని వారు (శ్రీ నోముల నర్సింహయ్య) అనుకోవాలి. గవర్నమెంట్ ఎవరినీ ఈ విధంగా నామినేట్ చెయ్యదు. సాంఘిక సంక్షేమం కోసం పనిచేస్తున్నటువంటి వారిని, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్‌లో ఉన్నటువంటి వారిని, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌ని, ఆరోగ్య, విద్యా సంస్థల ప్రతినిధులను మాత్రమే ఎన్నుకోవడం జరుగుతుంది. మేము దొంగలను, దోపిడీదారులను నామినేట్ చేసే అవకాశం లేదు. మాకు ఆ ఉద్దేశ్యం లేదు. ఈ మంచి స్కీమ్‌ను, నిధులు తెచ్చి అమలుజరుపుతున్నాము. మన రాష్ట్రంలోని అనేక మున్సిపాలిటీలకు నేషనల్ అవార్డ్స్ వచ్చాయి. ముఖ్యమంత్రి గారిని, జయపాల్‌రెడ్డి గారిని అందరూ అభినందించాలని, ఈ బిల్లును అందరూ ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

అధ్యక్షా, మన రాములు గారు  కొన్ని విషయాలు చెప్పారు. యు.ఐ.డి.ఎస్.ఎస్.యం.టి అని ఒక స్కీమ్ ఉంది. ఆ స్కీమ్ ద్వారా కూడా మనకు నిధులు వస్తాయి.  అధికారులని ప్రోత్సహించి, రిపోర్ట్స్ పంపిస్తే వారికి కూడా నిధులు వస్తాయి.  అసెంబ్లీలో దేని మీద చర్చ జరిగినా మెట్‌పల్లి నియోజకవర్గాన్ని మాత్రం మరచిపోరు మన రాములు గారు. నేను వారిని అభినందిస్తున్నాను.   ఏ శాసనసభ్యుడూ కూడా వారి నియోజకవర్గాల గురించి చెప్పరు, రాములు గారు మాత్రం వారి నియోజకవర్గాన్ని ఎప్పుడూ గుర్తుచేస్తారు.  ఈ మంచి స్కీమ్‌ను ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య :  అధ్యక్షా,  బిల్లుకు సంబంధించి కోనేరు రంగారావు గారు చెప్పిన దానితో నేను విభేదించను.  పెద్దాయన చాలా అనుభవశాలి.  కమ్యూనిస్ట్‌ల ఎడల ఆయన సఖ్యంగా ఉంటారు. ఆయన కూడా మాజీ కమ్యూనిస్ట్.  అయితే, ఎం.ఎల్.ఏ ల్యాడ్స్, ఎం.పి ల్యాడ్స్  ఇవన్నీ ఖర్చుపెట్టేది అంతా  గ్రామ పంచాయతి నుండే. మమతా బెనర్జీ పార్టీ అయినా, కాంగ్రెస్ పార్టీ అయినా,  ఏ పార్టీ అయినా సరే,  గ్రామ పంచాయతీ నుండే ఖర్చు పెట్టాలి. ఆయన జనుకడి లాంటి వాడు.   బెంగాల్‌లో ఇటువంటి వారిని పెట్టినా ఇప్పటికే ఆరు సార్లు ఎన్నికయ్యింది. మళ్లీ ఇంకొకసారి గ్యారెంటీగా గెలుస్తుంది.   మున్సిపాలిటీలు, గ్రామాపంచాయతీలు, జిల్లాపరిషత్‌లు ఏమి అయ్యాయో మీకు తెలుసు.  వారు చెప్పినంత స్పష్టంగా బిల్లు ఉండి ఉంటే బాగుండేది.

CHAIRMAN: You can have separate discussion on that. It is amply clarified now.

The question is:

" That the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2008 (L.A. Bill No.7 of 2008) be taken into consideration. "

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**Clauses 2-5, Clause 1, Enacting Formula & Long Title:**

CHAIRMAN: The question is:

" That Clauses 2-5, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill. "

(PAUSE)

The motion was carried and the Clauses 2-5, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI KONERU RANGA RAO: Chairman sir, I beg to move:

"That the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2008 (L.A. Bill No.7 of 2008) be passed."

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2008 (L.A. Bill No.7 of 2008) be passed."

(PAUSE)

The motion was carried and the Bill was passed.

CHAIRMAN: I thank all the Members for extending their cooperation. Now, the House is adjourned to meet at 8.30 a.m., tomorrow.

(Then the House adjourned at 8.57 p.m., to meet again at 8.30 a.m., on Wednesday the 19th March, 2008)